6-5Pg1exHMNWJQE.qxd:6-5Pg1exHMNWJQE.qxd 1/1/02 6:51 AM Page 1

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM
విశాఖపట్నం
: fb.com/vaartha Digital
Published from Visakhapatnam, Vijayawada, Hyderabad, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam
6-5-2026 బుధవారం సంపుటి: 32 సంచిక: 95 పేజీలు: 16 వెల: 6.50

## సిఎం పదవికి స్టాలిన్ రాజీనామా

ఇద్దరు భారతీయ జర్నలిస్టులకు పులిట్జర్ అవార్డు 5లో

# విశాఖ కేంద్రంగా కొత్త రైల్వే జోన్




● కేంద్రం గెజిట్ విడుదల ● జూన్ 1 నుంచి కార్యకలాపాలు
● నెరవేరిన ఉత్తర, కోస్తాంధ్రవాసుల చిరకాల ఆకాంక్ష

**విజయవాడ/శాఖపట్నం,మే 5,ప్రభాతవార్తప్రతినిధి:** ఎపిప్రజల, ముఖ్యంగా ఉత్తర, కోస్తాంధ్ర వాసుల చిరకాల ఆకాంక్ష నెరవేరింది. విశాఖ కేంద్రంగా కొత్త రైల్వే జోన్ ఏర్పాటు చేస్తూ కేంద్రం గెజిట్ విడుదల చేసింది. 2026 జూన్ 1 నుంచి విశాఖ కేంద్రంగా దక్షి ణ కోస్తా రైల్వే జోన్ కార్యకలాపాలు ప్రారంభం కానున్నాయి. జూన్ 1 నుంచి సౌత్ కోస్ట్ రైల్వే జోన్ అధికారికంగా ప్రారంభం కానుంది. విశాఖ కేంద్రంగా దక్షిణ కోస్తా రైల్వే జోన్ ఏర్పాటు చేస్తున్నట్లు కేంద్రం గెజిట్ నోటిఫికేషన్ జారీ చేసింది. దక్షిణ మధ్య రైల్వే, తూర్పు కోస్తా రైల్వే నుంచి కొన్ని ప్రాంతాలను కలిపి సౌత్ కోస్ట్ రైల్వే ఏర్పాటు చేస్తున్నట్లు గెజిట్‌లో కేంద్రం పేర్కొంది.

**విశాఖ డివిజన్‌లో కలుపుతూ ఉత్తర్వులు విడుదల:** తూర్పు కోస్తా రైల్వే పరిధిలో రాయగడ కేంద్రంగా కొత్త రైల్వే డివిజన్ ఏర్పాటైంది. వాల్తేరు డివిజన్‌ను విభజించి విశాఖ, రాయగడ డివిజన్లుగా కేంద్రం మార్పు చేసింది. గుంతకల్లు, గుంటూరు, విజయవాడ డివిజన్లను విశాఖ జోన్ పరిధిలోకి తీసుకొచ్చింది. ఇకపై సికింద్రాబాద్, హైదరాబాద్, నాందేడ్ డివిజన్లు మాత్రమే దక్షిణ మధ్య రైల్వే పరిధిలో ఉంటాయని కేంద్రం తెలిపింది. ఖుర్దా రోడ్ డివిజన్‌లో గల "ఇచ్ఛాపురం నుంచి పలాస" వరకు గల మార్గాన్ని విశాఖ డివిజన్‌కు బదిలీ చేసింది. గుంతకల్లు డివిజన్ నుంచి "రాయచూర్-వాడి సెక్షన్" >>2



## 'సుప్రీం'కు మరో నలుగురు జడ్జిలు

### కేంద్ర కేబినెట్ ఆమోదం

### 37కు పెరగనున్న సంఖ్య

**న్యూఢిల్లీ, మే 5:** సుప్రీంకోర్టులో న్యాయమూర్తుల సంఖ్యను ప్రస్తుతం ఉన్న33 నుంచి 37కు పెంచేందుకు కేబినెట్ సమావేశం ఆమోదించింది. ప్రధాని మోడీ అధ్యక్షతన మంగళవారం >>2

# 5.11 లక్షల కోట్ల నాబార్డు రుణం

### క్రెడిట్ ప్లాన్ ఆవిష్కరించిన సిఎం చంద్రబాబు

### హార్టీకల్చర్‌లో రాయలసీమ, ప్రకాశం జిల్లాలకు రూ. 5,313 కోట్లు

### వ్యవసాయ మౌలిక సదుపాయాలకు రూ. 9,957 కోట్లు

### ఉద్యాన పంటల సాగుకు అత్యంత ప్రాధాన్యం


మంగళవారం నాబార్డు రుణ ప్రణాళికను ఆవిష్కరిస్తున్న సిఎం చంద్రబాబు, నాబార్డు అధికారులు

**విజయవాడ, మే 5 ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో ఉద్యాన పంటల సాగుకు తమ ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యతను ఇస్తుందని సిఎం చంద్రబాబు నాయుడు స్పష్టం చేసారు. నాబార్డు ఈ దిశలో రైతులకు సహకారం అందివ్వాలని కోరారు. వ్యవసాయం. ప్రాధాన్యత రంగాల్లో ఆంక్షలు లేకుండా రుణాలను అందించాలని సిఎం కోరారు. నాబార్డు అధికారులతో సిఎం చంద్రబాబు మంగళవారం సమావేశమయ్యారు. ఈ సందర్భంగా నాబార్డు క్రెడిట్ ప్లాన్ (రాష్ట్ర రుణ ప్రణాళిక) స్టేట్ ఫోకస్ పేపర్‌ను ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆవిష్కరించారు. 2026-27 సంవత్సరానికి గాను రూ.5.11 లక్షలకోట్ల రుణ ప్రణాళికతో నాబార్డు అంచనాలు రూపొందించింది. రుణ ప్రణాళిక గత ఏడాది రూ.4.24 లక్షల కోట్లు ఉండగా, ఈ ఏడాది 20 శాతం పెంచి రూ.5,11,491 కోట్లతో ప్రాధమిక రంగానికి రుణ ప్రణాళిక ప్రకటించింది. సాగుకు మొత్తం రూ.2.55 లక్షల కోట్లు కేటాయించింది. ఇందులో పంట రుణాలు రూ.1.66 లక్షల కోట్లు, పశు సంవర్ధక శాఖకు రూ.34,972 కోట్లు, వ్యవసాయ యాంత్రీకరణకు రూ.8,265 కోట్లు, ఫిషరీస్‌కు రూ.21,098 కోట్లు, హార్టికల్చర్‌కు రూ.11,961 కోట్లు కేటాయించింది. హార్టికల్చర్‌లో రాయలసీమ, ప్రకాశం జిల్లాలకు రూ.5,313 కోట్లు కేటాయించారు. వ్యవసాయ మౌలిక సదుపాయాలకు రూ.9,957 కోట్లు, అనుబంధ కార్యకలాపాలకు రూ.12,687 కోట్లతో ప్రణాళిక సిద్ధం చేసింది. అలాగే ఎంఎస్ఎంఈ లకు రూ.1.64 లక్షల కోట్లు చొప్పున కేటాయించింది.

నాబార్డు క్రెడిట్ ప్లాన్ ఆవిష్కరణ అనంతరం ముఖ్యమంత్రి మాట్లాడుతూ హార్టికల్చర్‌ను ప్రోత్సహించాలనే ప్రభుత్వ ఆలోచనలకు మద్దతుగా ఉండాలని బ్యాంకులు, నాబార్డ్ ప్రతినిధులను సీఎం కోరారు. ఈ సందర్భంగా హార్టికల్చర్‌లో ప్రభుత్వ లక్ష్యాలను వివరించారు. ఏడాదికి 450 లక్షల మెట్రికల్ టన్నుల హార్టికల్చర్ ఉత్పత్తులు రాష్ట్రం సాధించాలనేది లక్ష్యంగా పెట్టుకున్నట్లు సిఎం తెలిపారు. రాష్ట్ర ఆర్థిక >>2



## విజయ్‌కి కాంగ్రెస్ మద్దతు!

### తమిళనాట మారుతున్న రాజకీయ సమీకరణాలు

### మరికొన్ని చిన్న పార్టీల మద్దతుకోసం యత్నాలు

### నేడు గవర్నర్‌తో భేటీకానున్న టివికె అధినేత

### రేపు చెన్నైలో ప్రమాణం!

**చెన్నై, మే 5:** మెజార్టీ మార్కుకు పదిస్థానాలు మాత్రమే తగ్గిన తమిళ వెట్రి కళగం విజయ్‌పార్టీకి ఇపుడు మద్దతిచ్చేందుకు కాంగ్రెస్ పార్టీ గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. అసెంబ్లీ ఎన్నికల్లో 108 స్థానాలు గెలిచి ఏకైక అతిపెద్ద పార్టీగా అవతరించిన టివికె పార్టీకి శాసనసభా పక్ష నేతగా పార్టీ అధినేత విజయ్ ఏకగ్రీవంగా ఎన్నికైన సంగతి తెలిసిందే. చెన్నైలోని పనయ్యూర్ పార్టీకార్యాలయంలో భేటీ అయిన అధినేత విజయ్, జనరల్ సెక్రటరీ అధవ్‌అర్జునతో పాటు సీనియర్ నాయకులు హాజరయ్యారు. భవిష్యత్తు కార్యాచరణపై చర్చించిన సీనియర్ నేతలు తమతో కలిసి వచ్చే పార్టీల మద్దతును తీసుకోవాలనినిర్ణయించారు. ఇందులోభాగంగా కాంగ్రెస్ పార్టీని కలిసి రావాలని విజయ్ తండ్రి చంద్రశేఖర్ ఇప్పటికే పిలుపునిచ్చిన సంగతి తెలిసిందే. పార్టీ అభ్యర్థనమేరకు తమిళనాడులో ప్రభుత్వం ఏర్పాటులో టివికెకు తమ పార్టీ మద్దతిస్తుందని ఆ పార్టీ హైకమాండ్ గ్రీన్‌సిగ్నల్ ఇచ్చింది. తిరుచ్చి ఈస్ట్, పెరంబూరులలో పోటీ చేసిన విజయ్ తిరుచ్చి స్థానానికి రాజీనామావంటి అంశాలు చర్చించిన ఈ భేటీలోనే సీనియర్లు చిన్న పార్టీలను కలుపుకుని పోవాలని సూచించారు. వీరితోపాటు స్వతంత్రుల మద్దతు కూడా కూడగట్టుకుంటే పార్టీప్రభుత్వం కొనసాడం సులువవుతుందని కూడా సీనియర్లు విజయ్‌తో చర్చించారు. ఇప్పటికే విజయ్‌తో కాంగ్రెస్ >>2



## ప్రముఖ సినీ నిర్మాత ఆర్బీ చౌదరి ప్రమాదంలో మృతి

### సూపర్‌గుడ్ ఫిలిమ్స్ బ్యానర్‌పై పలు విజయవంతమైన చిత్రాల నిర్మాణం

### ప్రముఖ నటుడు జీవా ఆయన కుమారుడే

**ఉదయ్‌పూర్, మే 5:** ప్రముఖ దక్షిణాది చలనచిత్రాల నిర్మాత ఆర్‌బి చౌదరి రాజస్థాన్ లోని ఉదయ్‌పూర్‌లో జరిగిన రోడ్డు ప్రమాదంలో దుర్మరణం చెందారు. 76 ఏళ్ల చౌదరి సూపర్ గుడ్ ఫిలిమ్స్ బ్యానర్‌పై తమిళ, తెలుగు మళయాళ భాషల్లో >>2

## పోలీసు కస్టడీలో అనంతబాబు విచారణ

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా ప్రతినిధి, మే 5,(ప్రభాతవార్త):** దళిత యువకుడు, కారు డ్రైవర్ వీధి సుబ్రమణ్యం హత్య కేసులో ప్రధాన నిందితుడిగా ఉన్న వైఎస్సార్సీ ఎమ్మెల్సీ అనంతబాబును మంగళవారం కాకినాడ పోలీసులు తమ కస్టడీలోకి తీసుకుని విచారణ చేపట్టారు. సాక్షులను ప్రభావితం చేసేందుకు ప్రయత్నించారనే ఆరోపణలపై నమోదైన కేసులో భాగంగా ఈ విచారణ జరిపారు. ప్రస్తుతం రాజమండ్రి సెంట్రల్ జైలులో రిమాండ్‌లో ఉన్న అనంతబాబును కోర్టు అనుమతితో పోలీసులు భారీ భద్రత నడుమ రాజమండ్రి నుండి కాకినాడ రూరల్ పరిధిలోని >>2


మంగళవారం సిఆర్డీఏతో జరిగిన త్రిసభ్య కమిటీ సమావేశంలో కేంద్రమంత్రి పెమ్మసాని, రాష్ట్ర మంత్రి నారాయణ,ఎంఎల్ఎ శ్రావణ్‌కుమార్, కమీషనర్ విజయరాజు

## రాజధాని భూ సమస్యలకు త్వరలోనే పరిష్కారం

### - కేంద్ర మంత్రి పెమ్మసాని

### సిఆర్‌డిఎ కమిషనర్‌తో త్రిసభ్య కమిటీ భేటీ

**విజయవాడ.మే5,ప్రభాతవార్తప్రతినిధి:** అమరావతి భూ సమస్యలపై త్వరలోనే పూర్తి స్థాయిలో పరిష్కారించాలని సిఆర్డీఎ (క్రడా) జరిగిన త్రిసభ్య కమిటీ సమావేశం నిర్ణయం తీసుకుంది. రాజధాని రైతుల భూ సంబంధిత అంశాలపై మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ అండ్ అర్బన్ డెవలప్మెంట్ మంత్రి నారాయణ, స్థానిక ఎమ్మెల్యే తెనాలి శ్రావణ్ కుమార్‌తో కలిసి గ్రామీణ అభివృద్ధి కమ్యూనికేషన్ శాఖ కేంద్ర సహాయ మంత్రి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ రాయనపూడిలోని సిఆర్డీఎ కార్యాలయంలో మంగళవారం సమీక్షించారు. అనంతరం కేంద్రమంతి పెమ్మసాని >>2

### అంతర్జాతీయ క్రికెట్ బెట్టింగ్

# ముఠా గుట్టు రట్టు


మంగళవారం మీడియాతో మాట్లాడుతున్న జిల్లా ఎస్పీ, అధికారులు

### 10 మంది అరెస్ట్

### ఫిలిప్పీన్స్ కేంద్రంగా ఆన్‌లైన్ గేమింగ్

### రూ.19,70,500 నగదు, కారు, 4 బైకులు, 3 ల్యాప్‌ట్యాప్‌లు స్వాధీనం

**అనంతపురం క్రైమ్, మే 5 ప్రభాతవార్త :** అంతర్జాతీయ క్రికెట్ బెట్టింగ్ ముఠా ఆటను పోలీసులు కట్టించారు. మీటింగ్‌కు పాల్పడుతున్న 10 మంది ముఠాను అరెస్టు చేసి వారి నుండి రూ.19,70, 500లు, కారు, 4 ద్విచక్రవాహనాలు, 3 ల్యాబ్ ట్యాబ్ లను స్వాధీన పరుచుకున్నారు. వివరాలను జిల్లా ఎస్పీ జగదీష్ మంగళవారం తన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వెల్లడించారు. అరెస్ట్ అయిన వారిలో తలారి మధు, వయస్సు 33 సం,,లు సిద్దప్పవంక వీధి, కళ్యాణదుర్గం పట్టణం, వేపరాళ్ల మహమ్మద్ మోల, వయస్సు 25 సం,,లు, కుమ్మర వీధి, కళ్యాణదుర్గం పట్టణం. షేక్ బాబ్జాన్, వయస్సు 32 సం,లు, ఎర్రనేల వీధి, కళ్యాణదుర్గం పట్టణం. షేక్ రోషన్ వలి, వయస్సు 31 సం,,లు, ఇంది రమ్మ కాలనీ, కళ్యాణదుర్గం పట్టణం. మాకోడికి శ్రీనివాసులు, వయస్సు 47 సం,లు, ఎర్రనేల వీధి, కళ్యాణ దుర్గం పట్టణం. >>2



## మళ్లీ మండుతున్న పశ్చిమాసియా

### యుఎఇ ఆయిల్ ఇండస్ట్రీ జోన్‌పై ఇరాన్ డ్రోన్ దాడి

### ముగ్గురు భారతీయులకు గాయాలు

### దాడిని ఖండించిన భారత్, పలు దేశాలు

### హార్ముజ్‌ను తెరవాలని ప్రధాని మోడీ పిలుపు

**లండన్, మే 5:** పశ్చిమాసియాలో మళ్లీ పరిస్థితులు ఉద్రిక్తంగా మారుతున్నాయి. అమెరికా, ఇరాన్ దాడులతో యుద్ధం మళ్లీ తీవ్రరూపం దాల్చుతున్న సంకేతాలు కనిపిస్తున్నాయి. తాజాగా యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ (యుఎఇ) లోని ఫుజైరా ఆయిల్ ఇండస్ట్రీ జోన్‌పై డ్రోన్ దాడులు జరిగాయి. దీంతో చమురు శుద్ధి కేంద్రాల్లో మంటలు చెలరేగాయి. ఈ ఘటనలో ముగ్గురు భారత పౌరులు గాయపడ్డారు. గాయపడిన పౌరులకు వైద్య సంరక్షణ అందేలా చూసేందుకు అబుదాబిలోని భారత రాయబార కార్యాలయం యుఎఇ అధికారులతో సమన్వయం చేసుకుంటోంది. ఈ ఘటనకు ఇరాన్ కారణమని యునైటెడ్ >>2

## హైకోర్టుకు ముగ్గురు కొత్త జడ్జిలు

**విజయవాడ,మే5,ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ హైకోర్టుకు ముగ్గురు కొత్త న్యాయమూర్తులను నియమించాలని సుప్రీంకోర్టు కొలీజియం నిర్ణయించింది. అందుకు సంబంధించిన సిఫార్సులను న్యాయశాఖకు సుప్రీంకోర్టు కొలీజియం పంపింది. ఈ సిఫార్సులను ఆమోదం కోసం రాష్ట్రపతి వద్దకు న్యాయశాఖ పంపింది. ఈ సిఫార్సులకు రాష్ట్రపతి ఆమోదం తెలుపుతూ త్వరలో ఉత్తర్వులు వెలువడనున్నాయి. ముగ్గురు జ్యుడీషియల్ అధికారులను న్యాయమూర్తులుగా పదోన్నతి కల్పిస్తూ సుప్రీం >>2



మంగళవారం మైనింగ్‌శాఖపై సమీక్ష జరుపుతున్న సీఎం చంద్రబాబు

# నాబార్డు రుణం

>> ప్రగతిలో వ్యవసాయం అందులోనూ... హార్టికల్చర్, ఆక్వాకల్చర్ కీలక పాత్ర పోషిస్తున్నాయని సీఎం అన్నారు.ఆక్వారంగానికి నాబార్డు అండగా నిలవాలన్నారు.దేశంలో అతి పెద్ద ఆక్వాహబ్‌గా ఏపీ నిలిచే దిశలో సహకారం అందించాలని కోరారు ఆక్వా ఉత్పత్తితో పాటు మార్కెటింగ్ అవకాశాలను పెంపొందించడానికి ఆర్థిక సహకారం అవసరమన్నారు దీనికి అవసరమైన పూర్తి సహకారాన్ని బ్యాంకులు, నాబార్డ్ అందించాలని సీఎం కోరారు. ఈ కార్యక్రమంలో నాబార్డు సీజీఎం ఎం.ఆర్. గోపాల్, జీఎం కెవిఎస్ ప్రసాద్, కెనరా, ఎస్బీఐ, ఎస్ఎల్‌బిసి, ఏపీజీబీ, ఏపీసీవోబీ బ్యాంకుల ప్రతినిధులు పాల్గొన్నారు.

**ఖనిజరంగంలో రూ. 1.90 లక్షల కోట్ల పెట్టుబడులు**

రాష్ట్రంలోని ఇనుప ఖనిజ నిల్వలను పూర్తిస్థాయిలో వినియోగించుకుని... అటు ఆదాయం, ఇటు పెద్దఎత్తున ఉపాధి అవకాశాలు లభించేలా కార్యాచరణ చేపట్టాలని అధికారులను ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు సూచించారు. గనుల శాఖపై క్యాంపు కార్యాలయంలో మంగళవారం ముఖ్యమంత్రి సమీక్ష నిర్వహించారు. సమీక్షలో మంత్రి కొల్లు రవీంద్ర, ప్రభుత్వ సలహాదారు సతీష్ రెడ్డి, గనుల శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ ముఖేష్ కుమార్ మీనా, ఏపీఎండీసీ వైస్ ఛైర్మన్, ఎండీ ప్రవీణ్ కుమార్, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు. రాష్ట్రంలో సుమారు 1,938 మిలియన్ టన్నుల వరకు ఐరన్ ఓర్ నిల్వలు కలిగి ఉండటంతో అధిక ఆదాయం పొందేందుకు అవకాశం ఉందని సమీక్షలో సీఎం అన్నారు. ఆర్సెలార్ మిట్టల్ నిప్పాన్ ఇండియా సంస్థ 17.8 మెట్రిక్ టన్నుల సామర్థ్యంతో ఉక్కు కర్మాగారం ఏర్పాటు చేస్తుందని, రాయలసీమలో జేఎస్‌డబ్ల్యు సంస్థ కూడా భారీ ప్లాంట్ ఏర్పాటు చేయనుందని సీఎం అన్నారు. 2035 నాటికి వీటి సామర్థ్యం ఏడాదికి 20 మెట్రిక్ టన్నులకు పైగా ఉంటుందన్నారు. ఈ నేపథ్యంలో రాష్ట్రంలో ఉక్కు ఉత్పత్తి సామర్థ్యం పెంచే దిశగా కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేయాలని అధికారులకు ముఖ్యమంత్రి సూచించారు. రాష్ట్రంలోని మొత్తం 17 ఐరన్ ఓర్ బ్లాకులు గాను... ఇప్పటికే కేటాయించబడిన మినహా, మిగిలిన బ్లాకులను వివిధ సంస్థలకు కేటాయించాలని అధికారులకు సీఎం స్పష్టం చేశారు. 2030 నాటికి ఏడాదికి 30 మెట్రిక్ టన్నులు, 2035 నాటికి ఏడాదికి 113 మె.టన్నుల ఇనుప ఖనిజం ఉత్పత్తి లక్ష్యంగా పనిచేయాలన్నారు. రానున్న రోజుల్లో ఐరన్ ఓర్ వినియోగం 4 రెట్లు పెరిగే అవకాశం ఉందని, రాష్ట్రాన్ని స్టీల్ హబ్‌గా తీర్చిదిద్దేందుకు ఇనుప ఖనిజం లభ్యత అద్భుత అవకాశంగా చెప్పారు. ఈ రంగంలో రూ.1.90 లక్షల కోట్ల పెట్టుబడులు, 1.52 లక్షల ఉద్యోగాలు సృష్టి జరుగుతుందని సీఎం అన్నారు. అలాగే, తక్కువ గ్రేడ్ మాగ్నటైట్ ఖనిజాన్ని ప్రాసెస్ చేయడానికి ప్రత్యేక విధానాన్ని రూపొందించాలని నిర్దేశించారు. ఖనిజాల అన్వేషణ వేగంగా చేపట్టడంతో పాటు, లీజుల అనుమతులు త్వరితగతిన మంజూరు చేసేలా అధికారులు దృష్టి పెట్టాలని సూచించారు.

# క్రికెట్ బెట్టింగ్ ముఠా గుట్టు రట్టు

>> తిమ్మయ్య, వయస్సు 45 సం,,లు, జెల్లిపల్లి గ్రామం, కంబదూరు మండలం. రాగవెంకట పవన్ కుమార్, వయస్సు 25 సం,,లు, శ్రీనివాసపురం గ్రామం, జంగారెడ్డి గూడెం మండలం, ఏలూరు జిల్లా. సుంకరవైన కిరణ్, వయస్సు 32 సం,లు, పిల్లలమర్రి గ్రామం, సూర్యపేట జిల్లా, తెలంగాణ రాష్ట్రం ( ప్రస్తుత నివాసం వనస్థలిపురం, రంగారెడ్డి జిల్లా, తెలంగాణ రాష్ట్రం.) రాపాక ప్రశాంత్, వయస్సు 33 సం,లు, కోటిలింగాల గ్రామం, వెలగటూరు మండలం, జగిత్యాల జిల్లా, తెలంగాణ రాష్ట్రం. గడ్డవలస మణ్నికఠ రాజ, వయస్సు 28 సం.లు. అజిత్ సింగ్ నగర్, విజయవాడ. పరారీలో ఉన్న నిందితులు : సచిన్ , కర్నాటక రాష్ట్రం. శివ, పిలిప్పిన్స్ .. ..స్వాధీనం చేసుకున్నవి : నగదు రూ. 19,70,500/, ఒక కారు, 4 బైకులు, 03 ల్యాప్ ట్యాప్ లు, 01 ట్యాబ్, 15 మొబైల్ ఫోన్స్, 1 పవర్ బ్యాంక్, 15 సిమ్ కార్డులు, 13 ఎటిఎం కార్డులు, 04 చెక్ బుక్ లు, 01 ఖాళీ బ్యాంకు పాస్ బుక్కు, 06 స్కానర్లు, 01 డ్రీమ్ ప్లే 1 బ్లూటూత్, 03 పెన్ డ్రైవులు, 02 కార్డ్ రీడర్స్, 100 డ్రీమ్ ప్లే 1 పబ్లిసిటి కార్డ్స్ , 03 కార్గో జీన్స్ ప్యాంట్లు...9 బ్యాంకుల్లో రూ. 18.20 లక్షల ఫ్రీజ్ చేసారు. ప్రస్తుతం అరెస్టయిన ఈ 10 మంది సభ్యులు కూడా పిలిప్పిన్స్ కేంద్రంగా అంతర్జాతీయ నిషేధిత ఆన్లైన్ గేమింగ్ నిర్వహిస్తున్న శివ ముఠాకు చెందిన వారు. వారి ద్వారా మూల్ అక్కౌంట్లు...వారి పాస్ బుక్కులు మరియు సిమ్ కార్డులను సేకరించి ఢిల్లీ కేంద్రంగా పని చేయు తన ముఠాలోని సభ్యుల ద్వారా సదరు సిమ్ కార్డులను పిలిప్పిన్స్ దేశానికి కార్గో జీన్స్ పాంట్ల ద్వారా తెప్పించుకుంటాడు. పిలిప్పిన్స్‌లోని మాకాటి మెట్రో మనిలా అను ప్రదేశాన్ని కేంద్రంగా చేసుకొని నిషేధిత డ్రీమ్ ప్లే 1 యాప్ ద్వారా మూడు సంవత్సరాల నుండి ఆన్లైన్‌లో క్యాషినో, రోలెంట్, డ్రాగన్, మోనోపోలో, క్రికెట్ బెట్టింగ్, ఇతర నిషేధిత గేములను ఆడిస్తూ అక్రమ సంపాదనకు పాల్పడుతున్నారు. క్రికెట్ బెట్టింగ్ లావాదేవీలు అన్నీ దాదాపుగా ఫోన్ పే ద్వారా కొనసాగిస్తున్నారు. ఇందులో భాగంగానే ఇన్స్టాగ్రాం ద్వారా శివకు...తలారి మధుకు మూడేళ్ల కిందట పరిచయం ఏర్పడింది. ఆన్లైన్ క్రికెట్ బెట్టింగ్ నిర్వహణకు సహకరిస్తే తనకు వచ్చే అమోంటులో 60 శాతం తను తీసుకుని మిగితా 40 శాతం ఏజంట్లుగా ఉంటే మీ ఖాతాల్లో వేస్తానని శివ చెప్పడంతో మధు అంగీకరించాడు. దీంతో తలారి మధు స్థానికంగా ఉన్న వేపరాళ్ల మహమ్మద్,షేక్ బాబ్జాన్, షేక్ రోషన్ వలీ, మాకొడికి శ్రీనివాసులు, తిమ్మయ్యలను సిద్ధం చేసుకున్నాడు. పవన్ కుమార్, కిరణ్, ప్రశాంత్, మణికంఠరాజలను జత చేసుకుని వీరంతా కలిసి ముఠాగా ఏర్పడ్డారు. వీరందరు కూడా సులువుగా డబ్బు సంపాదించాలని భావించి నిషేధిత ఆన్లైన్ డ్రీమ్ ప్లే 1 యాప్ ద్వారా గేమింగ్‌కు పాల్పడుతున్నారు.

# విజయ్‌కి కాంగ్రెస్ మద్దతు!

>> పార్టీ లోక్‌సభా పక్ష నాయకుడు ఎంపి రాహుల్ గాంధీ సుదీర్ఘంగా ఫోన్‌లో చర్చలు జరిపారని పార్టీనేతలుసైతం చెపుతున్నారు. కాంగ్రెస్ పార్టీ ఈ ఎన్నికల్లో ఐదుస్థానాలు గెలిచిన సంగతి తెలిసిందే. ఇప్పటికే కాంగ్రెస్ఎమ్మెల్యేలు, పలువురు అన్నాడిఎంకె ఎమ్మెల్యేలు విజయ్‌తో టచ్‌లోకి వచ్చినట్లు తెలుస్తోంది. డిఎంకె మద్దతు ఇచ్చేందుకు నోచెప్పిన తర్వాత ఎఐఎడిఎంకె మాత్రం తన స్పష్టమైన వైఖరిని వెల్లడించలేదు. ఆపార్టీకి 47 స్థానాలు దక్కాయి. ఇవికాకుండా పిఎంకె నాలుగు, ఐయుఎంఎల్‌కు రెండు, విసికెకు రెండు స్థానాలు దక్కాయి. ఈపార్టీలకు కేబినెట్‌లో స్థానం కల్పించడంద్వారా ఐదేళ్ల ప్రభుత్వాన్ని సునాయాసంగా నెగ్గుకురావచ్చని టివికె పార్టీ సీనియర్లు తమ అంచనాలను విజయ్‌కు వివరించారు. ఇప్పటికే రాష్ట్ర గవర్నర్‌కు లేఖరాస్తూ తమను ప్రభుత్వం ఏర్పాటుకు ఆహ్వానించాలని, అసెంబ్లీలో తమ బలం నిరూపించుకుంటామని విజయ్ లేఖను ఆన్‌లైన్‌లో పంపించారు. అంతేకాకుండా బుధవారం గవర్నర్‌ను స్వయంగా కలిసేందుకు కూడా విజయ్ అపాయింట్‌మెంట్ తీసుకున్నారు. 15రోజులు వ్యవధిని కోరి అసెంబ్లీలో బలం నిరూపించుకుంటామని ఘంటాపథంగా గవర్నర్‌కు వివరించారు. గురువారం చెన్నైలోని నెహ్రూ స్టేడియంలో ప్రమాణ స్వీకారం జరుగుతుందని సమాచారం.

**టివికె శాసనసభా పక్ష నేతగా విజయ్ ఏకగ్రీవం**

తమిళగ వెట్రి కళగం టివికె శాసనసభాపక్ష నేతగా ఆ పార్టీ అధినేత, నటుడు విజయ్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల్లో టివికె 108 స్థానాలతో అతి పెద్ద పార్టీగా అవతరించిన సంగతి తెలిసిందే. గెలుపొందిన ఆ పార్టీ ఎమ్మెల్యేలు ఇవాళ చెన్నైలోని పనయ్యూర్ పార్టీ కార్యాలయంలో సమావేశం అయ్యారు. ఈ భేటీకి పార్టీ అధినేత విజయ్, జనరల్ సెక్రటరీ ఆధవ్ అర్జునతో పాటు పలువురు సీనియర్ నేతలు హాజరయ్యారు. ఈ సమావేశం ముగిశాక విజయ్ తన నివాసానికి వెళ్లిపోయారు.

# ఆర్బీ చౌదరి ప్రమాదంలో మృతి

>> ఎన్నో చిత్రాలు నిర్మించారు. అనేక సినిమాలను పంపిణీచేసారు. రంగం ఫేమ్ హీరో జీవా, ఆర్బీ చౌదరి తనయుడు. మరో తనయుడు రమేష్ విద్యార్థిచిత్రంలో హీరోగా నటించారు. వీరితోపాటే మరో ఇద్దరు కుమారులున్నారు. మొత్తం నలుగురు సంతానం. రాజస్థానీ అయిన ఆర్‌బి చౌదరి 1950లో మద్రాసులో జన్మించారు. పూర్తిపేరు రతన్‌లాల్‌భగత్‌రామ్‌చౌదరి, సినిమాల్లోకి రాకముందు స్టీల్, జ్యుయెలరీ ఇతర వ్యాపారాలు నిర్వహించారు. ఆయన తొలిచిత్రం ఆదిపాపమ్ మళయాళంలోనిర్మించారు. 1988లో విడుదలయిన ఈ చిత్రంలో ఆయన వరుసగా చిత్రాలు నిర్మించారు. 1990లో పుదువసంతంతో కోలివుడ్‌లోప్రవేశించారు. నవవసంతం పేరుతో తెలుగులో రీమేక్‌చేసారు. సుస్వాగతంతో ఘనవిజయం సాధించారు. ఆ తర్వాత సూర్యవంశం, రాజా, శ్రీను, నువ్వు వస్తావని, నిన్నేప్రేమిస్తా, ప్రియమైన నీకు, శివరామరాజు, గోరింటాకు, సంక్రాంతి ఇలా కుటుం సమేత చిత్రాలక కేరాఫ్‌గా నిలిచారు. శుభాకాంక్షలు లాంటి హిట్‌సినిమాలకు సమర్పకునిగా కూడా ఉన్నారు. తెలుగులో ఎక్కువగా రీమేక్ సినిమాలతోనే పాపులర్ అయ్యారు. తనకు తమిళం బాగా వచ్చని తొలుత కోలివుడ్‌లోనిర్మించి వాటిని తెలుగు ప్రేక్షకులకు నచ్చితే రీమేక్‌చేస్తుంటానని చెప్పేవారు. సూపర్‌గుడ్ ప్రొడక్షన్స్, సూపర్‌గుడ్ కంబైన్స్, మెగా సూపర్‌గుడ్‌ఫిలిమ్స్ బ్యానర్ల పేర్లు మారినా తన సినిమాల్లోని వినోదం పాళ్లను ఎక్కడా తగ్గించలేదు. ఆయన నిర్మాణంలో గత ఏడాది 99వ సినిమాగా మకుటం ప్రారంభించారు. ఈ చిత్రంలో విశాల్ హీరో. భార్య మహజీన్‌తోపాటు జీవా, రమేష్, అశోక్ మరోకుమారుడున్నారు.

# 'సుప్రీం'కు మరో నలుగురు జడ్జిలు

>> జరిగిన కేబినెట్ సమావేశంలో సుప్రీంకోర్టు న్యాయమూర్తుల సంఖ్య సవరణ బిల్లు 2026ను పార్లమెంటులోప్రవేశపెట్టడంద్వారా ఉప్రీంకోర్టు న్యాయమూర్తుల సంఖ్య చట్టం 1956ను సవరించేందుకు నిర్ణయించారు. ప్రస్తుతం ఉన్న 33 సంఖ్యకు మరో నలుగురిని పెంచి 37కి చేర్చాలని నిర్ణయించారు. న్యాయమూర్తుల సంఖ్య పెరగడంవల్ల సుప్రీంకోర్టు మరింత సమర్థవంతంగాపనిచేసి, ప్రజలకు త్వరితగతిన న్యాయం అందించేందుకు అవకాశం ఉంటుంది. న్యాయమూర్తులతోపాటు వారి సహాయక సిబ్బంది జీతభత్యాలు ఇతర సౌకర్యాలకు అయ్యే ఖర్చును భారత సంఘటిత నిధినుంచే భరిస్తారు. రాజ్యాంగంలోని ఆర్టికల్ 124 (1)లో భారతదేశానికి ఒక సుప్రీంకోర్టు ఉంటుంది. దీనిలో భారత ప్రధాన న్యాయమూర్తితో పాటు పార్లమెంటు చట్టం ద్వారా ఎక్కువ సంఖ్యను నిర్దేశించే వరకు ఏడుగురికి మించకుండా ఇతర న్యాయమూర్తులు ఉంటారని ఆనాడు పొందుపరిచారు. భారత సుప్రీంకోర్టు న్యాయమూర్తుల సంఖ్యను పెంచేందుకు 1956లో ప్రత్యేకంగా సుప్రీంకోర్టు (న్యాయమూర్తుల సంఖ్య) చట్టాన్ని రూపొందించారు. గరిష్ఠంగా న్యాయమూర్తుల సంఖ్య (భారత ప్రధాన న్యాయమూర్తిని మినహాయించి) 10గా ఉండాలని ఈ చట్టంలోని సెక్షన్ 2 నిర్దేశించింది. 1960 నాటి సుప్రీంకోర్టు (న్యాయమూర్తుల సంఖ్య) సవరణ చట్టం ద్వారా సుప్రీంకోర్టు న్యాయమూర్తుల సంఖ్య 13కి, 1977 నాటి సుప్రీంకోర్టు (న్యాయమూర్తుల సంఖ్య) సవరణ చట్టం ద్వారా 17కి పెంచారు. భారత ప్రధాన న్యాయమూర్తిని మినహాయించి పనిచేస్తున్న న్యాయమూర్తుల సంఖ్యను 15 మందికే పరిమితం చేస్తూ క్యాబినెట్ నిర్ణయం తీసుకుంది. ఆ తర్వాత భారత ప్రధాన న్యాయమూర్తి విజ్ఞప్తి మేరకు 1979 చివర్లో ఈ పరిమితిని ఎత్తివేశారు. సుప్రీంకోర్టు (న్యాయమూర్తుల సంఖ్య) సవరణ చట్టం 1986 ద్వారా భారత ప్రధాన న్యాయమూర్తిని మినహాయించి న్యాయమూర్తుల సంఖ్యను 17 నుంచి 25కి పెంచారు. తదనంతరం సుప్రీంకోర్టు (న్యాయమూర్తుల సంఖ్య) సవరణ చట్టం 2008 ద్వారా ఈ సంఖ్యను 25 నుంచి 30కి పెంచారు. చివరిగా 2019 నాటి సుప్రీంకోర్టు (న్యాయమూర్తుల సంఖ్య) సవరణ చట్టం ద్వారా న్యాయమూర్తుల సంఖ్యను 30 నుంచి 33కి పెంచారు. తాజాగా ఈ సంఖ్యను 37కి పెంచాలని నిర్ణయించారు.

# కొత్త జడ్జిలు

>> కోర్టు కొలీజియం తాజాగా నిర్ణయం తీసుకుంది. న్యాయమూర్తులుగా సునీత గంధం, ఆలపాటి గిరిధర్, సి.హెచ్.పురుషోత్తమ కుమార్ లను నియమించాలని నిర్ణయించింది. దాంతో ప్రస్తుతం జ్యుడీషియల్ అధికారుల కేడర్‌లో ఉన్న ఈ ముగ్గురిని హైకోర్టు న్యాయమూర్తులుగా ప్రమోషన్ కల్పించనున్నట్లు అయింది. వీరి నియామకంతో ఎపి హైకోర్టులో న్యాయమూర్తుల సంఖ్య పెరగనుంది.

## వారం - వర్జ్యం

06-05-2026, బుధవారం
శ్రీ పరాభవ నామ సంవత్సరం,
వైశాఖమాసం, ఉత్తరాయణం
వసంత ఋతువు, కృష్ణపక్షం, కృత్తిక కార్తె
చవితి ఉ.7.51, మూల మ.3.53
వర్జ్యం : మ.2.05-మ.3.53,రా.2.37-తె.4.24
దు.ఉ.11.38-మ.12.29
శుభసమయం : ఉ.8.30-9.30
రాహుకాలం - మ.12.00-1.30

## వార్తాఫలం

**మేషం:** కార్యాలయములో మీ గౌరవ ప్రతిష్ఠలు పెంపొందుతాయి. ఇంటర్వ్యూలలో విజయం సాధిస్తారు.

**వృషభం:** వ్యాపారంలో నూతన అంశాలను ప్రవేశపెట్టి తద్వారా అనుకూల ఫలితాలు సాధిస్తారు.నూతన విద్యావకాశాలు కలవు.

**మిథునం:** మీకు అనుకూలంగా వ్రాయబడిన దస్తావేజులో ముఖ్యమైన పత్రాలలో కొన్ని లోపాలను గమనిస్తారు. వాహనసౌఖ్యం.

**కర్కాటకం :** ఇష్టపడి కొనుగోలు చేసిన వాటిని తిరిగి మార్పు చేయాలని యోచిస్తారు. సాంకేతిక విద్యలపై ఆసక్తి చూపుతారు.

**సింహం:** బంధుగణం సలహాలు, పోరు విసుగు కలిగిస్తాయి. ఉద్యోగంలో పనిభారం అధికమవుతుంది. కొత్తమిత్రుల కలయిక.

**కన్య :** రకరకాల సమస్యలు ఉన్నప్పటికీ అన్నింటా అనుకూల ఫలితాలు సాధిస్తారు. శుభవార్త శ్రవణం చేస్తారు.వస్త్రలాభం.

**తుల :** ఎవరు ఆప్తులో ఎవరు నిజమైన హితులలో తేల్చుకోలేరు. ఇంటా బయటా ప్రోత్సాహకరంగా ఉంటుంది.

**వృశ్చికం:** ధనమే అన్నింటికీ మూలమని రూఢీ చేసుకుంటారు. ముఖ్యమైన వ్యవహారాలు సకాలంలో పూర్తిచేస్తారు.

**ధనుస్సు:** ఆస్తి వివాదాల నుండి బయట పడతారు. ఋణాల ద్వారా అందుకున్న ఆదాయాన్ని శుభకార్యాలకే వినియోగిస్తారు.

**మకరం:** ఎంత పనిచేసినా సవతి ప్రేమ చూపే ఉన్నతాధికారుల వైఖరి కొంత నిరాశకు గురి చేస్తుంది.

**కుంభం:** మనపని మనం చేసుకుపోతే ఏ నాటికి ఫలితాలు అనుకూలంగానే ఉంటాయని భావిస్తారు.ఆవిధంగానే ప్రవర్తిస్తారు.

**మీనం :** మీ మంచితనంతో వ్యతిరేక వర్గమును అనుకూలంగా మార్చుకుంటారు. ఆరోగ్యం విషయంలో జాగ్రత్త వహించండి.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్



దివంగత మాజీ సిఎం నాదెండ్ల భాస్కరరావుకు మంగళవారం నివాళి అర్పిస్తున్న డిసిఎం పవన్ కళ్యాణ్

# మాజీ సిఎం నాదెండ్లకు డిసిఎం పవన్ నివాళులు

**విజయవాడ,మే5,ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్, శస్త్రచికిత్స అనంతరం పూర్తిస్థాయిలో కోలుకున్నాక తొలిసారిగా మంగళవారం బయటకు వచ్చారు. ఇటీవల దివంగతులైన ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి నాదెండ్ల భాస్కరరావుకు ఆయన నివాళులర్పించారు. హైదరాబాద్‌లోని నాదెండ్ల నివాసానికి వెళ్లిన పవన్, భాస్కరరావు చిత్రపటానికి పుష్పాంజలి ఘటించారు.గత నెల 22న నాదెండ్ల భాస్కరరావు కన్నుమూసారు.. ఆ సమయంలో పవన్ కల్యాణ్ సైనస్ సమస్యకు శస్త్రచికిత్స చేయించుకుని విశ్రాంతి తీసుకుంటున్నారు. దీంతో ఆయన అంత్యక్రియలకు హాజరుకాలేకపోయారు. అయితే, వార్త తెలిసిన వెంటనే భాస్కరరావు కుమారుడు, రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్‌కు ఫోన్‌లో పరామర్శించారు. తాజాగా ఆరోగ్యం కుదుటపడటంతో వైద్యుల సూచన మేరకు మంగళవారం ఆయన నేరుగా సహచర మంత్రి నాదెండ్ల మనోహర్‌ను, ఆయన కుటుంబ సభ్యులను కలిసి పరామర్శించి ధైర్యం చెప్పారు. చాలా రోజుల తర్వాత పవన్ కల్యాణ్ మళ్లీ సాధారణ స్థితిలో కనిపించడంతో జనసేన కార్యకర్తలు, ఆయన అభిమానులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# గెడ్డవలసలో పిడుగుపాటుకు ముగ్గురు మహిళలు మృతి

**రాజాం (విజయనగరం జిల్లా) మే 5 ప్రభాతవార్త :** రాజాం మండలం గెడ్డవలస గ్రామానికి చెందిన ముగ్గురు మహిళలు పిడుగు పాటుకు మృతి చెందారు.మృతి చెందిన ముగ్గురు మహిళలలో ఇద్దరు ఒకే కుటుంబానికి చెందిన తోటి కోడళ్ళు కావడంతో గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి. మృతి చెందిన మహిళలు పైల రాము (45) మజ్జి అప్పల నరసమ్మ(50) మజ్జి సత్తెమ్మ (55)గా గుర్తించారు. ఈ ముగ్గురు పొలంలో దొండకాయలు ఏరుతుండగా ఈ సంఘటన చోటు చేసుకుంది.అకాల వర్షాలకు వ్యవసాయ కూలీలు ఈ ముగ్గురు మహిళలు మృతి చెందడంతో గ్రామంలో విషాదఛాయలు చోటు చేసుకున్నాయి.

# నెల్లూరులోనే టిడిపి మహానాడు

**విజయవాడ,మే5,ప్రభాతవార్తప్రతినిధి:** టిడిపి మహానాడు కార్యక్రమాలు నెల్లూరు జిల్లాలో మే 27 నుండి 29 వరకు జరగనున్నాయి,ఆ మేరకు టిడిపి అధిష్టానం అధికారికంగా నిర్ణయం తీసుకుంది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పురపాలక పరిపాలన మరియు పట్టణాభివృద్ధి శాఖ మంత్రి పి. నారాయణ, ఆంధ్రప్రదేశ్ వక్ఫ్ బోర్డు చైర్మన్ అబ్దుల్ అజీజ్ సోమవారం నెల్లూరు జిల్లా కొడవలూరు మండలంలోని ఇఫ్కో కిసాన్ స్పెషల్ ఎకనామిక్ జోన్‌ను సందర్శించారు. ఏర్పాట్లను వారు క్షేత్రస్థాయిలో పరిశీలించారు. నెల్లూరు జిల్లాలో మహానాడు నిర్వహించడం ఇదే తొలిసారి.కొడవలూరు మండలంలోని ఇఫ్కో కిసాన్ సెజ్‌లో మహానాడు జరగనుంది. మొత్తం 2,776 ఎకరాల సెజ్ భూమిలో, సుమారు 150 ఎకరాల స్థలాన్ని ఈ మూడు రోజుల వేడుక కోసం సిద్ధం చేస్తున్నారు.

# విశాఖ రైల్వే జోన్ సాకారం.. నెరవేరిన ఉత్తరాంధ్ర కల

## కేంద్ర గెజిట్ విడుదలపై పల్లా శ్రీనివాసరావు హర్షం

**గాజువాక,మే 5,ప్రభాతవార్త:** ఉత్తరాంధ్ర ప్రజల దశాబ్దాల కల, చిరకాల వాంఛ అయిన 'విశాఖ రైల్వే జోన్' ఎట్టకేలకు వాస్తవరూపం దాల్చింది. విశాఖపట్నం కేంద్రంగా 'సౌత్ కోస్ట్ రైల్వే జోన్' (దక్షి ణ తీర రైల్వే) ఏర్పాటు చేస్తూ కేంద్ర ప్రభుత్వం గెజిట్ విడుదల చేయడం పట్ల టిడిపి రాష్ట్ర అధ్యక్షుడు, గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు హర్షం వ్యక్తం చేశారు. మంగళవారం ఆయన ఒక ప్రకటన విడుదల చేస్తూ, ఇది ఉత్తరాంధ్ర ప్రజల పోరాట పటిమకు దక్కిన గౌరవమని అభివర్ణించారు.ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు విజన్, పట్టుదల వల్లే ఈ చారిత్రాత్మక ఘట్టం సాధ్యమైందని పల్లా పేర్కొన్నారు. 2024లో కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే, సీఎం చంద్రబాబు ప్రత్యేకంగా దృష్టి సారించి భూసేకరణ సమస్యలను యుద్ధప్రాతిపదికన పరిష్కరించారని గుర్తుచేశారు. ప్రధాని మోడీ, రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్‌లతో నిరంతరం సంప్రదింపులు జరిపి, పరిపాలనాపరమైన అడ్డంకులను తొలగించడంలో ఆయన కీలక పాత్ర పోషించారని కొనియాడారు.మే 4న వెలువడిన గెజిట్ ప్రకారం.. జూన్ 1 నుంచి విశాఖ కేంద్రంగా జోన్ కార్యకలాపాలు ప్రారంభం కానున్నాయి. విజయవాడ, గుంటూరు, గుంతకల్లు డివిజన్లు ఈ జోన్ పరిధిలోకి వస్తాయని పల్లా వివరించారు. రైల్వే జోన్ రాకతో ఉత్తరాంధ్రలో వేలాది మందికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు మెరుగుపడతాయని, కొత్త రైలు మార్గాలు, స్టేషన్ల ఆధునీకరణతో విశాఖ దేశంలోనే అతిపెద్ద రైల్వే హబ్‌గా మారుతుందని ధీమా వ్యక్తం చేశారు.

# దేవాదాయశాఖ అసిస్టెంట్ కమిషనర్ శాంతి రిమాండ్ పొడిగింపు

**విజయవాడ.మే 5,ప్రభాతవార్తప్రతినిధి:** దేవాదాయశాఖ అసిస్టెంట్ కమిషనర్ శాంతి రిమాండ్ ముగిసింది. అధికారులు శాంతిని విజయవాడ ఎసిబి కోర్టులో హాజరుపరచగా, శాంతి రిమాండ్‌ను ఈ నెల 19కి పొడిగిస్తూ ఉత్తర్వులు ఇచ్చింది. అనంతరం అధికారులు శాంతిని విజయవాడ జిల్లా జైలుకు తరలించారు. ఆదాయానికి మించి ఆస్తులున్నాయని శాంతి విజయవాడ,గుంటూరుల్లోని శాంతి ఇళ్లలో తనిఖీ చేసిన ఆమెను పోలీసులు అరెస్ట్ చేసారు.కోర్టు ఆమెకు రిమాండ్ విధించింది.ఇక ఈ కేసులో ఎసిబి ఇప్పటికి శాంతిని రెండు పర్యాయాలు కస్టడీకి తీసుకుని విచారించింది.ఈ విచారణలో తన ఆస్తులు సక్రమమని వాదించినట్లు అధికారులు తెలిపారు.మరో పక్క శాంతి బెయిల్ పిటిషన్ ఇటీవల కోర్టు తిరస్కరించింది.

# పోలీసు కస్టడీలో అనంతబాబు విచారణ

>> సర్పవరం పోలీస్ స్టేషన్‌కు తీసుకువచ్చారు. సాక్షులను బెదిరించడం, ఆధారాలను తారుమారు చేసేందుకు ప్రయత్నించారనే అభియోగాలపై లోతుగా విచారించాల్సిన అవసరం ఉందని పోలీసులు కోర్టును కోరారు. దీనికి స్పందించిన మొబైల్ కోర్టు అనంతబాబును 24 గంటల పాటు పోలీస్ కస్టడీకి అప్పగిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. తుని రూరల్ సీఐ చెన్నకేశవరావు ఆధ్వర్యంలో అనంతబాబు విచారణ జరిగింది. సాక్షులకు ఫోన్ చేసి బెదిరించినట్లు వచ్చిన ఆరోపణలపై పోలీసులు ఆయనను ప్రశ్నించారు. ఇప్పటికే ఆయన ఫోన్‌ను స్వాధీనం చేసుకున్న పోలీసులు కాల్ డేటా ఆధారంగా కీలక ఆధారాలను సేకరించే పనిలో పడ్డారు. కస్టడీ ముగిసిన అనంతరం జైలుకు తరలించారు. బుధవారం తిరిగి ఆయనను కోర్టులో ప్రవేశపెట్టి రాజమహేంద్రవరం జైలుకు తరలించనున్నారు.

# భూ సమస్యలకు త్వరలోనే పరిష్కారం

>> విలేకరులతో మాట్లాడుతూ.. క్రడాకు కొత్త కమిషనర్‌గా విజయ రామరాజు ఇటీవలే బాధ్యతలు స్వీకరించారు.. నూతన కమిషనర్‌కు రాజధాని సంబంధిత పలు అంశాలపై అవగాహన కల్పించడంలో భాగంగా సమీక్ష నిర్వహించుకున్నాము. పెండింగ్లో ఉన్న కొన్ని గ్రామ కంఠాల సమస్యలు, కొన్ని ఎఫ్ఎస్ఐ, గ్రామాల్లోని మౌలిక వసతులు, తదితరాంశాలపై అధికారులు గ్రౌండ్ లెవెల్ కు స్వయంగా వెళ్లి పరిశీలిస్తే స్థానిక సమస్యలు తెలుస్తాయి అని ఈరోజు మాట్లాడామన్నారు.పురపాలక శాఖా మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ ఈ సమావేశంలో.. గ్రామాల్లో మౌలిక వసతుల కల్పన, స్మశానాల ఏర్పాటు తదితర సౌకర్యాలు కల్పించే విధంగా కొత్త కమిషన్‌తో కలిసి అందరం చర్చించామని వెల్లడించారు..రాజధాని పరిధిలోని 29 గ్రామాలలో సమావేశాలు ఏర్పాటు చేయాలని, తద్వారా స్థానిక సమస్యలు అర్థం అవుతాయని కమిషనర్ గారికి త్రిసభ్య కమిటీ తెలియజేసింది... ఏదైతే పాలసీని ఏర్పాటు చేశామో, దాని ప్రకారమే సమస్యలకు పరిష్కరిస్తాము తప్ప, వ్యక్తిగతంగా ఎవరికి ఎలాంటి ప్రయోజనం చేయకూడదు.ఎమ్మెల్యే శ్రావణ్ కుమార్ మాట్లాడుతూ . పార్లమెంట్ అసెంబ్లీ సమావేశాల కారణంగా త్రీ మెన్ కమిటీ సమావేశం జరిగి రెండు నెలలు గడిచింది. రోడ్ల నిర్మాణాల వల్ల ఇళ్ళు కోల్పోతున్న వారికి ఎన్ఎస్‌పి పాలసీ ద్వారా ఎన్‌హెన్స్ చేయాలని చర్చించామన్నారు.ఆ రోజు వరకు సంబంధించిన కమిటీ గ్రామ కంఠాలకు సంబంధించి, ఎవరికి ఎలాంటి ఇబ్బంది లేకుండా పరిష్కరించాలని చెప్పింది చర్చించాము.. స్మశానాలు, మంజూరైన మరికొన్ని మౌలిక వసతులను త్వరితగతిన పూర్తి చేయాలని మాట్లాడామన్నారు.

# విశాఖ కేంద్రంగా కొత్త రైల్వే జోన్

>> సికింద్రాబాద్ డివిజన్‌కు బదిలీ అయింది. రాయగడ నుంచి కొన్ని సెక్షన్లను విశాఖ డివిజన్‌లో కలుపుతూ ఉత్తర్వులు విడుదల చేసింది. తాజా ఉత్తర్వులతో రాయగడ డివిజన్‌లో ఇంతకు ముందున్న పలాసఇచ్ఛాపురం రైల్వే లైన్, ఇచ్ఛాపురందువ్వాడవిజయనగరం లైన్‌ను విశాఖ డివిజన్‌లో చేరాయి.నౌపడ పర్లాకిమిడి, బొబ్బిలిసాలూరు లైన్‌లు సింహాచలంవడ్లపూడి, విశాఖజగ్గయ్యపాలెం రైల్వేలైన్లను విశాఖ డివిజన్‌లో విలీనం చేశారు. కోరాపుట్-కిరండోల్ లైన్‌ను విశాఖ, రాయగడ డివిజన్లకు సంయుక్తంగా కేటాయించింది. ఈ మార్పులన్నీ జూన్ 1, 2026 నుంచి అమల్లోకి వస్తాయని నోటిఫికేషన్‌లో రైల్వే బోర్డు స్పష్టం చేసింది.2019 ఫిబ్రవరిలో విశాఖ జోన్ ఏర్పాటు పై కేంద్రం ప్రకటన చేసిన విషయం తెలిసిందే. అయితే కొన్ని కారణాల వల్ల తర్వాత రైల్వే జోన్ పనులు ముందుకు సాగలేదు. చివరికి 2025 జనవరిలో డీపీఆర్‌కు ఆమోదం తెలిపింది. అదే నెలలో జోనల్ కార్యాలయం భవన నిర్మాణానికి ప్రధాని నరేంద్ర మోడీ చేతుల మీదుగా శంకుస్థాపన చేశారు. తాజాగా కీలకమైన గెజిట్ నోటిఫికేషన్ రావడంతో అధికారిక కార్యకలాపాలు ప్రారంభం కానున్నాయి. ఆరిలోవలో దక్షి ణ కోస్తా రైల్వే శాశ్వత కార్యాలయ నిర్మాణం జరిగింది. విఎంఆర్‌డిఎ డెక్‌లోని 2 అంతస్తుల్లో సౌత్ కోస్ట్ జీఎం కార్యాలయం ఇప్పటికే సిద్ధంగా ఉంది. తాజా గెజిట్‌తో కార్యకలాపాలు ప్రారంభం కావాల్సి ఉంది.జోన్ కార్యకలాపాలకు కీలక అధికారుల నియామకం ఇప్పటికే పూర్తయింది. ప్రిన్సిపల్ చీఫ్ మెకానికల్ ఇంజినీర్, ప్రిన్సిపల్ చీఫ్ ఎలక్ట్రికల్ ఇంజినీర్, ప్రిన్సిపల్ చీఫ్ ఇంజినీర్, ప్రిన్సిపల్ చీఫ్ పర్సనల్ ఆఫీ సర్, ప్రిన్సిపల్ చీఫ్ ఫైనాన్షియల్ అధికారుల నియామకం పూర్తయింది. ఇతర డివిజన్ల నుంచి ఆప్షన్లుకోరగా 3,000మంది విశాఖ జీఎంకార్యాలయం పరిధిలో పని చేయడానికి ఆసక్తి వ్యక్తం చేశారు. జీఎం కార్యాలయంలో 1,200 మంది అవసరం ఉంది. అలాగే జోన్ అంతటా 17,000 మంది వరకు పని చేస్తారు.

# మళ్లీ మండుతున్న పశ్చిమాసియా

>> అరబ్ ఎమిరేట్స్ ఆరోపించింది. డ్రోన్ దాడిలో ముగ్గురు భారతీయులు గాయపడిన ఘటనపై భారత్ తీవ్రంగా స్పందించింది. పౌరులు, మౌలిక సదుపాయాలను లక్ష్యంగా చేసుకోవడం ఏ మాత్రం ఆమోదయోగ్యం కాదని పేర్కొంది. యుఎఇలోని ఓడరేవు నగరం ఫుజైరాపై జరిగిన దాడిని, అందులో ముగ్గురు భారత పౌరులు గాయపడటాన్ని ప్రధానమంత్రి నరేంద్ర మోడీ మంగళవారం తీవ్రంగా ఖండించారు. పౌరులను, కీలక మౌలిక సదుపాయాలను లక్ష ్యంగా చేసుకోవడం "ఆమోదయోగ్యం కాదు" అని ఆయన అన్నారు. ఈ క్లిష్ట సమయంలో భారత్ పక్షాన యుఎఇకి పూర్తి సంఘీభావం తెలుపుతున్నట్లు తెలిపారు. అన్ని సమస్యలను చర్చలు, దౌత్య మార్గాల ద్వారా శాంతియుతంగా పరిష్కరించుకోవాలని పునరుద్ఘాటించారు. ఈ మేరకు ఎక్స్‌లో ప్రధాని మోడీ పోస్ట్ చేశారు. విస్తృత భౌగోళిక రాజకీయ పరిణామాలను నొక్కిచెబుతూ, హార్ముజ్ జలసంధిని తెరిచి ఉంచడం ప్రాముఖ్యతను మోడీ ఉద్ఘాటించారు. సురక్షి తమైన, నిరాటంకమైన సముద్రయానం ప్రాంతీయ స్థిరత్వానికి, ప్రపంచ ఇంధన భద్రతకు కీలకమని ఆయన పేర్కొన్నారు. "శాశ్వత ప్రాంతీయ శాంతి, స్థిరత్వం, ప్రపంచ ఇంధన భద్రత కోసం హార్ముజ్ జలసంధి గుండా సురక్షి తమైన, నిరాటంకమైన నౌకాయానాన్ని నిర్ధారించడం అత్యంత కీలకం" అని ఆయన పేర్కొన్నారు. ముగ్గురు భారతీయులు గాయపడిన ఘటనపై భారత విదేశాంగ శాఖ తీవ్ర స్థాయిలో మండిపడింది.

"ముగ్గురు భారతీయుల గాయానికి కారణమైన ఫుజైరా దాడిని ఏమాత్రం అంగీకరించలేం. వెంటనే ఈ ఘర్షణలను విరమించుకోవాలని, పౌర మౌలిక సదుపాయాలు, అమాయక పౌరులను లక్ష ్యంగా చేసుకోవడం ఆపాలని కోరుకుతున్నాం" అని విదేశాంగ శాఖ అధికార ప్రతినిధి రణధీర్ జయస్వాల్ 'ఎక్స్'లో పోస్ట్ చేశారు. పశ్చిమాసియాలో శాంతి, స్థిరత్వం నెలకొనే దిశగా సాగే చర్చలు, దౌత్య విధానాలకు భారత్ పూర్తి మద్దతుగా నిలుస్తుందని విదేశాంగ శాఖ స్పష్టం చేసింది. అంతర్జాతీయ చట్టాలకు అనుగుణంగా హార్మూజ్ జలసంధి మీదుగా స్వేచ్ఛాయుత నౌకాయానం, వాణిజ్యం కొనసాగేలా చర్యలు తీసుకోవాలనీ కోరింది. ఈ సమస్యలన్నింటినీ శాంతియుతంగా పరిష్కరించుకునే దిశగా చేపట్టే చర్చలకు భారత్ సంపూర్ణ మద్దతు ప్రకటిస్తున్నట్లు స్పష్టం చేసింది. యుఎఇపై ఇరాన్ డ్రోన్ దాడిని ప్రపంచ దేశాలు ఖండించాయి. సమస్యల పరిష్కారానికి చర్చలే పరిష్కారమని జపాన్, ఐర్లాండ్, ఆస్ట్రియా, సౌదీ అరేబియా, జోర్డాన్ తదితర దేశాలు అభిప్రాయపడ్డాయి. పశ్చిమాసియాలో పరిస్థితిని చక్కదిద్దడానికి తాము సంబంధిత పక్షాలు, మధ్యవర్తిత్వ దేశాలు, పొరుగు దేశాలు, ఇతరులతో శిఖరాగ్ర స్థఆయిలో చర్చలు కొనసాగించామని పేర్కొన్నాయి. నిరంతర అవరసమైన దౌత్య ప్రయత్నాలు కొనసాగిస్తామని జపాన్ పద్రాని పేర్కొన్నారు.

6-5Pg3exHMNWJQECTR.qxd:6-5Pg3exHMNWJQECTR.qxd 1/1/02 6:45 AM Page 1



## గంగమ్మ విశ్వరూప స్థూపం అభిషేకంతో

# జాతర మహోత్సవం ఆరంభం



**తిరుమల, మే 5 ప్రభాతవార్త ప్రతినిధి:** రాయలసీమ జిల్లాల్లోనే వారంరోజులు జరిగే తాతయ్యగుంట గంగమ్మజాతరకు మంగళవారం ఉదయం ఆలయం ప్రాంగణంలోని విశ్వరూప స్థూపానికి విశేష అభిషేకంతో జాతర ఆరంభమైంది. ఉదయం ఆలయ అర్చకులు, అధికారులు శాస్త్రోక్తంగా మంత్రోచ్చరణలతో అమ్మవారి విశ్వరూప స్థూపానికి నీళ్ళు, పసుపు, కుంకుమ, కొబ్బరిజలం, తేనె, పంచామృతాలతో విశేషంగా అభిషేకం చేశారు. అనంతరం పసుపుకుంకుమలతో అలంకరించి భక్తులు మొక్కుగా తీసుకువచ్చిన సారెతో ఒడిబాలు గట్టారు. దీంతో అమ్మవారి జాతరకు శ్రీకారం పడింది. తిరుపతి గ్రామదేవతగా పూజలందుకుంటున్న తాతయ్యగుంట గంగమ్మ జాతరకు పటిష్ట ఏర్పాట్లు చేశారు. నేటి నుండి రోజుకోవేషంలో భక్తులు అమ్మవారిని దర్శించుకోవడం, గంగమ్మ రోజుకో అలంకరణలో భక్తులకు దర్శనమివ్వనున్నారు. మంగళవారం అర్ధరాత్రి జాతరకు చాటింపు వేశారు. తిరుపతి నగరజనం ఊరిపొలిమేర దాటకూడదని అర్థం, తిరుపతి రూరల్ అవిలాలలోని గంగమ్మ పుట్టింటి నుండి సారేను తీసుకురావడం చాటింపు. జాతర వేడుకల్లో వరుసగా బైరాగివేషం, బండవేషం, తోటివేషం, దొరవేషం, మాతంగివేషం, సున్నపుకుండలు వేషం, చివరగా 12వ తేదీ గంగజాతర వేడుకలు జరుగుతాయి. 13వ తేదీ వేకువజామున పేరంటాలు అమ్మవారి ప్రతిమను చంప నరకడంతో ముగుస్తాయి. ఆలయంలో ఏర్పాట్లు, క్యూలైన్లు, భక్తుల అనుమతి, వైద్యశిబిరాలు, తాగునీరు, పారిశుద్ధ్యం వంటి పనులు చేసేందుకు సిబ్బంది సిద్ధమయ్యారు. ఈ విశ్వరూప అభిషేకంలో తిరుపతి ఎమ్మెల్యే శ్రీనివాసులు దంపతులు, టిటిడి బోర్డు సభ్యరాలు పనబాక లక్ష్మి, టిడిపి నేత జెబి శ్రీనివాస్, గంగమ్మ ఆలయ పాలకమండలి ఛైర్మన్ నైనార్ మహేశ్‌యాదవ్, ఇఒ ఎ.జయకుమార్, సభ్యులు రుద్రకిశోర్, గుణ, భాగ్యవల్లీ, సుబ్రమణ్యం, వరలక్ష్మి, విమల, చంద్రశేఖర్, శ్యామల, మధులత, లక్ష్మణరావు, అర్చకుడు మురళీ, కూటమి పార్టీల నాయకులు పాల్గొన్నారు. తిరుపతి నగర డిఎస్పీ భక్తవత్సలం, క్రైమ్ డిఎస్పీ శ్యామ్‌సుందర్, సిఐలు రామకిశోర్, శ్రీనివాసులు, ఎస్ఐలు, పోలీసులు సిబ్బంది భారీ భద్రతలో నిమగ్నమయ్యారు.

## శేషాచలం మరింత పచ్చదనం పెంపు దిశగా అడుగులు

- 80శాతం పెంచాలనే సిఎం ఆదేశాలతో కార్యాచరణ

**తిరుమల, మే 5 ప్రభాతవార్త ప్రతినిధి:** దక్షిణ భారతదేశంలో రాయలసీమ జిల్లాల్లో విస్తారంగా విస్తరించిన శేషాచలం అడవులు పూర్తిస్థాయి పచ్చదనం పెంపొందించడానికి తిరుమల తిరుపతి దేవస్థానం అడుగులు వేస్తోంది. ఇందుకు ప్రత్యేక కార్యాచరణ రూపొందించింది. సప్తగిరుల్లో వెలసిన తిరుమలకొండలు ఏడాది పొడవునా మరింత పచ్చదనంతో యాత్రికులను, భక్తులను ఆకట్టుకునేలా తీర్చిదిద్దేందుకు ప్రణాళికలు రూపొందించాలని సిఎం చంద్రబాబునాయుడు ఆదేశాలు కూడా. ప్రస్తుతం శేషాచలం అడవుల్లోని తిరుమల ఏడుకొండల్లో ఉన్న పచ్చదనాన్ని అటవీశాఖ ద్వారా 68.14శాతం నుండి 80శాతానికి పెంచేందుకు నిర్ణయించారు. దశలవారీగా ఈ పనులు చేపట్టాల్సి ఉంది. 2047 విజన్‌తో ముందుకు వెళుతున్న రాష్ట్ర ముఖ్యమంత్రి ఆశయాలకనుగుణంగా, ఆయన సూచనల మేరకు 2025-26 సంవత్సరానికి రూ.1.74 కోట్లు కేవలం తిరుమల అడవుల్లో పచ్చదనం పెంచడానికి వ్యయం చేశారు. 2026-27 ఏడాదికి రూ.1.13కోట్లు, 2027-28 సంవత్సరానికి రూ.1.13కోట్లు ప్రభుత్వ అటవీశాఖకు నిధులు విడుదల చేసేందుకు టిటిడి నిర్ణయించింది. ఈ నిధులతో పూర్తిగా తిరుమలకొండలు పచ్చదనంతో కళకళలాడుతూ, యాత్రికులకు, పర్యావరణ ప్రేమికులకు, ట్రెక్కింగ్ చేసేవారిని ఆహ్లాదం కలిగించేలా, నిత్యం వస్తున్న భక్తులను మరింత ఆకట్టుకునేలా కొండలు మారనున్నాయి. శేషాచలం అడవుల్లోని ఏడుకొండలు శేషాద్రి, నీలాద్రి, గరుడాద్రి, అంజనాద్రి, వృషభాద్రి, నారాయణాద్రి, వెంకటాద్రిగా ఆధ్యాత్మికత ఉట్టిపడుతోంది. ఈ కొండలు అధిరోహించిన తరువాత కలియుగ ప్రత్యక్షదైవం శ్రీవేంకటేశ్వర స్వామి ఆనందనిలయం ఉంది. ఇలా భక్తులు రోడ్డుమార్గంలో గానీ, కాలినడకన అలిపిరి దారిలో వచ్చినపుడు ఈ ఏడుకొండలు ఎంతో ప్రాశస్త్యం సంతరించుకున్నాయి. 4,755 చదరపు కిలోమీటర్లు విస్తీర్ణంలో వ్యాపించిన



శేషాచలం అడవుల్లో ఏడుకొండలు పురాణాల కథనం ప్రకారం, ఆధ్యాత్మికంగా ప్రసిద్ధిచెందాయి. ఇప్పుడు పర్యావరణ ప్రేమికుడైన ముఖ్యమంత్రి చంద్రబాబు తిరుమల కొండలను పూర్తిస్థాయిలో పచ్చదనం నిండేలా చేయాలని ఆశయంగా నిర్దేశించారు. 1982లో రాష్ట్ర ముఖ్యమంత్రిగా అప్పటి బాధ్యతలు చేపట్టిన ఎన్టీరామారావు తిరుమలకొండల్లో వేలాది ఎకరాల్లో పచ్చనిచెట్లు కోసం శ్రీకారం చుట్టారు. హెలికాప్టర్ల ద్వారా విత్తనాలు చల్లించి పచ్చదనం నింపారు. ఆ తరువాత ముఖ్యమంత్రి చంద్రబాబు కూడా తిరుమలకొండలను మరింతగా పచ్చదనం పెంపొందించేలా స్వదేశీయ, విదేశీ మొక్కలు అభివృద్ధి చేయించారు. ఏడుకొండల్లో ఎన్నో రకాల ఔషధగుణాలున్న మొక్కలతోబాటు అరుదైన వృక్షసంపద, జంతు సంపద అభివృద్ధి చెందింది. మరీ ప్రత్యేకంగా అంతర్జాతీయంగా ఎంతో ఖ్యాతిచెందిన ఎర్రచందనం వనాలు అభివృద్ధి చెందాయి. తిరుమల అడవుల్లో ఎర్రచందనం వృక్షాలు కడప జిల్లా వరకు వ్యాపించి వున్నాయి. చిరుతపులులు, ఏనుగులు, జింకలు, దుప్పులు, ఎలుగుబంట్లు, హైనాలు, వానర జాతులు, సరీసృపాలు, పాములు ఇలా ఎన్నో ఉండటం విశేషం. ఏటా తిరుమలకొండల అభివృద్ధికి టిటిడి నిధులు వెచ్చిస్తున్నా ఈ ప్రత్యేక పథకం క్రింద రానున్న రెండేళ్ళలో సుమారు రూ.4 కోట్లు వెచ్చించనున్నారు. తిరుమల విజన్ 2047లో భాగంగా పచ్చదనం పెంపు కార్యరూపం దాల్చుకోనుంది. దీనివల్ల యాత్రికులకు ఆహ్లాదమేగాక ప్రకృతి పరంగా ఆకట్టుకునేలా చూడనున్నారు.

## తిరుమల సమాచారం



### తిరుమలలో మెరుగైన సేవలకు కొనసాగుతున్న అభిప్రాయసేకరణ

**తిరుమల, మే 5 ప్రభాతవార్త ప్రతినిధి:** తిరుమలకు రోజూ లక్షమంది వరకు వస్తున్న భక్తులకు సేవలను మరింత మెరుగుపరచడానికి ఉద్దేశించి విలువైన అభిప్రాయాలను భక్తుల నుండే టిటిడి సేకరిస్తోంది. వివిధ రకాల అభిప్రాయ సేకరణ సర్వేలను టిటిడి ప్రారంభించింది. శ్రీవారి సేవకులు ఆలయం ముందు, ఆలయం పరిసరాల్లో, అన్నప్రసాదం కాంప్లెక్స్, లడ్డూ కాంప్లెక్స్, సిఆర్ఓ తదితర ప్రాంతాల్లో ఎప్పటికప్పుడు అభిప్రాయాలు సేకరించి మరింత మెరుగైన సేవలందించేందుకు సిఎం చంద్రబాబునాయుడు పిలుపుమేరకు టిటిడి ఐవిఆర్ఎస్, వాట్సాప్, శ్రీవారి సేవకుల ద్వారా భక్తుల నుండి ఎప్పటికప్పుడు అభిప్రాయాలు సేకరిస్తోంది.
టిటిడి సాంకేతికంగా నిఘా పెట్టింది. తిరుమలలో వసతి సౌకర్యం ఎలా ఉంది. స్వామివారి దర్శనం బాగా జరిగిందా అనే ప్రశ్నలు శ్రీవారి సేవకులు భక్తులను అడిగి వారి నుండి అభిప్రాయం సేకరిస్తున్నారు. ఈ ఫీడ్‌బ్యాక్‌ను టిటిడి ఐటి విభాగానికి చేరవేస్తే ఏదేని తీవ్ర సమస్యలు ఉంటే అక్కడ నుండి అధికారులకు అందుతుంది. క్షేత్రస్థాయిలో ఇఒ, అదనపు ఇఒ చేపట్టాల్సిన మార్పులు, మరింత మెరుగైన సౌకర్యాలు కల్పించేందుకు కార్యాచరణ అమలుచేస్తారు. కొండకు చేరుకున్న భక్తులు తొలుత వసతి కోసం, ఆ తరువాత స్వామివారి దర్శనం కోసం క్యూలైన్లలో నిరీక్షించే సమయంలో ఎదురయ్యే సమస్యలు, సౌలభ్యంగా ఉన్న సేవలు విధానం ప్రశ్నల రూపంలో శ్రీవారిసేవకులకు తెలియజేసే వీలుకలిగింది. లడ్డూప్రసాదాల నాణ్యత, రుచి, తరిగొండ వెంగమాంబ అన్నప్రసాదంలో అన్నప్రసాదాలు వడ్డన, ఇంకా మార్పులు తదితర అంశాలపై సూచనలు, సలహాలు తీసుకుంటూన్నారు. భక్తులు కూడా నిర్మోహమాటంగా తమ అభిప్రాయాలు వెల్లడించే అవకాశం కలిగింది. ఐవిఆర్ఎస్, వాట్సాప్ (9399399399), ఈ సర్వే, శ్రీవారి సేవకుల ద్వారా అభిప్రాయ సేకరణ తీసుకోవడమేగాక 17అంశాలపై భక్తులు తమ అభిప్రాయాలు చెప్పడానికి వీలుగా క్యూఆర్ కోడ్ స్కానింగ్ కోసం ఓ యాప్‌ను అందుబాటులోకి తీసుకువచ్చారు. ఈ కోడ్‌యాప్‌ను తిరుమల కొండపై ప్రధాన కూడళ్ళలో, వసతికల్పన విచారణ కార్యాలయాల వద్ద ఏర్పాటుచేశారు. భక్తులు ఈ విధానంలో అభిప్రాయాలు, ఫిర్యాదులు, సలహాలు ఇస్తే టిటిడి ఉద్యోగులు, అధికారుల్లో బాధ్యతను పెంపొందించే విధంగా మారింది. ఇలా ప్రతిరోజూ తిరుమలకు వచ్చిన భక్తుల ద్వారా అభిప్రాయాలు తీసుకుని ఏ విభాగంలోనైనా లోటుపాట్లు, మార్పులు చేపట్టే విషయంలో చర్యలు తీసుకునే వెసలుబాటు కలిగింది.



ఆస్థాన మండపంలో సంకటహార చతుర్థి వ్రతంను నిర్వహిస్తున్న భక్తులు

### కాణిపాకంలో ఘనంగా సంకటహార చతుర్థి వ్రతం

- క్రిక్కిరిసిన ఆస్థాన మండపం

**కాణిపాకం, మే 5 ప్రభాతవార్త:** కాణిపాకం శ్రీ వరసిద్ధి వినాయకస్వామి దేవస్థానంలో మంగళవారం అంగారక సంకటహార చతుర్థి వ్రతంను అత్యంత ఘనంగా నిర్వహించారు. ప్రతి నెల పౌర్ణమి అనంతరం చతుర్థి రోజున సంకటహార చదుర్థి వ్రతంను నిర్వహిస్తుంటారు. ఈ మేరకు మంగళవారం అంగారక చతుర్థి వ్రతంను నిర్వహించారు. ఇందులో భాగంగా ప్రధాన ఆలయంలోని అలంకార మండపంలో సిద్ధి, బుద్ధి సమేత గణనాథ ఉత్సవమూర్తులను వుంచి వేద పండితుల మంత్రోచ్చారణల నడుమ ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అక్కడి నుండి మంగళ వాయిద్యాల నడుమ స్థానిక ఆస్థాన మండపంకు తీసుకువచ్చారు. అనంతరం అర్చకులు ఈ వ్రతంను శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సంకటహార చతుర్థి వ్రతంను నిర్వహించడం ద్వారా కలిగే ఫలితాలను భక్తులను వివరించారు. అనంతరం దేవస్థానం తరఫున తీర్థ ప్రసాదాలను అందజేశారు. వ్రతం నిర్వహించుకోవడానికి వివిధ ప్రాంతాల నుండి వచ్చిన భక్తులతో ఆస్థాన మండలం క్రిక్కిరిసింది. ఈ కార్యక్రమంలో ఆలయ డిప్యూటీ ఇఓ సాగర్‌బాబు, ఎఇఓ రవీంద్రబాబు, సూపరిటెండెంట్లు వాసు, కోదండపాణిలు, టెంపుల్ ఇన్స్‌పెక్టర్లు బాలాజీనాయుడు, రవిలు, వేదపండితులు, వివిధ ప్రాంతాల నుండి వచ్చిన భక్తులు పాల్గొన్నారు.

## రాజధాని గ్రామ కంఠాల సమస్యపై 15 రోజుల్లో స్పష్టత

### - రైతులతో సమావేశంలో సిఆర్‌డిఎ కమిషనర్ విజయరామరాజు

**విజయవాడ, మే 5 ప్రభాతవార్త ప్రతినిధి:** రాజధాని అమరావతి పరిధిలోని గ్రామాల్లో నుండి రోడ్లు వేయాల్సిన చోట్ల భూములకు సంబంధించి సేకరణకు రెండు నెలలు గడువు ఇస్తున్నామని, అప్పట్లోపు రైతులు సిద్ధపడి ముందుకు రాకపోతే తరువాత అవార్డు చేస్తామని సిఆర్‌డిఎ కమిషనర్ విజయరామ రాజు తెలిపారు. రాజధాని మాస్టర్ ప్లానులో భాగంగా గ్రామాల్లో రోడ్లు వేస్తున్న నేపథ్యంలో భూములు కోల్పోయే వారితో కమిషనర్ విజయరామరాజు రాయపూడి సిఆర్‌డిఎ కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. సుమారు రెండుగంటలపాటు జరిగిన సమావేశంలో రైతులు లేవనెత్తిన అనేక ప్రశ్నలకు ఆయన సమాధానం చెప్పారు. అనంతరం మాట్లాడుతూ ప్రస్తుతం మాస్టర్ ప్లాను ప్రకారం రోడ్లు వేయాల్సిన అవసరం ఉందని, దీనికి వీలైనంత త్వరగా భూములు సేకరిస్తున్నామని తెలిపారు. నెగోషియబుల్ పాలసీ కూడా ఉందని, దానికి సిద్ధపడి రైతులు ముందుకు రావాలని పేర్కొన్నారు. అయితే సేకరణకు సంబంధించి ఇప్పటికే నోటిఫికేషన్ ఇచ్చామని తెలిపారు. త్వరలోనే కార్యాచరణ చేపడతామన్నారు. దీనిపై పలువురు రైతులు అభ్యంతరం వ్యక్తం చేశారు. రైతులు పలువురికి ఇళ్లస్థలాలతోపాటు పొలం కూడా పోతోందని, దీనిపై ఎంత పోతోంది, ఎటువైపు పోతోంది అనేది స్పష్టత లేదని కమిషనర్‌కు తెలిపారు. దీనికి సంబంధించి త్వరలోనే ప్లాను విడుదల చేస్తామని, పొలంలో ఎక్కడ రోడ్డు పోతోంది, గ్రామంలో ఎక్కడ ఎటువైపు ఎంత భూమి పోతోందనే అంశాలతో సమగ్ర ప్లానును ఆయా గ్రామాలకు పంపిస్తామని స్పష్టం చేశారు. అలాగే పూలింగుకు ఇవ్వని పొలాల్లో ఎక్కడ రోడ్డు వేయాల్సి వస్తుందో అది కూడా మాస్టర్ ప్లాను తయారు చేసి ఇస్తామని అన్నారు. రైతులు అడిగిన నేపథ్యంలో రెండు నెలలు గడువు ఇస్తున్నామని, ఈలోపు ఆలోచించుకుని నిర్ణయం తీసుకోవాలని తెలిపారు. అప్పటికీ స్పందించక పోతే అవార్డు చేసి సిఆర్డిఎ తన పని తాను చేసుకు పోతుందని తేల్చి చెప్పారు. రాజధాని గ్రామ కంఠాల సమస్యపై 15 రోజుల్లో సవివరమైన ప్రకటన చేస్తామని రైతులకు కమిషనర్ తెలిపారు. భూ సేకరణ సమావేశం సందర్భంగా పలువురు రైతులు గ్రామకంఠాల సమస్యను కమిషనర్ దృష్టికి తీసుకొచ్చారు. దీనిపై స్పందించిన కమిషనర్ గ్రామ కంఠాలపై సర్వే పూర్తయిందని, త్వరలోనే నివేదిక తయారు చేస్తున్నామని అన్నారు. గ్రామాల్లో నిబంధనలకు విరుద్ధంగా గ్రామ కంఠం వదిలిన అంశాలపై సమీక్షిస్తున్నామని పేర్కొన్నారు. కొత్తగా వేసే రోడ్లలో ఎక్కడెక్కడ గ్రామ కంఠాల సమస్య వస్తుందో వాటికి సంబంధించిన మ్యాపులు తయారు చేస్తున్నామని తెలిపారు. దీనిపైనా సిఆర్‌డిఎ చట్టప్రకారం వ్యవహరిస్తుందన్నారు.

#### అమరావతి రైతులకు ముఖ్య గమనిక

రాష్ట్ర ప్రభుత్వం సిఆర్‌డిఎ ద్వారా అమరావతి నిర్మాణానికి భూములిచ్చిన రైతులకు ఈ ఏడాది కౌలు నగదు జమ చేస్తోంది. ఆధార్ ఇనాక్టివ్‌గా ఉన్న బ్యాంక్ ఖాతాలలో కౌలు నగదు జమ చేయుట సాధ్యపడదు కనుక ఆధార్ ఇనాక్టివ్‌గా ఉన్న బ్యాంకు ఖాతాలు కలిగిన రైతులు వెంటనే ఆ ఖాతాలను యాక్టివేట్ చేసుకోగలరు. ఆధార్ ఇనాక్టివ్‌గా ఉన్న 4,528 బ్యాంక్ ఖాతాల వివరాలను అధికారిక వెబ్‌సైట్‌లో పెట్టడం జరిగింది. సంబంధిత రైతులు వెంటనే వెబ్‌సైట్ చెక్ చేసుకోవాలని క్రడా తెలిపింది.

## టెన్త్ పరీక్షల్లో సత్తా చాటిన విద్యార్థికి డి.సిఎం అభినందనలు





**విజయవాడ, మే 5 ప్రభాతవార్త ప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ "భగవంతుని పిల్లలు" పేరిట తల్లిదండ్రులు లేని చిన్నారులు కొంతమందిని ఎంపిక చేసి, వారికి తన జీతం నుంచి ప్రతి నెలా రూ. 5 వేల రూపాయల ఆర్థిక సాయం అందిస్తున్న సంగతి తెలిసిందే. పవన్ ఆర్థిక సాయం అందిస్తున్న ఓ బాలుడు పదో తరగతి పరీక్షల్లో సత్తా చాటాడు. ఏకంగా 555 మార్కులు సాధించాడు. యు. కొత్తపల్లి మండలం, కొత్త ఇసుకపల్లి గ్రామానికి చెందిన ఆకుల పవన్ కుమార్ 555 మార్కులు సాధించాడు. పవన్ కుమార్ పదో తరగతి పరీక్షల్లో 555 మార్కులు సాధించటంపై ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ తరఫున డిప్యూటీ సిఎంఓ అభినందనలు తెలియజేసింది. ఈ మేరకు మంగళవారం ఎక్స్ ఖాతాలో ఓ పోస్టు పెట్టింది. ఆ పోస్టులో.. "పిఠాపురం నియోజకవర్గం, యూ. కొత్తపల్లి మండలం, కొత్త ఇసుకపల్లి గ్రామానికి చెందిన ఆకుల పవన్ కుమార్ మొన్న విడుదలైన 10వ తరగతి పరీక్షల్లో 555 మార్కులు సాధించినందుకు హృదయపూర్వక అభినందనలు. ప్రతీ నెల ఉప ముఖ్యమంత్రి జీతం నుంచి 5 వేల రూపాయల ఆర్థిక సాయం అందుకుంటున్న భగవంతుని పిల్లల్లో ఒకరైన పవన్ కుమార్ భవిష్యత్తులో ఉన్నత స్థానాలకు వెళ్లాలని ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ తరఫున అభినందనలు తెలియజేస్తున్నాము" అని పేర్కొంది.

## పాలిసెట్ ఫలితాలు విడుదల

**విజయవాడ, మే 5 ప్రభాతవార్త ప్రతినిధి:** ఏపి పాలిటెక్నిక్ కళాశాలల్లో ప్రవేశాల కోసం నిర్వహించిన పాలిసెట్-2026 ఫలితాలు విడుదలయ్యాయి. మంత్రి లోకేశ్ మంగళవారం ఎక్స్ వేదికగా ఫలితాలు విడుదల చేశారు. ఫలితాల కోసం వెబ్‌సైట్‌లో కానీ, వాట్సాప్ (మన మిత్ర): 95523 00009కు "హై" అని పంపి తెలుసుకోవచ్చు. ఈ ఏడాది రికార్డు స్థాయిలో పాలిసెట్‌కు మొత్తం 1,77,581 మంది దరఖాస్తు చేసుకున్నారు. వారిలో ఏప్రిల్ 25న జరిగిన పరీక్షకు 1,63,008 మంది హాజరు కాగా 1,48,950 మంది అర్హత సాధించారు. పాలిసెట్ లోనూ బాలికలే పైచేయి సాధించారు. 93.57 శాతం మంది అర్హత సాధించారు. బాలురులో 89.88 శాతం మంది అర్హులయ్యారు. మొత్తంగా అల్లూరి సీతారామరాజు జిల్లాలో అత్యధికంగా 99.11శాతం మంది అర్హత సాధించగా, తర్వాతి స్థానాల్లో పోలవరం (95.46శాతం), పార్వతీపురం మన్యం (93.45శాతం) జిల్లాలు నిలిచాయి.

### ఆకివీడులో రామాలయం నిర్మాణంపై

## పిటిషన్ కొట్టివేత

**విజయవాడ, మే 5 ప్రభాతవార్త ప్రతినిధి:** పశ్చిమగోదావరి జిల్లా ఆకివీడులో రామాలయ నిర్మాణంపై దాఖలైన అభ్యంతరాలను హైకోర్టు తోసిపుచ్చింది. ఆలయ నిర్మాణానికి అధికారులు ఇచ్చిన అనుమతులను సవాల్ చేస్తూ దాఖలైన పిటిషన్‌పై విచారణ చేపట్టిన న్యాయస్థానం, ఆలయానికి సంబంధించిన చారిత్రక ఆధారాలను సమర్థించింది. గత 80 ఏళ్లుగా అక్కడ రామాలయం ఉన్నట్లు రికార్డులు స్పష్టంగా చెబుతున్నా యని న్యాయస్థానం పేర్కొంది. అధికారులు అన్ని రకాల ఆధారాలు, రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించిన తర్వాతే నిర్మాణానికి అనుమతులు ఇచ్చారని కోర్టు అభిప్రాయ పడింది. ఈ నేపథ్యంలో అధికారుల నిర్ణయంలో జోక్యం చేసుకోవాల్సిన అవసరం లేదని స్పష్టం చేస్తూ, పిటిషన్‌ను కొట్టివేసింది. హైకోర్టు ఇచ్చిన ఈ తీర్పుతో ఆకివీడు రామాలయ నిర్మాణానికి అడ్డంకులన్నీ తొలగిపోయినట్లయింది. ఈ నిర్ణయం పట్ల భక్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# ఎపికి మరో భారీ విదేశీ పెట్టుబడి

- శ్రీసిటీలో ఎసిల తయారీ ప్లాంట్ ఏర్పాటు చేయనున్న క్యారియర్
- రూ.1000 కోట్ల పెట్టుబడితో పరిశ్రమ
- 3000 మందికి ఉపాధి, నేడు పరిశ్రమకు శంకుస్థాపన చేయనున్న మంత్రి నారా లోకేష్

**విజయవాడ, మే 5 ప్రభాతవార్త ప్రతినిధి:** ఎపి పారిశ్రామిక రంగంలో మరో కీలక ముందడుగు పడింది. ప్రపంచ ప్రఖ్యాత ఎయిర్ కండిషనర్ (ఏసీ) తయారీ దిగ్గజం ఖక్యారియర్ఖ రాష్ట్రంలో భారీ పెట్టుబడి పెట్టేందుకు సిద్ధమైంది. తిరుపతి జిల్లా శ్రీసిటీలో రూ.1000 కోట్ల వ్యయంతో అత్యాధునిక తయారీ యూనిట్‌ను ఏర్పాటు చేయనుంది. ఈ పరిశ్రమకు మంత్రి నారా లోకేశ్ బుధవారం శంకుస్థాపన చేయనున్నారు.
**మూడు దశల్లో నిర్మాణం.. 3000 మందికి ఉపాధి:** సత్యవేడు నియోజకవర్గ పరిధిలోని శ్రీసిటీ పారిశ్రామికవాడలో 39 ఎకరాల విస్తీర్ణంలో క్యారియర్ తన నూతన ప్లాంట్‌ను నిర్మించనుంది. మొత్తం రూ.1000 కోట్ల పెట్టుబడిని 2028 నాటికి మూడు దశల్లో పెట్టనుంది. దేశంలో ఏసీలతో పాటు హీటింగ్, వెంటిలేషన్, ఎయిర్ కండిషనింగ్ ఉత్పత్తులకు పెరుగుతున్న డిమాండ్‌ను తీర్చడమే లక్ష్యంగా ఈ యూనిట్‌ను స్థాపిస్తోంది. అత్యాధునిక మౌలిక వసతులు, స్మార్ట్ తయారీ టెక్నాలజీతో ఈ ప్లాంట్‌ను తీర్చి దిద్దనున్నారు. దీనివల్ల ఉత్పత్తి సామర్థ్యం గణనీయంగా పెరగడంతోపాటు అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన ఉత్పత్తులు ఇక్కడ తయారవుతాయి. ఈ ప్లాంట్ ఏర్పాటు ద్వారా దాదాపు 3,000 మందికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభించనున్నాయి.
**భారత్‌లో కార్యకలాపాల విస్తరణ:** అమెరికాకు చెందిన క్యారియర్ సంస్థకు భారత్‌లో ఐదు దశాబ్దాలకు పైగా సుదీర్ఘ అనుభవం ఉంది. ఇప్పటికే హర్యానాలోని గుర్‌గ్రామ్‌లో ఒక తయారీ యూనిట్‌తో పాటు హైదరాబాద్‌లో గ్లోబల్ సెంటర్ ఫర్ ఎక్సలెన్స్‌ను ఈ సంస్థ నిర్వహిస్తోంది. తాజాగా శ్రీసిటీలో ఏర్పాటు చేయనున్న ఈ యూనిట్, దేశంలో సంస్థ కార్యకలాపాలను మరింత విస్తరించేందుకు దోహదపడనుంది. వ్యూహాత్మకంగా శ్రీసిటీని ఎంచుకోవడం ద్వారా దక్షిణాది రాష్ట్రాల మార్కెట్‌తో పాటు ఎగుమతులకు కూడా అనుకూలంగా ఉంటుందని కంపెనీ భావిస్తోంది.

## సిఎం చంద్రబాబుకు మేనకా గాంధీ లేఖ



**విజయవాడ, మే 5 ప్రభాతవార్త ప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు మాజీ కేంద్రమంత్రి మేనకా సంజయ్ గాంధీ లేఖ రాసారు. తిరుపతి నగరంలో గంగమ్మ ఆలయంలో జరగనున్న జంతు బలులపై లేఖలో మేనక ఆందోళన వ్యక్తం చేసారు. మే 18, 19 తేదీల్లో భారీ స్థాయిలో జంతు బలులు జరగనున్నట్లు సమాచారం ఉందని మేనక లేఖలో పేర్కొన్నారు. వేలాది జంతువులను కారణం లేకుండా హతమారుస్తున్నారని వ్యాఖ్యానించారను. దేశంలోని అనేక రాష్ట్రాలు ఇప్పటికే జంతు బలులను నిలిపేశాయని మేనకా గాంధీ గుర్తుచేసారు. ఉత్తరప్రదేశ్, ఉత్తరాంఖండ్, హిమాచల్ ప్రదేశ్‌లో జంతు బలి దాదాపు నిలిచిపోయిందని పేర్కొన్నారు. కర్ణాటకలో కూడా జంతు బలులు చాలా తక్కువ స్థాయిలో ఉన్నాయని వివరించారు. జంతు బలులు సమాజంలో హింసను ప్రోత్సహిస్తాయని ఆందోళన వ్యక్తంచేసారు. ఆలయానికి వచ్చే కొందరు మద్యం సేవించి హింసాత్మకంగా ప్రవర్తిస్తున్నారని వ్యాఖ్యానివచారు. బలి సంప్రదాయాన్ని ఆపాలని సీఎం చంద్రబాబును మేనకా గాంధీ కోరారు. కొబ్బరికాయలు కొట్టే విధానం వంటి ప్రత్యామ్నా యాలను పరిశీలించాలని సూచించారు. సతి, దొంగతనం, కోడిపందాలు వంటి పాత ఆచారాలు రద్దైనట్లే దీనిని కూడా ఆపాలని విజ్ఞప్తి చేసారు. అమాయక జంతువుల హత్య చెడు ఫలితాలను తెస్తుందని హెచ్చరించారు.



బంగారుపాళ్యం మార్కెట్ యార్డులో కుప్ప బోసిన రాలిన మామిడి కాయలు



చెన్నైకి రవాణా చేయడానికి బస్తాల్లో దూర్చిన మామిడి కాయలు

# నేల రాలిన మామిడి... రైతు కళ్ళల్లో కన్నీరు

**బంగారుపాళ్యం(చిత్తూరు జిల్లా), మే 5 ప్రభాతవార్త:** అకాల వర్షం, పెనుగాలుల తాకిడికి మామిడి కాయలు నేల రాలాయి. రాలిన మామిడి కాయలను అమ్ముకోలేక రైతుల కళ్ళల్లో కన్నీళ్ళు వస్తోంది. గత రెండు రోజులుగా మండల పరిధిలో పెను గాలులు వీచాయి. సోమవారం సాయంత్రం ఉరుములతో కూడిన వర్షంతో పాటు పెను గాలులు వీచాయి. ఈ పెనుగాలుల తాకిడికి మామిడి తోటల్లోని కాయలు నేల రాలాయి. మరికొన్ని తోటల్లో చెట్ల కొమ్మలు సైతం విరిగి పడ్డాయి.
మండల పరిధిలోని నలగాంపల్లి, కెజి సత్రం, తంబుగానిపల్లి, జిల్లేడుపల్లి, మంగళపల్లి, గుండ్లకట్టమంచి, మహాసముద్రం తదితర గ్రామాల పరిధిలోని మామిడి తోటల్లో కాయలు గాలులకు నేల రాలాయి. మంగళవారం తోటల్లో రాలిన కాయలను కూలీల చేత రైతులు సేకరించి అద్దె వాహనాల్లో బంగారుపాళ్యం మార్కెట్ యార్డుకు తరలించగా రాలిన మామిడి కాయలు కేజీ రూ.2 చెప్పున అమ్మకాలు జరిగాయి. ఈ కాయల్లో సైతం గ్రేడింగ్ పద్ధతిలో మరికొన్ని కాయలను వేరు చేసి బాగున్న కాయలు మాత్రమే వ్యాపారులు కొనుగోలు చేశారు.
రాలిన మామిడి కాయలు టన్ను యార్డులో విక్రయించగా రూ.2 వేలు మాత్రమే రైతుకు వచ్చింది. టన్ను మామిడి కాయలను యార్డుకు తరలించడానికి కూలీలు, వాహన ఖర్చుల నిమిత్తం రూ.2,500 వెచ్చించాల్సి వస్తుందని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. మరికొంతమంది రైతులు తోటల్లోనే కాయలను అలాగే వదలివేశారు. ఈ ఏడాది ఆశించిన స్థాయిలో పంట దిగుబడి లేనందువల్ల వున్న కొద్ది మేర పంటను ప్రకృతి వైపరీత్యాలు వస్తుండటంతో రైతులు కాపాడుకోలేక రైతులు బాధపడుతున్నారు. రాలిన మామిడి కాయలను ప్రభుత్వ పరంగా కొనుగోలు చేయాలని రైతులు కోరుతున్నారు.

## హాజ్ యాత్రికులకు ఊరట

**హైదరాబాద్, మే 4 ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రం నుండి హాజ్‌కు వెళ్లే యాత్రికులక తెలంగాణ ప్రభుత్వం ఊరట కలిగించే నిర్ణయం తీసుకుంది. యాత్రికుల నుండి అదనపు చార్జీగా వసూలు చేస్తున్న 10 వేల రూపాయలను ప్రభుత్వం భరిస్తుందని ప్రకటించింది. సర్కార్ నిర్ణయంతో రాష్ట్రం నుండి హాజ్ యాత్రకు వెళ్లే దాదాపు 7 వేల మందికి ఏడు కోట్ల రూపాయల వరకూ భారం తగ్గనుంది.

**AMARAVATI DEVELOPMENT CORPORATION LIMITED (ADCL)**
(CIN Number : U93000AP2015SGC105535), Email : ccdmc.amaravati@gmail.com
Block 4, APCRDA Project office, Rayapudi Post, Tulluru (M), Amaravati, Guntur (Dist.), A.P - 522237

**E-PROCUREMENT TENDER NOTICE**

1) NIT No. 337(1)/IPD/ADCL/2025-26, Dated: 06.05.2026
Name of Work: Package XXXVII: World Bank and Asian Development Bank funded Amaravati Capital City Development Program related "Construction of Flood Protection and Strengthening of Inspection of Right Bank of River Krishna E1 Road (Chainage 0+300 To Chainage 2+480) On Lump Sum Basis (% Contract) including DLP of 2 Years in Amaravati, Andhra Pradesh". ECV : Rs. 105.78 Crores

2) NIT No. 338(1)/IPD/ADCL/2025-26, Dated: 06.05.2026
Name of Work: Package XXXVIII: World Bank and Asian Development Bank funded Amaravati Capital City Development Program related Construction of Flood Protection and Strengthening of Inspection of Right Bank of River Krishna E1 Road (Chainage 2+480 To Chainage 4+990) On Lump Sum Basis (% Contract) including DLP of 2 Years in Amaravati, Andhra Pradesh. ECV : Rs. 103.50 Crores

3) NIT No. 339(1)/IPD/ADCL/2025-26, Dated: 06.05.2026
Name of Work: Package XXXIX: Construction of Flood Protection and Strengthening of Inspection of Right Bank of River Krishna E1 Road (Chainage 4+990 To Chainage 7+200) On Lump Sum Basis (% Contract) including DLP of 2 Years in Amaravati, Andhra Pradesh. ECV : Rs. 104.09 Crores

4) NIT No. 358/ADCL/LPS/2026, Dated: 06.05.2026
Name of Work: Package XXXXXVIII: Construction of Roads, Drains, Water Supply, Sewerage, Utility Ducts for Power & ICT, Reuse Waterline, STP & Avenue Plantation compatible with Trunk Infrastructure Layouts for Land Pooling Schemes for Undavalli Village in LPS Zone-11 area on Lump Sum Contract (%Tender) including DLP of 2 Years in Amaravati, Andhra Pradesh. ECV : Rs. 409.79 Crores

The above bids can be downloaded on AP e-procurement portal from Dt. 06.05.2026 @18:00 Hrs to Dt. 28.05.2026 @15:00 Hrs. Due date for submission of Bid is Dt.28.05.2026 @16:00 Hrs. Technical Bid opening is on Dt. 28.05.2026 @16.00 Hrs. For further details please refer to 'Tender' section of www.apeprocurement.gov.in and www.adcl.in

Sd/- Chairperson and Managing Director

6-5Pg7exHMNWJQE.qxd:6-5Pg7exHMNWJQE.qxd 1/1/02 6:54 AM Page 1



# ప్రజల మనసులు గెలవండి.. మళ్లీ మళ్లీ మనల్ని గెలిపిస్తారు



## • టిడిపి కార్యనిర్వాహక అధ్యక్షుడు, మంత్రి లోకేష్

**విజయవాడ, మే 5 ప్రభాతవార్త ప్రతినిధి:** ప్రజల మనసులు గెలవండి.. మళ్లీ, మళ్లీ మనల్ని గెలిపిస్తారని తెలుగు దేశం పార్టీ క్లస్టర్లు, ఇన్‌చార్జిలకు ఆ పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షుడు, మంత్రి నారా లోకేశ్ స్పష్టం చేశారు. మంగళవారం అమరావతిలో వారితో కాఫీ కబుర్లు పేరుతో సమావేశం నిర్వహించారు. కూటమి ప్రభుత్వం చేసిన అభివృద్ధి, సంక్షేమం జనంలోకి తీసుకెళ్లాల్సిన బాధ్యత కేడర్‌దేనని వెల్లడించారు. పనిచేయని వారి పదవులు ఊడతాయని పార్టీ అధినేత హెచ్చరించారని చెప్పారు. ప్రస్తుత పరిస్థితుల్లో ప్రభుత్వ కొనసాగింపు చాలా అవసరమని స్పష్టం చేసారు.మనం చేసిన అభివృద్ధి సంక్షేమం ప్రజలకు వివరించాలని దిశా నిర్దేశం చేశారు. అహంకారం వీడి సత్ప్రవర్తన, మంచి మాటలతో ప్రజల మనస్సులు గెలవాలంటూ వారికి సూచించారు. తెలుగుదేశం పార్టీ లీడర్లు, కేడర్ సమన్వయం చేసుకుంటూ అనునిత్యం ప్రజలతో మమేకం కావడం ముఖ్యమని వారికి మంత్రి నారా లోకేశ్ స్పష్టం చేశారు. గత ఎన్నికల్లో గొడ్డలి పార్టీ 151 నుంచి 11సీట్లకు దిగజారడానికి వారి అహంకారమే కారణమని వైసీపీని ఉద్దేశించి నారా లోకేశ్ వ్యాఖ్యానించారు.

## దిగ్గజ నిర్మాత ఆర్‌బి చౌదరి మరణంపై ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ దిగ్భ్రాంతి

**విజయవాడ, మే 5 ప్రభాతవార్త ప్రతినిధి:** దిగ్గజ నిర్మాత ఆర్‌బీ చౌదరి మరణంపై ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. రోడ్డు ప్రమాదంలో ఆయన చనిపోయారన్న వార్తను నమ్మలేకపోతున్నానని అన్నారు. ఈ మేరకు ఉప ముఖ్యమంత్రి పవన్ తరఫున డిప్యూటీ సీఎంఓ ఆఫీస్ మంగళవారం ఎక్స్ ఖాతాలో ఓ పోస్టు చేసింది. ఆ పోస్టులో.. "ప్రముఖ నిర్మాత, సూపర్ గుడ్ ఫిల్మ్స్ అధినేత ఆర్‌బీ చౌదరి అకాల మరణం నన్ను దిగ్భ్రాంతికి గురిచేసింది. రాజస్థాన్‌లోని ఉదయపూర్ సమీపంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో ఆయన కన్నుమూశారన్న వార్తను నేను నమ్మలేకపోతున్నాను. అద్భుతమైన పాటలతో సినిమాలను నిర్మించడం ఆయన ప్రత్యేకత. ముఖ్యంగా 'అన్నవరం' సినిమాలో ఆయన చూపించిన చెల్లెలి సెంటిమెంట్ కుటుంబ ప్రేక్షకులను ఎంతగానో ఆకట్టుకుంది. తెలుగు, తమిళ చిత్ర పరిశ్రమలలో నిర్మాతగా ఆయనకంటూ ఒక ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకున్నారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుని ప్రార్థిస్తున్నాను. నేను నటించిన 'సుస్వాగతం' చిత్రానికి ఆయనే నిర్మాత. ఆ సినిమా ఘనవిజయం సాధించింది. కుటుంబ సమేతంగా చూడదగ్గ కథలను ఎంచుకుని, అద్భు ఆర్‌బీ చౌదరి కుటుంబసభ్యులకు నా ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నా" అని పేర్కొన్నారు.

### ఆర్‌బి చౌదరి మరణం బాధాకరం: మంత్రి లోకేష్

ఆర్‌బి చౌదరి అకాల మరణంపై మంత్రి నారా లోకేశ్ స్పందించారు. ఆయన మృతి సినీ పరిశ్రమకు తీరని లోటన్నారు. ఈ మేరకు తన ఎక్స్ ఖాతాలో మంగళవారం ఓ పోస్టు పెట్టారు. ఆ పోస్టులో "ప్రముఖ నిర్మాత ఆర్‌బీ చౌదరి రోడ్డు ప్రమాదంలో మృతి చెందడం చాలా బాధాకరం. వారి దివ్యస్మృతికి నివాళి అర్పిస్తున్నాను. సూపర్ గుడ్ ఫిల్మ్స్ బ్యానర్‌పై తెలుగు, తమిళ భాషల్లో విజయవంతమైన చిత్రాలు తీసి ప్రేక్షకులను అలరించిన ఆర్‌బీ చౌదరి మృతి చిత్రపరిశ్రమకు తీరని లోటు. వారి ఆత్మకు శాంతి కలగాలని ప్రార్థిస్తూ, కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నాను" అని రాసుకొచ్చారు.

## రైతుల గోస పట్టించుకునే వారేరి?

### • వైసిపి అధికార ప్రతినిధి కైలే అనిల్ కుమార్

**విజయవాడ, మే 5 ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక వ్యవసాయ రంగం తీవ్ర సంక్షోభంలో కూరుకుపోయిందని వైయస్సార్‌సీపీ అధికార ప్రతినిధి, మాజీ ఎమ్మెల్యే కైలే అనిల్ కుమార్ ఆరోపించారు. రైతులకు కనీస మద్దతు ధర కూడా దక్కడం లేదని మంగళవారం తాడేపల్లిలోని పార్టీ కేంద్ర కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. సిఎం చంద్రబాబు, డిప్యూటీ సిఎం పవన్ కళ్యాణ్, మంత్రి లోకేష్‌లు రైతులకు ఇచ్చిన హామీలను గాలికి వదిలేశారని విమర్శించారు. ఎన్నికల ముందు ఇచ్చిన 'ధరల స్థిరీకరణ నిధి' హామీని కూటమి నేతలు తుంగలో తొక్కి రైతులను నట్టేట ముంచుతున్నారని ఆయన మండిపడ్డారు. క్వింటా మొక్కజొన్న సాగుకు రూ.2,200 వ్యయం అవుతుండగా, మార్కెట్లో కనీసం రూ.1,400 ధర కూడా లభించక రైతులు అల్లాడుతున్నారని, ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల రాష్ట్రవ్యాప్తంగా రైతులు వేల కోట్ల నష్టాలను చవిచూస్తున్నారని ఆయన ధ్వజమెత్తారు. ఈ సందర్భంగా ఇంకా ఏమన్నారంటే... ప్రస్తుతం రాష్ట్రంలో మొక్కజొన్న రైతులు పడుతున్న ఇబ్బందులు వర్ణనాతీతం. క్వింటా మొక్కజొన్న కనీస మద్దతు ధర రూ. 2,400 ఉండగా, రైతులు రూ. 1,400 నుండి రూ. 1,600కే అమ్ముకోవాల్సిన దుస్థితి నెలకొంది. అదే మొక్కజొన్న పంట సాగు వ్యయం క్వింటాకు రూ. 2,000 నుండి రూ. 2,200 వరకు ఉండగా, మార్కెట్లో లభిస్తున్న ధర దానికి చాలా తక్కువగా ఉంది. ఒక్క మొక్కజొన్న విషయంలోనే రాష్ట్ర రైతులు రూ. 3,500 కోట్ల వరకు నష్టపోయారు. పొరుగు రాష్ట్రాల్లో మద్దతు ధర లభిస్తున్నా, మన ప్రభుత్వం మాత్రం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోంది అని మండిపడ్డారు.

## మేలో సాధారణం కంటే అధిక వర్షపాతం

### భారత్ వాతావరణ శాఖ అంచనా



**న్యూఢిల్లీ, మే 5:** వైశాఖ మాసం అంటేనే ఎండలు మండిపోతాయి. ప్రస్తుతం దేశంలో అలాంటి పరిస్థితులే నెలకొన్నాయి. దేశంలోని అనేక ప్రాంతాలలో గరిష్ట ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. ఇదిలా ఉండగా, భారత వాతావరణ శాఖ (ఐఎండి) తాజాగా బులెటిన్ విడుదల చేసింది. మే నెలలో సాధారణం కంటే అధిక వర్షపాతం కురుస్తుందని ఐఎండి అంచనా వేసింది. ఓ మోస్తరు నుంచి భారీ వర్షాలతోపాటు, దేశంలో అక్కడక్కడ వడగండ్లు పడే అవకాశముందని తెలిపింది. దీంతో మే మాసంలో సాధారణం కంటే అధిక వర్షపాతం కురుస్తుందని పేర్కొంది. అదే సమయంలో, వివిధ ప్రాంతాలలో ఉష్ణోగ్రతలు మిశ్రమంగా ఉంటాయని, కొన్నిచోట్ల సాధారణం కంటే అధిక వడగాలుల పరిస్థితులు ఎదురయ్యే అవకాశం ఉందని కూడా పేర్కొంది. అదేవిధంగా దేశంలోని అనేక ప్రాంతాలలో గరిష్ట ఉష్ణోగ్రతలు సాధారణం కంటే తక్కువగా ఉండే అవకాశం ఉంది అని భూవిజ్ఞాన మంత్రిత్వశాఖ జారీ చేసిన ఒక ప్రకటనలో ఐఎండి తెలిపింది. దక్షిణ భారతదేశంలోని అనేక ప్రాంతాలలో, ఈశాన్య, వాయువ్య భారతంలోని కొన్ని ప్రాంతాలలో సాధారణం కంటే అధిక ఉష్ణోగ్రతలు నమోదయ్యే అవకాశం ఉంది అని కూడా పేర్కొంది. దేశంలోని చాలా ప్రాంతాలలో కనిష్ట ఉష్ణోగ్రతలు సాధారణం కంటే ఎక్కువగా ఉండే అవకాశం ఉన్నప్పటికీ, వాయువ్య, మధ్య, ఆనుకొని ఉన్న దక్షిణ భారతదేశంలోని కొన్ని ప్రాంతాలలో రాత్రి ఉష్ణోగ్రతలు సాధారణం కంటే తక్కువగా ఉండవచ్చని వాతావరణ సంస్థ తెలిపింది.

# రైల్వే జోన్ ఎపి అభివృద్ధికి మైలురాయి

### • బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు పివిఎన్ మాధవ్



**విజయవాడ, మే 5 ప్రభాతవార్త ప్రతినిధి:** భారత ప్రభుత్వం రైల్వే రంగంలో కీలక పరిపాలనా సంస్కరణలకు శ్రీకారం చుడుతూ "దక్షిణ తీర రైల్వే" (సౌత్ కోస్ట్ రైల్వే) అనే కొత్త రైల్వే జోన్‌ను ఏర్పాటు చేయడం చారిత్రాత్మక నిర్ణయమని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు పివిఎన్ మాధవ్ పేర్కొన్నారు. రైల్వే చట్టం, 1989 కింద అధికారిక గెజిట్ ద్వారా ప్రకటించిన ఈ నిర్ణయం 2026 జూన్ 1 నుంచి అమల్లోకి రానుండడం సంతోషకరమన్నారు. ఈ జోన్ ప్రధాన కార్యాలయాన్ని విశాఖపట్నంలో ఏర్పాటు చేయడం ద్వారా ఆంధ్రప్రదేశ్‌కు ప్రత్యేక ప్రాధాన్యం కల్పించారని ఆయన అన్నారు. ప్రస్తుతం ఉన్న ఈస్ట్ కోస్ట్ రైల్వే, సౌత్ సెంట్రల్ రైల్వే జోన్‌లలోని కొన్ని డివిజన్‌లను పునర్వ్యవస్థీకరించి ఈ కొత్త జోన్‌ను రూపొందించడం సమర్థవంతమైన పరిపాలనకు దోహదం చేస్తుందని మాధవ్ తెలిపారు. సౌత్ సెంట్రల్ రైల్వే పరిధిలోని గుంతకల్, గుంటూరు, విజయవాడ డివిజన్‌లను కొత్త జోన్‌లో చేర్చడం, అలాగే ఈస్ట్ కోస్ట్ రైల్వేలోని వాల్తేరు డివిజన్‌ను విభజించి విశాఖపట్నం డివిజన్‌గా మార్పు చేసి విలీనం చేయడం కీలక నిర్ణయాలుగా అభివర్ణించారు.

వాల్తేరు డివిజన్‌ను విభజించి ఒక భాగాన్ని "రాయగడ డివిజన్"గా ఈస్ట్ కోస్ట్ రైల్వేలో కొనసాగిస్తూ, మిగిలిన భాగాన్ని .. విశాఖపట్నం డివిజన్.."గా మార్చి దక్షిణ తీర రైల్వేలో చేర్చడం ద్వారా నిర్వహణలో స్పష్టత, సమన్వయం పెరుగుతుందని ఆయన అన్నారు. రాయగడ డివిజన్ పరిధిలో కొరాపుట్-సింగపూర్ రోడ్, కొత్తవలస-కిరండుల్, కునేరు-థేరు వాలి, గుణుపూర్-పారలాఖేముండి వంటి మార్గాలు చేర్చడం, విశాఖపట్నం డివిజన్ పరిధిలో ఇచ్ఛాపురం నుంచి దువ్వాడ వరకు విస్తరించే ప్రధాన మార్గంతో పాటు అనుబంధ రైల్వే మార్గాలు ఉండడం ద్వారా రవాణా సదుపాయాలు మరింత విస్తరించనున్నాయని పివిఎన్ మాధవ్ చెప్పారు.

# ఎర్రచందనం స్మగ్లింగ్‌లో అంతర్ రాష్ట్ర నిందితుడు అరెస్ట్

### • రూ.1.95 కోట్ల విలువైన ఎర్ర చందనం దుంగలు, వాహనాలు స్వాధీనం






**తిరుపతి, మే 5 ప్రభాతవార్త ప్రతినిధి:** శేషాచలం అడవుల్లో ఎర్రచందనం చెట్లను నరికి తమిళనాడు, కర్ణాటక రాష్ట్రాలకు తరలిస్తున్న ప్రధాన అంతర్‌రాష్ట్ర స్మగ్లర్‌ను తిరుపతి టాస్క్‌ఫోర్స్ పోలీసులు పట్టుకున్నారు. అతని వద్ద నుండి 1.95 కోట్ల రూపాయలు విలువైన 76 ఎర్రచందనం దుంగలు, మూడు వాహనాలను స్వాధీనం చేసుకున్నారు. మరో ముగ్గురు స్మగ్లర్లు పరారయ్యారు. మంగళవారం సాయంత్రం తిరుపతి టాస్క్‌ఫోర్స్ కార్యాలయంలో చీఫ్, తిరుపతి జిల్లా ఎస్పీ లంకెల సుబ్బరాయుడు, టాస్క్‌ఫోర్స్ ఎస్పీ కులశేఖర్ మీడియాకు వివరాలు వెల్లడించారు. శేషాచలం రిజర్వు అటవీ ప్రాంతంలో ఎర్ర చందనం అక్రమ రవాణాను అరికట్టే లక్ష్యంతో, ఎర్ర చందన అక్రమ రవాణా నిరోధక దళం ప్రత్యేక ఆపరేషన్ చేపట్టింది. ప్రధాన స్మగ్లర్ కేరళ పాలక్కాడ్‌కు చెందిన నాసర్ కెఎన్ అనే నాసర్ భాయి, (55)ని అరెస్ట్ చేశారు. నాసర్ గతంలో ఎర్ర చందనం కేసులో ముద్దాయిగా ఉంటూ తప్పించుకొని తిరుగుతున్నట్లు తెలిపారు. గత 10 సంవత్సరాల నుండి తమిళనాడులోని కూలీల సహాయంతో ఎర్ర చందనం దుంగలు శేషాచలం అడవుల నుండి కర్ణాటక, కేరళకి అక్రమరవాణా చేస్తున్నట్లు గుర్తించామన్నారు. ఇతర ప్రధాన సూత్రధారుల కోసం ప్రత్యేక బృందాలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ కేసులో ప్రతిభ చూపిన టాస్క్‌ఫోర్స్ బృందాన్ని అభినందించి, రివార్డ్‌లు ఇవ్వనున్నట్లు సుబ్బరాయుడు తెలిపారు.

# అక్రమ క్రషింగ్ యూనిట్లపై హైడ్రా చర్యలు

### అనుమతి లేని ఆర్‌ఎంసి ప్లాంట్లనూ తొలగింపు, పీసీబీ, మైనింగ్ శాఖల ఫిర్యాదుతో 4-చోట్ల ఆపరేషన్



**హైదరాబాద్, మే 5,ప్రభాతవార్త:** అనుమతిలేని క్రషింగ్ యూనిట్లపై హైడ్రా చర్యలు తీసుకుంది. వేర్వేరు ప్రాంతాల్లో మంగళవారం 8 క్రషింగ్ యూనిట్లతో పాటు 13 ఆర్‌ఎంసీ ప్లాంట్లలో మూడింటిని నేలమట్టం చేసింది. మిగిలిన 10 ఆర్‌ఎంసీ ప్లాట్లను తొలగించాల్సి ఉంది. పొల్యూషన్ కంట్రోల్ బోర్డు (పీసీబీ), మైనింగ్ తో పాటు రెవెన్యూ శాఖల ఫిర్యాదు మేరకు మంగళవారం హైడ్రా ఈ చర్యలు తీసుకుంది. మెన్ అండ్ మెషనరీ కావాలని పీసీబీ, మైనింగ్, రెవెన్యూ అధికారులు కోరడంతో హైడ్రా రంగంలోకి దిగి ఈ ఆపరేషన్‌ను చేపట్టింది. పీసీబీ, మైనింగ్, రెవెన్యూ అధికారుల సమక్షంలో రంగారెడ్డి జిల్లా గౌలిదొడ్డి, వట్టినాగులపల్లి, గోపన్నపల్లి, శంషాబాద్‌లోని కొత్వాల్‌గూడలో ఏళ్లుగా నడుస్తున్న క్రషింగ్ యూనిట్లను తొలగించింది. బినామీ పేర్లతో బడా సంస్థల అండదండలు, బడాబాబులు వెనకుండి నడిపిన యూనిట్లు నేలమట్టమయ్యాయి. ఇందులో ఏఒక్క క్రషింగ్ యూనిట్‌కూ మైనింగ్‌తో పాటు, పీసీబీ అనుమతులు లేకపోవడం గమనించాల్సినఅంశం. పీసీబీ నోటీసులు, రెవెన్యూ శాఖ ఆదేశాలు, మైనింగ్ శాఖ అభ్యంతరాలు ఏవీ పట్టించుకోకుండా నడుస్తున్న యూనిట్లు హైడ్రా చర్యలతో మంగళవారం నేల మట్టమయ్యాయి.

**కొండల్ని కాజేశారు:** సహజసిద్ధమైన కొండలు.. చిట్టడవిని తలపించే విధంగా ఉన్న గుట్టలను ఎలాంటి అనుమతి లేకుండా ధ్వంసం చేస్తున్నారని పీసీబీ, రెవెన్యూ, మైనింగ్ శాఖలు హైడ్రాకు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నాయి. ప్రకృతి విధ్వంశానికి పాల్పడ్డాయని తెలిపాయి. రాత్రీ పగలూ అనే తేడా లేకుండా.. క్రషింగ్ చేసి దుమ్ము రేపి వాయు కాలుష్యానికి కారణమయ్యాయని ఫిర్యాదులో పేర్కొన్నాయి. ఇదంతా ఓఆర్‌ఆర్ పరిధిలోనే జరుగుతుండడం గమనార్హం. అక్రమంగా నడుస్తున్న క్రషింగ్ యూనిట్లతో పాటు వర్కింగ్ లైసెన్సు లేని ఆర్‌ఎంసీ (రెడీ మిక్స్ కాంక్రీట్) యూనిట్లను కూడా హైడ్రా తొలగించింది. భవిష్యత్తులో అక్కడ స్టోన్ క్రషింగ్ చేయడానికి వీలు లేకుండా.. పరికరాలను నేలమట్టం చేసింది. భగత్‌సింగ్ స్టోన్ క్రషర్, ఎస్‌వీకే, పరమేశ్వర్ స్టోన్, ప్రథ్వీ, గ్రేట్ ఇండియా మైనింగ్, ఆర్ మిల్లర్, తిరుమల మెటల్ ఇండస్ట్రీకి చెందిన క్రషింగ్ యూనిట్లతో పాటు.. బీఎస్ ఆర్, అల్ట్రాటెక్, ఏసీసీ రెడీమిక్స్ ప్లాంట్లు ఇందులో ఉన్నాయి.

# ఫీజు వసూళ్ల జీవోపై స్టే

### మధ్యంతర ఉత్తర్వులను పొడిగించిన హైకోర్టు

**హైదరాబాద్, మే 5, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ, దివ్యాంగు ఫీజులకు సంబంధించి ప్రభుత్వం జారీ చేసిన ఉత్తర్వులు నిలిచిపోయాయి. ఆయా వర్గాల వారి ఖాతాలో నేరుగా జమ చేశాక వసూలు చేసుకోవాలని, అంతవరకు అడ్మిషన్ల సమయంలో ఫీజు చెల్లింపునకు ఒత్తిడి తీసుకురా వద్దన్న ప్రభుత్వ నిబంధన అమలును నిలిపివేస్తూ జారీచేసిన మధ్యంతర ఉత్తర్వులను హైకోర్టు పొడిగించింది. గత వారం జారీచేసిన మధ్యంతర ఆదేశాలను పొడిగిస్తున్నట్టు జస్టిస్ జువ్వాడి శ్రీదేవి ప్రకటించారు. ఫీజు రీయింబర్స్‌మెంట్ చెల్లింపుల జీవోలోని నిబంధనలను సవాలు చేసిన వ్యాజ్యంలో కౌంటర్ దాఖలు చేసేందుకు గడువు కావాలని ప్రభుత్వ న్యాయవాది కోరడంతో అందుకు అనుమతించారు. పూర్తి వివరాలతో కౌంటరు దాఖలు చేయాలని ప్రభుత్వాన్ని ఆదేశించారు. బకాయిలను ఎప్పటిలోగా చెల్లిస్తారో చెప్పాలన్నారు. కాగా రాష్ట్ర ప్రభుత్వం జారీచేసిన జీవో7లోని నిబంధనను సవాలు చేస్తూ ప్రైవేట్ యాజమాన్యాలు దాఖలు చేసిన పిటీషన్లను న్యాయ మూర్తి విచారణ చేపట్టారు. ప్రభుత్వ ప్రత్యేక న్యాయవాది ఎస్ రాహుల్‌రెడ్డి కౌంటరు దాఖలుకు సమయం కావాలని కోరారు. ఇప్పటికే పలు కాలేజీలకు టోకెన్‌లు జారీ అయ్యాయని, వాటితో పాటు సంబంధిత సంక్షేమశాఖల ద్వారా రీయింబర్స్‌మెంట్ విధానం కింద చెల్లింపులు కొనసాగుతాయని చెప్పారు. కొత్త నిబంధన కారణంగా పాత బకాయిలపై బాధ్యత విస్మరించబోమని స్పష్టం చేశారు.



గణపతి హోమం నిర్వహిస్తున్న దృశ్యం

## ఆగమోక్తంగా విఘ్నేశ్వరుడికి పూజలు

**ఇంద్రకీలాద్రి, మే 5 ప్రభాతవార్త:** విజయవాడ ఇంద్రకీలాద్రిపై కొలువై ఉన్న శ్రీ అమ్మవారి ఆలయంలో మంగళవారం సంకటహర చతుర్థిని పురస్కరించుకుని పాత యాగశాల వద్ద ఆలయ ఉప ప్రధానార్చక శంకర శాండిల్య అర్చక కార్తీక్, అర్చక నేతి ప్రసాద్, ఇతర అర్చక బృందం, వైదిక కమిటీ పర్యవేక్షణలో ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు, గణపతి హోమం నిర్వహించారు. ఆలయ కార్యనిర్వహణాధికారి ఇఒ. వి.కె. శీనానాయక్ పాల్గొన్నారు.

**నిత్యాన్నదాన పథకానికి విరాళం:** శ్రీ కనకదుర్గమ్మ దేవస్థానం అన్నదానం పథకానికి విజయవాడకి చెందిన అన్ని త్రివిక్రమ్ బాబు, వారి కుటుంబం రూ.1,00,116/ విరాళాన్ని అందించారు. దాతలకు దుర్గమ్మవారి దర్శనం ఏర్పాటుచేసిన అనంతరం శ్రీ అమ్మవారి ప్రసాదం, శేషవస్త్రం, మెమొంటోలు అందించారు. వేదపండితులు వేదాశీర్వచనాలు పలికారు.

**సిబ్బందికి ప్రత్యేక దంత పరీక్షలు:** ఇంద్రకీలాద్రిపై లలితా డెంటల్ హాస్పిటల్ ఆధ్వర్యంలో ఉచిత దంత వైద్య శిబిరం నిర్వహించి సిబ్బందికి ఉచితంగా దంత పరీక్షలు జరిపించారు. విజయవాడ భవానిపురానికి చెందిన లలితా మల్టీస్పెషాలిటీ డెంటల్ హాస్పిటల్ వారి సహకారంతో ఈ వైద్య సేవలు అందజేశారు. 100 మందికి పైగా దేవస్థాన సిబ్బంది, భక్తులు దంత పరీక్షలు చేయించుకున్నారు. వైద్యులు వారికి అవసరమైన సూచనలు, ఉచితంగా మందులను కూడా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో లలితా హాస్పిటల్ ప్రతినిధి జి.సి.వి.ఆర్ స్వామి, దేవస్థాన సిబ్బంది, హాస్పిటల్ వైద్య బృందం పాల్గొని సేవలు అందించారు.




## పాస్టర్ల ఎస్సీ కుల ధ్రువపత్రాలను రద్దు చేయాలని హైకోర్టులో పిటిషన్

**విజయవాడ, మే 5 ప్రభాతవార్త ప్రతినిధి:** పాస్టర్ల ఎస్సీ కుల ధ్రువపత్రాలను రద్దు చేసేలా ఆదేశించాలని హైకోర్టులో ఎస్సీ హక్కుల పరిరక్షణ సమితి అధ్యక్షుడు ప్రసన్న పిటిషన్ వేశారు. సరైన విచారణ జరపకుండా పాస్టర్లకు ధ్రువపత్రాలు ఇచ్చారని ప్రసన్న పిటిషన్‌లో పేర్కొన్నారు. ధ్రువపత్రాలు జారీ చేసిన అధికారులపై ఈ సందర్భంగా చర్యలు తీసుకోవాలని న్యాయస్థానాన్ని కోరారు. ప్రసన్నకుమార్ వేసిన పిటిషన్‌ను హైకోర్టు విచారణకు స్వీకరించింది. దీనికి సంబంధించి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు, ఏలూరు, పశ్చిమ గోదావరి జిల్లా కలెక్టర్లకు హైకోర్టు నోటీసులు జారీ చేసింది. అనంతరం తదుపరి విచారణను జులై 6వ తేదీకి వాయిదా వేస్తూ తీర్పును వెలువరించింది.

### ఐపిఎస్ అధికారి విశాల్ గున్నీకి హైకోర్టులో నిరాశ

**విజయవాడ, మే 5 ప్రభాతవార్త ప్రతినిధి:** ఐపీఎస్ అధికారి విశాల్ గున్నీకి హైకోర్టులో నిరాశ ఎదురైంది. సినీ నటి కాదంబరి జత్వాని అక్రమ అరెస్ట్, అధికార దుర్వినియోగం కేసులో విశాల్ గున్నిని ప్రభుత్వం సస్పెండ్ చేసిన సంగతి తెలిసిందే. అయితే, ఈ అంశంపై విశాల్ గున్ని క్యాట్‌ను ఆశ్రయించారు. ఈ నేపథ్యంలోనే విశాల్ గున్ని సస్పెన్షన్ ఉత్తర్వులు రద్దు చేసి ఆయనను వెంటనే విధుల్లోకి తీసుకుని పోస్టింగ్ ఇవ్వాలని గత ఏడాది ఆగస్టు 28వ తేదీన క్యాట్ ఉత్తర్వులు జారీ చేసింది. క్యాట్ ఉత్తర్వులను రాష్ట్ర చీఫ్ సెక్రటరీ, డిజిపి హైకోర్టులో సవాల్ చేశారు. ఈ పిటిషన్‌పై మంగళవారం హైకోర్టులో విచారణ జరిగింది. ఈ క్రమంలో ఆయనపై ప్రభుత్వ విచారణ ఆదేశించడం, కేసులు నమోదు చేయడం జరిగింది. ఈ క్రమంలో ఆయన క్యాట్‌ను ఆశ్రయించారు. గతేడాది విశాల్ గున్నీ సస్పెన్షన్‌ను రద్దు చేస్తూ క్యాట్ ఉత్తర్వులు జారీ చేసింది. క్యాట్ ఉత్తర్వుల రద్దును కోరుతూ ప్రభుత్వం హైకోర్టును ఆశ్రయించింది. కారణంగా విచారణ ముందుకు వెళ్లలేదని అడ్వకేట్ జనరల్ కోర్టుకు తెలిపారు. ఇక, విశాల్ గున్ని తరుఫున సీనియర్ న్యాయవాది అవినాష్ దేశాయ్ వాదనలు వినిపించారు. ఇరు వర్గల వాదనలు విన్న అనంతరం క్యాట్ ఉత్తర్వులపై స్టే విధిస్తూ హైకోర్టు నిర్ణయం తీసుకుంది. కేసుపై లోతైన విచారణ అవసరమని అభిప్రాయపడింది. తదుపరి విచారణను ఆగస్టు 29వ తేదీకి వాయిదా వేసింది. డిజిపి, సిఎస్ తరపున అడ్వకేట్ జనరల్ దమ్మాలపాటి శ్రీనివాస్ వాదనలు వినిపించారు. సస్పెన్షన్ కాల పరిమితి ముగియక ముందే ఉత్తర్వులను క్యాట్ రద్దు చేసిందని, దాని ఈ కేసు విచారణ ప్రభుత్వ న్యాయవాదుల వాదనతో హైకోర్టు ఏకీభవించింది. క్యాట్ ఇచ్చిన ఉత్తర్వులు రద్దు చేసింది.

## వర్సిటీల్లో 1,500 పోస్టుల భర్తీ

### 15 నోటిఫికేషన్ విడుదలకు ప్రభుత్వ యోచన




**విజయవాడ, మే 5 ప్రభాతవార్త ప్రతినిధి:** విశ్వవిద్యాలయాల్లో అధ్యాపక పోస్టుల నియామక ప్రకటన విడుదలకు ఉన్నత విద్యాశాఖ సిద్ధమవుతుంది. ఈ నెల 15,న 1500 పోస్టులకు నోటిఫికేషన్ విడుదల కానున్నది.ప్రభుత్వం విడుదల చేసిన జాబ్ కేలండరులో పేర్కొన్నట్లుగా ఈ ప్రకటన విడుదల కానున్నది. విశ్వవిద్యాలయాలకు మంజూరు చేసిన పోస్టుల్లో బ్యాక్‌లాగ్‌లు మినహాయించి మిగతా వాటిల్లో 43% ఖాళీలు భర్తీ చేసేలా ప్రణాళిక రూపొందించారు. వీటికి రిజర్వేషన్ రోస్టర్‌ను ఖరారు చేసే ప్రక్రియను విశ్వవిద్యాలయాలు చేపట్టాయి. వర్సిటీల్లో 3,220 పోస్టులు ఖాళీగా ఉన్నాయి. మొదటి విడతగా 1500 భర్తీ చేయనున్నారు. అన్ని విశ్వవిద్యాలయాల్లో కలిపి బ్యాక్‌లాగ్ పోస్టులు 279 ఉన్నాయి. వీటితో కలిపి ప్రకటన విడుదల చేయనున్నారు. అత్యధికంగా ఆంధ్ర విశ్వవిద్యాలయంలో బ్యాక్‌లాగ్ పోస్టులు సహా 246 ఖాళీలను భర్తీ చేయనున్నారు. ఆ తర్వాత రాజీవ్ గాంధీ విజ్ఞాన విశ్వవిద్యాలయంలో 207 పోస్టుల భర్తీ అయ్యే అవకాశం ఉంది. శ్రీవేంకటేశ్వరలో 12, ఆర్జీయూకేటీ 104, శ్రీకృష్ణదేవరాయలో 103 పోస్టుల భర్తీకి చర్యలు చేపట్టారు. ఆంధ్రకేసరి వర్సిటీలో 13, ద్రవిడలో 18, డాక్టర్ అబ్దుల్ హక్ ఉర్దూ విశ్వవిద్యాలయంలో 32 పోస్టుల భర్తీ చేసే అవకాశం ఉంది. బ్యాక్‌లాగ్ పోస్టులు ఆర్జీయూకేటీలో అత్యధికంగా 103, యోగివేమనలో 43 ఉన్నాయి. అత్యల్పంగా ఆచార్య నాగార్జునలో ఒకటి, డాక్టర్ బీఆర్ అంబేద్కర్‌లో 4, ద్రవిడలో 5 పోస్టులు ఉన్నాయి-పోస్టుల సర్దుబాటు ముగిసింది. రిజర్వేషన్ రోస్టర్ పూర్తి చేశాక తుది జాబితా తయారవుతుంది. 2017-18 లో టీడీపీ ప్రభుత్వం 1109 పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ ఇచ్చింది. దీనికి సంబంధించిన కేసు సుప్రీంకోర్టులో పెండింగ్‌లో ఉంది. అందువలన ఆ 1109 పోస్టులను పక్కన పెట్టి నోటిఫికేషన్ జారీ కానున్నది.

# ప్రజా తీర్పును గౌరవించాలి

### బెంగాల్‌లో 100 సీట్లలో ఓట్ చోరీ జరిగిందని మమత అనడం హాస్యాస్పదం

### బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు ఎన్.రాంచందర్‌రావు

### వాల్‌రైటింగ్ క్యాంపెయిన్‌లో పాల్గొన్న రాంచందర్‌రావు



**హైదరాబాద్, మే 5 ప్రభాతవార్త:** ప్రజాస్వామ్యంలో ప్రజా తీర్పు సర్వశక్తివంతమైనది, సర్వోత్తమైనది బిజెపి రాష్ట్ర అధ్యక్షులు ఎన్ రాంచందర్‌రావు అన్నారు. మంగళవారం మీడియాతో మాట్లాడారు. మే 10వ తేదిన సికింద్రాబాద్‌లోని పరేడ్ గ్రౌండ్స్‌లో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పాల్గొననున్న భారీ బహిరంగ సభ సన్నాహాల్లో భాగంగా తార్నాకలో వాల్ రైటింగ్ క్యాంపెయిన్‌లో పాల్గొన్నారు. ఇందులో భాగంగా గోడపై కమలం పువ్వును చిత్రించారు. ఈ కార్యక్రమంలో మాజీ మేయర్ బండ కార్తికా రెడ్డి, ఇతర నాయకులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా రాంచందర్ రావు మాట్లాడుతూ మూడోసారి ప్రధానమంత్రి బాధ్యతలు చేపట్టిన తర్వాత నరేంద్ర మోడీ తొలిసారి తెలంగాణకు ఈ నెల 10న వస్తున్న సందర్భంగా నిర్వహిస్తోన్న బహిరంగ సభను విజయవంతం చేయాలని ప్రజలను కోరుతున్నాను. ఈ సందర్భంగా కార్యకర్తలు పోస్టర్లు, ఫ్లెక్సీలు, వాల్ రైటింగ్ క్యాంపెయిన్ చేపట్టారు. ఇందులో భాగంగా తార్నాకాలో వాల్ రైటింగ్ క్యాంపెయిన్‌లో పాల్గొన్నారు. యావత్ ప్రపంచం ఆర్థిక మాంద్యంలో కొట్టుమిట్టాడుతుంటే నరేంద్ర మోడీ భారతదేశాన్ని ప్రగతి పథంపై పరుగులు పెట్టిస్తోన్న నేపథ్యంలో తెలంగాణ ప్రజలు మోడీకి ఘనస్వాగతం పలకాలని కోరుతున్నాను. బెంగాల్‌లో 100 సీట్లలో ఓట్ చోరీ జరిగిందని మమత అంటున్నారు. దీనికి రాహుల్ గాంధీ సైతం మద్దతు తెలిపారని, ఓటు చోరీ చేసేటోళ్లే చోరీ గురించి మాట్లాడుతున్నారు. వీళ్ళందరికీ చోరీ అలవాటే అన్నారు. అప్పుడు గెలిచారు, ఇప్పుడు వారి చోరీ నడవట్లేదని, ఎన్నికల్లో ఓడిపోతే ప్రజల తీర్పుని అంగీకరించాలన్నారు. ప్రజలను అవమానపరిచే మాటలు మాట్లాడడం మంచిది కాదన్నారు. ఇలా అవమాన పరుస్తుంటే కాంగ్రెస్ మద్దతు తెలపడమా?మూడు సార్లు మమతా గెలిచినప్పుడు మేం ఏమైనా అన్నా మా? ప్రజా తీర్పును గౌరవించాం. కానీ వాళ్లు ఓడిపోతే ఈవిఎంలు, ఈసిఐ, దేశాన్ని నిందిస్తారు. ప్రజాస్వామ్యంలో ప్రజా తీర్పుని గౌరవించాల్సిన అవసర ఉందన్నారు.

6-5Pg5.qxd:6-5Pg5.qxd 1/1/02 6:25 AM Page 1



# సిఎం పదవికి స్టాలిన్ రాజీనామా

## అసెంబ్లీ ఎన్నికల్లో ద్రవిడ పార్టీలకు భారీ షాక్

### డిఎంకె కంచుకోట అయిన కొళత్తూరులోనే ఓడిన స్టాలిన్



**చెన్నై, మే 5:** రాష్ట్ర ముఖ్యమంత్రి ఎంకె స్టాలిన్ తన పదవికి రాజీనామా చేశారు. రాష్ట్ర ప్రజల తీర్పును గౌరవిస్తున్నట్టు తెలిపారు. నిన్నటి అసెంబ్లీ ఎన్నికల ఫలితాల్లో, దశాబ్దాలుగా రాష్ట్ర రాజకీయాలను శాసిస్తున్న ద్రావిడ పార్టీలకు భారీ షాక్ తగిలింది. స్టాలిన్ సమర్పించిన రాజీనామా లేఖను తమిళనాడు గవర్నర్ రాజేంద్ర ఆర్లేకర్ మంగళవారం ఆమోదించారు. కొత్త ప్రభుత్వం ఏర్పడేంత వరకు ఆపద్ధర్మ ముఖ్యమంత్రిగా బాధ్యతలు నిర్వర్తించాలని స్టాలిన్‌ను గవర్నర్ కోరారు. నటుడు విజయ్ నేతృత్వంలోని తమిళగ వెట్రి కళగం (టివికె) పార్టీ ఈ ఎన్నికల్లో అనూహ్యమైన విజయం సాధించి, రాజకీయ సమీకరణాలను పూర్తిగా మార్చేసింది. మొత్తం 234 అసెంబ్లీ స్థానాలకు గాను టీవీకే 108 సీట్లు గెలుచుకుని ఏకైక అతిపెద్ద పార్టీగా అవతరించింది. ప్రభుత్వ ఏర్పాటుకు అవసరమైన మెజారిటీ మార్కుకు కేవలం 10 సీట్ల దూరంలో నిలిచింది. మరోవైపు, అధికార డిఎంకె కేవలం 59 స్థానాలకే పరిమితమై తీవ్ర పరాభవాన్ని మూటగట్టుకుంది. ఈ ఎన్నికల ఫలితాలు రాష్ట్రంలో కొత్త రాజకీయ శకానికి నాంది పలికాయి. ఈ ఎన్నికల్లో స్టాలిన్‌కు వ్యక్తిగతంగానూ ఊహించని పరాభవం ఎదురైంది. తన కంచుకోటగా భావించే కొళత్తూరు నియోజకవర్గంలో టివికె అభ్యర్థి వివిస్ బాబు చేతిలో ఆయన 8,795 ఓట్ల తేడాతో ఓటమి పాలయ్యారు. ఓట్ల శాతం పరంగా చూస్తే, టివికె 32 శాతానికి పైగా ఓట్లు సాధించగా, డిఎంకె 24.19 శాతం, అన్నాడిఎంకె 21.22 శాతం ఓట్లతో సరిపెట్టుకున్నాయి. ఎన్నికల ఫలితాలపై స్టాలిన్ స్పందిస్తూ, ఓటర్లకు కృతజ్ఞతలు తెలిపారు. ఓటమిని అంగీకరిస్తూనే, గెలిచిన పార్టీతో తమ కూటమికి ఓట్ల శాతంలో తేడా చాలా స్వల్పమని పేర్కొన్నారు. డీఎంకే నేతృత్వంలోని కూటమికి ఓటు వేసిన ప్రజలకు నా హృదయపూర్వక కృతజ్ఞతలు. మా కూటమికి 1.54 కోట్లకు పైగా ఓట్లు వచ్చాయి. గెలిచిన పార్టీతో ఓట్ల తేడా కేవలం 3.52 శాతం మాత్రమే. తమిళనాడు ప్రజలు మాపై ఉంచిన విశ్వాసాన్ని నేను బలం అని భావిస్తున్నానని ఆయన తన ఎక్స్ ఖాతాలో పోస్ట్ చేశారు. డీఎంకే మిత్రపక్షాల నేతలు బుధవారం స్టాలిన్‌తో సమావేశమై భవిష్యత్ కార్యాచరణపై చర్చించనున్నారు.

**ఒకే ఒక్క ఓటుతో ఓడిన డిఎంకె మంత్రి..**

తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల్లో టివికె పార్టీ ప్రభంజనంలో మహామహులందరూ ఓటమి చవిచూసారు. డిఎంకె, అన్నా డిఎంకె పార్టీలు తర్వాత స్థానాల్లో నిలిచాయి. అయితే విజయ్ ప్రతిష్టతో డిఎంకె నేతలు చెల్లాచెదురయ్యారు. ఆ రాష్ట్ర సహకార శాఖ మాజీ మంత్రి కెఆర్ పెరియకరుప్పన్ అనూహ్య రీతిలో ఓటమిపాలయ్యారు. ఆయన ఒకే ఒక్క ఓటు తేడాతో ఓటమి చెందారు. తిరుపత్తూరు అసెంబ్లీ నియోజకవర్గం నుంచి తమిళగ వెట్రి కజగం పార్టీ నుంచి సీనివాస సేతుపథి పోటీ చేశారు. అయితే తాజా ఫలితాల్లో టీవీకే నేతకు 83, 375 ఓట్లు పోలయ్యాయి. ఇక రెండవ స్థానంలో పెరియకరుప్పన్‌కు 83,374 ఓట్లు పడ్డాయి. చాలా ఆసక్తికరంగా ఈ రేస్ కొనసాగింది. చివరి రౌండ్ వరకు పోటీ నువ్వానేనా అన్నట్లుగా సాగింది. చివరి రౌండ్ కన్నా ముందు రౌండ్‌లో 30 ఓట్ల ఆధిక్యంలో డిఎంకె నేత పెరియకరుప్పన్ ఉన్నారు. కానీ అనూహ్యమైన రీతిలో మాజీ మంత్రికి షాక్ తగిలింది. చివరి రౌండ్‌లో టివికె నేత సీనివాస సేతుపథ పుంజుకుని విజయాన్ని నమోదు చేశారు. పెరియకరుప్పన్ కన్నా ఒక్క ఓటు ఎక్కువ ఆర్జించారు. దీంతో టివికె నేత థ్రిల్లింగ్ విక్టరీ నమోదు చేశారు. తిరుపత్తూరు స్థానం నుంచి పోటీ చేసిన బిజెపి నేత కెసి తిరుమరన్ మూడవ స్థానంలో నిలిచారు. ఆయనకు 29,054 ఓట్లు పోలయ్యాయి .



## బీహార్‌లో కేబినెట్ విస్తరణకు ముహూర్తం ఖరారు

### ఏడోతేదీ గాంధీమైదాన్‌లో మంత్రివర్గం ప్రమాణస్వీకారం

**పాట్నా, మే 5:** బీహార్‌లో సిఎంగా నితీష్ కుమార్ రాజీనామా అనంతరం సామ్రాట్ చౌదరి ఆధ్వర్యంలో కొత్త ప్రభుత్వం కొలువుదీరిన సంగతి తెలిసిందే. బిజెపినుంచి సామ్రాట్ సిఎంగా ప్రమాణం స్వీకారం చేశారు. జెడియు నుంచి విజయ్ కుమార్ చౌదరి, విజేంద్ర ప్రసాద్ యాదవ్ డిప్యూటీ సిఎంలుగా ఎంపికయ్యారు. గత నెలలోనే బిజెపి, జెడియు ఆధ్వర్యంలో ఎన్‌డియు కూటమి నుంచి ప్రభుత్వ ఏర్పాటు పూర్తికాగా, ఇప్పుడు మంత్రివర్గ ఏర్పాటుకు ముహూర్తం ఖరారైంది. ఈనెల ఏడోతేదీ గురువారం మంత్రివర్గ విస్తరణ జరగబోతున్నట్లు ప్రచారం జరుగుతోంది. మంత్రుల ప్రమాణ స్వీకార కార్యక్రమం కోసం బిహార్ రాజధాని పాట్నాలోని గాంధీ మైదాన్‌లో ఏర్పాట్లు జరుగుతున్నాయి. ఇది కూటమి ప్రభుత్వం కాబట్టి, ఏ పార్టీకి ఎన్ని మంత్రి పదవులు కేటాయిస్తారు అనే ఆసక్తి నెలకొంది. నిబంధనల ప్రకారం బిహార్ అసెంబ్లీలో ముఖ్యమంత్రితో కలిసి 36 మందికి మంత్రులుగా అవకాశం ఉంది. బిజెపికి 12 మంత్రి పదవులు దక్కే అవకాశాలున్నాయి. కూటమిలో కీలక పార్టీ అయిన జెడియుకు 11 మంత్రి పదవులు, రామ్ విలాస్‌కు చెందిన ఎల్‌జేపీకి 2 పదవులు, హెచ్ఎం, ఆర్ఎల్ఎం పార్టీలకు చెరో మంత్రి పదవికి అవకాశం ఉంది. ఇంకో ఆరు మంత్రి పదవులకు అవకాశం ఉన్నప్పటికీ, ప్రస్తుతానికి ఆ పదవుల్ని మాత్రం భర్తీ చేయడం లేదు. తర్వాతి మంత్రివర్గ విస్తరణలో ఆరు పదవుల్ని భర్తీ చేస్తారు. జేడీయూలో కీలక నేతలైన శ్వేతా గుప్తా, భగవన్ కుష్వాహా, రత్నేష్ సదా, షీలే మండల్, భూలోమండల్‌లకు పదవులు ఖాయంగా కనిపిస్తోంది. మంత్రివర్గ ఏర్పాటుపై బీహార్ సిఎం సామ్రాట్ చౌదరి ఢిల్లీలో కేంద్ర హోం మంత్రి అమిత్ షాను కలిశారు. మంత్రివర్గం చర్చించి, ఆయన ఆమోదం తీసుకున్నారు. బీహార్‌లో ఎన్‌డీయే కూటమి 201సీట్లు కలిగి ఉంది. ఇందులో అతిపెద్ద పార్టీగా ఉన్న బీజేపీకి 88 సీట్లు, జెడియుకు 85 సీట్లున్నాయి.

## టివికెకు మద్దతివ్వకూడదని డిఎంకె నిర్ణయం

**చెన్నై, మే 5:** తమిళనాడు రాజకీయాల్లో సంచలనం సృష్టిస్తూ అసెంబ్లీ ఎన్నికల్లో అతిపెద్ద పార్టీగా అవతరించిన నటుడు విజయ్ నేతృత్వం లోని తమిళగ వెట్రి కళగం టివికె ప్రభుత్వ ఏర్పాటు మార్గంపై ఉత్కంఠ పెరుగుతోంది. మెజారిటీకి కొద్ది దూరంలో నిలిచిపోయిన విజయ్‌కు మద్దతిచ్చేందుకు డిఎంకె నేతృత్వం లోని కూటమి పక్షాలు సుముఖంగా లేవని స్పష్టం చేయడంతో ఈ ఉత్కంఠ మరింత పెరిగింది. 234 స్థానాలున్న తమిళనాడు అసెంబ్లీకి జరిగిన ఎన్నికల్లో డిఎంకె, ఎఐఎ డిఎంకె, టివికె మధ్య త్రిముఖ పోటీ నెలకొంది. తొలిసారే బరిలోకి దిగిన విజయ్ పార్టీ 108 స్థానాలు గెలుచుకుని అతిపెద్ద శక్తిగా నిలిచింది. ప్రభుత్వ ఏర్పాటుకు అవసరమైన 118 మ్యాజిక్ ఫిగర్‌కు 10 స్థానాల దూరంలో ఆగిపోయింది. డిఎంకె మిత్రపక్షాల మద్దతుతో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయవచ్చన్న ఊహాగానాలకు తెరపడింది. మరుమలార్చి ద్రవిడ మున్నేట్ర కళగం (ఎండిఎంకె) ప్రధాన కార్యదర్శి వైగో మాట్లాడుతూ విజయ్ పార్టీకి మద్దతిచ్చే ఆలోచన డిఎంకె కూటమిలోని ఏ పార్టీకి లేదని స్పష్టం చేశారు. ఎన్నికల తర్వాత పొత్తులు మార్చే ప్రసక్తే లేదని ఆయన స్పష్టం చేశారు. ఇదే విధమైన అభిప్రాయాన్ని విదుతలై చిరుతైగల్ కట్చి విసెక నేత థోల్. తిరుమావళవన్ వ్యక్తం చేశారు. మేమంతా లౌకిక రాజకీయ మార్గంలో చాలాకాలంగా కలిసి ప్రయాణిస్తున్నాం. భవిష్యత్తులో కూడా కీలక నిర్ణయాలు కలిసే తీసుకుంటాం. టివికెకు మద్దతివ్వడంపై ఇప్పటి వరకు ఆలోచించలేదన్నారు. మరోవైపు దేశీయ ముర్పోక్కు ద్రావిడ కళగం (డిఎండీకె) అధినేత్రి ప్రేమలత విజయకాంత్ కూడా మద్దతుపై స్పష్టత ఇవ్వలేదు. తన భర్త విజయకాంత్‌తో విజయ్‌కు మంచిఅనుబంధంఉందని గుర్తుచేసుకున్నారు. విజయ్ మా ఇంటి బిడ్డ లాంటివాడు. కెప్టెన్‌కు చాలాసన్నిహితుడు. ఆయన గెలుపునకు అభినందనలని పేర్కొన్నప్పటికీ, మద్దతుపై ఎలాంటి హామీ ఇవ్వలేదు. డిఎంకె కూటమిలో 10 స్థానాల్లో పోటీ చేసిన డీఎండీకే కేవలం విరుధాచలం స్థానంలో మాత్రమే గెలిచింది. డిఎంకె అధ్యక్షుడు స్టాలిన్ ఓటమిపాలు కావడంతో కూటమిలో సంబరాల వాతావరణం లేదని ఆమె వ్యాఖ్యానించారు. విజయ్ చెన్నైలోని పనైయూర్ కార్యాలయంలో పార్టీ ముఖ్య నేతలు, కొత్తగా ఎన్నికైన ఎమ్మెల్యే లతో సమావేశమై తదుపరి కార్యాచరణపై చర్చిస్తున్నారు. మద్దతు ఇచ్చేందుకు ఏపార్టీ ముందుకు రాకపోవడంతో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడానికి విజయ్ ఎలాంటి వ్యూహాలు అనుసరిస్తారనేది రానున్న రోజుల్లో తేలనుంది.



## చైనా బాణాసంచా ఫ్యాక్టరీలో పేలుడు

### 21మందికిపైగా మృతి, 61 మందికి గాయాలు

**బీజింగ్, మే5:** చైనాలోని హునాన్ ప్రావిన్సులో ఉన్న బాణాసంచా ఫ్యాక్టరీలో పేలుడు జరిగింది. ఆ పేలుడు వల్ల సుమారు 21 మంది మరణించారు. మరో 61 మంది గాయపడ్డారు. హువాషెంగ్ ఫైర్‌వర్క్స్ ప్లాంట్‌లో ఈ ఘటన జరిగింది. సోమవారం సాయంత్రం లియుయాంగ్ సిటీలో పేలుడు జరిగింది. సుమారు 3 కిలోమీటర్ల మేర దూరం వరకు రెస్క్యూ ఆపరేషన్ చేపట్టారు. గాయపడ్డ వారికి చికిత్స చేసేందుకు సుమారు 500 మంది సిబ్బంది రంగంలోకి దిగారు. బిల్డింగ్‌లో ట్రాప్ అయిన వారిని రక్షించేందుకు రోబోలను వాడారు. పేలుడు ఘటన పట్ల పోలీసులు దర్యాప్తు మొదలుపెట్టారు. ఫైర్ వర్క్స్ కంపెనీ ఇంచార్జ్‌ని అదుపులోకి తీసుకున్నారు. బాణాసంచా ఫ్యాక్టరీ ఆవరణలో ఉన్న రెండు గన్‌పౌడర్ వేరౌజ్‌లవల్ల రెస్క్యూ ఆపరేషన్ మరింత ఇబ్బందికరంగా మారింది. పేలుడు తీవ్రత ఫ్యాక్టరీ సమీపంలో ఉన్న బిల్డింగ్ కిటికీలు ధ్వంసం అయ్యాయి. దేశాధ్యక్షుడు జిన్‌పింగ్ సెర్చ్ ఆపరేషన్‌కు ఆదేశించారు. బాధ్యులైన వారిని శిక్షించాలన్నారు.

## అమెరికా ఫ్లయింగ్ గ్యాస్ స్టేషన్ అదృశ్యం



**దోహా, మే 5:** గాలిలోనే విమానాలకు ఇంధనం నింపగలిగే అమెరికా విమానం ఆచూకీ కనిపించకుండాపోయింది బోయింగ్ కెసి-135 స్ట్రాటోట్యాంకర్ అనే ఫ్లయింగ్ గ్యాస్ స్టేషన్‌గా పిలిచే విమానం ఇరాన్ సమీపంలోని పర్షియన్ గల్ఫ్ తీరంలో ప్రయాణిస్తుండగా గల్లంతైంది. గల్లంతు కావడానికి కొద్దిసేపటి ముందు ఎమర్జెన్సీ సిగ్నల్ అందించింది. ఒకపక్క మిడిల్ ఈస్ట్‌లో యుద్ధ సంక్షోభం నెలకొన్నదృష్ట్యా ఈ విమానం కనిపించకుండా పోవడం ఆసక్తికరంగా మారింది. ఈ విమానం యూఎఇలోని అల్ దఫ్రా ఎయిర్‌బేస్ నుంచి బయల్దేరింది. ఖతార్ వద్ద ప్రయాణిస్తున్నప్పుడు సిగ్నల్ కోల్పోయింది. ప్రస్తుతం మిడిల్ ఈస్ట్‌లో యుద్ధ సంక్షోభం కొనసాగుతున్న సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో గల్ఫ్, ఇరాన్ ప్రాంతంలో మోహరించిన అమెరికా యుద్ధ విమానాలకు ఇంధనం నింపేందుకు ఈ విమానం సాయపడుతోంది. విమానం కనిపించకుండా పోవడానికి లేదా ఎక్కడైనా ఎమర్జెన్సీ ల్యాండింగ్ అవ్వడానికి ముందు గాలిలో కొద్దిసేపు గుండ్రంగా తిరిగినట్లు డాటాతో స్పష్టం అయింది. ఈ విమానం కనిపించకుండా పోవడానికి గల కారణాలు ఇంకా తెలియలేదు. సరికదా అమెరికా నుంచి ఎలాంటి అధికారిక ప్రకటన రాలేదు. ఈ ఘటనలో తమ ప్రమేయం గురించి ఇరాన్ కూడా ఎలాంటి ప్రకటనా చేయలేదు. అమెరికా మిలిటరీ కూడా దీనిపై స్పందించలేదు. గత మార్చిలో ఇరాన్ జరిపిన దాడుల్లో ఇలాంటి మరో కేసీ-135 విమానాన్ని అమెరికా ఇరాక్ భూభాగంలో కోల్పోయింది. తమ సార్వభౌమత్వాన్ని కాపాడుకోవడానికి ఈ దాడి చేశామని ఇరాక్ ప్రకటించింది. ఈ విమానం అమెరికన్ఆర్మీకి చాలాకీలకమైంది.

## ఇద్దరు భారతీయ జర్నలిస్టులకు పులిట్జర్ అవార్డు

### ఆనంద్ ఆర్కే, సువర్ణాశర్మలను వరించిన పురస్కారం



**వాషింగ్టన్, మే 5:** పాత్రికేయ రంగంలో అత్యంత ప్రతిష్టాత్మకంగా భావించే పులిట్జర్ పురస్కారాలు ఈ ఏడాది ఇద్దరు భారతీయ జర్నలిస్టులను వరించాయి. భారతదేశంలో సైబర్ నేరాలను బహిర్గతం చేసిన ఒక కళాత్మక రిపోర్టింగ్ ప్రాజెక్ట్‌కు గాను ఇద్దరు భారతీయ జర్నలిస్టులు ప్రతిష్టాత్మక పులిట్జర్ బహుమతిని గెలుచుకున్నారు. బ్లూమ్‌బెర్గ్ కోసం వారు రూపొందించిన నివేదికకు గాను, ఆనంద్ ఆర్.కె, సుపర్ణ శర్మ, నటాలీ ఒబికో పియర్సన్‌లతో కలిసి, ఇలస్ట్రేటెడ్ రిపోర్టింగ్ అండ్ కామెంటరీ విభాగంలో విజేతలుగా ప్రకటించబడ్డారు. ఆగ్నేయాసియాలో సైబర్ నేరాలు, అక్రమ రవాణాను బహిర్గతం చేసినందుకు గాను, మరో భారతీయ జర్నలిస్ట్, దేవ్‌జ్యోత్ ఘోషల్ అదే విభాగంలో ఫైనలిస్ట్‌గా నిలిచారు.

ఈ ఘటనలో, నేరగాళ్లు భారతదేశంతో సహా పలు దేశాలకు చెందిన వ్యక్తులను శిబిరాల్లో ఖైదీలుగా ఉంచి, ఇతర దేశాల్లోని బాధితులను మోసం చేసేలా బలవంతం చేస్తారు. హనోయికి చెందిన రిపోర్టర్ అనిరుద్ధ ఘోషల్, అంతర్జాతీయ రిపోర్టింగ్ విభాగంలో విజేతగా నిలిచారు. సిలికాన్ వ్యాలీలో మొదట సృష్టించి, చైనాలో మరింత అభివృద్ధి చేసిన సామూహిక నిఘా సాధనాలను యూఎస్ బోర్డర్ పెట్రోల్ రహస్యంగా ఉపయోగించడంపై ఆయన చేసిన పరిశోధనకు ఈ అవార్డు లభించింది. ఈ సిరీస్, చైనా, ఇతర దేశాలు వీటిని ఉపయోగించడాన్ని కూడా బహిర్గతం చేసింది.

అమెరికాలో జర్నలిజంకు ఇచ్చే అత్యున్నత పురస్కారాలైన పులిట్జర్ ప్రైజ్‌లను ఇక్కడి కొలంబియా యూనివర్సిటీ గ్రాడ్యుయేట్ స్కూల్ ఆఫ్ జర్నలిజం నిర్వహిస్తుంది. బ్లూమ్‌బెర్గ్ ప్రచురించిన ఈ సచిత్ర కథనం, లక్నోకు చెందిన న్యూరాలజిస్ట్ రుచిరా టాండన్‌ను, అధికారులుగా నటిస్తున్న సైబర్ నేరగాళ్లు ఆరు రోజుల పాటు "గృహ నిర్బంధం"లో ఉంచి, ఆమె బ్యాంకు ఖాతాల నుండి రూ. 2.8 కోట్లు దోచుకున్న భయంకరమైన వృత్తాంతం. ఇది "నిఘా, డిజిటల్ మోసాల వల్ల ప్రపంచవ్యాప్తంగా పెరుగుతున్న సవాళ్లపై వెలుగునిచ్చింది" అని పులిట్జర్ ప్రకటన పేర్కొంది. ఆనంద్ ముంబైకి చెందిన ఇలస్ట్రేటర్, విజువల్ ఆర్టిస్ట్, ఈయన అనేక అవార్డులు గెలుచుకున్నారు. సుపర్ణ శర్మ భారతదేశంలో ఒక ఫ్రీలాన్స్ ఇన్వెస్టిగేటివ్ జర్నలిస్ట్.

అలాగే ఎడిటర్. నేరాలు, వివాదాలు, విపత్తులు, అవినీతి తదితర అంశాలపై ఎన్నో లోతైన కథనాలు రాశారు. 2023లో ఢిల్లీలోని ఓ వృద్ధాశ్రమంలో జరిగిన ఘోర అగ్నిప్రమాదంపై ఆమె చేసిన పరిశోధన ఎంతో పేరు తెచ్చిపెట్టింది. వృద్ధుల సంరక్షణ రంగంలో ఉన్న నిర్లక్ష్యాన్ని, అలాగే వాస్తవాలను దాచి పెట్టేందుకు జరిగిన ప్రయత్నాలను ఆమె తన కథనం ద్వారా బట్టబయలు చేశారు.

## తిరుచ్చి ఈస్ట్‌కు విజయ్‌రాజీనామా

### ఈ సీటునుంచే నటి త్రిష టివికె అభ్యర్థిగా పోటీ!

**చెన్నై, మే 5:** తమిళనాడు రాజకీయాల్లో నటుడు విజయ్ నేతృత్వంలోని తమిళగ వెట్రి కళగం ప్రభంజనం సృష్టించింది. తొలిసారి ఎన్నికల బరిలోకి దిగిన ఈ పార్టీ, ఊహించని రీతిలో 108 అసెంబ్లీ నియోజకవర్గాల్లో విజయం సాధించడం అందరినీ ఆశ్చర్యానికి గురిచేస్తోంది. ఈ అనూహ్య విజయం నేపథ్యంలో ప్రముఖ కథానాయిక త్రిష రాజకీయ ప్రవేశంపై జోరుగా ఊహాగానాలు మొదలయ్యాయి. టీవీకే తరపున ఆమె ఎమ్మెల్యేగా పోటీ చేయవచ్చని ప్రచారం జరుగుతోంది. ఈ ఎన్నికల్లో పార్టీ అధ్యక్షుడు విజయ్ రెండు నియోజకవర్గాల నుంచి పోటీ చేశారు. పెరంబూర్, తిరుచ్చి ఈస్ట్ స్థానాల్లో ఆయన గెలిచారు. అయితే, నిబంధనల ప్రకారం ఆయన ఒక స్థానానికి రాజీనామా చేయాల్సి ఉంటుంది. విజయ్ పెరంబూర్‌ను అట్టిపెట్టుకుని తిరుచ్చి ఈస్ట్ స్థానాన్ని వదులుకునే అవకాశాలున్నాయి. ఈ క్రమంలో తిరుచ్చి స్థానంలో జరగబోయే ఉప ఎన్నికలో టీవీకే అభ్యర్థిగా త్రిష బరిలోకి దిగుతారని వినవస్తోంది. ఎన్నికల ఫలితాల్లో టీవీకే దూకుడుగా ఉన్న సమయంలోనే నటి త్రిష చెన్నైలోని విజయ్ నివాసానికి చేరుకోవడం ఈ ఊహాగానాలకు మరింత బలం చేకూర్చింది. టీవీకే రాష్ట్రంలో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడం ఖాయమవడంతో ఇప్పుడు అందరి దృష్టి ఆ పార్టీ ఎన్నికల వాగ్దానాలపై నిలిచింది. తాము అధికారంలోకి వస్తే పెళ్లికూతుళ్లకు 8 గ్రాముల బంగారం, మహిళా కుటుంబ పెద్దలకు నెలకు రూ.2,500 ఆర్థిక సాయం అందిస్తామని టీవీకే హామీ ఇచ్చింది. నిజాయతీతో కూడిన పరిపాలన అందిస్తామని ప్రకటించింది. సంక్షేమ పథకాల అమలుకే తమ ప్రభుత్వం తొలి ప్రాధాన్యత ఇస్తుందని పార్టీ వర్గాలు తెలిపాయి. వీటితో పాటు ఐదు లక్షల కొత్త ప్రభుత్వ ఉద్యోగాలు, విద్యార్థులకు ఐదు లక్షల పెయిడ్ ఇంటర్న్‌షిప్‌లు, నిరుద్యోగ పట్టభద్రులకు నెలకు రూ.4,000 భృతి, ఉన్నత చదువుల కోసం రూ.20 లక్షల వరకు విద్యా రుణాలు వంటి హామీలు కూడా టీవీకే మేనిఫెస్టోలో ఉన్నాయి. ఈ నేపథ్యంలో విజయ్ ప్రభుత్వం ఈ భారీ హామీలను ఎలా అమలు చేస్తుందనే దానిపై రాష్ట్రవ్యాప్తంగా ఆసక్తి నెలకొంది.



## ఠాగూర్ జయంతి 9న బిజెపి సర్కారు ప్రమాణ స్వీకారం

**కోల్‌కత్తా, మే 5:** పశ్చిమ బెంగాల్ ఎన్నికల్లో తిరుగులేని విజయం సాధించినబీజేపీ ప్రభుత్వ ఏర్పాటుకు ముహూర్తాన్ని ఖరారు చేసింది. నోబెల్ గ్రహీత రవీంద్రనాథ్ ఠాగూర్ జయంతి సందర్భంగా మే 9వ తేదీన నూతన ముఖ్యమంత్రి ప్రమాణస్వీకారం చేస్తారని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు సామిక్ భట్టాచార్య వెల్లడించారు. ఠాగూర్ ఆశీస్సులతో రాష్ట్రంలో ఒక నూతన శకాన్ని ప్రారంభించాలనే ఉద్దేశంతోనే ఈ తేదీని ఎంచుకున్నట్లు ఆయన పేర్కొన్నారు. మంగళవారమే ఎన్నికల ఫలితాలకు సంబంధించిన అధికారిక గెజిట్ నోటిఫికేషన్‌ను ఈసీ అధికారులు రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారికి అందజేయనున్నారు.

రేపు సిఇసి ఈ పత్రాలను గవర్నర్ ఆర్.ఎన్. రవికి సమర్పించనున్నారు. అనంతరం రాజ్యాంగ నిబంధనల ప్రకారం ప్రస్తుత ముఖ్యమంత్రి మమతా బెనర్జీని రాజీనామా చేయాల్సిందిగా గవర్నర్ ఆహ్వాని స్తారు. కొత్త సిఎం ప్రమాణ స్వీకారం చేసే వరకు మమతా బెనర్జీ ఆపద్ధర్మ సిఎంగా తన విధులను కొనసాగిస్తారు. బెంగాల్ పీఠాన్ని అధిరోహించ బోయే ఆ కీలకనేత ఎవరనే దానిపై బీజేపీ అధిష్ఠానం ఇంకా రహస్యాన్ని మెయింటైన్ చేస్తోంది.

## ఏడు ఇరాన్ సైనిక పడవలను ధ్వంసంచేసాం:యుఎస్

### ప్రాజెక్టు ఫ్రీడమ్‌లో 15వేల మందికి పైగా సైనికులు

**టెహ్రాన్, మే 5:** హార్మూజ్ జలసంధిలో తీవ్ర ఉద్రిక్తతలు చోటుచేసుకున్నాయి. ఇరాన్‌కు చెందిన ఏడు చిన్న పడవలను ధ్వంసం చేశామని, ఆ దేశం ప్రయోగించిన క్రూయిజ్ క్షిపణులు, డ్రోన్లను అడ్డగించామని అమెరికా సైన్యం ప్రకటించింది. కీలకమైన ఈ జలమార్గం ద్వారా నౌకా రవాణాను పునరుద్ధరించేందుకు యూఎస్ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రాజెక్ట్ ఫ్రీడమ్ పేరుతో ఈ ఆపరేషన్‌ను ప్రారంభించారు. ఫిబ్రవరి 28న అమెరికాఇజ్రాయెల్‌తో వివాదం మొదలైన తర్వాత ఇరాన్ ఈ జలమార్గాన్ని దిగ్బంధించిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో అమెరికా సెంట్రల్ కమాండ్ హెడ్, అడ్మిరల్ బ్రాడ్ కూపర్ మాట్లాడుతూ అమెరికా ఆపరేషన్‌ను ఇరానియన్ రివల్యూషనరీ గార్డ్ కార్ప్స్ అడ్డుకోవాలని చూస్తోందన్నారు. మేం రక్షణ కల్పిస్తున్న నౌకలపై ఐఆర్‌జీసీ క్షిపణులు, డ్రోన్లు, చిన్న పడవలతో దాడులు చేసింది. వాటన్నింటినీ మేం విజయవంతంగా తిప్పికొట్టా మని వివరించారు. ఈ ఆపరేషన్‌లో 15వేలమంది అమెరికా సైనికులు, నేవీ డిస్ట్రాయర్లు, 100కి పైగా యుద్ధ విమానాలు, జలాంతర్గాములు పాల్గొన్నట్లు తెలిపారు, అమెరికా సైనిక ఆస్తులకు దూరంగా ఉండాలని ఇరాన్ బలగాలకు ఆయన గట్టిగా సూచించారు. అమెరికా అపాచీ, సీహాక్ హెలికాప్టర్లు ఇరాన్ ఫాస్ట్ బోట్లను ముంచివేసినట్లు పేర్కొన్నారు. తమ పడవలు ఏవీ ధ్వంసం కాలేదని ఇరాన్ ప్రభుత్వ మీడియా ఖండించింది. గత కొన్ని గంటలుగా ఒక్క వాణిజ్య నౌక కూడా జలసంధిని దాటలేదని, అమెరికా వాదనలు అవాస్తవమని ఇరాన్ రివల్యూషనరీ గార్డ్స్ తెలిపింది. ఇదిలా ఉండగా, జలసంధిలో ఓ దక్షిణ కొరియా నౌకపై పేలుడు సంభవించింది. ఇరాన్ బెదిరింపులు ఉన్నప్పటికీ, జలసంధి గుండా ప్రయాణించాలని తాము డజన్ల కొద్దీ నౌకలను, షిప్పింగ్ కంపెనీలను ప్రోత్సహిస్తున్నామని కూపర్ చెప్పారు. ఇరాన్ దిగ్బంధనం కారణంగా గల్ఫ్‌లో సుమారు 800కు పైగా వాణిజ్య నౌకలు చిక్కుకుపోయాయి.

## 'సర్' ఏకపక్ష తొలగింపులతోనే బిజెపి గెలుపు!:కేజ్రీవాల్



**న్యూఢిల్లీ, మే 5:** పశ్చిమ బెంగాల్‌లో బిజెపి విజయం సాధించడంపై ఢిల్లీ మాజీ ముఖ్యమంత్రి, ఆమ్ ఆద్మీ పార్టీ చీఫ్ అరవింద్ కేజ్రీవాల్ స్పందించారు. ఢిల్లీ తర్వాత, బెంగాల్‌లో కమలం పార్టీ విజయంపై ఆయన పలు ప్రశ్నలు సంధించారు. దేశవ్యాప్తంగా ప్రధాని నరేంద్రమోడీకి ప్రజాదరణ తగ్గుతున్న సమయంలో బిజెపి బెంగాల్‌లోకి ఎలా ప్రవేశించిందో చెప్పాలని నిలదీశారు. మోడీ వేవ్ ఉన్న సమయంలోనూ ఢిల్లీ, బెంగాల్ రాష్ట్రాలలో బిజెపి గెలవలేకపోయిందని అన్నారు. 2015లో ఢిల్లీలో, 2016లో బెంగాల్‌లో బిజెపికి మూడు సీట్ల చొప్పున మాత్రమే వచ్చాయని గుర్తు చేశారు. కానీ మోడీ ప్రజాదరణ అట్టడుగు స్థాయికి పడిపోయిన ప్రస్తుత సమయంలో అవే ఢిల్లీ, బెంగాల్ రాష్ట్రాలలో ఎలా గెలిచిందో చెప్పాలని అన్నారు. బిజెపి ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తోందని ఆరోపించారు. మన దేశం ప్రస్తుతం అతిపెద్ద సంక్షోభంలో ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. 2025 ఢిల్లీ ఎన్నికల్లో తన ఓటమిని ఈ సందర్భంగా గుర్తు చేశారు. బిజెపి ప్రత్యర్థి పార్టీలను బలహీనపరిచేందుకు ఓట్ల తొలగింపు అనే వ్యూహాన్ని అమలు చేస్తోందని ఆరోపించారు. 2025లో ఢిల్లీలో, ఇప్పుడు బెంగాల్‌లో జరిగింది ఇదే అని తెలిపారు. తాను జైలుకు వెళ్లకముందు తన నియోజకవర్గంలో 1.48 లక్షల ఓట్లుఉండేవని, తాను తిరిగి వచ్చేసరికి అవి 1.06 లక్షలకు పడిపోయాయని తెలిపారు. కేవలం ఆరు నెలల్లో 42 వేల ఓట్లను తొలగించారని మండిపడ్డారు. అంతకు ముందు ఎన్నికల్లో తాను 30 వేల ఓట్ల మెజారిటీతో గెలిచానని, కానీ ఓట్ల తొలగింపు తర్వాత మూడు వేల ఓట్లతో ఓడిపోవాల్సి వచ్చిందని అన్నారు. మహారాష్ట్ర సహా వివిధ రాష్ట్రాల్లో కూడా ఇలాగే జరిగిందని అన్నారు. ప్రస్తుతం దేశంలో ప్రజాస్వామ్యం ప్రమాదంలో పడిందని హెచ్చరించారు.

## సుదూరశ్రేణి క్షిపణిపరీక్షలకు బంగాళాఖాతంలో నోటమ్

**న్యూఢిల్లీ, మే 5:** భారత రక్షణ వ్యవస్థ తన సామర్థ్యాన్ని మరోసారి ప్రపంచానికి చాటేందుకు సిద్ధమవుతోంది. బంగాళాఖాతంలో సుదీర్ఘ శ్రేణి క్షిపణిని పరీక్షించేందుకు ఏర్పాట్లు చేస్తోంది. ఇందులో భాగంగా ఏప్రిల్ 25 నుంచి మే 6 వరకు సుమారు 3,550 కిలోమీటర్ల పరిధిలోని సముద్ర జలాలను డేంజర్ జోన్‌గా ప్రకటిస్తూ నోటీస్ టు ఎయిర్‌మెన్ (నోటమ్) జారీచేసింది. రక్షణ వర్గాల సమాచారం ప్రకారం, ఈ నోటమ్ జారీచేసిన దూరాన్ని బట్టి ఇది అగ్ని-4 ఇంటర్మీడియట్‌రేంజ్ బాలిస్టిక్ మిసైల్ ఐఆర్‌బిఎం ప్రయోగం అయ్యే అవకాశం ఉంది. అగ్ని-4 క్షిపణి 3,500 నుంచి 4,000 కిలోమీటర్ల దూరంలోని లక్ష్యాలను ఛేదించగలదు. రెండు దశల ఘన ఇంధనంతో పనిచేసే ఈ క్షిపణి, 1,000 కిలోల అణు వార్‌హెడ్‌ను మోసుకెళ్లగలదు.

ఇది భారత అణుత్రయంలో అత్యంత కీలకమైన అస్త్రం. ఈ పరీక్ష సమయం కూడా ప్రాధాన్యం సంతరించుకుంది. గత ఏడాది మే 2025లో నిర్వహించిన ఆపరేషన్ సిందూర్ మొదటి వార్షికోత్సవంతో ఈ పరీక్ష తేదీలు ఏకీభవించడం గమనార్హం. అయితే, రక్షణ మంత్రిత్వ శాఖ దీనిపై అధికారికంగా స్పందించనప్పటికీ, క్షిపణి సామర్థ్యాన్ని పరీక్షించడంతో పాటు, తమ సంసిద్ధతను శత్రు దేశాలకు తెలియజేయడమే ఈ ప్రయోగం ఉద్దేశమని వ్యూహాత్మక విశ్లేషకులు భావిస్తున్నారు. ఇటీవలి కాలంలో భారత్ తన వ్యూహాత్మక క్షిపణుల పరీక్షలను ముమ్మరం చేసింది. అగ్ని సిరీస్, జలాంతర్గామి నుంచి ప్రయోగించే కె4, హైపర్‌సోనిక్ క్షిపణులతో పాటు, బ్రహ్మోస్ క్రూయిజ్ క్షిపణి పరిధిని 800 కిలోమీటర్లకు పెంచే ప్రయత్నాలు కూడా జరుగుతున్నాయి. . నోటమ్ జారీ చేయడం ద్వారా నిర్దేశిత ప్రాంతంలో పౌర విమానాల రాకపోకలను నిలిపివేస్తారు.

## ఇసి మద్దతుతో ఎన్నికలను దొంగిలించిన బిజెపి: రాహుల్

**న్యూఢిల్లీ, మే 5:** భారతీయ జనతా పార్టీపై కాంగ్రెస్ నేత, లోక్‌సభ ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ సంచలన ఆరోపణలతో ధ్వజమెత్తారు. పశ్చిమ బెంగాల్, అసోం రాష్ట్రాల్లో బీజేపీ ఎన్నికల్లో గెలవలేదని, ఎన్నికల సంఘం సహకారంతో ఫలితాలను దొంగిలించిందని తీవ్ర స్థాయిలో విమర్శించారు. ఈ మేరకు తన అధికారిక ఎక్స్ ఖాతాలో పోస్ట్ చేశారు. పశ్చిమ బెంగాల్‌లో 100కు పైగా సీట్లను బీజేపీ తారుమారు చేసిందంటూ తృణమూల్ కాంగ్రెస్ అధినేత్రి మమతా బెనర్జీ చేసిన ఆరోపణలతో తాము ఏకీభవిస్తున్నామని రాహుల్ స్పష్టం చేశారు. బెంగాల్, అసోంలలో ఎన్నికల ఫలితాలను స్పష్టంగా తారుమారు చేశారని ఆయన పేర్కొన్నారు. ఇది బీజేపీకి తెలిసిన పాత వ్యూహమేనని, మధ్యప్రదేశ్, హర్యానా, మహారాష్ట్ర రాష్ట్రాలతో పాటు 2024 లోక్‌సభ ఎన్నికల్లో కూడా ఇదే తరహా పద్ధతిని చూశామని అన్నారు. ఎన్నికలను దొంగిలించడం, ప్రజాస్వామ్య సంస్థలను నిర్వీర్యం చేయడం ఇక వాళ్లకు మిగిలిన దారి ఏముంది అని రాహుల్ తన పోస్టులో ప్రశ్నించారు. బీజేపీ కేవలం ఎన్నికలనే కాకుండా, ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించే వ్యవస్థల విశ్వసనీయతను సైతం దెబ్బతీస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు.



# 'కలలకు రెక్కలు' పేరుతో వినూత్న కార్యక్రమం

### పదో తరగతి టాపర్లకు విమాన ప్రయాణం

### సొంత ఖర్చులతో చేయించిన ఎమ్మెల్యే సౌమ్య

**విజయవాడ, మే 5 ప్రభాతవార్త ప్రతినిధి:** "కలలకు రెక్కలు" పేరుతో వినూత్న కార్యక్రమం, సొంత ఖర్చులతో ఆరుగురు విద్యార్థులను హైదరాబాద్ తీసుకువెళ్లిన ఏపీ ప్రభుత్వ విప్, నందిగామ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య. ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులను ప్రోత్సహించడమే లక్ష్యం అన్న అంశం దిశలో ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులను ప్రోత్సహించేందుకు నందిగామ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ తంగిరాల సౌమ్య ఒక వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. పదో తరగతి పరీక్షల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన ఆరుగురు విద్యార్థులకు తన సొంత ఖర్చులతో విమాన ప్రయాణం చేయించి వారి కలను నిజం చేశారు. "కలలకు రెక్కలు" పేరుతో చేపట్టిన ఈ కార్యక్రమంలో భాగంగా, నందిగామ నియోజకవర్గం లోని ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులను ఎంపిక చేశారు. ఎమ్మెల్యే సౌమ్య స్వయంగా విద్యార్థులతో కలిసి మంగళవారం గన్నవరం అంతర్జాతీయ విమానాశ్రయం నుంచి హైదరాబాద్‌కు విమానంలో పయనమయ్యారు. విద్యార్థులకు విమాన ప్రయాణ అనుభూతిని అందించడమే ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశం. హైదరాబాద్ పర్యటన అనంతరం సాయంత్రం విద్యార్థులందరితో కలిసి కారులో నందిగామకు తిరిగి రానున్నారు. తమ పిల్లల విమాన ప్రయాణ కలను నెరవేర్చినందుకు విద్యార్థుల తల్లిదండ్రులు ఆనందం వ్యక్తం చేస్తూ ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులలో స్ఫూర్తి నింపేందుకు ఎమ్మెల్యే సౌమ్య చేపట్టిన ఈ కార్యక్రమాన్ని స్థానికులు, విద్యావేత్తలు ప్రశంసిస్తున్నారు. ఈ చొరవ భవిష్యత్తులో మరింత మంది విద్యార్థులు బాగా చదివేందుకు ప్రోత్సాహాన్ని అందిస్తుందని తంగిరాల సౌమ్య ఈ సందర్భంగా వ్యాఖ్యానించారు.

# ఐఏఎస్ అధికారి అహ్మద్‌బాబుకు హైకోర్టులో చుక్కెదురు

**విజయవాడ, మే 5 ప్రభాతవార్త ప్రతినిధి:** ఐఏఎస్ అధికారి అహ్మద్ బాబుకు ఏపీ హైకోర్టులో చుక్కెదురైంది. ఉద్యోగుల సంఘం చేసిన ఫిర్యాదుపై చర్యలు తీసుకోవాలంటూ హైకోర్టు ఆదేశించింది. ఐఏఎస్ అహ్మద్ అనర్హుడంటూ హైకోర్టులో ఏపీ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం పిటిషన్ దాఖలు చేసింది. ఈ పిటిషన్‌పై హైకోర్టులో విచారణ కొనసాగుతుండగా పిటిషన్‌ను కొట్టి వేయాలని అహ్మద్ బాబు అప్పీల్ చేసుకున్నారు. హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి నేతృత్వంలోని ధర్మాసనం మంగళవారం పిటిషన్‌పై విచారణ జరిపి స్టే ఇచ్చేందుకు నిరాకరించింది. ఉద్యోగుల సంఘం ఫిర్యాదులపై చర్యలు తీసుకోవాలని ఆదేశించింది. గత కొన్ని రోజులుగా అహ్మద్ బాబుకు వ్యతిరేకంగా ఏపీ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం ప్రతినిధులు అన్ని కమర్షియల్ ట్యాక్స్ కార్యాలయాల ముందు మధ్యాహ్న భోజన సమయంలో ఆందోళనలు చేసారు. చాలా మంది ఉద్యోగుల ప్రమోషన్లను అహ్మద్ తొక్కిపెడుతున్నారంటూ ఉద్యోగ సంఘాలు ఆరోపించాయి. దీనికి సంబంధించి నిన్న(సోమవారం) అధికారులతో మంత్రి పయ్యావుల కేశవ్ సమావేశమై కోర్టు ఆదేశాలను పాటించాలని, ప్రమోషన్లపై తక్షణం చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ తరుణంలో అహ్మద్ బాబు అప్పీల్‌కు వెళ్లడంతో హైకోర్టులో విచారణ జరిగింది. రాష్ట్ర వాణిజ్య పన్నులశాఖతో పాటు అహ్మద్ బాబు నిర్వహిస్తున్న శాఖల్లో ఏదీ సవ్యంగా లేనట్లు కనిపిస్తోందని సింగిల్ జడ్జి చేసిన అబ్జర్వేషన్ (ప్రస్తావన)ను ధర్మాసనం పక్కనపెట్టింది. ఉద్యోగ సంఘం వినతిని పరిగణనలోకి తీసుకోవాలని ఆదేశిస్తూ సింగిల్ జడ్జి ఇచ్చిన ఉత్తర్వులపై స్టే ఇచ్చేందుకు హైకోర్టు నిరాకరించింది.

# బిసిల కుల గణనను డేడికేటెడ్ కమిషన్ సక్రమంగా నిర్వహించాలి

**విజయవాడ, మే 5 ప్రభాతవార్త:** డెడికేటెడ్ కమిషన్ చైర్మన్ రాజీవ్ రంజన్ మిశ్రా బిసి కులాల జనగణనను శాస్త్రీయంగా ఎట్టి అవకతవకలకు తావులేకుండా సక్రమంగా నిర్వహించాలని ఆంధ్రప్రదేశ్ బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు కేసన శంకరరావు అన్నారు. విజయవాడలోని చైర్మన్ కార్యాలయంలో రాజీవ్ రంజన్ మిశ్రాకు విజ్ఞాపన పత్రాన్ని సమర్పించిన అనంతరం మీడియాతో మాట్లాడుతూ "ఆదిలోనే హంసపాదు" అన్నట్లు జనగణనను రెండు దశల్లో చేస్తూ, మొదటి దశ గృహ గణన ఫార్మేట్‌లో ఓబిసిల గృహ గణన లెక్కించే కాలమ్ లేకపోవడం సరికాదన్నారు. రాజీవ్ రంజన్ మిశ్రా నాయకత్వంలో డెడికేటెడ్ కమిషన్ సుప్రీంకోర్టు ట్రిపుల్ టెస్ట్ ఆర్డర్‌ను సంతృప్తికరంగా అమలు జరిపేలా రాష్ట్రంలో బిసిల కులగణన ద్వారా సరైన ఎం పరికల్ డేటా సేకరించి, వారి రిజర్వేషన్ల పెంపుకు సహకరించాలన్నారు. గ్రామస్థాయి నుండి రాష్ట్ర స్థాయి వరకు నిర్వహించిన జనగణన వివరాలను బీసీ కులగణనతో సహా అన్ని స్థాయిల పాలనా కేంద్రాల నోటీసు బోర్డులలో ప్రదర్శించాలన్నారు. ఆ గణాంకాలన్నీ అన్ని వర్గాల ప్రజల ఆమోదం పొందేలా చూడాలన్నారు.

# టిటిడి జూనియర్ కళాశాలల్లో ప్రవేశాలకు జూన్ 3వరకు దరఖాస్తు గడువు

**తిరుమల, మే 5 ప్రభాతవార్త ప్రతినిధి:** ధార్మికసంస్థ టిటిడి నడుపుతున్న విద్యాసంస్థలైన జూనియర్ కళాశాలల్లో ప్రవేశాలకు ఆన్‌లైన్ అడ్మిషన్లు చేపడుతున్నట్లు టిటిడి తెలిపింది. శ్రీవేంకటేశ్వర స్వామి కృపతో తిరుపతిలో టిటిడి ఆధ్వర్యంలోని పద్మావతి మహిళా జూనియర్ కళాశాల, శ్రీ వేంకటేశ్వర జూనియర్ కళాశాలలో 2026 -27 విద్యా సంవత్సరానికి ప్రవేశాల ప్రక్రియ ప్రారంభమైంది. అర్హత గల విద్యార్థులు "అడ్మిషన్. తిరుమల. ఒఆర్‌జి" ద్వారా తమ దరఖాస్తులను ఆన్‌లైన్‌లో నేటి నుండి నుండి జూన్ 3వతేదీ వరకు సమర్పించవచ్చని పేర్కొంది.

# కూటమి శ్రేణులు క్షేత్రస్థాయి నుంచి ఐక్యంగా ఉండాలి

### తూర్పుగోదావరి జిల్లా ప్రజాప్రతినిధులతో ముఖ్యమంత్రి చంద్రబాబు

**విజయవాడ, మే 5 ప్రభాతవార్త ప్రతినిధి:** కూటమి పార్టీలు, నాయకుల మధ్య విస్తృత సమన్వయం ఉండాలని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. కూటమిలోని అన్ని పార్టీల కార్యకర్తలు క్షేత్రస్థాయి నుంచి సంఘటితంగా పనిచేయాలన్నారు. స్వల్ప విబేధాలను సర్దుకోవాలన్నారు. వాటిని పెంచి పోషించుకుంటే ప్రత్యర్ధులకు అవకాశం ఇచ్చిన వారమవుతామన్నారు. సంక్షేమం చేస్తున్నాం, అభివృద్ధి చేస్తున్నాం అని మితిమీరిన విశ్వాసంతో ఏ ఒక్కరూ వ్యవహరించొద్దు. ప్రభుత్వ పనితీరే కాదు, నేతల వ్యక్తిగత ప్రవర్తనను కూడా ప్రజలు లెక్కిస్తారు. మీ వ్యక్తిగత అభిప్రాయాలు, ఇష్టాయిష్టాలకంటే ప్రజల ఆలోచనలకే ఎక్కువ ప్రాధాన్యమివ్వాలి అని స్పష్టం చేశారు. తూర్పుగోదావరి జిల్లా ప్రజాప్రతినిధులతో తన క్యాంప్ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో చంద్రబాబు పశ్చిమ బెంగాల్‌లో భాజపా గెలుపు ప్రజా తిరుగుబాటుకు నిదర్శనమని చంద్రబాబు వ్యాఖ్యానించారు. జాతీయ ప్రయోజనాల దృష్ట్యా బెంగాల్ ప్రజలు మంచి తీర్పిచ్చారన్నారు. తమిళనాడు ప్రజలు కొత్తదనాన్ని కోరుకుంటున్నట్టుగా కనిపిస్తోందని, అస్సాంలో చక్కటి పాలన అందించినందుకే భాజపాను మళ్లీ గెలిపించారని అభిప్రాయపడ్డారు. దేశంలో మరే రాష్ట్రంలోనూ లేనివిధంగా ప్రతిపక్ష హోదా దక్కించుకోలేని పార్టీగా వైకాపా, నేతగా జగన్ చరిత్రలో నిలిచిపోతారని మంత్రి నిమ్మల రామానాయుడు పేర్కొన్నారు. ప్రజా వ్యతిరేక విధానాలతో పనిచేసే నేతలకు అలాంటి ఫలితాలే వస్తాయని ముఖ్యమంత్రి వ్యాఖ్యానించారు.

స్థానిక సంస్థల ఎన్నికలకు సిద్దంగా ఉండాలని సీఎం సూచించారు. పుష్కలంగా నీరు ఉండే ప్రాంతాల్లో కూడా తలసరి ఆదాయం తక్కువగా ఉంటోంది. మరోవైపు ఉద్యాన, వాణిజ్య పంటల వల్ల మెట్ట ప్రాంతాల్లో తలసరి ఆదాయం పెరుగుతోంది. రైతులకు దీనిపై అవగాహన కల్పించాలి. గ్రామాల్లో మనం కులానికో సామాజిక భవనం కడుతున్నాం. అది కులాల మధ్య అంతరాలు పెంచుతోంది. సామాజిక భవనాల్ని అన్ని వర్గాలూ ఉపయోగించుకునే పరిస్థితి తీసుకురావాలి అని సీఎం చెప్పారు. ఇళ్ల స్థలాల పంపిణీ ప్రక్రియను ఏడాదిలోగా పూర్తి చేయాలని కలెక్టర్‌కు సూచించారు. ధాన్యం కొనుగోళ్లలో ప్రాంతాలవారీగా రైతులకు రైస్ మిల్లులు కేటాయించే విధానం వల్లసమస్యలు తలెత్తుతున్నాయని, ఏ రైస్ మిల్లులోనైనా ధాన్యం విక్రయించుకునే అవకాశం రైతులకు కల్పించాలని ప్రజాప్రతినిధులు కోరారు. దానిపై సమగ్ర వివరాలతో రావాలని అధికారులను సీఎం ఆదేశించారు.

తాను నేను, పవన్ కల్యాణ్ ఎంత సఖ్యతతో ఉంటు న్నామో, క్షేత్రస్థాయిలో కూటమి పార్టీల కేడర్ మధ్య కూడా అంతే సఖ్యత ఉండాలి. కూటమి పార్టీల కార్యకర్తల్ని ఎట్టి పరిస్థితు ల్లోనూ నిర్లక్ష్యం చేయొద్దు. బాగా పనిచేసే కార్యకర్తలను ప్రోత్సహించాలి అని దిశా నిర్దేశం చేసారు.

ఈ సమావేశంలో మంత్రి కందుల దుర్గేష్, ఎమ్మెల్యేలు గోరంట్ల బుచ్చయ్య చౌదరి, ఆదిరెడ్డి వాసు, వేగుళ్ల జోగేశ్వరరావు, మద్దిపాటి వెంకట్రాజు, ముప్పిడి వెంకటేశ్వరరావు, నల్లమిల్లి రామకృష్ణారెడ్డి, బత్తుల బలరామకృష్ణ, జ్యోతుల నెహ్రూ పాల్గొన్నారు.







# దక్షిణ కోస్తా రైల్వే జోన్‌తో ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి కీలక మలుపు

### ● విశాఖలో అంబరాన్నంటిన సంబరాలు ● కేక్ కట్ చేసి మిఠాయిలు పంపిణీ

విశాఖపట్నం, మే 5 ప్రభాతవార్త: దక్షిణ కోస్తా రైల్వే జోన్ ఏర్పాటుతో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం మౌలిక సదుపాయాల అభివృద్ధిలో ఒక కీలక అడుగు ముందుకు వేసిందని రాష్ట్ర ప్రభుత్వ విప్ గణబాబు పేర్కొన్నారు. జోన్ ఏర్పాటుకు సంబంధించి కేంద్ర ప్రభుత్వం గెజిట్ నోటిఫికేషన్ విడుదల చేయడంతో విశాఖపట్నంలో సంబరాలు అంబరాన్ని అంటాయి. జోన్ కోసం అహర్నిశలు కృషి చేసిన విశాఖపట్నం పార్లమెంట్ సభ్యులు మతుకుమిల్లి శ్రీభరత్ గారికి ధన్యవాదాలు తెలుపుతూ విశాఖ రైల్వే స్టేషన్ ప్రధాన ద్వారం ముందు ఆయన చిత్రపటాలతో వున్న ప్లకార్డులను ప్రదర్శించారు. టిడిపి కార్యకర్తలు బాణాసంచా పేల్చి తమ ఆనందాన్ని వ్యక్తం చేశారు. కేక్ కట్ చేసి ఒకరికి ఒకరు తినిపించుకున్నారు. మిఠాయిలు పంచిపెట్టారు. విశాఖ పార్లమెంటరీ నియోజకవర్గ టిడిపి అధ్యక్షుడు చోడే పట్టాభి రామ్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున పార్టీ శ్రేణులు పాల్గొని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను అభినందించారు. ఈ సందర్భంగా గణబాబు మాట్లాడుతూ, "40 ఏళ్ల నాటి కల నేటితో సాకారమైంది. దక్షిణ కోస్తా రైల్వే జోన్ ఏర్పాటు ద్వారా రాష్ట్రంలో మౌలిక వసతుల అభివృద్ధికి మరింత ఊతం లభిస్తుంది. యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు పెరుగుతాయి" అని అన్నారు. 2024 ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీని నిలబెట్టుకున్నందుకు విశాఖ ఎంపీ శ్రీభరత్‌ను అభినందించారు. టిడిపి అధ్యక్షుడు చోడే పట్టాభిరామ్ మాట్లాడుతూ, "ఉత్తరాంధ్ర ప్రజల చిరకాల స్వప్నం నెరవేరింది. విశాఖ కేంద్రంగా రైల్వే జోన్ ఏర్పాటు రాష్ట్రానికి కీలక మలుపు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, నారా లోకేష్ మరియు ఎంపీ శ్రీభరత్ కృషితో ఇది సాధ్యమైంది" అని తెలిపారు. రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్, ప్రధాని నరేంద్ర మోడీని పలుమార్లు కలిసి జోన్ అవసరాన్ని వివరించి ఒప్పించారని చెప్పారు. రైల్వే జోన్ సాధన సమితి కన్వీనర్ చలసాని గాంధీ మాట్లాడుతూ, "రైల్వే జోన్ సాధన కోసం సంవత్సరాల పాటు జరిగిన పోరాటానికి ఫలితం లభించిందన్నారు. విభజన హామీల్లో ఒకటైన ఈ డిమాండ్ నెరవేరడం రాష్ట్ర భవిష్యత్తుకు కీలకం" అని పేర్కొన్నారు. ఎంపీ శ్రీభరత్ కేంద్ర నాయకత్వాన్ని పదేపదే కలుస్తూ జోన్ అవసరాన్ని వివరించి, గెజిట్ నోటిఫికేషన్ వచ్చే వరకు పట్టుదలతో కృషి చేశారని అభినందించారు. ఈ కార్యక్రమంలో విశాఖ దక్షిణ నియోజకవర్గ టిడిపి ఇన్‌చార్జి సీతం రాజు సుధాకర్, టిడిపి అనుబంధ సంఘాల నాయకులు, మహిళలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# సమీకృత ఆర్థిక అభివృద్ధిని ఎస్సీలు వినియోగించుకోవాలి

### - విజయవాడ ఎంపి కేశినేని చిన్ని

**విజయవాడ, మే 5, ప్రభాతవార్త:** సమీకృత ఆర్థిక అభివృద్ధి(ఐఈడిపి) కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకుని రాష్ట్రంలోని ఎస్సీ కుటుంబాలు ఆర్థికంగా అభివృద్ధి చెందాలని విజయవాడ యంపి కేశినేని శివనాథ్(చిన్ని) పిలుపునిచ్చారు. విజయవాడ కలెక్టరేట్‌లోని పింగళి వెంకయ్య సమావేశ మందిరంలో మంగళవారం ఎన్‌టిఆర్ జిల్లాలో ఐఈడిపి కార్యక్రమం అమలుపై బాగస్వామ్యపక్షాల సమావేశం నిర్వహించారు.

ఈ కార్యక్రమానికి హాజరైన యంపి మాట్లాడుతూ ఐఈడిపి కార్యక్రమాన్ని ఎన్ఎస్ఎఫ్‌డిసి కేశినేని ఫౌండేషన్ భాగస్వామ్యంతో తొలిదశలో నందిగామ, తిరువూరు నియోజకవర్గాల్లో అమలు చేయనున్నట్లు తెలిపారు. మలివిడతలో జిల్లాలోని అన్ని మండలాలకు విస్తరిస్తామన్నారు. ఆంధ్రప్రదేశ్ గ్రామీణాభివృద్ధి బ్యాంకు, స్త్రీనిధి, ఏపిఎస్ఎఫ్‌సి, భాగస్వామ్య ప్రభుత్వరంగ బ్యాంకుల ద్వారా రాయితీ రుణాలు అందించడం దా ్వరా ఎస్సీ కుటుంబాలకు అవసరాల ఆధారంగా జీవనోపాధి కార్యక్రమాలను ప్రోత్సహించడం ఐఈడిపి ముఖ్యఉద్దేశమని వివరించారు.



సమావేశంలో మాట్లాడుతున్న విజయవాడ యంపి కేశినేని శివనాథ్

మొదటి దశలో కేశినేని ఫౌండేషన్ ఆధ్వర్యంలో హైదరాబాద్‌లో శిక్షణ పొందిన 100మంది ఎస్సీ మహిళలకు రుణాలు అందిస్తామని తెలిపారు. ఎన్ఎస్ఎఫ్‌డిసి సీజీయం సి.రమేష్‌రావు మాట్లాడుతూ ఐఈడిపి మొత్తం వ్యయం రూ.20కోట్లు కాగా సుమారు 2వేలమంది ఎస్సీ మహిళలకు యునిట్‌కు లక్షరూపాయల చొప్పున రుణం అందించబడుతుందన్నారు.

ఐఈడిపి ద్వారా పారిశ్రామిక సామర్ధ్యాభివృద్ధి, సంప్రదాయ కళాకారుల అభ్యున్నతి జీవనోపాధి కార్యక్రమం కింద బ్రాండ్ అభివృద్ధి, మార్కెటింగ్ సహాయం వంటి కార్యక్రమాలు ఉంటాయన్నారు. సామాజిక న్యాయం, సాధికారత మంత్రిత్వశాఖ నిర్వహించే ప్రదర్శనల్లో లబ్దిదారులు పాల్గొనటం ఇందులో భాగమేనన్నారు. కలెక్టర్ లక్ష్మీశా మాట్లాడుతూ పశుసంవర్ధక, ఉద్యాన రంగాల్లో అభివృద్ధికి పుష్కల అవకాశాలు ఉన్నందున ఈరంగంలో ఏ2మిల్క్, దిగోట్ ట్రస్ట్ ద్వారా వినూత్న ప్రాజెక్టుల అమలుకు కృషిచేస్తున్నట్లు యంపి కేశినేని శివనాథ్(చిన్ని) తెలిపారు.

ఈసమావేశంలో జిల్లా పరిశ్రమల అధికారి యం.మధు, ఎల్‌డియం కె.ప్రియాంక, పశుసంవర్ధకశాఖ అధికారి డాక్టర్ యం. హనుమంతరావు, ఉద్యానఅధికారి పి.బాలాజి కుమార్, డిఆర్‌డిఏ పిడి నాంచారరావు, ఎస్‌సీ కార్పోరేషన్ ఈఓ సెల్వి, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# పాలిసెట్ ఫలితాలలో రాష్ట్ర స్థాయి ప్రథమ స్థానంతో విశ్వం విజయం

**తిరుపతి విద్య, మే 5 ప్రభాతవార్త:** తిరుపతి వరదరాజనగర్‌లోని విశ్వం విద్యా సంస్థలలో 2026 సంవత్సరం పాలిటెక్నిక్ ఎంట్రెన్స్ పరీక్షకు శిక్షణ పొందిన విద్యార్థులు 100శాతం అర్హత సాధించారు. అదేవిధంగా రాష్ట్ర స్థాయిలో వెల్దుర్తి మొక్షి త్ 120కి 120 మార్కులు సాధించి ప్రథమ స్థానం దక్కించుకొని విశ్వం విద్యా సంస్థల ప్రతిష్టను మరింత పెంచారు. జీ.భరణి 118/120 మార్కులు సాధించగా, ఈ.ముని శంకర్, బి.హర్షిత్, కే.హర్షవర్ధన్, ఎన్.హాసిని, కే.పవ్యశ్రీ తదితరులు రాష్ట్ర స్థాయిలో ఉత్తమ ర్యాంకులు సాధించారు. సబ్జెక్టుల వారీగా మాథ్స్‌లో 50/50, ఫిజిక్స్‌లో 40/40, కెమిస్ట్రీలో 30/30 మార్కులు సాధించి విద్యార్థులు అద్భుత ప్రతిభ కనబరిచారు. ఈ సందర్భంగా విశ్వం విద్యా సంస్థల అధినేత, కోచింగ్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా రాష్ట్ర ఉపాధ్యక్షులు డా. ఎన్. విశ్వనాథ్ రెడ్డి మాట్లాడుతూ పోటీ పరీక్ష ఏదైనా విశ్వం విద్యార్థులు రాష్ట్ర స్థాయి ప్రథమ ర్యాంకులు సాధించడం ఆనవాయితీగా మారింది అని తెలిపారు. గత 36 సంవత్సరాలుగా విద్యార్థులు సాధిస్తున్న అద్భుత ఫలితాలతో రికార్డులు సృష్టించడం కొనసాగుతుందని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు. అలాగే 2026 సైనిక్ స్కూల్ ప్రవేశ పరీక్ష ఫలితాలలో విశ్వం టాలెంట్ స్కూల్ విద్యార్థిని కే.గీతిక 300 మార్కులకు 285 మార్కులు సాధించి ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలలో ప్రథమ ర్యాంకు సాధించినట్లు తెలిపారు. విద్యార్థుల భవిష్యత్తుకు బలమైన పునాది




వేస్తూ, విద్యనే ప్రధాన ధ్యేయంగా బోధిస్తున్న అధ్యాపక బృందానికి, తల్లిదండ్రులకు సంస్థ అధినేత కృతజ్ఞతలు తెలిపారు. స్ఫూర్తిదాయకమైన విద్యను అందిస్తూ విజయ సాధనలో విశ్వం విద్యా సంస్థలు ఎల్లప్పుడూ ముందుంటాయని అన్నారు. ఈ కార్యక్రమంలో విశ్వం విద్యా సంస్థల అకడమిక్ డైరెక్టర్ ఎన్. విశ్వచందన్ రెడ్డి, కరస్పాండెంట్ తులసి విశ్వనాథ్ రెడ్డి, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొని విద్యార్థులను అభినందించారు. పోటీ పరీక్షలకు సంబంధించిన మరిన్ని వివరాలకు 86888 88802 / 93999 76999 నంబర్లను సంప్రదించవచ్చు అని తెలిపారు.



# 24గంటల్లో హత్యకేసులో నిందితుడు అరెస్ట్

**తిరుపతి, మే 5 ప్రభాతవార్త ప్రతినిధి:** తిరుపతి రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలో బంగారు ఆభరణాల కోసం ఒంటరిగా నివసిస్తున్న వృద్ధురాలిని హత్య చేసిన ఘటనలో 24 గంటల్లోనే తిరుపతి జిల్లా పోలీసులు కేసును ఛేదించారు. ఇద్దరు నిందితులను అరెస్టు చేసి, వారి వద్ద నుండి గిల్ట్ నగలు, రూ.14 వేల నగదు స్వాధీనం చేసుకున్నారు. ఒంటరిగా నివసించే వృద్ధులు, మహిళలు అపరిచితుల పట్ల అప్రమత్తంగా ఉండాలని పోలీసులు సూచించారు. ఇండ్లను అద్దెకు ఇచ్చేముందు అద్దెదారుల పూర్తి వివరాలు, పూర్వాపరాలు తప్పనిసరిగా పరిశీలించాలని సూచించారు. తిరుపతి జిల్లా ఎస్పీ ఎల్.సుబ్బరాయుడు మంగళవారం ఎస్పీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన పత్రికా సమావేశంలో తిరుపతి రూరల్ పోలీస్ స్టేషన్ కేసుకు సంబంధించి వివరాలు వెల్లడించారు. తిరుపతి రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని చెర్లోపల్లి గ్రామంలో నివసిస్తున్న ఒంటరి వృద్ధురాలు టి.లోకేశ్వరి (62) ఈ నెల 1వ తేదీ రాత్రి ఇంట్లో నిద్రిస్తున్న సమయంలో హత్యకు గురయ్యారు. మరుసటి రోజు ఉదయం ఆమె నిద్రలేవకపోవడంతో బంధువులు ఇంటి తాళం పగులగొట్టి లోపలికి వెళ్లి చూడగా ఆమె మృతదేహం కనిపించింది. మొదట హైబిపి కారణంగా మరణించి ఉండవచ్చని భావించినప్పటికీ, శరీరంపై గాయాలు కనిపించడం, అదే ఇంటి వద్ద అద్దెకు ఉంటున్న రెడ్డప్ప, మహాలక్ష్మి కనిపించకపోవడం అనుమానాలకు తావిచ్చింది. దీంతో మృతురాలి బంధువులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ కేసును అత్యంత ప్రతిష్ఠాత్మకంగా తీసుకున్న జిల్లా ఎస్పీ క్రైమ్ అదనపు ఎస్పీ ఏ. శ్రీనివాసులు, అదనపు ఎస్పీ కె. రవిమనోహర చారి, ఇన్‌చార్జ్ డీఎస్పీ, మహిళా డీఎస్పీ ఎం.శ్రీలతకు తగిన సూచనలు జారీ చేశారు. వారి పర్యవేక్షణలో తిరుపతి రూరల్ ఇన్‌స్పెక్టర్ మద్దయ్యాచారి, ఎస్ఐలు, సాంకేతిక బృందాలు సమన్వయంతో అన్ని కోణాల్లో దర్యాప్తు చేపట్టారు. దర్యాప్తులో భాగంగా నిందితులు రెడ్డప్ప, మహాలక్ష్మిలను అదుపులోకి తీసుకుని విచారణ చేశారు. ఆర్థిక ఇబ్బందుల నుండి బయటపడాలనే ఉద్దేశంతో, ఒంటరిగా నిద్రిస్తున్న లోకేశ్వరిని హత్య చేసి, ఇంట్లోని అల్మారాలో ఉన్న రూ.50వేల నగదు, నగలు అపహరించి నట్లు ఒప్పుకున్నారు. దొంగతనం చేసిన నగలతో పరారైన రెడ్డప్ప వాటిని విక్రయించే ప్రయత్నం లో అవి గిల్ట్ నగలు అని తెలిసింది. అనంతరం కేసు నుంచి తప్పించుకునేందుకు తిరుపతి నుంచి విజయవాడకు వెళ్లేందుకు ప్రయత్నిస్తున్న సమయంలో పోలీసులు వారిని అరెస్ట్ చేశారు. నిందితుల వద్ద నుండి రూ.14 వేల నగదు, గిల్ట్ నగలు స్వాధీనం చేసుకున్నారు. అరెస్టు చేసిన నిందితులను రిమాండ్‌కు తరలించారు. అనుమానాస్పద వ్యక్తులు కనిపించిన వెంటనే 112కు సమాచారం అందించాలని కోరారు.




# పారిశ్రామిక విద్యుత్ వినియోగదారులతో నేడు కాన్ఫరెన్స్

### - ఎస్పిడిసిఎల్ సిఎండి శివశంకర్

**తిరుపతి, మే 5 ప్రభాతవార్తప్రతినిధి:** ఎస్పిడిసిఎల్ పరిధిలోని నెల్లూరు, తిరుపతి, చిత్తూరు, అన్నమయ్య, కడప, కర్నూలు, నంద్యాల, అనంతపురం, శ్రీసత్యసాయి జిల్లాల్లోని పారిశ్రామిక విద్యుత్ వినియోగదారుల సమస్యలను త్వరితగతిన పరిష్కరించేందుకు బుధవారం ఉదయం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించనునట్లు ఆ సంస్థ సిఎండి శివశంకర్ లోతేటి మంగళవారం పేర్కొన్నారు. విద్యుత్ సరఫరాలో అంతరాయాలు, వ్యవస్థలో లోటుపాట్లు, ఓల్టేజ్ మార్పులు, బిల్లింగ్, సోలార్ నెట్ మీటరింగ్, ఓపెన్ యాక్సెస్‌తోపాటు భద్రతా అంశాలకు సంబంధించిన సమస్యలను పారిశ్రామిక వినియోగదారులు చర్చించేందుకు వీలుగా ప్రతి నెలా మొదటి బుధవారం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహిస్తామని తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొనదలచిన పారిశ్రామిక వినియోగదారులు ప్రతి నెలా మొదటి బుధవారానికి 7 రోజుల ముందు నుంచి మొదటి మంగళవారం మధ్యాహ్నం 2 గంటల వరకు మొబైల్ నంబరు: 89777 79471కు కాల్ చేయడం ద్వారా వివరాలను నమోదు చేసుకోవాల్సి వుంటుందని తెలిపారు. ఈ ప్రక్రియ ద్వారా వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సంబంధిత అంశాన్ని చర్చించి, పరిష్కరించుకునేందుకు అవకాశం వుంటుందని తెలిపారు.

ఈ వీడియో కాన్ఫరెన్స్ లింకును సంబంధిత వినియోగ దారులకు పంపడం జరిగిందన్నారు. ఎస్పిడిసిఎల్ పరిధిలో ప్రతి నెలా మొదటి బుధవారం ఆయా సర్కిళ్ళ సూపరింటెండింగ్ ఇంజనీర్ల కార్యాలయాల్లోనూ, 3వ బుధవారం ఎస్పిడిసిఎల్ కార్పొరేట్ కార్యాలయంలోనూ నిర్వహించే పారిశ్రామిక వినియోగదారుల సమస్యల పరిష్కార వేదికను ఇకపై రద్దు చేస్తున్నట్లు ఆ సంస్థ సిఎండి శివశంకర్ లోతేటి వెల్లడించారు.

# సమాజంలో లోపాలున్నంతకాలం కమ్యూనిస్టులుంటారు

### - సిపిఎంకు పదవులు అలంకారాలు కాదు

**తిరుపతి, మే 5 ప్రభాతవార్త ప్రతినిధి:** ముఖ్యమంత్రుల పదవులు అలంకారాలు కాదని పోరాట సాధనాలని సిపిఎం భావిస్తుందని, ఓటముల వల్ల బూర్జువా పార్టీలలాగా కృంగిపోవటం, అదే జీవితంగా భావించటం తమకు చేతకాదని సిపిఎం జిల్లా కార్యదర్శి వందవాసి నాగరాజు, సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు కందారపు మురళి పేర్కొన్నారు. ప్రజాక్షేత్రంలోనూ, పార్లమెంటరీ రంగంలోనూ పోరాడటం ద్వారా ప్రజలను చైతన్య పరచడమే తమ పని అన్నారు. కారల్ మార్క్స్ 208వ జయంతి సందర్భంగా సిపిఎం ఆధ్వర్యంలో యశోదా నగర్‌లోని జిల్లా కార్యాలయంలో సంస్మరణ సభను నిర్వహించారు. ఈ సభలో వక్తలు మాట్లాడుతూ ఐదు రాష్ట్రాల ఎన్నికల తరువాత కమ్యూనిస్టుల పని అయిపోయిందని కొందరు చంకలు గుద్దుకుంటున్నారని, కమ్యూనిస్టుల పని అయిపోవడం అంటే సమాజంలో ప్రశ్న లేకుండా చేయడమేనని, సమాజంలో దోపిడీ ఉన్నంత వరకు కమ్యూనిస్టులు ప్రజల గుండెల్లో ఉంటారని తెలిపారు. ఈ వాస్తవం తెలియక అవాకులు చవాకులు కొందరు పేలుతూ సామాజిక మాధ్యమాల్లో ప్రచారాలకు పాల్పడుతున్నారని దుయ్యబట్టారు. కమ్యూనిస్టులు ప్రజల మధ్య ఉంటారని వారితో మమేకమవుతారని దోపిడీ కొనసాగినంత కాలం కమ్యూనిస్టుల అవసరం సమాజానికి ఉంటుందని వారు ఉద్ఘాటించారు. 14 సంవత్సరాల బిజెపి పాలనలో దేశం అధోగతి పాలైందని అవినీతి, అధిక ధరలు, మత ఉద్రిక్తతలు అస్తిత్వ సమస్యలు తారాస్థాయికి చేరుకున్నాయని గుర్తు చేశారు.

మోడీ పాలనలో ప్రజల కష్టాలు పెరిగిన వాస్తవాన్ని మర్చిపోరాదని ఆయా రాష్ట్రాల్లో నెలకొన్న పరిస్థితుల దృష్ట్యా ప్రజలు మార్పును కోరుకున్నారని ఆ కారణంగా బిజెపి లాభపడిందని అన్నారు. కారల్ మార్క్స్ స్ఫూర్తితో ఉద్యమాలు కొనసాగిస్తామని, వ్యక్తిగత జీవితాలు సాగిస్తామని నేతలు, కార్యకర్తలు పునరుద్ఘాటించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నేతలు టి సుబ్రహ్మణ్యం, ఎస్ జయచంద్ర, వేణుగోపాల్, మాధవ్, జి.బాలసుబ్రమణ్యం, పి.సాయిలక్ష్మి మ్మ, కెఆర్ సుబ్రహ్మణ్యం పి.బుజ్జి, రెడ్డప్ప, మోహన్ రావు, రాజు తదితరులు పాల్గొన్నారు.

# భార్యను చంపిన కేసులో భర్త అరెస్ట్

**ప్రొద్దుటూరు క్రైం, మే 5 ప్రభాతవార్త:** ప్రొద్దుటూరు మండలం ఈశ్వర్‌రెడ్డినగర్‌లో భద్రిపల్లి పద్మను ఆమె భర్త కిరణ్ విషమిచ్చి చంపిన కేసులో కిరణ్‌ను అరెస్టు చేసినట్లు ఏఎస్పీ విభూకృష్ణ తెలిపారు. మంగళవారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ భర్త కిరణ్ తన భార్య పద్మ లావుగా ఉందని ఎలాగైనా చంపాలని భావించి ఆన్‌లైన్‌లో విషం కొన్నాడన్నారు. 8 ఏళ్ల క్రితం వారికి వివాహమైందని ముద్దనూరులోని వారి మామ ఇంటిలోనే ఉంటున్నాడని 7 సంవత్సరాల కుమార్తె కూడా ఉందన్నారు. భార్యని ఎలాగైనా చంపాలని భావించిన భద్రిపల్లి కిరణ్ తన తల్లిదండ్రులు ఉంటున్న ఈశ్వర్‌రెడ్డినగర్‌కు తీసుకొచ్చాడు. గతనెల 29వ తేదీ రాత్రి భార్యకు విషమిచ్చి ఏమి తెలియనట్లు పరారయ్యాడు.



భార్య కుటుంబ సభ్యులకు సమాచారం ఇచ్చి తనకు ఏమీ తెలియనట్లు వ్యవహరించాడు. మృతురాలి తండ్రి రాజకుల్లాయి ఇచ్చిన పిర్యాదు మేరకు కేసు నమోదు చేసి విచారణ చేయగా వాస్తవాలు వెలుగు చూశాయని ఏఎస్పీ తెలిపారు. నిందితున్ని అరెస్టు చేసి రిమాండ్‌కు పంపినట్లు పేర్కొన్నారు. సమావేశంలో వన్‌టౌన్ సీఐ కొండారెడ్డి, ఎస్సైలు మధుసూదన్‌రెడ్డి, శ్రీనివాసులు పాల్గొన్నారు.



# హెల్మెట్ ధరించడం ప్రాణరక్షణకు కవచం.!

- నియోజకవర్గంలో హెల్మెట్ లేకపోతే ఎంతటి వారికైనా జరిమానా విధించండి
- బైక్ ర్యాలీలో పాల్గొన్న హోం మంత్రి "వంగలపూడి అనిత"

**(నక్కపల్లి / అడ్డరోడ్డు / ఎస్ .రాయవరం ,ప్రభాతవార్త)**
రోడ్డు ప్రమాదాల నివారణే ధ్యేయంగా, ప్రజలలో అవగాహన కల్పించేందుకు రాష్ట్ర హోం మంత్రి వంగలపూడి అనిత పాయకరావుపేట నియోజకవర్గంలో భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. మంగళవారం ఉదయం ఎస్.రాయవరం మండలం తిమ్మాపురం ఫ్లైఓవర్ (అడ్డరోడ్డు) వద్ద ప్రారంభమైన ఈ ర్యాలీ, నక్కపల్లి ఆర్టీసీ కాంప్లెక్స్ వరకు కొనసాగింది. "సురక్షిత రోడ్లు సురక్షిత జీవితం" అనే నినాదంతో సాగిన ఈ ర్యాలీలో మంత్రి స్వయంగా హెల్మెట్ ధరించి బైక్ నడుపుతూ సుమారు 500 మంది యువత పోలీసు సిబ్బందిని ఉత్సాహపరిచారు. ఈ సందర్భంగా వాహనదారులకు మంత్రి స్వయంగా హెల్మెట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా హోం మంత్రి అనిత మాట్లాడుతూ ప్రాణం వెలకట్టలేనిద న్నారు. రెండు లక్షల రూపాయలు పెట్టి బైక్ కొనేవారు, తమ ప్రాణాన్ని కాపాడే వెయ్యి రూపాయల హెల్మెట్‌ను కొనేందుకు వెనుకాడుతున్నా రన్నారు. ప్రాణం కన్నా ఏదీ ఎక్కువ కాదని, మిగతా 8..లో



విశాఖపట్నం అనకాపల్లి అల్లూరి సీతారామరాజు
26
వార్త

## విశాఖ రైల్వే జోన్ సాకారం.. ఉత్తరాంధ్ర కల నెరవేరిన వేళ

- కేంద్ర గెజిట్ విడుదలపై పల్లా శ్రీనివాసరావు హర్షం
- జూన్ 1 నుంచి పూర్తిస్థాయిలో జోన్ కార్యకలాపాలు
- చంద్రబాబు కృషితోనే అడ్డంకులు తొలగి మార్గం సుగమం

**గాజువాక,మే 05,ప్రభాతవార్త**
ఉత్తరాంధ్ర ప్రజల దశాబ్దాల కల, చిరకాల వాంఛ అయిన విశాఖ రైల్వే జోన్ ఎట్టకేలకు వాస్తవరూపం దాల్చింది. విశాఖపట్నం కేంద్రంగా సౌత్ కోస్ట్ రైల్వే జోన్ (దక్షిణ తీర రైల్వే) ఏర్పాటు చేస్తూ కేంద్ర ప్రభుత్వం గెజిట్ విడుదల చేయడం పట్ల టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు, గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు హర్షం వ్యక్తం చేశారు. మంగళవారం ఆయన ఒక ప్రకటన విడుదల చేస్తూ, ఇది ఉత్తరాంధ్ర ప్రజల పోరాట పటిమకు దక్కిన గౌరవమని అభివర్ణించారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు విజన్, పట్టుదల వల్లే ఈ చారిత్రాత్మక ఘట్టం సాధ్యమైందని పల్లా పేర్కొన్నారు. 2024లో కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే, సీఎం చంద్రబాబు ప్రత్యేకంగా దృష్టి సారించి మిగతా 8..లో



## రామాలయ పునర్నిర్మాణానికి రూ. 80 లక్షల నిధులు

- స్పీకర్ అయ్యన్నపాత్రుడు ప్రత్యేక చొరవ

**మాకవరపాలెం, ప్రభాతవార్త**
అనకాపల్లి జిల్లా మాకవర పాలెం మండలం శెట్టిపాలెం గ్రామంలో దశాబ్దాల నాటి కల సాకారమయ్యే దిశగా అడుగులు పడ్డాయి. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాసనసభ స్పీకర్ శ్రీ చింతకాయల అయ్యన్నపాత్రుడు గారు ప్రత్యేక చొరవతో, శెట్టిపాలెం గ్రామ శ్రీ రామాలయ పునర్నిర్మాణానికి దేవాదాయ శాఖ భారీ నిధులను మంజూరు చేసింది. ఈ ఆలయ నిర్మాణానికి మొత్తం రూ. 1 కోటి రూపాయల అంచనా వ్యయం కాగా స్పీకర్ విజ్ఞప్తి మేరకు దేవాదాయ శాఖ స్పందించి మిగతా 8..లో



## ప్రత్యేక రైల్వే జోన్‌తో రాష్ట్రానికి నూతన దిశ

: విశాఖ సౌత్ ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్

**విశాఖపట్నం, మే 5, ప్రభాతవార్త**
ఆంధ్రప్రదేశ్ ప్రజల చిరకాల కోరిక అయిన ప్రత్యేక రైల్వే జోన్ ఏర్పాటుతో రాష్ట్ర అభివృద్ధికి కొత్త దిశ ప్రారంభమైందని విశాఖ సౌత్ ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ అన్నారు. విశాఖపట్నం కేంద్రంగా దక్షిణ కోస్తా రైల్వే జోన్ ఏర్పాటు కూటమి ప్రభుత్వంలో సాకారమైందని పేర్కొన్నారు. ఎన్నో ఏళ్లుగా కొనసాగిన పోరాటానికి ఇది ఫలితమని ఆయన తెలిపారు. రైల్వే జోన్ ఏర్పాటుతో రాష్ట్ర యువతకు రైల్వే రంగంలో ఉద్యోగావకాశాలు పెరుగుతాయని, భవిష్యత్తులో కొత్త రైళ్లు నడపడం, ప్రత్యేక రైల్వే లైన్లు నిర్మించడం సులభమవుతుందని చెప్పారు. రాష్ట్ర విభజన అనంతరం ప్రత్యేక రైల్వే జోన్ లేకపోవడం వల్ల ఏర్పడిన లోటు ఇప్పుడు భర్తీ అవుతుందని, విశాఖ కేంద్రంగా జోన్ ఏర్పాటు కావడం నగర అభివృద్ధికి దోహదం చేస్తుందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. స్థానికంగా ఉపాధి అవకాశాలు పెరగడంతో పాటు మౌలిక సదుపాయాలు మెరుగుపడతాయని అన్నారు. ఆరిలోవ ప్రాంతంలో దక్షిణ కోస్తా రైల్వే జోన్ కార్యాలయం నిర్మాణం వేగంగా కొనసాగుతోందని తెలిపారు. విశాఖ రైల్వే స్టేషన్‌తో పాటు దువ్వాడలో అమృత్ రైల్వే స్టేషన్ అభివృద్ధి జరుగుతోందని, సింహాచలం వంటి పుణ్యక్షేత్రాల్లో కూడా రైల్వే సదుపాయాలు మెరుగుపరుస్తున్నారని వివరించారు. విశాఖ, విజయవాడ, గుంతకల్లు డివిజన్లను కలిపి దక్షిణ కోస్తా రైల్వే జోన్ ఏర్పాటు చేస్తున్నారని, రాయగడ పరిధిలోని ఇచ్ఛాపురం, పలాస ప్రాంతాలను విశాఖ డివిజన్‌లోకి మార్చినట్లు తెలిపారు.



## చేపలుప్పాడలో దళితుని భూమి కబ్జా వ్యవహారంపై ఎస్సీ కమిషన్ విచారణ

**విశాఖపట్నం, మే 05 (భీమిలి),ప్రభాతవార్త**



విశాఖ నగర పరిధిలోని భీమిలి మండలం చేపలుప్పాడలో దళితునికి చెందిన భూమి కబ్జా వ్యవహారంపై ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎస్సీ కమిషన్ సభ్యులు విచారణ చేపట్టారు. కమిషన్ చైర్మన్ కె.ఎస్. జవహర్ ఆదేశాల మేరకు సభ్యులు మేకల భిక్షం, రావాడ సీతారాం మంగళవారం సంఘటనా స్థలాన్ని సందర్శించి ఇరు పక్షాల వాదనలు పరిశీలించారు. బాధితుడు టి. అప్పలకొండ తెలిపిన వివరాల ప్రకారం సర్వే నంబర్ 51లో సుమారు 3 ఎకరాల భూమిని తమ పూర్వీకులు కొనుగోలు చేశారని, తాను ఉపాధి నిమిత్తం బయట ఉండగా విశాఖకు చెందిన కె. వెంకటరమణ మూర్తి అనే వ్యక్తి అక్రమంగా ఆక్రమించి ఫెన్సింగ్ వేసినట్లు ఆరోపించారు. తిరిగి వచ్చి ప్రశ్నించగా దాడులు, బెదిరింపులు జరిగినట్లు తెలిపారు. ఈ అంశంపై గతంలో రెవెన్యూ, పోలీసు అధికారులకు ఫిర్యాదులు చేసినప్పటికీ సరైన చర్యలు తీసుకోలేదని మిగతా 8..లో

## ప్రపంచ ఆస్థమా దినోత్సవం - 2026

- పెరుగుతున్న ఆస్తమా బాధితులు - అన్ని వయసుల వారి మీద ప్రభావం
- డా. సురేంద్ర కొనతా లసీనియర్ కన్సల్టెంట్ పల్మనాలజిస్ట్ కిమ్స్

**విశాఖపట్నం, మే 05 ప్రభాతవార్త**
ఆస్థమా (శ్వాసకోశ వ్యాధి) ప్రపంచవ్యాప్తంగా ఒక తీవ్రమైన ఆరోగ్య సమస్య. సుమారు 30 కోట్లమంది ఈ వ్యాధితో బాధపడుతున్నారు. ప్రతిఏడాది దాదాపు 4.5 లక్షల మరణాలు సంభవిస్తున్నాయి. అయితే వీటిలో ఎక్కువ భాగం సరైనచికిత్స తో నివారించవచ్చు. ఈ దీర్ఘకాలిక శ్వాసకోశవ్యాధిపై అవగాహన పెంచేందుకు గ్లోబల్ ఇనిషియేటివ్ ఫర్ ఆస్థమా ప్రతి సంవత్సరం మే నెల మొదటి మంగళ వారం ఖ్రపంచ ఆస్థమా దినోత్సవంఖిను నిర్వహిస్తుంది. 2026లో ఇది మే 5న నిర్వహించబడుతుంది. ఈ సంవత్సరపు థీమ్ "ఆస్థమా ఉన్న ప్రతి ఒక్కరికీ యాంటీ ఇన్ఫ్లమేటరీ ఇన్హేలర్లు అందుబాటులోకి తీసుకురావడం ఇంకా అత్యవసరం". ఈ థీమ్ ద్వారా అవసరమై నమందులు అందరికీ చేరేలా చేయడం, ముఖ్యంగా వ్యాధిని మిగతా 8..లో



# విశాఖ రైల్వే జోన్‌కు గ్రీన్‌సిగ్నల్

- జూన్ 1 నుంచి అమలుగెజిట్‌ను విడుదల చేసిన కేంద్ర ప్రభుత్వం

**(ప్రభాతవార్త విశాఖపట్నం)**
విశాఖపట్నం కేంద్రంగా సౌత్ కోస్ట్ రైల్వే జోన్ ఏర్పాటు ప్రక్రియకు కేంద్ర ప్రభుత్వం కీలక ముందడుగు వేసింది. సోమవారం అర్ధరాత్రి తర్వాత విడుదల చేసిన గెజిట్ ద్వారా ఈ జోన్‌ను అధికారికంగా ప్రకటించింది. రైల్వే చట్టం ప్రకారం ఈ కొత్త జోన్ జూన్ 1 నుంచి అమల్లోకి రానుంది. కొత్తగా ఏర్పాటు చేస్తున్న ఈ జోన్‌కు విశాఖపట్నం ప్రధాన కార్యాలయంగా ఉండనుంది. ప్రస్తుతం ఉన్న ఈస్ట్ కోస్ట్ రైల్వే, సౌత్ సెంట్రల్ రైల్వే జోన్ల నుంచి కొన్ని భాగాలను విభజించి సౌత్ కోస్ట్ రైల్వే జోన్‌ను రూపొందిస్తున్నారు. గుంతకల్, గుంటూరు, విజయవాడ డివిజన్లు ఈ జోన్ పరిధిలోకి వస్తాయి. ఈ నిర్ణయంలో ముఖ్యాంశంగా వాల్తేర్ డివిజన్‌ను రెండు భాగాలుగా విభజిస్తున్నారు. ఒక భాగాన్ని ఈస్ట్ కోస్ట్ రైల్వే పరిధిలో కొత్త రాయగడ డివిజన్‌గా ఏర్పాటు చేస్తుండగా, మిగతా 8..లో




# గ్రేటర్ బదిలీల్లో సెలెక్టివ్ జస్టిస్..!

- వాటర్ సప్లై వర్క్ ఇన్స్పెక్టర్లకు రాజకీయ రక్షణ, ముడుపుల కంపు!
- పారదర్శకత పాటించని ఇంజనీరింగ్ బాస్

**(ప్రభాతవార్త విశాఖపట్నం)**
గ్రేటర్ విశాఖ మున్సిపల్ కార్పొరేషన్ (జీవీఎంసీ) ఇంజనీరింగ్ విభాగంలో వర్క్ ఇన్స్పెక్టర్ల బదిలీల వ్యవహారం కుంపటి రాజేస్తోంది. ఒకే కేడర్, ఒకే హోదాలో పనిచేస్తున్న వర్క్ ఇన్స్పెక్టర్ల విషయంలో ఉన్నతాధికారులు ద్వంద్వ నీతి ప్రదర్శిస్తున్నారనే ఆరోపణలు తీవ్ర దుమారం రేపుతున్నాయి. పబ్లిక్ వర్క్స్ విభాగంలో పనిచేసే వర్క్ ఇన్స్పెక్టర్లను ఉన్నతాధికారులు ఇటీవల అన్ని జోన్లలో బదిలీలు చేపట్టారు. పరిపాలనా ప్రయోజనాల దృష్ట్యా, అవినీతికి అడ్డుకట్ట వేసేందుకే రొటేషన్ పద్ధతిలో బదిలీలు చేపట్టామని అధికారులు చెప్పుకొచ్చారు. అయితే ఇదే కేడర్‌లో వాటర్ సప్లై, డ్రాయింగ్ బ్రాంచ్‌లలో ఏళ్ల తరబడి ఒకేచోట తిష్టవేసి విధులు నిర్వహిస్తున్న వర్క్ ఇన్స్పెక్టర్లను మాత్రం కనీసం కదిలించకపోవడం మిగతా 8..లో



## గ్రేటర్‌లో 24/ 7 నీటి సరఫరాకు హెల్ప్‌లైన్ ఏర్పాటు

- నీటి సరఫరా మెరుగుదలకు రూ. 8.90 కోట్లతో 91 పనులు చేపట్టిన జీవీఎంసీ
- టోల్ ఫ్రీ నెంబర్: 1800 4250 0009: జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్

**విశాఖపట్నం, మే 5, ప్రభాతవార్త**



నగర ప్రజలకు నిరంతర తాగునీటి సరఫరా అందించేందుకు 24 గంటల హెల్ప్‌లైన్ సేవలను జీవీఎంసీ ప్రారంభించింది. నీటి సరఫరాకు సంబంధించిన సమస్యలను వెంటనే పరిష్కరించేందుకు టోల్ ఫ్రీ నెంబర్ 1800 4250 0009ను ప్రజల కోసం అందుబాటులో ఉంచినట్లు జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్ తెలిపారు. వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకుని నీటి సరఫరా మెరుగుదలకు రూ. 8.90 కోట్లతో 91 పనులను చేపట్టినట్లు మిగతా 8..లో

## రష్యా,యుకె పర్యటనకు గీతం ఎన్‌సిసి కేడెట్‌లు ఎంపిక



**విశాఖపట్నం, మే 5, ప్రభాతవార్త**
యువతలో అంతర్జాతీయ సాంస్కృతిక స్నేహ సంబంధాలను పెంచడానికి ఎన్‌సిసి ఏటా నిర్వహించే అంతర్జాతీయ యూత్ ఎక్స్ఛేంజ్ ప్రోగ్రామ్ (వైఇపి) నకు గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయానికి చెందిన ఇద్దరు ఎన్.సి.సి కేడెట్‌లు ఎంపిక అయ్యారు. గీతం విశ్వవిద్యాలయంలో బి.ఎ. సైకాలజీ (హనర్స్) చదువుతున్న ఎన్‌సిసి కేడెట్ వెలగా మోహిత్ మోర్య అలాగే కంప్యూటర్ సైన్స్ ఇంజనీరింగ్ చదువుతున్న ఎన్‌సిసి బాలిక కేడెట్ స్వర్ణ కొలగొట్లా భారతదేశం తరపున రష్యా, యుకె దేశాలలో జరిగే యూత్ ఎక్స్ఛేంజ్ ప్రోగ్రామ్‌లకు ప్రాతినిధ్యం వహించనున్నారు. ఈ ఇద్దరు ఎన్‌సిసి కేడెట్‌లు ఈ ఏడాది న్యూఢిల్లీలో జరిగిన రిపబ్లిక్‌డే శిబిరంలో మరియు పెరేడ్‌లో పాల్గొన్నారు. ఆర్‌డిసిలో పాల్గొనడం ద్వారా జాతీయ స్థాయి శిక్షణ, సాంస్కృతిక కార్యక్రమాల్లో పాల్గొనే అవకాశం లభించడంతో పాటు దేశవ్యాప్తంగా ఉన్న కేడెట్లతో పరస్పర మైత్రి పెరిగింది. ఇది వారి దేశ భక్తి, జాతీయ ఐక్యత మరియు సామాజిక బాధ్యత విలువలను మరింత బలోపేతం చేసింది. మూడు నెలల పాటు మిగతా 8..లో

## సౌత్ కోస్ట్ రైల్వే జోన్ గెజిట్ విడుదలతో 40 ఏళ్ల కల సాకారం

- చలసాని గాంధీ

**విశాఖపట్నం, మే 5, ప్రభాతవార్త:**



సౌత్ కోస్ట్ రైల్వే జోన్ ఏర్పాటుకు కేంద్ర ప్రభుత్వం గెజిట్ నోటిఫికేషన్ విడుదల చేయడం చారిత్రాత్మక ఘట్టమని రైల్వే జోన్ సాధన సమితి కన్వీనర్ చలసాని గాంధీ పేర్కొన్నారు. దాదాపు 40 ఏళ్ల సుదీర్ఘ పోరాటానికి ఇది ఫలితమని, ఉత్తరాంధ్రతో పాటు యావత్ ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి ఇది కీలక మలుపుగా నిలుస్తుందని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా చలసాని గాంధీ మాట్లాడుతూ మిగతా 8..లో

## విశాఖపోర్టు ఆధ్వర్యంలో ఘనంగా అంబేద్కర్ జయంతి పక్షోత్సవాలు

**విశాఖపట్నం, మే 5, ప్రభాతవార్త :**
భారత రాజ్యాంగ రూపకర్త డా. బి.ఆర్. అంబేద్కర్ 135వ జయంతి సందర్భంగా విశాఖపట్నం పోర్టు అథారిటీ (విపిఎ) రెండు వారాలపాటు పక్షోత్సవాలను ఘనంగా నిర్వహించింది. సమానత్వం, న్యాయం వంటి ఆయన ప్రతిపాదించిన శాశ్వత సూత్రాలను స్మరించుకుంటూ పలు కార్యక్రమాలు చేపట్టారు. ఈ సందర్భంగా పోర్ట్ పరిపాలన భవనంలోని సాంబమూర్తి ఆడిటోరియంలో నిర్వహించిన కార్యక్రమంలో డిప్యూటీ చైర్‌పర్సన్ రోష్ని అపరాంజి కొరాటి, విభాగాధిపతులు, ఎస్సీ/ఎస్టీ అధికారుల, ఉద్యోగుల సంక్షేమ సంఘాల ప్రతినిధులతో కలిసి డా. అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. సభను ఉద్దేశించి మాట్లాడిన డిప్యూటీ చైర్‌పర్సన్, అంబేద్కర్ దూరదృష్టిని కొనియాడుతూ, ఆయన నేతృత్వంలో రూపుదిద్దుకున్న భారత రాజ్యాంగం దేశానికి మార్గదర్శకంగా నిలుస్తోందని తెలిపారు. సమాజంలోని వెనుకబడిన వర్గాలను ఆదుకోవడం ద్వారానే ఆయనకు నిజమైన నివాళి అర్పించినట్టవుతుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో భాగంగా పోర్ట్ ఎస్సీ/ఎస్టీ అధికారుల, ఉద్యోగ సంఘాల ప్రతినిధులు పేద మహిళలకు చీరలు, విద్యార్థులకు పుస్తకాలు పంపిణీ చేశారు. అనంతరం డిప్యూటీ చైర్‌పర్సన్ మరియు విభాగాధిపతులను స్మారక చిహ్నాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో విభాగాధిపతులు, సీనియర్ అధికారులు, ఉద్యోగులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. కార్యక్రమాన్ని పోర్ట్ ఎస్సీ/ఎస్టీ అధికారుల సంక్షేమ సంఘం అధ్యక్షుడు జి. ఉమామహేశ్వరరావు, కార్యదర్శి ఎం. దేవిశ్వరరావు, అలాగే ఎస్సీ/ఎస్టీ ఉద్యోగుల సంక్షేమ సంఘం అధ్యక్షుడు ఓ. రామలింగం, కార్యదర్శి జి. శివరామకృష్ణ నిర్వహించారు.




## దక్షిణ కోస్తా రైల్వే జోన్‌తో రాష్ట్రాభివృద్ధికి ఊతం

- రాష్ట్ర ప్రభుత్వ విప్ గణబాబు
- విశాఖ రైల్వే స్టేషన్ ప్రధాన ద్వారం వద్ద టీడీపీ శ్రేణుల సంబరాలు

**విశాఖపట్నం, మే 5, ప్రభాతవార్త:**
దక్షిణ కోస్తా రైల్వే జోన్ ఏర్పాటుతో ఆంధ్రప్రదేశ్ మౌలిక సదుపాయాల అభివృద్ధిలో కీలక మలుపు తిరిగిందని రాష్ట్ర ప్రభుత్వ విప్ గణబాబు పేర్కొన్నారు. జోన్ ఏర్పాటుకు సంబంధించి కేంద్ర ప్రభుత్వం గెజిట్ నోటిఫికేషన్ విడుదల చేయడంతో విశాఖపట్నంలో టీడీపీ శ్రేణులు సంబరాలు జరుపుకున్నాయి. విశాఖ రైల్వే స్టేషన్ ప్రధాన ద్వారం వద్ద ఎంపీ మతుకుమిల్లి శ్రీభరత్ చిత్రపటాలతో ప్లకార్డులు ప్రదర్శిస్తూ, ఆయన కృషికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా కార్యకర్తలు బాణాసంచా పేల్చి, కేక్ కట్ చేసి, మిఠాయిలు పంచిపెట్టారు. మంగళవారం విశాఖ పార్లమెంటరీ నియోజకవర్గ టీడీపీ అధ్యక్షులు చోడే పట్టాభిరామ్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా గణబాబు మాట్లాడుతూ, "దాదాపు 40 ఏళ్ల నాటి కల నేటితో సాకారమైంది. దక్షిణ కోస్తా రైల్వే జోన్ ఏర్పాటుతో రాష్ట్రంలో మౌలిక వసతుల అభివృద్ధికి మరింత ఊతం లభించడంతో పాటు యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు పెరుగుతాయి" అని అన్నారు. 2024 ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీని నిలబెట్టుకున్నందుకు ఎంపీ శ్రీభరత్‌ను అభినందించారు. టిడిపి అధ్యక్షుడు చోడే పట్టాభిరామ్ మాట్లాడుతూ ఉత్తరాంధ్ర ప్రజల చిరకాల స్వప్నం నెరవేరింది. విశాఖ కేంద్రంగా రైల్వే జోన్ ఏర్పాటు రాష్ట్రానికి కీలక మలుపు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, నారా లోకేష్, ఎంపీ శ్రీభరత్ కృషితో ఇది సాధ్యమైంది" అని తెలిపారు. రైల్వే మంత్రి మిగతా 8..లో







ong-8_ong-8.qxd 5/5/2026 11:10 PM Page 1



మొదటిపేజీ తరువాయిలు

## విశాఖ రైల్వే జోన్‌కు గ్రీన్‌సిగ్నల్

మిగిలిన భాగాన్ని విశాఖపట్నం డివిజన్‌గా మార్చి సౌత్ కోస్ట్ రైల్వేలో చేర్చనున్నారు. రాయగడ డివిజన్‌లో కోరాపుట్-సింగపూర్ రోడ్, కొత్తవలస-కిరండూల్, కునేరు-థెరువలి, గుణుపూర్-పర్లకిమిడి వంటి మార్గాలు చేరనున్నాయి. ఈ డివిజన్ మొత్తం 696 కిలోమీటర్ల మేర విస్తరించి ఉంటుంది. అదనంగా పలాసా-ఇచ్ఛాపురం మార్గాన్ని ఖుర్దా రోడ్ డివిజన్ నుంచి విశాఖ డివిజన్‌కు బదిలీ చేశారు. ఈ మార్పుల వల్ల రైల్వే పరిపాలన మరింత సమర్థవంతంగా మారి, ప్రాంతాల వారీగా పర్యవేక్షణ మెరుగుపడుతుందని అధికారులు భావిస్తున్నారు.

## గ్రేటర్ బదిలీల్లో సెలెక్టివ్ జస్టిస్..!

అనేక అనుమానాలకు తావిస్తోంది.తెరవెనుక మతలబు ఏంటో..?వాటర్ సప్లై విభాగం కోట్లాది రూపాయల విలువైన ప్రాజెక్ట్స్, జనరల్ పనులు అధికంగా జరుగుతాయి. కాంట్రాక్టులు కూడా అత్యధికంగా వాటర్ సప్లై విభాగంలోనే ఉంటాయి. అయితే.. ఇక్కడ పాతుకుపోయిన కొందరు వర్క్ ఇన్స్పెక్టర్లకు ఇంజనీరింగ్ ఉన్నతాధికారులతో పాటు, స్థానిక రాజకీయ నేతల అండదండలు పుష్కలంగా ఉన్నాయని ఆరోపణలున్నాయి. బదిలీల ఫైల్ కదలకుండా ఉండేందుకు రాజకీయ వత్తిడితో పాటు భారీగా"ముడుపులు చేతులు మారాయనే ఆరోపణలు జీవీఎంసీ వర్గాల్లో బహిరంగంగానే వినిపిస్తున్నాయి."పబ్లిక్ వర్క్స్‌లో పారదర్శకత పాటిస్తాం, వాటర్ సప్లైలో మాత్రం మామూళ్ల మతలబు నడుస్తుంది" అని పలువురు ఉద్యోగులు వాపోతున్నారు.డేటా ఎంట్రీ ఆపరేటర్లకూ అదే దారి..జీవీఎంసీ పాలనలో అత్యంత కీలకంగా వ్యవహరించే డేటా ఎంట్రీ ఆపరేటర్ల పరిస్థితి కూడా ఇదే. ఫైళ్ల కదలిక, టెండర్లు, బిల్లుల సమాచారం మొత్తం వీరి చేతుల్లోనే ఉంటుంది. సంవత్సరాల తరబడి ఒకే సీట్లో, ఒకే విభాగంలో కొనసాగుతున్న వీరిని బదిలీ చేయాలని కింది స్థాయి ఉద్యోగులు డిమాండ్ చేస్తున్నా ఉన్నతాధికారులు పట్టించుకోవడం లేదు. దీని వెనుక కూడా రాజకీయ పెద్దల హస్తంతో పాటు ఉన్నతాధికారుల అండదండలున్నట్టు ఉద్యోగుల ప్రధాన ఆరోపణ.ప్రశ్నిస్తున్న ఉద్యోగ సంఘాలు."అవినీతిని అరికట్టాలనే చిత్తశుద్ధి ఉంటే అన్ని విభాగాల్లో ఒకే న్యాయం పాటించాలి. పబ్లిక్ వర్క్స్‌కి ఒక రూల్, వాటర్ సప్లైకి మరో రూల్ ఏంటి? కీలక పోస్టుల్లో ఏళ్ల తరబడి ఒకరే ఉంటే అక్రమాలకు ఆస్కారం ఉండదా?" అని ఉద్యోగ సంఘాల నేతలు మండిపడుతున్నారు. ఇంజనీరింగ్ ఉన్నతాధికారుల తీరు పారదర్శకతకు విరుద్ధంగా ఉందని, వెంటనే కమిషనర్ జోక్యం చేసుకుని అన్ని విభాగాల్లో సమగ్రంగా బదిలీలు చేపట్టాలని డిమాండ్ చేస్తున్నారు. అధికారుల ఈ"సెలెక్టివ్ విధానం కారణంగా జీవీఎంసీలో పరిపాలన గాడి తప్పుతోందని, ప్రజల సొమ్ము దుర్వినియోగమయ్యే ప్రమాదం ఉందని నగర వాసులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

## రష్యా,యుకె పర్యటనకు గీతం ఎన్‌సిసి కేడెట్‌లు ఎంపిక

సాగిన కఠినమైన ఎంపిక ప్రక్రియలో వారు తమ ప్రతిభను చాటి ముఖ్యంగా ఐదు వరస శిక్షణా శిబిరాలు, యాభై రోజులకు పైగా కఠినమైన శిక్షణలో పాల్గొని శారీరక దృఢత్వం, డ్రిల్‌లో నైపుణ్యం, నాయకత్వం లక్షణాలు, మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా పనిచేసే సామర్థం, దీర్ఘకాల ఒత్తిడిని తట్టుకునే మానసిక ధైర్యాన్ని ప్రదర్శించారు. ఎన్‌సిసి కేడెట్ వెలగా మోహిత్ మౌర్య రష్యాలో జరిగే ఎన్‌సిసి యూత్ ఎక్స్చేంజ్ ప్రోగ్రామ్‌లో పాల్గొనున్నారు. ఎన్‌సిసి బాలిక కేడెట్ స్వర్ణ కొలగొట్ల యుకెలో జరిగే యూత్ ఎక్స్చేంజ్ ప్రోగ్రామ్‌లో పాల్గొనున్నారు. కాగా గీతం విద్యార్థుల ప్రతిభను గీతం వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ ఎరోల్ డిసౌజా, గీతం ప్రోవిసి ప్రొఫెసర్ వై.గౌతమ్‌రావు, రిజిస్ట్రార్ ప్రొఫెసర్ డి.గుణశేఖరన్, విద్యార్థి విభాగం అసిస్టెంట్ డీన్ అరుణ్‌కార్తిక్, గీతం ఎన్.సి.సి అధికారులు అభినందించారు. గత కొద్ది సంవత్సరాలుగా గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం ఎన్‌సిసి కేడెట్‌లు అత్యుత్తమ ప్రతిభను చాటుతూ భారత రక్షణ రంగంలో ఉద్యోగఅవకాశాలను సాధించడంతో పాటు ఏటా క్రమం తప్పక రిపబ్లిక్ డే పెరేడ్ మరియు అంతర్జాతీయ యువజన సమ్మేళనాలకు ఎంపిక అవుతూ ఉండడం విశేషం.

## దక్షిణ కోస్తా రైల్వే జోన్‌తో రాష్ట్రాభివృద్ధికి ఊతం

అశ్విని వైష్ణవ్, ప్రధాని నరేంద్ర మోదీని పలుమార్లు కలిసి జోన్ ఆవశ్యకతను వివరించారని చెప్పారు. రైల్వే జోన్ సాధన సమితి కన్వీనర్ చలసాని గాంధీ మాట్లాడుతూ,"సంవత్సరాల పాటు సాగిన పోరాటానికి ఇది ఫలితం. విభజన హామీల్లో ఒకటైన ఈ డిమాండ్ నెరవేరడం రాష్ట్ర భవిష్యత్తుకు కీలకం" అని పేర్కొన్నారు. ఎంపీ శ్రీభరత్ పట్టుదలతో కృషి చేసి గెజిట్ నోటిఫికేషన్ సాధించారని ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో విశాఖ దక్షిణ నియోజకవర్గ టిడిపి ఇన్‌చార్జి సీతంరాజు సుధాకర్, పార్టీ అనుబంధ సంఘాల నాయకులు, మహిళలు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## గ్రేటర్‌లో 24/ 7 నీటి సరఫరాకు హెల్ప్‌లైన్ ఏర్పాటు

ఆయన పేర్కొన్నారు. నగరంలోని 10 జోన్ల పరిధిలోని అన్ని వార్డుల్లో తాగునీటి సరఫరా సక్రమంగా కొనసాగేందుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు వెల్లడించారు. నీరు సమయానికి రాకపోవడం, పైపులైన్లలో లీకులు, కలుషిత నీరు సరఫరా కావడం వంటి సమస్యలు తలెత్తినప్పుడు ప్రజలు హెల్ప్‌లైన్‌కు కాల్ చేయవచ్చని చెప్పారు. ఫిర్యాదులు అందిన వెంటనే సిటీ ఆపరేషన్ సెంటర్ ద్వారా సంబంధిత సహాయక ఇంజనీర్లకు సమాచారం చేరవేసి సమస్యలు పరిష్కరించే విధంగా ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. ప్రజలు ఈ సౌకర్యాన్ని వినియోగించుకోవాలని, వేసవిలో ఎవరూ తాగునీటి ఇబ్బందులు ఎదుర్కోకుండా జీవీఎంసీ అన్ని చర్యలు తీసుకుంటోందని కమిషనర్ తెలిపారు.

## సౌత్ కోస్ట్ రైల్వే జోన్ గెజిట్ విడుదలతో 40 ఏళ్ల కల సాకారం

ఎన్డీఏ ప్రభుత్వం, ప్రధానమంత్రి నరేంద్రమోడీగారు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారు, యువనేత నారాలోకేష్ గారు విశాఖపట్నం ఎంపీ మతుకుమిల్లి శ్రీభరత్ గారు, అలాగే కేంద్ర రైల్వే మంత్రి ఆశ్వని వైష్ణవ్ గారికి మరియు కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడుగారికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు విశాఖపట్నం కేంద్రంగా సౌత్ కోస్ట్ రైల్వే జోన్ ప్రారంభం కావడం వల్ల రాష్ట్రంలో పారిశ్రామికాభివృద్ధికి, ఉపాధి అవకాశాలకు పెద్ద ఎత్తున ఊతమిస్తుందని ఆయన అన్నారు. ముఖ్యంగా ఆర్‌ఆర్‌బీ, ఆర్‌ఆర్‌సీ వంటి నియామక సంస్థలు స్థానికంగా ఏర్పడి యువతకు ఉద్యోగావకాశాలు పెరుగుతాయని చెప్పారు. కొత్త రైల్వే లైన్లు, ప్రాజెక్టులు వేగంగా అమలు కావడానికి ఈ జోన్ దోహదపడుతుందని అభిప్రాయపడ్డారు...జోన్ ఏర్పాటు చేస్తూనే వాల్తేరు డివిజన్‌ను కనుమరుగు కాకుండా కాపాడుతూ, దానిని విశాఖపట్నం డివిజన్‌గా పునర్నామకరణ చేసి జూన్ 1 నుంచి అమలులోకి తీసుకురావడంలో విశాఖ ఎంపీ శ్రీభరత్ గారి కృషి ప్రశంసనీయం అని చలసాని గాంధీ తెలిపారు. 2024 ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీని నిలబెట్టుకోవడం విశేషమని అన్నారు. ఈ ఉద్యమానికి గతంలో మద్దతు తెలిపిన స్వర్గీయ ఎంవివిఎస్ మూర్తి గారి వారసత్వాన్ని కొనసాగిస్తూ, ఆయన మనుమడు శ్రీభరత్ గారు ఈ లక్ష్యాన్ని సాధించడం గర్వకారణమని పేర్కొన్నారు. రాబోయే రోజుల్లో సౌత్ కోస్ట్ రైల్వే జోన్ అభివృద్ధికి రైల్వే అధికారులతో పాటు ప్రజలు, ప్రజాప్రతినిధులు అందరూ కలిసి పనిచేయాలని పిలుపునిచ్చారు. రైల్వే కార్మికుల తరఫున ప్రభుత్వం చేపట్టే అభివృద్ధి కార్యక్రమాలకు సంపూర్ణ మద్దతు ఉంటుందని స్పష్టం చేశారు.

## రామాలయ పునర్నిర్మాణానికి రూ. 80 లక్షల నిధులు

కామన్ గుడ్ ఫండ్ (దిబిసీ) కింద రూ. 80 లక్షల నిధులను కేటాయిస్తూ అధికారిక ఉత్తర్వులు జారీ చేసింది. మంగళవారం నాడు స్పీకర్ క్యాంప్ కార్యాలయం లో ఈ నిధుల మంజూరుకు సంబంధించిన పత్రాలను స్థానిక నాయకులు గ్రామస్తులకు అందజేశారు. దేవాదాయ శాఖ నుండి భారీ స్థాయిలో నిధులు మంజూరు చేయించడంలో స్పీకర్ అయ్యన్నపాత్రుడు చూపిన చొరవపై గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. తమ గ్రామంలోని పురాతన రామాలయాన్ని సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దేందుకు ఇంతటి భారీ నిధులు మంజూరు కావడం పట్ల స్పీకర్ గారికి వారు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాకవరపాలెం మండల టీడీపీ అధ్యక్షులు ఆర్.వై. పాత్రుడు, అల్లు నాయుడు, రుత్తల నంద కిషోర్ తో పాటు ఇతర మండల నాయకులు, శెట్టిపాలెం గ్రామ నాయకులు మరియు భక్తులు పాల్గొన్నారు.

## చేపలుప్పాడలో దళితుని

## భూమి కబ్జా వ్యవహారంపై ఎస్సీ కమిషన్ విచారణ

కమిషన్ సభ్యులు గమనించారు. ముఖ్యంగా ఎస్సీ/ఎస్టీ అట్రాసిటీ చట్టం కింద కేసులు నమోదు చేయడంలో జాప్యం వహించినట్లు అభిప్రాయపడింది. భూమికి సంబంధించి పలుమార్లు సర్వేలు జరిగినప్పటికీ స్పష్టమైన సర్వే సర్టిఫికేట్ ఇవ్వకపోవడం వల్ల సమస్య కొనసాగుతోందని ఎస్సీ కమిషన్ సభ్యులు మేకల భిక్షం, రావాడ సీతారం పేర్కొన్నారు. దళితుల భూములు, హక్కుల రక్షణ అత్యంత ముఖ్యమని, బాధితులకు న్యాయం అందేలా ఎస్సీ కమిషన్ అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. విచారణ నివేదికను కమిషన్ చైర్మన్‌కు సమర్పించి తదుపరి చర్యలు చేపట్టనున్నట్లు వారు తెలిపారు. విచారణ ప్రక్రియలో ఇరు వర్గాలతో పాటు, భీమిలి తహశీల్దార్, ఎస్.ఐ. ఉన్నారు.

## విశాఖ రైల్వే జోన్ సాకారం.. ఉత్తరాంధ్ర కల నెరవేరిన వేళ

భూసేకరణ సమస్యలను యుద్ధప్రాతిపదికన పరిష్కరించారని గుర్తుచేశారు. ప్రధాని మోడీ, రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్‌లతో నిరంతరం సంప్రదింపులు జరిపి, పరిపాలనాపరమైన అడ్డంకులను తొలగించడంలో ఆయన కీలక పాత్ర పోషించారని కొనియాడారు. మే 4న వెలువడిన గెజిట్ ప్రకారం.. జూన్ 1 నుంచి విశాఖ కేంద్రంగా జోన్ కార్యకలాపాలు ప్రారంభం కానున్నాయి. విజయవాడ, గుంటూరు, గుంతకల్లు డివిజన్లు ఈ జోన్ పరిధిలోకి వస్తాయని పల్లా వివరించారు. రైల్వే జోన్ రాకతో ఉత్తరాంధ్రలో వేలాది మందికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు మెరుగుపడతాయని, కొత్త రైలు మార్గాలు, స్టేషన్ల ఆధునీకరణతో విశాఖ దేశంలోనే అతిపెద్ద రైల్వే హబ్‌గా మారుతుందని ధీమా వ్యక్తం చేశారు. ఈ విజయంలో భాగస్వాములైన డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, కేంద్ర మంత్రులు కింజరాపు రామ్ మోహన్ నాయుడు, పెమ్మసాని చంద్రశేఖర్, విశాఖ ఎంపీ శ్రీభరత్, రైల్వే స్టాండింగ్ కమిటీ చైర్మన్ సీఎం రమేష్‌లకు పల్లా కృతజ్ఞతలు తెలిపారు. గత వైసీపీ ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల ప్రాజెక్టు ఆలస్యమైనప్పటికీ, కూటమి ప్రభుత్వం వచ్చిన అతి తక్కువ కాలంలోనే ఈ ఫలితం సాధించడం పట్ల ఆయన సంతృప్తి వ్యక్తం చేశారు.

## హెల్మెట్ ధరించడం ప్రాణరక్షణకు కవచం.!



మీరు లేకుండా మీ కుటుంబం రోడ్డున పడకూడదంటే హెల్మెట్ ధరించడం తప్పనిసరని చెప్పారు. పాయకరావుపేట నియోజకవర్గంలో ఎవరైనా సరే హెల్మెట్ ధరించాల్సిందన్నారు. రాజకీయ నాయకులు హెల్మెట్ లేకుండా కనిపిస్తే వారికి రెట్టింపు జరిమానా విధించాలని పోలీసు అధికారులను ఆదేశించారు.నిబంధనల విషయంలో ఎవరికీ మినహాయింపు లేదని చెప్పారు. ఇటీవల కాలంలో పాయకరావుపేట నియోజకవర్గంలో జరిగిన రోడ్డు ప్రమాదాల్లో అనేక ప్రాణాలు పోవడం బాధాకరమని, ట్రాఫిక్ నిబంధనలు పాటించడం ద్వారానే వీటిని అరికట్టగలమని ఆమె స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు ఎస్పీ ఎల్.మోహన రావు, పాయకరావుపేట ఇన్స్పెక్టర్ శంకర్రావు, నక్కపల్లి సర్కిల్ సీఐ రామకృష్ణ, నక్కపల్లి ఇన్ స్పెక్టర్ మురళి, స్థానిక ఎస్సైలు సన్నీ బాబు, విజయకుమార్,రమేష్ ,పోలీస్ సిబ్బంది, నియోజకవర్గ ప్రజా ప్రతినిధులు , పెద్ద సంఖ్యలో యువత పాల్గొనగా, "హెల్మెట్ ధరిద్దాం ప్రాణాలు కాపాడుకుందాం" అంటూ మంత్రి ఇచ్చిన పిలుపుతో ర్యాలీ ముగిసింది. ఈ సందర్భంగా మహిళా పోలీసులు హోం మంత్రి అనిత ప్లే కార్డులు పట్టుకొని అవగాహన కార్యక్రమంలో సివిల్ సప్లై కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ బోడపాటి శివ దత్తు, రాష్ట్ర జనసేన పార్టీ నాయకులు తోట నగేష్, పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి లాలం కాశీనాయుడు ,పాయకరావుపేట నియోజకవర్గ టిడిపి కన్వీనర్ కొప్పిశెట్టి వెంకటేష్, వినోద్ రాజు ,మండల పార్టీ అధ్యక్షులు అమలకంటి అబద్ధం, గింజల లక్ష్మణరావు, చించెలుపు పద్దు, లింగం నాయుడు, కొప్పిశెట్టి బుజ్జి, గుర్రం రామకృష్ణ, గోసల శ్రీకాంత్, వైబోయిన వెంకటరమణ, కురుందాసు నూకరాజు, పిక్కి గంగరాజు, కోదండరావ్, పాల్గొన్నారు.

## ప్రపంచ ఆస్థమా దినోత్సవం - 2026

నియంత్రించడం మరియు మరణాలను తగ్గించడం లక్ష్యంగా పెట్టుకున్నారు. ముఖ్యంగా చిన్నపిల్లలతో సహ ఆస్థమా ఉన్న ప్రతి ఒక్కరూ ఇన్హేల్ కార్టికోస్టెరాయిడ్స్ను వినియోగించాలి. ఇవి ఆస్థమా దాడుల ప్రమాదాన్ని తగ్గించి, నివారించగల మరణాలను తగ్గిస్తాయి. ఆస్థమా ఎక్కువగా పిల్లల్లో కనిపించినప్పటికీ, అన్ని వయస్సుల వారినీ ప్రభావితం చేస్తుంది. ఈ వ్యాధి వల్ల శ్వాసనాళాలు సంకుచితం అవుతూ, అదనపు శ్లేష్మం (మ్యూకస్) ఉత్పత్తి అవుతుంది.దాంతో శ్వాస తీసుకోవడం కష్టమవుతుంది. ఆస్థమా లక్షణాలు: శ్వాసలో వీజింగ్ (గుగ్గిల శబ్దం) ఊపిరి తీసుకోవడంలో ఇబ్బంది ఛాతీలో బిగుతు ముఖ్యంగా రాత్రి లేదా తెల్లవారుజామున దగ్గు ఈ లక్షణాలు వ్యక్తి నుంచి వ్యక్తికి తీవ్రత, తరచుదనం మారుతూ ఉంటాయి. తీవ్రమైన పరిస్థితుల్లో ఆస్థమా దాడులు ప్రాణాపాయానికి దారి తీసే అవకాశం ఉంది. అలాంటి సందర్భాల్లో తక్షణ వైద్య సహాయం అవసరం. ఆస్థమాను సరైన మందులతో, కారణాలను గుర్తించి వాటిని నివారించడం ద్వారా నియంత్రించవచ్చు. సాధారణంగా ప్రేరేపించే కారకాలు: పొగాకు పొగ, ఇంటిలోని దుమ్ము, ఫంగస్ (పూతలు), పరాగకణాలు (పొలెన్), శ్వాసకోశ ఇన్ఫెక్షన్లు, చల్లని గాలి. ఆస్థమాపై అవగాహన పెంపొందించడం అత్యంత కీలకం. దీని ద్వారా ముందస్తు నిర్ధారణ, సరైన చికిత్స, వ్యాధిపై ఉన్న అపోహలను తొల గించడం,ట్రిగ్గర్లను నివారించడం, మందులను క్రమంగా తీసుకోవడం వంటి అంశాల్లో ప్రజల్లో చైతన్యం పెరుగుతుంది. సరైన జ్ఞానం మరియు జాగ్రత్తలతో ఆస్థమాను సమర్థవంతంగా నియంత్రించవచ్చు.

## ఆటో-బైక్ ఢీ.. ఇద్దరికీ తీవ్ర గాయాలు

**ఆనందపురం, మే 5, ప్రభాతవార్త:**



ఆనందపురం పోలీస్ స్టేషన్ పరిధిలో మంగళవారం ఉదయం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇద్దరు వ్యక్తులు తీవ్రంగా గాయపడ్డారు. సబ్బవరం మండలం దేవీపురం గ్రామానికి చెందిన వి. శ్రీనివాసరావు (38) మరియు అతని సహోద్యోగి హరి వెంకట నారాయణ పల్సర్ బైక్‌పై సొంట్యాం వైపు వెళ్తుండగా ఈ ఘటన చోటుచేసుకుంది. ఉదయం సుమారు 9 గంటల సమయంలో మామిడిలోవ కోకాకోలా కంపెనీ ఎదురుగా ఉన్న సర్వీస్ రోడ్డుపై ఎదురుగా వచ్చిన ఆటో బైక్‌ను బలంగా ఢీకొట్టింది. ఢీకొన్న ప్రభావంతో బైక్‌పై ఉన్న ఇద్దరూ కిందపడిపోయి తీవ్రంగా గాయపడ్డారు. గాయపడిన వారిలో వి. శ్రీనివాసరావు ఎన్ఎస్ఆర్ఐటి కాలేజీలో ఆఫీస్ సూపరింటెండెంట్ గా పనిచేస్తుండగా, హరి వెంకట నారాయణ అదే కాలేజీలో క్లర్క్‌గా పనిచేస్తున్నారు. ప్రమాదంలో ఇద్దరికీ కుడి కాళ్లు విరిగినట్లు సమాచారం. ప్రమాదం జరిగిన వెంటనే స్థానికులు స్పందించి అంబులెన్స్ సహాయంతో క్షతగాత్రులను ఆసుపత్రికి తరలించారు. ఘటనపై ఆనందపురం ఎస్సై పి. శివ కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. తదుపరి విచారణ కోసం కేసును పార్థసారథికి అప్పగించినట్లు ఆనందపురం పోలీసులు తెలిపారు.

## పరదేశమ్మ అమ్మవారిని దర్శించుకున్న దేవన్ రెడ్డి

**గాజువాక, మే 05 ప్రభాతవార్త**



గాజువాక నియోజకవర్గం చట్టివానిపాలెం గ్రామ దేవత శ్రీశ్రీశ్రీ పరదేశమ్మ తల్లి జాతర మహోత్సవాలు మంగళవారం అత్యంత వైభవంగా జరిగాయి. ఈ వేడుకల్లో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ గాజువాక నియోజకవర్గ సమన్వయకర్త తిప్పల శ్రీనివాస దేవన్ రెడ్డి పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆయనకు ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు ఘనస్వాగతం పలికారు. అనంతరం దేవన్ రెడ్డి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, మొక్కులు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అమ్మవారి కృపాకటాక్షాలతో నియోజకవర్గ ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, అష్టైశ్వర్యాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. గ్రామాల్లో ఇటువంటి జాతరలు జరుపుకోవడం వల్ల మన సంస్కృతి, సంప్రదాయాలు కాపాడబడతాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు, పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. దేవన్ రెడ్డి రాకతో చట్టివానిపాలెంలో పండుగ వాతావరణం నెలకొంది.

## చిన్న కోరిక.. పెద్ద విషాదం..! చెరిగిపోని చిరునామ్మాతో కంటతడి

**(విశాఖపట్నం ప్రభాతవార్త)**



విశాఖపట్నం నాటకరంగంలో హృదయాలను కదిలించిన "చెరిగిపోని చిరునామ్మా నాటిక మరోసారి ప్రేక్షకులను కంటతడి పెట్టించింది. పరుచూరి రఘుబాబు పరిషత్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉయ్యూరు నాటిక పోటీల్లో హర్ష క్రియేషన్స్ బృందం ప్రదర్శించిన ఈ నాటికకు ద్వితీయ ఉత్తమ ప్రదర్శన అవార్డు లభించింది. అలాగే ఈ నాటికలో నటించిన సోమిశెట్టి అమృత వర్షినికి ఉత్తమ నటి పురస్కారం దక్కింది. సామాన్య గృహిణి జీవితంలో నెరవేరని చిన్న కోరికల చుట్టూ ఈ నాటిక కథ అల్లుకుంది. ఇంట్లో ఎయిర్ కండీషనర్ పెట్టుకోవాలన్న ఆశ కలిగిన మహిళ, క్యాన్సర్‌తో బాధపడుతూ చివరి దశలో చల్లదనం కోసం తపిస్తుంది. కానీ ఆర్థిక ఇబ్బందులతో భర్త ఆమె కోరిక తీర్చలేకపోతాడు. ఆర్థికంగా స్థోమత ఉన్నప్పటికీ కొడుకు నిర్లక్ష్యం చూపడం కథలో ప్రధాన మలుపుగా నిలుస్తుంది. చివరకు ఆమె కోరిక నెరవేరకుండానే మరణిస్తుంది. కనీసం మరణానంతరం అయినా చల్లదనం అందాలనే తపనతో భర్త మృతదేహాన్ని ఫ్రీజర్‌లో ఉంచడం హృదయ విదారకంగా మారుతుంది. తల్లిని చూడటానికి వచ్చిన కొడుకును రెండు రోజుల తర్వాత రమ్మని చెప్పే తండ్రి, తన భార్యకు ఆ చిన్న కోరిక అయినా తీరాలని భావిస్తాడు. మరుసటి రోజు కొడుకు వచ్చేలోపే తండ్రి ఆత్మహత్య చేసుకోవడం కథను విషాదాంతానికి చేర్చుతుంది. తల్లిదండ్రులు తమ కోరికలను త్యజించి పిల్లల కోసం జీవిస్తారని, కానీ పిల్లలు వారి చిన్న ఆశలను కూడా పట్టించుకోకపోతే తర్వాత పశ్చాత్తాపం తప్పదనే బలమైన సందేశాన్ని ఈ నాటిక అందిస్తుంది. ఈ నాటికలో కత్తి సాంప్రసాద్, పూర్ణ సత్యం, భాగ్యరాజా, సోమిశెట్టి అమృత వర్షిని తమ పాత్రల్లో అద్భుతంగా నటించారు. సంగీతాన్ని ఎడ్ల సాయి తేజ అందించగా, రంగాలంకరణను రోహిత్ నిర్వహించారు. ఇప్పటికే అనేక వేదికలపై విజయవంతంగా ప్రదర్శింపబడిన ఈ నాటిక, ఈటీవీ విన్ లో"ఆమె కథగ్గా కార్యక్రమంలో"కథ సుధగా ప్రసారమవుతూ ప్రేక్షకాదరణ పొందుతోంది.

## 29వ వార్డులో ఘనంగా పోలమ్మ, నూకాలమ్మ, ముత్యాలమ్మ జాతర

- పాల్గొన్న ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్, వీఎంఆర్డీఏ చైర్మన్ ప్రణవ్ గోపాల్

**విశాఖపట్నం, మే 5, ప్రభాతవార్త**



నగరంలోని 29వ వార్డు పరిధిలో అంగడిదిబ్బ వద్ద మంగళవారం నిర్వహించిన శ్రీ పోలమ్మ, నూకాలమ్మ, ముత్యాలమ్మ అమ్మవార్ల 26వ జాతర మహోత్సవంలో దక్షిణ నియోజకవర్గ ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవార్లను దర్శించుకున్నారు. ప్రజల శ్రేయస్సు, ప్రాంత అభివృద్ధి కోసం ప్రార్థనలు చేసిన ఎమ్మెల్యే, జాతరలో పాల్గొన్న భక్తులతో కలిసి సాంస్కృతిక కార్యక్రమాలను తిలకించారు. అనంతరం మాట్లాడుతూ, ఇటువంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు సమాజంలో ఐక్యతను పెంపొందిస్తాయని, ప్రాంతీయ సంప్రదాయాలను కాపాడుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వీఎంఆర్‌డీఏ చైర్మన్ ప్రణవ్ గోపాల్, మాజీ డిప్యూటీ మేయర్ గోవింద్ రెడ్డి, మాజీ కార్పొరేటర్లు సాదిక్, అనురాధ, వార్డు కూటమి అధ్యక్షులు శ్రావణ్, శేఖర్ తదితర ప్రజాప్రతినిధులు, నాయకులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## సమాధాన సమారోహ్ ప్రత్యేక లోక్ అదాలత్‌కు దరఖాస్తుల ఆహ్వానం

**విశాఖపట్నం, మే 5, ప్రభాతవార్త**

సుప్రీమ్ కోర్ట్ అఫ్ ఇండియా ఆధ్వర్యంలో నిర్వహించనున్న"సమాధాన సమారోహ్" ప్రత్యేక లోక్ అదాలత్ కార్యక్రమానికి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు అధికారులు తెలిపారు. పెండింగ్‌లో ఉన్న కేసులను తక్కువ సమయంలో పరిష్కరించేందుకు ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. భాంగార్, ట్రాఫిక్‌కు సంబంధించిన లోక్ అదాలత్‌లు మే 21, 22, 23 తేదీలలో నిర్వహించనున్నట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమం ద్వారా పరస్పర అంగీకారంతో, మధ్యవర్తిత్వం ద్వారా కేసులను వేగంగా పరిష్కరించుకునే అవకాశం ఉంటుందని తెలిపారు. అభ్యర్థులు తమ వివరాలను గూగుల్ ఫారం ద్వారా నమోదు చేసుకోవాలని సూచించారు. ఈ ఫారం సుప్రీంకోర్టు అధికారిక వెబ్‌సైట్‌లో కూడా అందుబాటులో ఉంటుంది. మే 31 దరఖాస్తుల చివరి తేదీగా నిర్ణయించారు. మరిన్ని వివరాలకు వన్ స్టాప్ సెంటర్ (వార్ రూమ్)ను సంప్రదించాలని, అవసరమైన సహాయం కోసం ప్రత్యేక సంప్రదింపు నంబర్లు అందుబాటులో ఉన్నాయని అధికారులు తెలిపారు.

## ఎన్‌హెచ్‌ఎమ్ సిబ్బందికి ఆలస్యమైన జీతాలు

### - ఇబ్బందుల్లో ఉద్యోగులు

**పిఎం పాలెం, మే 5, ప్రభాతవార్త**

నేషనల్ హెల్త్ మిషన్ పరిధిలో వైద్య ఆరోగ్య శాఖలో పనిచేస్తున్న సిబ్బందికి ఏప్రిల్ నెల జీతాలు ఇప్పటికీ అందకపోవడంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. రాష్ట్రవ్యాప్తంగా సుమారు 22,000 మంది 186 క్యాడర్లలో పనిచేస్తున్న ఎన్‌హెచ్‌ఎమ్ ఉద్యోగులకు జీతాలు సమయానికి అందకపోవడంతో ఆర్థిక ఒత్తిడి పెరుగుతోందని ఉద్యోగ సంఘాల నేతలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇంటి అద్దెలు, ఈఎంఐలు, నిత్యావసర ఖర్చులు నిర్వహించడం కష్టంగా మారిందని వారు తెలిపారు. విశాఖపట్నం జిల్లాలోనే 850 మందికి పైగా ఎన్‌హెచ్‌ఎమ్ సిబ్బంది పనిచేస్తుండగా, ఎంఎల్‌హెచ్‌పీలు (సీహెచ్‌ఓలు), క్షయ నివారణ సిబ్బంది, ఎన్‌సీడీ, యూపీహెచ్‌సీ, డీఎంహెచ్‌ఓ కార్యాలయాల్లో పనిచేస్తున్న ఉద్యోగులు జీతాల లేమితో ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. జీతాలు ఆలస్యమవడంతో చెక్ బౌన్స్ సమస్యలు ఎదురవుతున్నాయని, ఇంటి అద్దెలు చెల్లించలేక ఇబ్బందులు పడుతున్న పరిస్థితి నెలకొన్నదని తెలిపారు. అదనంగా, షుగర్, బీపీ వంటి ఆరోగ్య సమస్యలతో బాధపడుతున్న ఉద్యోగులు మందులు కొనుగోలు చేయడానికి కూడా డబ్బులు లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వెల్లడించారు. ప్రతి నెల మొదటి తేదీకే జీతాలు చెల్లించేలా చర్యలు తీసుకోవాలని జిల్లా, రాష్ట్ర అధికారులను ఉద్యోగ సంఘాల నేతలు కోరుతున్నారు.

## ఏపీ పాలీసెట్-2026 ఫలితాలు

### - విశాఖ విద్యార్థుల ప్రతిభా పతాకం

**విశాఖపట్నం, మే 5, ప్రభాతవార్త**

ఏపీ పాలీసెట్-2026 ఫలితాల్లో విశాఖ జిల్లా విద్యార్థులు అద్భుత ప్రతిభ కనబరిచారు. జిల్లాలో మొత్తం 14,118 మంది పరీక్షకు హాజరుకాగా, వారిలో 13,042 మంది ఉత్తీర్ణులై 92.38 శాతం ఉత్తీర్ణత నమోదు చేశారు. రాష్ట్ర స్థాయిలో కూడా విశాఖ విద్యార్థులు అగ్రస్థానాలు సాధించడం విశేషం. జామి చేతన్ రాష్ట్రంలో 3వ ర్యాంకు సాధించగా, శీలం హేమచంద్ర 9వ ర్యాంకు, గొర్లె బాలాదిత్య 12వ ర్యాంకులను కైవసం చేసుకున్నారు. ముఖ్యంగా వీరందరూ 120 మార్కులకు 120 మార్కులు సాధించడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఈ వివరాలను ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపాల్, జిల్లా సమన్వయకర్త డా. కె.వి. రమణ వెల్లడించారు.

## మధురవాడలో విద్యుత్ సరఫరా నిలిపివేత

**పిఎం పాలెం, మే 6, ప్రభాతవార్త :**

మధురవాడ ప్రాంతంలో ఫుట్ బ్రిడ్జి పనుల నేపథ్యంలో తాత్కాలికంగా విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు విద్యుత్ శాఖ అధికారులు తెలిపారు. 33/11 కేవీ మధురవాడ సబ్ స్టేషన్ పరిధిలోని 11 కేవీ మధురవాడ ఫీడర్‌పై నిర్వహించే పనుల కారణంగా బుధవారం ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 2 గం టల వరకు విద్యుత్ సరఫరా నిలిపి వేయ నున్నారు. ఈ సమయంలో మధురవాడ, డీ మార్ట్ నుంచి జాతర వరకు ఉన్న ప్రాంతాలు, ఎంఎస్ ఆర్ లేఔట్, ఉజ్వల హాస్పిటల్ పరిసరాలు, సాయి ప్రియా లేఔట్, వల్లీనగర్ ప్రాంతాలకు విద్యుత్ సరఫరా ఉండదని అధికారులు పేర్కొన్నారు. ప్రజలు ఈ విషయాన్ని గమనించి సహకరించాలని ఆపరేషన్ జోన్3 ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ బి. సింహాచలంనాయుడు కోరారు.


వార్త CLASSIFIEDS వార్త

CHANGE OF NAME

★ I, JENNALA TAGORE (OLD NAME) S/O SATYANARAYANA R/O 7-6, RH COLONY, PM PALEM, VISAKHAPATNAM, I have changed my name as JANNELA TAGORE (NEW NAME) hereafter my name is known as JANNELA TAGORE (NEW NAME). (Ro.No.4655)

★ I, UNNA PARAVATI RANI W/O UNNA MURIKEYYA previously called UNNA RANIPARVATI R/O SE 01-09, CELEBRITY TOWERS, PANORAMA HILLS, YENDADA, VISAKHAPATNAM, now changed my name from UNNA RANIPARVATI to UNNA PARAVATI RANI. Henceforth I will be called as UNNA PARAVATI RANI for all purposes. (Ro.No.4656)

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగినరీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో "వార్త" దినపత్రికకు ఏ విధమైన సంబంధం లేదు.



రిపోర్టర్లు కావలెను

విస్తృతమైన వార్తా సేకరణ యంత్రాంగం ఉన్న వార్త న్యూస్ నెట్‌వర్క్‌ను మరింత పటిష్టవంతంగా చేయాలనుకుంటోంది. విశాఖలో వివిధ ప్రాంతాల్లో రిపోర్టర్లగా పనిచేయుటకు అర్హులైన అభ్యర్థులు కావలెను.

రిపోర్టర్లు కావలసిన ప్రాంతాలు

పరవాడ, లంకెలపాలెం, ఉక్కునగరం, అక్కిరెడ్డిపాలెం, పెందుర్తి, భీమిలి, తాటిచెట్లపాలెం, వన్‌టౌన్, కలెక్టరేట్

అర్హులైన అభ్యర్థులు నాలుగు పాస్‌పోర్ట్ సైజు ఫొటోలతో 11-05-2026 సోమవారం ఉదయం 10గం.కు వార్త యూనిట్ కార్యాలయంలో ఇంటర్వ్యూలకు, ఎస్ఎస్‌సి, ఇంటర్, డిగ్రీ సర్టిఫికెట్లతో హాజరుకాగలరు.

వార్త కార్యాలయం

జీవీఎంసీ ఎలిమెంటరీ స్కూలు ఎదురుగా, దుర్గా గణపతి గుడి వెనుక రోడ్డు, సీతమ్మపేట, విశాఖపట్నం, ఫోన్ నెం. 9848306312

ong-9_ong-9.qxd 5/5/2026 11:10 PM Page 1



## తీవ్ర దగ్గు, పిల్లి కూతలు, శ్వాస అందకపోవడం ఉబ్బసం యొక్క లక్షణాలు

- పల్మనాలజిస్ట్ డాక్టర్ ఏ. ప్రేమ్‌కుమార్

**ఆరిలోవ, మే 5, ప్రభాతవార్త**

తీవ్ర దగ్గు, పిల్లి కూతలు, శ్వాస అందకపోవడం, ఛాతి బరువు ఉబ్బసం వ్యాధి యొక్క లక్షణాలని కన్సల్టెంట్ పల్మనాలజిస్ట్ డాక్టర్ ఏ. ప్రేమ్ కుమార్ అన్నారు. ప్రపంచ ఉబ్బసం దినోత్సవం సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ ఉబ్బసం అనేది ఒక సాధారణ దీర్ఘకాల ఊపిరితిత్తుల రోగమని, ఇది గాలి ద్వారాల ఇన్ఫ్లమేషన్ కారణంగా ఏర్పడుతుందని తెలిపారు. ఉబ్బసం లక్షణాలు సమయం గడిచే కొద్దీ మారవచ్చు అదేవిధంగా తీవ్రం అవ్వొచ్చు. ఈ లక్షణాలను, అంతర్గతంగా ఉన్న ఇన్ఫ్లమేషన్ని మేనేజ్ చేయడంలో సాధారణంగా ఇన్సలేషన్ థెరపీ ఉంటుందని, ఇది మందుని నేరుగా గాలి ద్వారాలలోకి అందిస్తుందని తద్వారా ఆశించిన చర్య ఊపిరితిత్తులలో జరుగుతుందన్నారు. మిగిలిన శరీరం మీద ప్రభావాలు చికిత్సలో సాధారణంగా లక్షణాల నుంచి త్వరగా ఉపశమనం కోసం రిలీవర్లు ఉంటాయని దీర్ఘకాల మేనేజ్మెంట్ కోసం కంట్రోలర్ మందులు ఉంటాయన్నారు. ప్రతిరోజు చికిత్సను పాటించడం అనేది చాలా తక్కువ, సత్వర ఉపశమన మందుల మీద ఆధారపడతారు, దానివలన అంతర్గతమైన ఇన్ఫ్లమేషన్ అలాగే ఉంటుందని, మళ్లీ మళ్లీ ఫ్లేర్ ఆఫ్ అయ్యే రిస్క్ పెరుగుతుందన్నారు. గ్లోబల్ ఇనీషియేటివ్ ఫర్ ఆస్తమా ( జీనా) గైడెన్స్ లక్షణాలను అంతర్గత ఇంప్లిమేషన్ రెండిటికి చికిత్స అందించే ఇన్హేలర్ తో ఫ్లెక్సిబిలిటీని అందిస్తుందని, లక్షణాల నుంచి ఉపశమనం అందించడమే కాక ఉబ్బసం కి మెరుగైన సపోర్ట్ అందిస్తుందన్నారు.

## వాగ్దానాలు విస్మరిస్తే సహించం

**: సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్.కె. రెహమాన్**



**గాజువాక,మే 5 ప్రభాతవార్త:**

ఎన్నికల హామీలను అమలు చేయడంలో ఎన్డీఏ ప్రభుత్వం విఫలమైందని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్.కె. రెహమాన్ విమర్శించారు. మల్కాపురంలో బి. సత్యానందరావు అధ్యక్షతన జరిగిన పశ్చిమ నియోజకవర్గ కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు. ఇళ్ల స్థలాలు, పెన్షన్ల సాధన కోసం మే 18న పశ్చిమ నియోజకవర్గంలోని అన్ని సచివాలయాల వద్ద ధర్నాలు చేపట్టనున్నామన్నారు. మే 1 నుండి 18 వరకు పేదలందరితో దరఖాస్తులు చేయించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు కె. సత్యాంజనేయ, జి. రాంబాబు, గండి అప్పారావు, జి. జయ తదితరులు పాల్గొన్నారు.

## చందన ప్రసాదం పంపిణీ షెడ్యూల్‌లో మార్పు

- మే 11 12 తేదీల్లో చందన విక్రయం



**సింహాచలం, మే 5, ప్రభాతవార్త**

శ్రీ వరాహ లక్ష్మీనరసింహ స్వామి వారి చందన ప్రసాదం విక్రయాలకు సంబంధించి ఆలయ కార్యనిర్వహణాధికారి జల్లేపల్లి వెంకటరావు ఒక ముఖ్యమైన ప్రకటన విడుదల చేశారు. భక్తుల విన్నపాలు మరియు రద్దీని దృష్టిలో ఉంచుకుని పంపిణీ షెడ్యూల్‌లో కొన్ని మార్పులు చేసినట్లు ఆయన తెలిపారు. మే 6 బుధవారం ఒక్క రోజు మాత్రమే చందన ప్రసాదం అందుబాటులో ఉంటుంది. భక్తుల కోరిక మేరకు తిరిగి వచ్చే వారం 11, 12 (సోమ, మంగళవారాలు రోజులలో కూడా చందన ప్రసాద విక్రయాలు ఉదయం 8 గంటల నుండి ప్రారంభమవుతాయి. రోజుకు కేవలం 1,000 ప్యాకెట్లు మాత్రమే అందుబాటులో ఉంటాయి. ఒక్కో ప్యాకెట్ ధర రూ. 10/ మాత్రమే.పారదర్శకత కోసం భక్తులు తప్పనిసరిగా తమ ఆధార్ కార్డు (ఒరిజినల్ లేదా జిరాక్స్) వెంట తీసుకురావాలి. ఆధార్ సమర్పించిన వారికి మాత్రమే, వ్యక్తికి ఒక ప్యాకెట్ చొప్పున చందన ప్రసాదం జారీ చేయబడుతుంది. దూరప్రాంతాల నుండి వచ్చే భక్తులు ఈ సమయ మార్పులను గమనించి తదనుగుణంగా తమ పర్యటనను ప్లాన్ చేసుకోవాలని కోరడమైనది. కౌంటర్ల వద్ద క్యూ పద్ధతిని పాటిస్తూ, క్రమశిక్షణతో దేవస్థాన సిబ్బందికి సహకరించవలసిందిగా ఈ.ఓ. విజ్ఞప్తి చేశారు.

## గాజువాక సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంపైఏసీబీ దృష్టి సారించాలి

- గాజువాక టీడీపీ ఇంచార్జ్ ప్రసాదుల శ్రీనివాస్



**గాజువాక,మే 5,ప్రభాతవార్త**

గాజువాక సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం అవినీతికి అడ్డాగా మారిందని పారదర్శకతకు పాతరేస్తూ.. అక్కడ యవ్వారం సాగుతోందని సామాన్యులు రిజిస్ట్రేషన్ కార్యాలయంలో అడుగుపెట్టాలంటేనే భయపడేలా దళారులు, కొంతమంది డాక్యుమెంట్ రైటర్లు తిష్టవేసి పనులు చక్కబెడుతున్నారని గాజువాక టీడీపీ ఇంచార్జ్, రాష్ట్ర సివిల్ సప్లై కార్పొరేషన్ డైరెక్టర్ ప్రసాదుల శ్రీనివాస్ ఆరోపించారు. గాజువాక టీడీపీ కార్యాలయంలో మంగళవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ప్రసాదుల శ్రీనివాస్ మాట్లాడుతూ రిజిస్టర్ వివాహాల నుండి స్థిరాస్తి రిజిస్ట్రేషన్ల వరకు అన్నీ ప్యాకేజీల మయమేనని మండిపడ్డారు. ప్రతీ చిన్న పని కావాలన్నా దళారులను ఆశ్రయించాల్సిందేనని లేనిపక్షంలో సామాన్య ప్రజలను కార్యాలయం చుట్టూ తిప్పించుకుంటూ వేధింపులకు గురిచేస్తున్నారని బాధితులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారన్నారు. సబ్ రిజిస్ట్రార్ కనుసన్నల్లోనే వసూళ్ల జరుగుతున్నాయని, దీనివల్ల ప్రభుత్వ ఖజానాకు గండి పడటమే కాకుండా ప్రజల జేబులకు చిల్లు పడుతోందని ఆరోపించారు. అవినీతికి కేరాఫ్ అడ్రస్‌గా మారిన గాజువాక సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంపై జిల్లా కలెక్టర్ అవినీతి నిరోధక శాఖ తక్షణమే స్పందించాలని డిమాండ్ చేసారు. సమగ్రమైన విచారణ జరిపించి, అవినీతి అక్రమాలకు పాల్పడుతున్న అధికారిపై దళారులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేసారు.

## ఉపాధ్యాయుల సమస్యలను తక్షణమే పరిష్కరించాలి



**మాధవధార, మే 5, ప్రభాతవార్త**

ఆంధ్రప్రదేశ్ టీచర్స్ ఫెడరేషన్ విశాఖ జిల్లా కౌన్సిల్ సమావేశం మంగళవారం కప్పరాడ జీవీఎంసీ హై స్కూల్ వద్ద ఏపీటీఎఫ్ జిల్లా అధ్యక్షులు ధనంజయ రావు ఆధ్వర్యంలో నిర్వహించారు. కార్యక్రమంలో జిల్లా ఏపీటీఎఫ్ గౌరవాధ్యక్షులు ఏఎస్ నాయుడు పాల్గొని ఉపాధ్యాయుల సమస్యలను ఉద్దేశించి మాట్లాడారు. ప్రభుత్వం తరుపున ఉపాధ్యాయులకు రావలసిన అన్ని రకాల బకాయిలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు.పే రివిజన్ గడువు ముగిసినందున పే రివిజన్ కమిషనర్ ను నియమించి పే రివిజన్ ఇప్పించాలని, అంతవరకూ ఉద్యోగ ఉపాధ్యాయులకీ తాత్కాలిక భృతి 30 శాతం ఇవ్వాలన్నారు.సిపిఎస్ విధానాన్ని రద్దుచేసి ఉద్యోగ ఉపాధ్యాయులందరినీ పాత పెన్షన్ విధానం అమలు చేయాలనీ డిమాండ్ చేస్తూ కౌన్సిల్ సమావేశంలోపలువురు అభ్యర్థులను జిల్లా బాధ్యులుగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.విశాఖ జిల్లా అధ్యక్షులుగా బోని వెంకట్రావు,ప్రధాన కార్యదర్శిగా ఎన్ ధనుంజయరావు, ఉపాధ్యక్షులుగా కృష్ణారావు, జానకిరామ్, త్రినాధరావు, రమణ మూర్తి,కార్యదర్శులుగా పి సత్యనారాయణ, ప్రమీల దేవి,శివరాం ప్రసాద్ ,చంద్ర కుమారి, ఆనంద్ ,లక్ష్మి, రమణ లు ఏకగ్రీవంగా ఎన్నుకొన్నారు.

## మహిళల రక్షణే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యం: ఎమ్మెల్యే పల్లా



**గాజువాక, మే 5,ప్రభాతవార్త**

సమాజంలో మహిళల రక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని, వారు ఆత్మరక్షణతో పాటు చట్టాలపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు పిలుపునిచ్చారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు రాష్ట్రవ్యాప్తంగా చేపట్టిన ఖిమహిళల రక్షణ అవగాహన సదస్సు ఖిను మంగళవారం ఆయన గాజువాక 87వ వార్డ్ వడ్లపూడిలో ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ఎమ్మెల్యే పల్లా మాట్లాడుతూ.. ప్రస్తుత సమాజంలో మహిళలు ఎదుర్కొంటున్న వివిధ రకాల వేధింపులు, ప్రమాదకర పరిస్థితులను వివరించారు. ఆపద సమయాల్లో మహిళలు ధైర్యంగా ఎలా వ్యవహరించాలి, ప్రభుత్వ వ్యవస్థలను ఎలా సంప్రదించాలి అనే అంశాలపై ఆయన దిశానిర్దేశం చేశారు. మహిళలు తమను తాము రక్షించుకోవాలంటే కేవలం శారీరక దారుఢ్యం మాత్రమే సరిపోదని, రాజ్యాంగం కల్పించిన చట్టాల పట్ల అవగాహన పెంచుకోవాలని సూచించారు. చట్టాలపై అవగాహన ఉన్నప్పుడే వేధింపులను సమర్థవంతంగా అడ్డుకోగలమని ఆయన పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం ఎల్లప్పుడూ మహిళా పక్షపాతిగా ఉంటుందని, వారి రక్షణతో పాటు ఆర్థిక సాధికారత కోసం నిరంతరం కృషి చేస్తోందని ఎమ్మెల్యే పల్లా గుర్తుచేశారు. మహిళల భద్రత విషయంలో రాజీ పడే ప్రసక్తే లేదని అన్నారు. ఈ కార్యక్రమంలో సౌత్ ఏసీపీ శ్రీనివాసరావు,గాజువాక సి ఐ స్థానిక నాయకులు, మహిళా సంఘాల ప్రతినిధులు ప్రభుత్వ అధికారులు పాల్గొన్నారు.

## త్రినాథపురంలో ఉచిత కంటి వైద్య శిబిరం 118 మందికి పరీక్షలు.. 27 మందికి శస్త్రచికిత్సలు

**గాజువాక, మే 5,ప్రభాతవార్త**



పారిశ్రామిక ప్రాంతం జీవీఎంసీ 62వ వార్డు త్రినాథపురం జంక్షన్ వద్ద గల పంచముఖ ఆంజనేయ స్వామి ఆలయ ప్రాంగణంలో మంగళవారం ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించారు. ప్రభుత్వ విప్, పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే పి.జి.వి.ఆర్ నాయుడు (గణబాబు) పర్యవేక్షణలో, వార్డు టీడీపీ అధ్యక్షులు మజ్జి మాలినాయుడు ఆధ్వర్యంలో శంకర్ ఫౌండేషన్ సౌజన్యంతో ఈ శిబిరం జరిగింది. దీనికి స్థానిక వృద్ధులు, ప్రజల నుండి విశేష స్పందన లభించింది. మొత్తం 118 మందికి కంటి పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. వీరిలో తీవ్రమైన సమస్యలు ఉన్న 27 మందిని శస్త్రచికిత్సల నిమిత్తం శంకర్ ఫౌండేషన్ ఆసుపత్రికి తరలించారు. ఈ కార్యక్రమంలో వార్డు నాయకులు దొప్ప సన్యాసిరావు, మహిళా అధ్యక్షురాలు సన్నటి లక్ష్మి, వాసు, రాము, కోటేశ్వరరావు మరియు స్థానిక యువత పాల్గొన్నారు.

## పోర్ట్ రోడ్ ఎక్స్‌ప్రెస్ హైవేపై ఎమ్మెల్యే పల్లా సమీక్ష

- మాస్టర్ ప్లాన్ అమలుపై వీఎంఆర్‌డీఏ అధికారులతో చర్చ

**గాజువాక, మే 5,ప్రభాతవార్త**



విశాఖపట్నం మెట్రోపాలిటన్ రీజియన్ డెవలప్‌మెంట్ అథారిటీ అధికారులతో మంగళవారం తెలుగు దేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షులు, గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు కీలక సమీక్షా సమావేశం నిర్వహించారు. పారిశ్రామిక ప్రాంతమైన గాజువాకలో ట్రాఫిక్ సమస్యలను తగ్గించడంతో పాటు, పోర్ట్ కనెక్టివిటీని మెరుగుపరిచే ఖిపోర్ట్ రోడ్ ఎక్స్‌ప్రెస్ హైవేఖి మాస్టర్ ప్లాన్‌పై ఆయన సుదీర్ఘంగా చర్చించారు. ఈ సందర్భంగా పల్లా శ్రీనివాసరావు మాట్లాడుతూ.. మాస్టర్ ప్లాన్‌లోని ముసాయిదా అంశాలు, అవసరమైన మార్పులు క్షేత్రస్థాయిలో ఎదురయ్యే సవాళ్లపై అధికారుల నుంచి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ ప్రాజెక్టు ద్వారా గాజువాక చుట్టుపక్కల ప్రాంతాల అభివృద్ధికి ఎంతో దోహదపడుతుందని ఆయన పేర్కొన్నారు. ప్రాజెక్ట్ అమలులో నాణ్యత పాటించాలని, ఎక్కడా జాప్యం జరగకుండా యుద్ధప్రాతిపదికన చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. అభివృద్ధి పనులు ప్రజలకు మేలు చేసేలా ఉండాలని, సమన్వయంతో ముందుకు వెళ్లాలని అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో వీఎంఆర్‌డీఏ ప్లానింగ్ ఇంజనీరింగ్ విభాగం అధికారులు పాల్గొన్నారు.

## అనంతవరం గ్రామంలో అంగరంగ వైభవంగా పైడితల్లిమ్మ ప్రభ ఉత్సవం

**పద్మనాభం, మే 5, ప్రభాతవార్త**





మండలంలో అనంతవరం గ్రామంలో కొలువుదీరిన గ్రామదేవత పైడితల్లిమ్మ అమ్మవారి ప్రభ ఉత్సవంను మంగళవారం సాయంత్రం ప్రజలు ఉత్సవకమిటీ ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా నిర్వహించారు.దీంతో అమ్మవారి ఉత్సవాలు ముగిసాయి. అయితే గ్రామ ప్రారంభంలో ఉన్న కళ్యాణ మండపం వద్ద సిద్ధం చేసిన సుమారు 51 అడుగుల ఎత్తు గల ప్రభను, అన్నివాంగులు, రంగులతో అధునాతనంగా తయారు చేసిన రథాలను ఊరేగింపును ప్రారంభించారు.అక్కడ నుండి గ్రామ రాజువీధి గుండా ఊరేగించిన ప్రభకు,రథాలకు ప్రజలు అడుగడుగున పూజలు చేసారు.గ్రామ చివరిలో ఉన్న అమ్మవారి గుడి వద్దకు రాత్రికి చేరుకున్నాయి. అనంతరం జరిగిన అనుపోత్సవంలో ప్రజలు పసుపు కుంకుమలతో అమ్మవారికి పూజలు చేసి మొక్కులు తీర్చుకున్నారు. మండలంలో ఎక్కడా ప్రభ ఉత్సవం లేకపోవడంతో పలు గ్రామాల నుండి ప్రజలు ఉత్సవాన్ని తిలకించడానికి తరలి వచ్చారు.ఎటువంటి అసౌకర్యం కలగకుండా పోలీసు బందోబస్తును ఏర్పాటు చేశారు. ప్రభను రూపకల్పన చేసిన మద్దిగ్రామానికి చెందిన మొదిన ప్రకాషను కమిటీ సభ్యులు ఘనంగా సన్మానించారు.

## ఘనంగా షిరిడీ సాయి ధ్యానమందిరం వార్షికోత్సవం

**పద్మనాభం, మే 5, ప్రభాతవార్త**



మండలంలో శేరీఖండం గ్రామంలో ఉన్న షిరిడీ సాయి ధ్యాన మందిరం 16 వ వార్షికోత్సవంను మందిరం చైర్మెన్ సంగు శ్రీనివాసరావు ఆధ్వర్యంలో మంగళవారం గ్రామ ప్రజలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సాయిబాబాకి ఉదయం కాకడి హారతి,పంచామృత, విభూది అభిషేకాలు, మండలారాదన తదితర కార్యక్రమాలను అర్చకులు జరిపారు. అలాగే సాయినాధునికి విశేష పూజలు చేసారు. అనంతరం చైర్మెన్ శ్రీనివాసరావు రెండు వేల మందికి అన్నసమారాధన, పేదలకు వస్త్ర దానం చేసారు. అలాగే గ్రామ మాజీ సర్పంచ్ పల్లంటి చిన్నారావు దంపతులను ఆయన సన్మానించారు.ఈ కార్యక్రమంలో గ్రామ నాయకులు నమ్మి వెంకట్రావు, సురేష,సంగు శ్రీను,భక్తులు పాల్గొన్నారు.

## దశాబ్దాల పోరాటాల కళ నెరవేరడం ఆనందించ్చదగ్గ విషయం

**మాధవధార :మే 5, ప్రభాతవార్త**

సౌత్ కోస్ట్ రైల్వే జోన్ దశాబ్దాల పోరాటాల కళ అని అది జూన్ 1 నుంచి అధికారికంగా కార్యకలాపాలు నిర్వహించుకొనుటకు అధికారిక గెజిట్ నోటిఫికేషన్ విడుదలపై హర్షం వ్యక్తపరుస్తున్నామని రాష్ట్ర ప్రభుత్వ శ్రమ శక్తి అవార్డు గ్రహీత, సౌత్ కోస్ట్ రైల్వే జోనల్ ఓబీసీ ఎంప్లాయిస్ అసోసియేషన్ ప్రెసిడెంట్ డాక్టర్ పెదిరెడ్ల రాజశేఖర్ అన్నారు.ఇదివరలో బెంగాల్ లో సౌత్ ఈస్ట్ కోస్ట్ రైల్వే జోన్ లో,తరువాత ఒరిస్సా రాష్ట్ర అధీనంలో ఈస్ట్ కోస్ట్ లో కొనసాగినప్పుడు మన ప్రాంత వాసులు ఉద్యోగాలకు వెళ్లాలంటే,ఇంటర్వ్యూలకు హాజరు అవ్వాలంటే భయపడేవారని జోన్ ఏర్పాటుతో ఇక యువతకు ఆ సమస్య లేదన్నారు.ఉత్తరాంధ్ర ప్రజల రైల్వే జోన్ కోరికకు మద్దతు తెలిపి ఆశ నెరవేర్చిన ప్రధానమంత్రి నరేంద్ర మోడీకు,రైల్వే మంత్రి అశ్విని వైష్ణవి,మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి, ఇతర మంత్రులు,ఎమ్మెల్యేలకు,ఎంపీలకు కృతజ్ఞతలు తెలుపుతున్నట్టు పేర్కొన్నారు.

## రెడ్డిపల్లి గ్రామంలో ఘనంగా బంగారమ్మతల్లి సారె ఉత్సవం



**పద్మనాభం, మే 5, ప్రభాతవార్త**

మండలంలో రెడ్డిపల్లి గ్రామంలో కొలువు దీరిన గ్రామ దేవత బంగారమ్మ తల్లికి సారె సమర్పణ కార్యక్రమంను మంగళవారం ఆలయ అభివృద్ధి కమిటీ చైర్మన్ పుప్పాల తులసిబాబు ఆధ్వర్యంలో ప్రజలు భక్తి శ్రద్ధలతో జరిపారు. ఈ సందర్భంగా ప్రజలు ఈ సారెను గ్రామంలో పలు సాంస్కృతిక కార్యక్రమాలతో ఊరేగించి పుప్పాల వీధిలో ఉన్న అమ్మవారి గుడిలో సారెను సమర్పణ చేసారు. ప్రతి సంవత్సరం వైశాఖ మాసంలో అమ్మవారికి ఈ సారె పెట్టడం జరుగుతుందని తులసిబాబు అన్నారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు,పిఎసిఎస్ చైర్మన్ కర్నెడ్డి శ్రీరాములు పాల్గొన్నారు.

## పాడి రైతులకు విశాఖ డెయిరీ స్టీల్ క్యాన్లు ప్రోత్సహకాలు



**పద్మనాభం, మే 5, ప్రభాతవార్త**

మండలంలో పాండ్రంగి గ్రామంలో ఉన్న విశాఖ డెయిరీకి చెందిన పాలకేంద్రం రైతులకు డెయిరీ ప్రోత్సహకాలుగా స్టీల్ క్యాన్లను మంగళవారం పాలకేంద్రం చైర్మన్ మహంతి అప్పలరమణ అందజేసారు. సుఖీభవ కార్డులు కలిగిన సుమారు 202 మంది పాడిరైతులకు ఈ స్టీల్ క్యాన్లను ఆయన అందజేసారు. ఈ కార్యక్రమంలో విజయనగరం యూనిట్ డెయిరీ మేనేజరు వేణుగోపాల్ ,పాడి రైతులు పాల్గొన్నారు.

## సౌత్ కోస్ట్ రైల్వే జోన్ గెజిట్ విడుదలతో 40 ఏళ్ల కల సాకారం

- చలసాని గాంధీ



**విశాఖపట్నం, మే 5, ప్రభాతవార్త**

సౌత్ కోస్ట్ రైల్వే జోన్ ఏర్పాటుకు కేంద్ర ప్రభుత్వం గెజిట్ నోటిఫికేషన్ విడుదల చేయడం చారిత్రాత్మక ఘట్టమని రైల్వే జోన్ సాధన సమితి కన్వీనర్ చలసాని గాంధీ పేర్కొన్నారు. దాదాపు 40 ఏళ్ల సుదీర్ఘ పోరాటానికి ఇది ఫలితమని, ఉత్తరాంధ్రతో పాటు యావత్ ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి ఇది కీలక మలుపుగా నిలుస్తుందని ఆయన తెలిపారు.ఈ సందర్భంగా చలసాని గాంధీ మాట్లాడుతూ, ఎన్డీఏ ప్రభుత్వం, ప్రధానమంత్రి నరేంద్రమోడీగారు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారు, యువనేత నారాలోకేష్ విశాఖపట్నం ఎంపీ మతుకుమిల్లి శ్రీభరత్ గారు, అలాగే కేంద్ర రైల్వే మంత్రి ఆశ్వని వైష్ణవ్‌కి కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడుగారికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు విశాఖపట్నం కేంద్రంగా సౌత్ కోస్ట్ రైల్వే జోన్ ప్రారంభం కావడం వల్ల రాష్ట్రంలో పారిశ్రామికాభివృద్ధికి, ఉపాధి అవకాశాలకు పెద్ద ఎత్తున ఊతమిస్తుందని ఆయన అన్నారు. ముఖ్యంగా ఆర్ఆర్‌బీ, ఆర్ఆర్‌సీ వంటి నియామక సంస్థలు స్థానికంగా ఏర్పడి యువతకు ఉద్యోగావకాశాలు పెరుగుతాయని చెప్పారు. కొత్త రైల్వే లైన్లు, ప్రాజెక్టులు వేగంగా అమలు కావడానికి ఈ జోన్ దోహదపడుతుందని అభిప్రాయపడ్డారు...జోన్ ఏర్పాటు చేస్తూనే వాల్తేరు డివిజన్‌ను కనుమరుగు కాకుండా కాపాడుతూ, దానిని విశాఖపట్నం డివిజన్‌గా పునర్నామకరణ చేసి జూన్ 1 నుంచి అమలులోకి తీసుకురావడంలో విశాఖ ఎంపీ శ్రీభరత్ గారి కృషి ప్రశంసనీయం అని చలసాని గాంధీ తెలిపారు. 2024 ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీని నిలబెట్టుకోవడం విశేషమని అన్నారు. ఈ ఉద్యమానికి గతంలో మద్దతు తెలిపిన స్వర్గీయ ఎంవివిఎస్ మూర్తి గారి వారసత్వాన్ని కొనసాగిస్తూ, ఆయన మనుమడు శ్రీభరత్ ఈ లక్ష్యాన్ని సాధించడం గర్వకారణమని పేర్కొన్నారు. రాబోయే రోజుల్లో సౌత్ కోస్ట్ రైల్వే జోన్ అభివృద్ధికి రైల్వే అధికారులతో పాటు ప్రజలు, ప్రజాప్రతినిధులు అందరూ కలిసి పనిచేయాలని పిలుపునిచ్చారు. రైల్వే కార్మికుల తరఫున ప్రభుత్వం చేపట్టే అభివృద్ధి కార్యక్రమాలకు సంపూర్ణ మద్దతు ఉంటుందని స్పష్టం చేశారు.

## విశాఖ సెంట్రల్ పార్క్ ఫుడ్ కోర్ట్‌పై హైకోర్టు స్టేటస్ కో

**విశాఖపట్నం, మే 5, ప్రభాతవార్త**

ఆంధ్రప్రదేశ్ హైకోర్టు విశాఖపట్నంలోని సెంట్రల్ పార్క్ వద్ద ఏర్పాటు చేయాలని భావించిన ఫుడ్ కోర్ట్ నిర్మాణంపై స్టేటస్ కో విధించింది. విశాఖపట్నం నగరంలోని పాత జైలు రోడ్ సమీపంలో ఉన్న సెంట్రల్ పార్క్ చుట్టూ సుమారు రూ.6 కోట్ల వ్యయంతో నైట్ ఫుడ్ కోర్ట్ ఏర్పాటు పనులను గ్రేటర్ విశాఖపట్నం మున్సిపల్ కార్పొరేషన్ ఇటీవల ప్రారంభించింది. ఈ నిర్మాణం నిబంధనలకు విరుద్ధమని ఆరోపిస్తూ జనసేన నేత పీతల మూర్తి యాదవ్ హైకోర్టును ఆశ్రయించారు. మంగళవారం ఈ కేసును విచారించిన జస్టిస్ గన్నమనేని రామకృష్ణ ప్రసాద్, వేసవి సెలవుల అనంతరం కేసు తిరిగి విచారణకు వచ్చేంతవరకు ప్రస్తుత పరిస్థితిని కొనసాగించాలని ఆదేశిస్తూ స్టేటస్ కో విధించారు. దీంతో ఫుడ్ కోర్ట్ నిర్మాణ పనులు తాత్కాలికంగా నిలిచిపోయాయి. అలాగే, ఈ కేసులో ప్రతివాదులైన జీవీఎంసీ, విశాఖపట్నం మెట్రోపాలిటన్ రీజియన్ డెవలప్‌మెంట్ అథారిటీ, జిల్లా కలెక్టర్, మెప్మా, సీడీఎంఎ, రాష్ట్ర పురపాలక మరియు పట్టణాభివృద్ధి శాఖలకు కౌంటర్ అఫిడవిట్లు దాఖలు చేయాలని కోర్టు ఆదేశించింది.

## గ్రామదేవత వైభవం పుస్తకావిష్కరణ

**విశాఖపట్నం, మే 5, ప్రభాతవార్త**



వేపగుంట ప్రధాన రహదారి ముత్యమాంబ అమ్మవారి ఆలయ ప్రాంగణంలో రచయిత మోనిక పబ్లికేషన్స్ అధినేత తెలుగు వీర సంస్థాన్ ట్రస్ట్ వ్యవస్థాపకులు డి శివకుమార్ నేతృత్వంలో ఆదిశంకరాచార్యుల వారి జయంతి మరియు అన్నమాచార్యుల వారి జయంతిని పురస్కరించుకుని 108 గ్రామ దేవతల చరిత్రలతో రూపొందించిన " గ్రామదేవతల వైభవం " పుస్తకావిష్కరణ మంగళ ధ్వని వేద మంత్రములతో ఘనంగా జరిగింది . ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన నాట్యాచార్యులు డాక్టర్ పసుమర్తి వెంకటరమణ , తాళ్లపాక సందీప్ శంకరాచార్యుల అన్నమాచార్యుల ఆధ్యాత్మిక సేవలను కొనియాడిన అనంతరం గ్రామదేవతల వైభవం పుస్తకాన్ని ఆవిష్కరించి తొలి పుస్తకాన్ని ప్రముఖ ఆధ్యాత్మికవేత్త ఎం వి రాజశేఖర్ , సీనియర్ జర్నలిస్టు నాగబోయిన నాగేశ్వరరావు కి అందజేశి రాష్ట్రంలోని తొలిసారి 108 గ్రామదేవతలతో పుస్తకాన్ని రూపొందించిన రచయిత మోలిక పబ్లికేషన్స్ అధినేత డి శివకుమార్ ని అభినందించి ప్రశంసలతో ముంచెత్తారు . రెండు సంవత్సరాలకు పైన ఎంతో కృషి చేసి గ్రామదేవతల యొక్క చరిత్ర పైన చక్కని అవగాహన పెంపొందించుకున్న అనంతరం ఈ పుస్తకాన్ని రూపొందించడం జరిగిందని రచయిత తెలిపారు . కార్యక్రమంలో పాల్గొన్న సీనియర్ జర్నలిస్టు నాగ బోయిన నాగేశ్వరరావును అతిథులను ఘనంగా సత్కరించి కృతజ్ఞతలు తెలిపారు . వీరితోపాటు వివిధ నాట్య సంస్థలకు సంబంధించిన నాట్యగురువులు, విద్యార్థులు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు చిన్నారులు వివిధ సంకీర్తనలపై ప్రదర్శించిన కూచిపూడి నృత్యంశాలు అందర్నీ అలరించాయి. చిన్నారులకు కూడా సంస్థ తరఫున జ్ఞాపికలను, ప్రశంసా పత్రాలను, పుస్తకాలను అందజేశారు.

## ఆంజనేయ స్వామికి సింధూర అర్చన



**విశాఖపట్నం మే 5 ప్రభాతవార్త**

జాతీయ రహదారి సూర్య నగర్లో వేంచేసిఉన్న శ్రీ యోగ సిద్ధాంజనేయ స్వామివారికి ఆలయ అర్చకులు శ్రీకాంత్ ఆచార్యులు శ్రీ పాంచరాత్ర ఆగమ సాంప్రదాయంలో సింధూర అర్చన , ప్రత్యేక పూజలు , ఘనంగా నిర్వహించారు తదుపరి వడమాల తమలపాకుల మాలతో ఉత్సవమూర్తిని అలంకరించి ధూప దీప నైవేద్య మంత్రపుష్పములు సమర్పించి విచ్చేసిన భక్తులందరికీ తీర్థ ప్రసాదములు అందజేశారు. వేడుకగా నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఆలయ వ్యవస్థాపకులు పెనుమత్స సుబ్బరాజు ఆలయ కమిటీ సభ్యులు , ప్రముఖ ఆధ్యాత్మికవేత్త ఎం వి రాజశేఖర్ స్థానికులు పరిసర ప్రాంతవాసులు పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు.

## ప్రధాని మోదీ చొరవతో విశాఖ రైల్వే జోన్ సాకారం

- రాష్ట్ర బీజేపీ మీడియా పేనలిస్ట్ కె ఎన్ ఆర్





**గాజువాక,మే 5,ప్రభాతవార్త**

ఉత్తరాంధ్ర ప్రజల చిరకాల స్వప్నమైన దక్షిణ కోస్తా రైల్వే జోన్ ఏర్పాటుకు కేంద్రం గెజిట్ విడుదల చేయడం పట్ల బీజేపీ రాష్ట్ర మీడియా ప్యానలిస్ట్ కరణంరెడ్డి నరసింగరావు హర్షం వ్యక్తం చేశారు. ప్రధాని మోదీ చొరవతోనే ఇది సాధ్యమైందని ఆయన కొనియాడారు. జూన్ 1 నుంచి విశాఖ కేంద్రంగా కార్యకలాపాలు ప్రారం భం కానున్నాయని, కూటమి ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించి భూసేకరణ అడ్డంకులను తొలగించడం వల్లే ప్రక్రియ వేగవంతమైందని తెలి పారు. ఈ జోన్ ద్వారా ఈ ప్రాంత యువతకు భారీగా ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభిస్తాయ న్నారు. చారిత్రాత్మక నిర్ణయం తీసుకున్న ప్రధాని మోదీకి, రైల్వే మంత్రికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

## ఎమ్మెల్యే పల్లాకు శ్రీ విజయ రాఘవస్వామి మహోత్సవ ఆహ్వానం

**గాజువాక, మే 5,ప్రభాతవార్త**



జీవీఎంసీ 69వ వార్డు తుంగ్లం గ్రామంలో వేంచేసియున్న శ్రీ విజయ రాఘవస్వామి వారి పుష్కర పట్టాభిషేక కుంభమేళా మహోత్సవానికి రావాల్సిందిగా కోరుతూ గాజువాక శాసనసభ్యులు పల్లా శ్రీనివాసరావుకు ఆహ్వాన పత్రం అందజేశారు. మంగళవారం గాజువాక తెదేపా కార్యాలయంలో ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు ను కలిసి ఈ నెల 7వ తేదీ నుండి 13వ తేదీ వరకు వారం రోజుల పాటు అత్యంత వైభవంగా జరగనున్న ఈ కార్యక్రమ వివరాలను మాజీ కార్పొరేటర్ కాకి గోవింద రెడ్డి, గ్రామ పురోహితులు దేవి శర్మ గ్రామాభివృద్ధి యువజన సేవా సంఘం సభ్యులు ఎమ్మెల్యేకు వివరించారు. ఈ ఆధ్యాత్మిక మహోత్సవానికి ముఖ్య అతిథిగా విచ్చేసి స్వామివారి కృపకు పాత్రులు కావాలని వారు కోరారు.

## పూడి శ్రీహరిని సత్కరించిన వైసీపీ నేతలు

అనకాపల్లి మే 5, ప్రభాతవార్త



వైసిపి అధినేత వైయస్ జగన్మోహన్ రెడ్డి వీరాభిమాని పార్టీ ప్రధాన కార్యదర్శి పూడి శ్రీహరిని కూటమి ప్రభుత్వం అక్రమ కేసులు పెట్టి వేదింపులుకు గురిచేసిన తర్వాత కోర్టుల ద్వారా బెయిల్ పొందారు. పూడి శ్రీహరి ని అనకాపల్లి నియోజకవర్గ వైసిపి సమన్వయ కర్త మలశాల భరత్ సూచనలతో 80వ వార్డ్ ఇంచార్జ్ కె ఎం నాయుడు 81 వ వార్డ్ ఇంచార్జ్ బొడ్డేడ శివ మంగళవారం దేవరపల్లిలో తన నివాసం వద్ద శ్రీహరిని మర్యాద పూర్వకంగా కలసి గజమాల, శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా కే యం నాయుడు, బొడ్డేడ శివ మాట్లాడుతూ జగన్ని, వైసిపి కుటుంబ సభ్యులు ను ఇబ్బందులకు గురి చేస్తున్నారని, పూడి శ్రీహరి ని పెట్టిన ఇబ్బందులకు తగిన విధంగా మూల్యం చెల్లించే రోజు వస్తుందన్నారు. అధికారం శాశ్వతం కాదు అని, 2029 లో వైయస్ జగన్ ను సీఎం చేసుకోవడానికి బాగా కృషి చెయ్యాలని పూడి శ్రీహరి సూచించారు అని అన్నారు. ఈ కార్యక్రమం లో జిల్లా యువజన విభాగం వైస్ ప్రెసిడెంట్ కర్రి రుద్రి, 81 వ వార్డ్ యూత్ ప్రెసిడెంట్ బుద్ధ జగన్, ట్రేడ్ యూనియన్ ప్రెసిడెంట్ మరిశెట్టి శ్రీను, పట్టణ స్టూడెంట్ వింగ్ సెక్రటరీ దొడ్డి సాయి, కాండ్రేగుల శ్రీను పాల్గొన్నారు.

## విశాఖ కేంద్రంగా దక్షిణ కోస్తా రైల్వే జోన్ గెజిట్ విడుదల

అనకాపల్లి మే 5, ప్రభాతవార్త



దక్షిణ కోస్తా రైల్వే జోన్ పరిధిని స్పష్టం చేస్తూ కేంద్ర ప్రభుత్వం గెజిట్ నోటిఫికేషన్ విడుదల చేయడం పట్ల రైల్వే స్టాండింగ్ కమిటీ చైర్మన్,అనకాపల్లి పార్లమెంట్ సభ్యులు డాక్టర్ సి.ఎం. రమేష్ హర్షం వ్యక్తం చేశారు. ఇది ఆంధ్రప్రదేశ్ ప్రజల చిరకాల ఆకాంక్ష నెరవేరిన చారిత్రాత్మక ఘట్టమని ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, దేశ ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ దూరదృష్టి నాయకత్వం, రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ చొరవ వల్లే ఈ నిర్ణయం సాధ్యమైందని ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నిరంతరం కృషి చేసి, విభజన చట్టంలో ఉన్న హామీని కార్యరూపం దాల్చేలా కేంద్రంపై సమర్థంగా చర్చిస్తూ ఆయన పట్టుదలతో ఈ చారిత్రాత్మక నిర్ణయం వెలువడిందని స్పష్టం చేశారు.విశాఖపట్నం కేంద్రంగా దక్షిణ కోస్తా రైల్వే జోన్ ఏర్పాటు కావడం ద్వారా రాష్ట్రానికి స్వంత రైల్వే పరిపాలన వ్యవస్థ ఏర్పడిందని, ఇది ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి దిశలో కీలక మలుపుగా నిలుస్తుందని ఆయన అన్నారు.వచ్చే నెల జూన్ 1 నుండి ఈ జోన్ అధికారికంగా కార్యకలాపాలు ప్రారంభించడం ద్వారా రాష్ట్ర రవాణా రంగంలో కొత్త దశకు నాంది పలుకుతుందని పేర్కొన్నారు.ఈ కొత్త రైల్వే జోన్ ద్వారా రాష్ట్రంలో రైల్వే మౌలిక సదుపాయాలు వేగంగా అభివృద్ధి చెందడమే కాకుండా, కొత్త రైలు మార్గాల అభివృద్ధి, అదనపు రైళ్ల ప్రవేశం, యువతకు విస్తృత స్థాయిలో ఉద్యోగ అవకాశాలు కలుగుతాయని తెలిపారు. విశాఖపట్నం దేశంలో ప్రముఖ రైల్వే హబ్‌గా అభివృద్ధి చెందేందుకు ఈ నిర్ణయం దోహదపడుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.అనకాపల్లి పార్లమెంట్ పరిధిలో రైల్వే అభివృద్ధికి ఈ జోన్ ఎంతో ఉపయోగపడుతుందని, ముఖ్యంగా స్టేషన్ల ఆధునీకరణ, కొత్త ప్రాజెక్టుల ఆమోదం, కనెక్టివిటీ మెరుగుదల వేగవంతం అవుతాయని ఆయన వివరించారు.ఈ చారిత్రాత్మక నిర్ణయం సాధనలో భాగస్వాములైన కేంద్ర ప్రభుత్వం, రాష్ట్ర ప్రభుత్వం, ప్రజా ప్రతినిధులు దీని కోసం సంవత్సరాలుగా పోరాడిన ప్రతి ఒక్కరికీ హృదయపూర్వక అభినందనలు తెలిపారు.

## దోనివానిలక్ష్మీపురంలో గోవుల బంద పరిశీలన

నక్కపల్లి, ప్రభాతవార్త



మండలంలోని దోనివానిలక్ష్మీపురం గ్రామ శివారులో సర్వే నెంబర్ 81లో 91 ఎకరాల లో ఉన్న గోవుల బందను ఆర్సెలార్ మిట్టల్ నిప్పాన్ స్టీల్‌ప్లాంట్ యాజమాన్యం అక్రమంగా ఆక్రమించి దానికి ప్రయత్నిస్తుందని, దీనిని వెంటనే విరమించుకోవాలని డిమాండ్ చేస్తూ మంగళవారం మాజీ సర్పంచ్ కిల్లాడ రామకృష్ణ ఆధ్వర్యంలో సిపిఎం జిల్లా కార్యదర్శి జీ.కోటేశ్వరరావు, సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం.అప్పలరాజులు గ్రామస్తులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ గోవులబందలో దోనివానిలక్ష్మీపురం గ్రామానికి చెందిన పశువులు, గొర్రెలు, మేకలు మేపుకోవడానికి, నీరు పెట్టడానికి పూర్వం నుండి ఉపయోగిస్తున్నారు, అంతే దోనివాని లక్ష్మీ పురం మత్స్యకారులు చేపలు వేట చేసుకుని కుటుంబాలు పోషించుకుంటున్నారు. పర్యావరణాన్ని కాపాడటంలో ఇటువంటి గోవుల బందలు, చిత్తడి నేలలు ఎంతో ప్రాముఖ్యత కలిగి ఉంటున్నాయి.వాతావరణం లో సమతుల్యత దెబ్బతినకుండా కాపాడుతూ ప్రకృతి వైపరీత్యాల సంభవించకుండా, సునామీ లు,భూ కంపాలూ రాకుండా కాపాడటంలో ప్రముఖ మైన పాత్ర పోషిస్తున్నాయని తెలిపారు. ఆర్సెలార్ మిట్టల్ నిప్పాన్ స్టీల్ ప్లాంట్ కు ఏలేరు, గోదావరి ఎడమ కాలువ నుండి నీరు తీసుకుని వాడుకోవడం కొరకు ప్రభుత్వం అనుమతి ఇచ్చిందని సామాజిక ప్రభావ అంచనా నివేదికలో పొందు పరిచారని అటువంటిది గో బందను మిట్టల్ స్టీల్ ప్లాంట్ ఎలా ఉపయోగిస్తారని ప్రశ్నించారు. ఇక్కడకు దేశీయ, విదేశీ పక్షులు వచ్చి జీవిస్తూ పునరుత్పత్తి చెందుతూ ఉంటాయని పర్యావరణాన్ని కాపాడటంలో ఇవి కీలక భూమిక పోషిస్తాయని తెలిపారు, ఇప్పటికే పర్యావరణం లో సమతుల్యత దెబ్బతినడం వలన ప్రకృతి విపత్తులు సంభవిస్తున్నాయని తెలిపారు, ఇటువంటి సమయంలో అంతటి ప్రాముఖ్యత కలిగిన ఈ బందను కాపాడటానికి పర్యావరణ పరిరక్షణ వేత్తలు ముందు కు రావాలని ఈ బందపై సర్వ అధికారులు దోనివానిలక్ష్మీపురం గ్రామస్తులకు చెందే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో నాయకులు ఎం.సత్యనారాయణ, కృష్ణంరాజు, ఎ.శివ, కె.నానాజీ,కె.అప్పలనాయుడు,జీ.గోవింద్,డి.సత్తిబాబు,పి.అజయ్,పి.నానాజీ,డి.ముసలయ్య పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలలో విద్యా బోధనకు నాంది..

## మంచి ఫలితాలు సాధించిన విద్యార్థులు

### ప్రముఖ వైద్యులు డా.డిడి నాయుడు

అనకాపల్లి, మే 5, ప్రభాతవార్త



ఆంధ్రప్రదేశ్‌లో టెన్త్ క్లాస్ పరీక్షల్లో గవర్నమెంట్ స్కూల్లో చదివిన పిల్లలు మంచి ఫలితాలు తో రికార్డ్ సృష్టించారని ప్రముఖ వైద్యులు డాక్టర్ డిడి నాయుడు ఆనందం వ్యక్తం చేశారు. ఈ ఫలితాలు ప్రభుత్వ పాఠశాలలో విద్యాబాధనకు నాందిగా నిలుస్తుందని మంగళవారం ఒక ప్రకటనలో ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. 595 కు పైగా మార్కులు సాధించిన వారు 13 మంది, 590 కి పైగా మార్కులు సాధించిన వారు 200 మంది ఉండటం గర్వించదగిన విషయం అన్నారు. ప్రైవేట్ పాఠశాలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలు అత్యాధునిక సౌకర్యాలతో అత్యుత్తమ ప్రమాణాలతో ఉపాధ్యాయులు నాణ్యమైన విద్యను అందించడం ద్వారా ఈ ఫలితాలు సాధించడం విశేషం అన్నారు. మీ పిల్లలను ప్రభుత్వ బడుల్లో చేర్పించండి వారి భవిష్యత్తుకు బంగారు బాట వేయండి. గవర్నమెంట్ స్కూల్లో రికార్డ్ సృష్టించిన పిల్లలకు, వీరికి చదువు చెప్పిన గురువులకు, విద్యాశాఖ మంత్రి లోకేష్‌కి, కూటమి ప్రభుత్వానికి అభినందనలు తెలియజేశారు. ప్రైవేట్ స్కూల్స్ కంటే గవర్నమెంట్ స్కూల్స్ ముద్దు అని నిరూపించారని డాక్టర్ డిడి నాయుడు అన్నారు.

## జాబ్ మేళాకు విశేష స్పందన

కశింకోట, మే 5, ప్రభాతవార్త;



కశింకోట ఆర్.ఈ.సి.ఎస్ పాలిటెక్నిక్ కళాశాలలో జరిగిన జాబ్ మేళాకు 312 మంది హాజరు అయ్యారని కళాశాల ప్రిన్సిపల్ బి.ఉమాశంకర్ తెలిపారు, 23 కంపెనీల వారు ఇంటర్వ్యూలు నిర్వహించిన జాబ్ మేళాలో, 135 మంది ఎంపిక అయ్యారని, 17 మంది షార్ట్ లిస్ట్ అయ్యారని చెప్పారు. ఎంపిక అయిన వారికి నియామక పత్రాలను జిల్లా నైపుణ్య అభివృద్ధి అధికారి డాక్టర్ ఎన్. గోవిందరావు, సంబంధిత కంపెనీ ప్రతినిధులు అందచేసారని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బి.ఉమా శంకర్ తెలియచేసారు. నియామక పత్రాలు అందుకున్న అభ్యర్థులు ఆయా కంపెనీలకి వారం పది రోజులలో రిపోర్టు చేయాలని సూచించారు. కార్యక్రమంలో జిల్లా ప్లేసమెంట్ ఆఫీసర్ పి.శ్రీనివాసరావు, టి. చంద్ర గణేష్ , అసోసియేట్ ప్రిన్సిపాల్ కె శివ, కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీ పరి దేశమ్మ అమ్మవారి పండుగ మహోత్సవం

కసింకోట, మే 5, ప్రభాతవార్త



మండలంలోని కొబ్బరి గ్రామంలో మంగళవారం శ్రీ పరదేశమ్మ అమ్మవారి పండగ మహోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు గ్రామ ప్రజలు అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. రాష్ట్ర అర్బన్ ఫైనాన్స్ డెవలప్మెంట్ కార్పొరేషన్ బోర్డు చైర్మన్ పీలా గోవింద సత్యనారాయణ, రాష్ట్ర గవర కార్పొరేషన్ చైర్మన్ మల్ల సురేంద్ర, మండల టిడిపి అధ్యక్షుడు గొంతున శ్రీనివాసరావు, మాజీ వైస్ ఎంపీపీ వేగి గోపికృష్ణ, అనకాపల్లి ఎన్టీఆర్ హాస్పిటల్ డైరెక్టర్ పుల్లింగుల రమేష్, నర్సంపల్లి పిఎసిఎస్ అధ్యక్షుడు మజ్జి నిరంజన్ కుమార్, కసంకోడ్ పి ఎస్ సి ఎస్ అధ్యక్షుడు సిదిరెడ్డి శ్రీనివాసరావు ,నైనంశెట్టి రమణారావు తదితరులు అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు జరిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు బుద్ధ రమణబాబు, మల్ల బాబు, మల్ల సూర్యారావు, బుద్ధ శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

## మండలంలో ప్రభుత్వ పాఠశాలల వద్ద విద్యుత్ ట్రాన్స్ఫారాలు నిర్మాణం వద్దు...

### మంచినీటి కొళాయిలకు మోటర్లు బిగిస్తే కఠిన చర్యలు తీసుకోండి :ఎంపీపీ రాజాన శేషు

ఎలమంచిలి,మే 05, ప్రభాతవార్త




పట్టణంలోని మండల పరిషత్ కార్యాలయంలో మండల పరిషత్ సాధారణ సభ్య సమావేశం ఎంపీపీ రాజాన శేషు అధ్యక్షతన మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీపీ రాజాన శేషు మాట్లాడుతూ మండలంలోని పంచాయతీలలో స్పెషల్ ఆఫీసర్ల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నారని, స్పెషల్ ఆఫీసర్లు పంచాయతీలలో సమస్యలపై మండల సాధారణ సర్వసభ్య సమావేశంలో ప్రస్తావించాలని తెలిపారు. ఈ సందర్భంగా రుక్మిణీపురం పులపర్తి పంచాయతీలలో విద్యుత్తు అంతరాయం తరచు ఏర్పడడం వల్ల పశు వులకు మంచినీటి వ్యవసాయదాలకు నీరును అందించలేకపోతున్నారని విద్యుత్ సరఫరా ని సక్రమంగా అందజేయాలని స్పెషల్ ఆఫీసర్ కోరారు. దీనిపై విద్యుత్ శాఖ ఏఈ సమాధానం తెలుపుతూ త్రీఫేస్ కరెంటు నిందిత సమయాలలో సరఫరా చేయబడుతుందని ఎక్కడైనా విద్యుత్ సరఫరా అంతరాయం ఏర్పడితే వెంటనే లైన్మెన్ తెలియజేయాలని కోరారు. ఏ విధంగా మంచినీటి సరఫరా మండలాలలో జరుగుతుందని పూర్తిస్థాయి లో మంచినీటి సరఫరా జరగటం లేదని దీనికి ప్రధాన కారణం గ్రామాలలో కొంతమంది మంచినీటి సరఫరా చేసే కుళాయిలకు మోటారును ఏర్పాటు చేసుకోవడం వలన ఈ సమస్య ఏర్పడుతుందని అట్లా మోటారును ఏర్పాటు చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. దీనిపై ఎంపీపీ రాజాను శేషు స్పందిస్తూ ముందుగా సచివాలయంలోని ఎవరైతే మంచినీటి కొళాయికి మోటారును ఏర్పాటు చేశారు వారిపై ఫిర్యాదు చేయాలని అలా ఫిర్యాదు చేస్తే వెంటనే ఆ ఇంటికి మంచినీటి కులాయి కనెక్షన్ తొలగించడం జరుగుతుందని తెలిపారు. గ్రామాలలో ఎటువంటి పరిస్థితుల్లోనూ మంచినీటి సరఫరా లో సమస్యలు రాకుండా చూడవలసిన బాధ్యత అందరిపై ఉన్నదని అన్నారు. విద్యాశాఖ పై సమీక్ష జరిగినప్పుడు విద్యాశాఖ అధికారి సూర్యప్రకాష్ మండలంలోని మున్సిపాలిటీ పరిధిలోను 500 పైగా మార్కులు అత్యధిక విద్యార్థులు ఈ సంవత్సరం పొందాలని అన్నారు. ఆరు జిల్లాలకే ఎలమంచిలికి చెందిన ఘర్ష స్కూల్ కి చెందిన విద్యార్థిని 593 మార్కులు సాధించి ఎలమంచిలి మండలానికి మున్సిపాలిటీకి మంచి పేరు తెచ్చిందని అన్నారు. ఈ కార్యక్రమంలో పిపిఎస్ చైర్మన్ గోపి,ఎమ్మార్వో వరహాల రావు, ఎంపీడీవో కొండలరావు, ఎంపీడీవో కార్యాలయ సిబ్బంది వివిధ శాఖలకు చెందిన ప్రభుత్వ అధికారులు పాల్గొన్నారు.

## 40 ఏళ్లు దాటిన ప్రతి ఒక్కరు ఆరోగ్యం పట్ల జాగ్రత్తలు పాటించాలి

అనకాపల్లి మే 5, ప్రభాతవార్త



ప్రస్తుత పరిస్థితుల్లో తీసుకుంటున్న ఆహారం వలన 40 ఏళ్లు దాటిన ప్రతి ఒక్కరు ఆరోగ్యం పట్ల జాగ్రత్తలు పాటించాలని ఎన్టీఆర్ వైద్యాలయం ఆర్థో ఫిజిషియన్ డాక్టర్ పి భవాని సూచించారు. వయోవృద్ధుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో మంగళవారం జరిగిన సమావేశం లో ఆమె ముఖ్య అతిథిగా విచ్చేసి ఆరోగ్యం పట్ల తీసు కోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. 60 సంవత్సరాలు దాటిన వారికి కీళ్ళ నొప్పులు, మోకాళ్ళ నొప్పులు, భుజముల నొప్పులు,నడుము నొప్పులు రాకుండా తీసుకోవాలిసిన జాగ్రత్త లు, ఆసనములు, అన్నియు ఆమె, చేసి చూపించి చేయించారు. 40 సంవత్సరాలనుండి ప్రతీ ఒక్కరూ ప్రతీ రోజూ ఆసనాలు, వ్యాయామం చేసి వృద్ధాప్యమ్ లో శరీరక ఇబ్బందులు మానసిక సమస్యలు,రాకుండా చూసుకొని ఆరోగ్యం తో ఉండాలని తెలియజేసారు. అనంతరం వయోవృద్ధుల సంఘం తరపున ఘనంగా సత్కరించారు. సంఘం అధ్యక్షులు కెప్టెన్ అప్పారావు, కార్యదర్శి కాంద్రేగుల దుర్గా ప్రసాదరావు, కె.కిష్ణ అప్పారావు. కొణతాల త్రినాధ్ రావు, శరగడం నూకరాజు, బొడ్డేడ అప్పారావు, బుద్ధ తాతారావు. ఆదారి అప్పారావు,కె. విశ్వేశ్వరావు, కోటేశ్వరరావు, కె.సత్యనారాయణ పాల్గొన్నారు.

## బంగారమ్మ తల్లిని దర్శించుకున్న హోం మంత్రి అనిత

### మంత్రికి ఘన స్వాగతం పలికిన గ్రామస్తులు

ఎస్.రాయవరం, మే 5, ప్రభాతవార్త



ఎస్.రాయవరం మండలం రేవుపోలవరం గ్రామం లో వెలసిన శ్రీ బంగారమ్మ తల్లి పండుగ సందర్భంగా అమ్మవారిని హోం మంత్రి అనిత దర్శించుకున్నారు. ప్రత్యేక పూజల్లో పాల్గొన్న మంత్రి, అమ్మవారికి పట్టుచీర సమర్పించి రాష్ట్ర ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని ప్రార్థించారు. గ్రామానికి విచ్చేసిన మంత్రికి గ్రామస్తులు ఘన స్వాగతం పలికారు. దర్శనం అనంతరం క్యూ లైన్‌లో ఉన్న భక్తులతో మంత్రిగారు కాసేపు ముచ్చటించారు. స్థానిక నాయకులు మంత్రికి తీర్థ ప్రసాదాలు అందజేసి, అమ్మవారి చిత్రపటాన్ని బహుకరించారు. ఈ సందర్భంగా మంత్రి అనిత మాట్లాడుతూ, శ్రీ బంగారమ్మ తల్లి ఆశీస్సులు రాష్ట్ర ప్రజలం దరిపై ఎల్లవేళలా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు అమలకంటి అబద్ధం, గుడివాడ మాజీ సర్పంచ్ వెంకటరాజు, పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## మహిళలు ఆర్థికంగా బలోపేతం కావాలి : డిఆర్‌డిఎ పిడి

నక్కపల్లి, ప్రభాతవార్త



మండలంలో సిహెచ్చి అగ్రహారం గ్రామంలో పిడి డిఆర్డిఏ శచీదేవి డ్వాక్రా మహిళలు తో వార్షిక ఋణ జీవనోపాధి ప్రణాళికలు రూపొందించిన విధానం పైన గ్రూప్ సభ్యులతో చర్చించారు. ప్రధానంగా మహిళలు తాము తీసుకున్న ఋణంతో మంచి రంగాలను ఎంపిక చేసుకుని పెట్టుబడి పెట్టడం ద్వారా వ్యాపారాభివృది కలగడం పారిశ్రామిక వేత్తగా ఎదగడానికి దోహద పడుతుంది అన్నారు. నక్కపల్లి మండలంలో వివిధ రకాల కంపెనీలు వస్తున్నాయి కావున క్యాంటీన్ ఏర్పాటు చెయ్యడం కొరకు ఉత్సాహం ఉన్న ఒక గ్రూప్ ముందుకు వస్తే వారికి ఋణ సదుపాయం అందించడమే కాకుండా మంచి శిక్షణ ఇవ్వడం కూడా జరుగుతుంది అన్నారు. ఈ మేరకు మహిళలు అందరూ సేంద్రీయ పద్ధతిలో వ్యవసాయము చేసుకోవడం వలన కేన్సర్,మరియు ఎక్కువగా మహిళలు వచ్చే ఇబ్బందులు ను అధిగమించడానికి అవకాశం ఉంది అన్నారు. అదేవిదంగా చిరు ధాన్యాలు తో కూడిన వంటకాలు చేసి ప్రాసెసింగ్ చేసి అమ్మడం ద్వారా అధిక ఆదాయం లభిస్తుందని చెప్పారు, ఎవరికి ఏరంగం లో ఆసక్తి ఉంటే ఆయా రంగాల్లో శిక్షణ కార్యక్రమం ఇచ్చి పెట్టుబడికి వెలుగు డిపార్ట్మెంట్ ద్వారా ఋణ సదుపాయం కల్పిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏపిఎం శ్రీనివాస్, సీసీలు రాజు, శ్రీదేవి, పాల్గొన్నారు.

## దుప్పుతూరుపై రాజకీయ రగడ... 'అన్యాయం చేసింది ఎవరు?

### బ్రాండిక్స్ డీల్‌పై దుమారం... నిజం ఎవరిది?

అచ్చుతాపురం, మే 5, ప్రభాతవార్త



అచ్చుతాపురం దుప్పుతూరు గ్రామ అంశం మళ్లీ రాజకీయ వేడిని రాజేస్తోంది. "గ్రామానికి అన్యాయం చేసింది ఎవరు? బ్రాండిక్స్ ఒప్పం దం వెనుక నిజం ఏమిటి?" అనే ప్రశ్నలతో అధికార–ప్రతిపక్షాల మధ్య మాటల యుద్ధం తీవ్రరూపం దాల్చింది. తెలుగుదేశం పార్టీ కార్యాల యంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో రాష్ట్ర రహదారుల అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్, ఎలమంచిలి నియోజకవర్గం టీడీపీ ఇన్‌చార్జ్ ప్రగడ నాగేశ్వరరావు తీవ్ర విమర్శలు గుప్పించారు. గత ఐదేళ్లలో గ్రామ సమస్యలను పూర్తిగా నిర్లక్ష్యం చేసినవారే ఇప్పుడు సానుభూతి నాటకాలు ఆడుతున్నారని ఆరోపించారు. "అవకాశం ఉన్నప్పుడు ఒకలా... లేకపోతే మరోలా వ్యవహరించడం వైసీపీ నేతల నిజ స్వరూపం" అని మండిపడ్డారు. బ్రాండిక్స్ కంపెనీ విషయంలో కూడా రాజకీయ లాభనష్టాలకే ప్రాధాన్యం ఇచ్చి, గ్రామ ప్రజల ప్రయోజనాలను పక్కన పెట్టారని విమర్శించారు. ఇదిలా ఉంటే, కూటమి ప్రభుత్వం మాత్రం అభివృద్ధి, పరిశ్రమల స్థాపనపై స్పష్టమైన దిశలో ముందుకెళ్తోందని ఆయన చెప్పారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నాయకత్వంలో రాష్ట్రంలో పెట్టుబడులకు అనుకూల వాతావరణం సృష్టిస్తున్నామని వివరించారు. యువనేత నారా లోకేష్ ప్రేరణతో యువతకు ఉపాధి అవకాశాలు పెంచే దిశగా ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. గతంలో పరిశ్రమ లను బెదిరించి రాష్ట్రానికి దూరం చేసినవారే ఇప్పుడు అభివృద్ధి గురించి మాట్లాడటం ప్రజలను తప్పుదోవ పట్టించడమేనని విమర్శించారు. దుప్పుతూరు గ్రామ సమస్యల పరిష్కారంలో ఎవరికీ అన్యాయం జరగదని స్పష్టం చేస్తూ, రాజకీయ ఆరోపణలతో ప్రజలను గందరగోళానికి గురిచేసే ప్రయత్నాలను తిప్పికొడతామని హెచ్చరించారు. "నిజాలు బయటపడతాయి... ప్రజల తీర్పే తుది" అని వ్యాఖ్యానించారు.

## పట్టాదార్ పాస్ పుస్తకాలు పంపిణీ

గోలుగొండ మే 5 ప్రభాతవార్త



పప్పుశెట్టిపాలెం రెవిన్యూ లో జరిగిన సమగ్ర భూ సర్వే అనంతరం నూతనంగా మంజూరైన పట్టాదార్ పాస్ పుస్తకాలను తహసిల్దార్ కాకర నూకరాజుతో కలిసి అనకాపల్లి జిల్లా పార్లమెంట్ పార్టీ ఉపాధ్యక్షుడు అప్పల నాయుడు రైతులకు పంపిణీ చేశారు.రీ సర్వే అనంతరం ప్రభుత్వ రాజముద్రతో పాస్ పుస్తకాలు మంజూరు చేసిందని రైతు ప్రభుత్వమే మధ్య మరో వ్యక్తి ఉండకూడదనే ఉద్దేశంతో రాజముద్రనే ముద్రించి అక్కుపత్రాలు అందజేస్తుందని అన్నారు. ప్రస్తుతం మంజూరైన పాస్ పుస్తకాల్లో భూముల హెచ్చుతగ్గులు ఉంటే తక్షణం ఫిర్యాదు చేయాలని, అలాగే ఏవైనా లోపాలు తలిస్తే తెలియజేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో రి సర్వే డిటి కొండబాబు, వీఆర్వో కృష్ణ, జోగుంపేట మాజీ సర్పంచ్ సుర్ల బాబ్జి, పంచాయతీ కార్యదర్శి రమ, స్థానిక నాయకులు గుడ్డేటి రాజు, లగుడు లచ్చన్నాయుడు, గ్రామ పార్టీ అధ్యక్షుడు జలుమూరు రాజేష్, బెల్లపు కొండలరావు, రెవెన్యూ సహాయ సిబ్బంది, పంచాయతీ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.




## పప్పుశెట్టిపాలెంలో ఘనంగా తలుపులమ్మ తల్లి పండగ

గొలుగొండ మే 5, ప్రభాతవార్త



శ్రీ శ్రీ తలుపులమ్మ తల్లి అమ్మవారి పండగ మహోత్సవం పప్పుశెట్టిపాలెంలో నంగా నిర్వహించారు. గ్రామదేవత పండగ ప్రతి ఏడాది ఎంత వైభవంగా నిర్వహిస్తూ వస్తుందా సందర్భంగా ఈ ఏడాది గ్రామం మొత్తం భారీ విద్యుత్ అలంకరణ ఏర్పాటు చేశారు. గత ఎనిమిది రోజులుగా పండగ ఉత్సవం వీధి వీధికి జరుపుకుంటూ ఈ మంగళవారం అమ్మవారి పండగ డప్పుల మోతలతో ఊరేగింపుగా ఊరంతా సంబరం జరిపించారు. అమ్మవారికి ఉదయం నుండే భక్తులు మొక్కులు సమర్పించి దర్శించుకున్నారు. ఈ పండగకు గ్రామం నుండి బయట ఉంటున్న వారు గ్రామ ఆడపడుచులు బంధువులు అధిక సంఖ్యలో తరలి రావడంతో గ్రామం మొత్తం జాతర మహోత్సవాన్ని తలపించింది. పలు సాంస్కృతిక కార్యక్రమాలతో పాటు డీజే ప్రోగ్రాం కూడా ఏర్పాటు చేశారు. పిల్లలు పెద్దలు ఉల్లాసంగా ఉత్సాహంగా సాంబారములో పాల్గొని అమ్మవారి మొక్కులను సమర్పించారు. గ్రామ కమిటీ ఆధ్వర్యంలో పండగను అంగరంగ వైభవంగా నిర్వహించారు.

## ఉపాధి పనులు పరిశీలించిన, డైరెక్టర్ నిర్మల దేవి

ఎస్.రాయవరం,మే 5, ప్రభాతవార్త



ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా, చేపట్టిన జల ధార,జల హారతి, కార్యక్రమంలో భాగంగా మండలంలో 74 చెరువులు, 125 పంట కాలువలు, పూడికతీత పనులు మండలంలో చేపట్టడం జరిగింది. మంగళ వారం జిల్లా నీటి యాజమాన్య సంస్థ డైరెక్టర్ నిర్మల దేవి, ఎస్.రాయవరం మండలం జంగులూరు వేలం పాలెం గ్రామానికి చెందిన, వీకే సాగరం చెరువును పరిశీలించారు. వేదనదారులతో మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. కొలతల ప్రకారం పని చేస్తున్నట్లు వేతన దాలు తెలియజేశారు. పని ప్రదేశంలో నీడ ప్రథమ చికిత్స పెట్టే,మంచినీరు,వంటివి ఏర్పాటు పై ఉపాధి సిబ్బంది అడిగి తెలుసుకున్నారు. ఈ గ్రామంలో 156 మంది ఉపాధి వేతనదారులు, మూడు పనులు నందు పనిచేస్తున్నట్లు ఫీల్డ్ అసిస్టెంట్ తెలిపారు. అనంతరం సైతార్ పేట గ్రామ పెద్ద చెరువు నుండి వచ్చే కాల్వ పనులను పరిశీలించారు. గ్రామంలో ఐదు పనులలో 484 మంది పనిచేస్తున్నట్లు తెలిపారు. ఏపీఓ ఎరకయ్య, ఫీల్డ్ అసిస్టెంట్లు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను అందజేసిన హోం మంత్రి అనిత

(నక్కపల్లి, ప్రభాతవార్త)



నక్కపల్లి లో ఉన్న మంత్రి క్యాంప్ కార్యాలయం వద్ద రాష్ట్ర హోం మంత్రి వంగలపూడి అనిత సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. పాయకరావుపేట నియోజకవర్గ పరిధిలోని నాలుగు మండలాలకు చెందిన 56 మంది లబ్ధిదారులకు ఈ చెక్కులు అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి అనిత మాట్లాడుతూ అనారోగ్యం లేదా అత్యవసర పరిస్థితుల్లో ఉన్న పేద కుటుంబాలకు సీఎం రిలీఫ్ ఫండ్ ఎంతో ఉపయోగంగా నిలుస్తుందని అన్నారు. కూటమి ప్రభుత్వం ఎప్పుడూ ప్రజల సంక్షేమానికి కట్టుబడి ఉందని, అర్హులైన ప్రతి ఒక్కరికీ సహాయం అందేలా చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు.ఈ కార్యక్రమం లో సివిల్ సప్లై కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ బోడపాటి శివ దత్తు, రాష్ట్ర జనసేన పార్టీ నాయకులు తోట నగేష్, పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి లాలం కాశీనాయుడు ,పాయకరావుపేట నియోజకవర్గ టిడిపి కన్వీనర్ కొప్పిశెట్టి వెంకటేష్, మార్కెట్ యార్డ్ చైర్మన్ దేవర సత్యనారాయణ, వినోద్ రాజు ,మండల పార్టీ అధ్యక్షులు అమలకంటి అబద్ధం, గింజల లక్ష్మణరావు, చించెలుపు పద్దు, లింగం నాయుడు, కొప్పిశెట్టి బుజ్జి, గుర్రం రామకృష్ణ, గోసల శ్రీకాంత్, వైబోయిన వెంకటరమణ, కురుందాసు నూకరాజు, పిక్కి గంగరాజు, సత్తయ్య, కోదండరావ్, మెరుగు నాగేశ్వరరావు మడత రాంబాబులు పాల్గొన్నారు.

## ఘనంగా బంగారమ్మ తల్లి జాతర

ఎస్.రాయవరం, మే 5, ప్రభాతవార్త



రేవుపోలవరం గ్రామంలో బంగారమ్మ తల్లి జాతర ఘనంగా జరిగింది. భారీ సంఖ్యలో భక్తులు పాల్గొని అమ్మవారికి మ్రొక్కులు, ముడుపులు చెల్లించుకున్నారు. మహోత్సవంలో భాగంగా మాజీ శాసనసభ్యులు పాయకరావుపేట నియోజకవర్గం సమన్వయకర్త కంబాల జోగులు అమ్మవారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు ఎస్ఏఎన్ మధువర్మ, గ్రామ నాయకులు మాజీ సర్పంచ్ చొడిపల్లి గోవింద్, వైస్ ఎంపీపీ అప్పన్న, జిల్లా యూత్ ప్రధాన కార్యదర్శి చప్పా రాజు,గ్రామ శాఖ అధ్యక్షులు ఎరీపల్లి జగన్నాథం, జామి అప్పలరాజు, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా చేపల రాజు, జిల్లా ఐటీ వింగ్ ప్రధాన కార్యదర్శి వెంకటరాజు, మండల ప్రధాన కార్యదర్శి గనగళ్ల రాజేష్, ఎరీపల్లి రమణ,వైస్ ప్రెసిడెంట్ ఎరీపల్లి దేవుడు ముఖ్య నాయకులు బంగారాజు, గ్రామ ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## కిషోర్ వికాస్ వేసవి శిక్షణ శిబిరంలో భాగంగా లైఫ్ స్కిల్స్-స్వీయ అవగాహన

ఎలమంచిలి, మే 05, ప్రభాతవార్త



మున్సిపాలిటీ పరిధిలోని పట్టణంలో 10వ వార్డు ధర్మవరంలో ఐసిడిఎస్ సిడిపిఓ ఇందిరాదేవి ఆధ్వర్యం లో కిషోర్ వికాస్ వేసవి శిక్షణ శిబిరంలో భాగంగా లైఫ్ స్కిల్స్–శ్రీ అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఉదయం యవన దశలో ఉన్న బాలికల కోసం, మధ్యాహ్నం బాలురు కోసం నిర్వహించబడిన ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారికి తమ వ్యక్తిత్వాన్ని అర్థం చేసుకోవడం ఆత్మవిశ్వాసాన్ని బంధించుకోవడం సరైన నిర్ణయాలు తీసుకునే నైపుణ్యాలను అభివృద్ధి చేసుకోవడం గురించి సిడిపిఓ ఇందిరాదేవి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ రమ్య అపరంజిని అంగనవాడి కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా లక్ష్మీ గణపతి స్వామి వారికి ప్రత్యేక పూజలు

ఎస్.రాయవరం, మే 5, ప్రభాతవార్త



మండల కేంద్రమైన ఎస్ రాయవరం గ్రామంలో, వేంచేసి ఉన్న శ్రీ బుర్రేశ్వర స్వామి ఆలయంలో, మంగళవారం సంకటహరచతుర్థి సందర్భం గా లక్ష్మీగణపతి స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో భారీ సంఖ్యలో భక్తులు పాల్గొని తీర్థ ప్రసాదం స్వీకరించారు.

## చెత్త సంపద కేంద్రాల నిర్వహణ సక్రమంగా ఉండాలి: జడ్పీ సీఈవో

నక్కపల్లి ,ప్రభాతవార్త



మండలంలోని చెత్త సంపద కేంద్రాల నిర్వహణ ఆయా పంచాయతీల పరిధిలో సక్రమంగా ఉండాలని జడ్పీ సీఈవో పి.నారాయణమూర్తి ఆదేశించారు. మంగళవారం మండలంలోని పలు గ్రామాల్లో చెత్త సంపద కేంద్రాల నిర్వహణపై నేరుగా ఆయన పరిశీలన చేశారు పల్లి గ్రామాలు పచ్చగా కనిపించాలంటే పారిశుధ్య నిర్వహణ విషయంలో ప్రతి ఒక్కరూ సహకరించాలని ఆ విధంగా ప్రజల్లో అవగాహన కల్పించాల్సిన అవసరం ఎంతైనా ఉందని అందుకు ప్రతి ఒక్కరు చర్యలు చేపట్టాలని సూచించారు. నక్కపల్లి తో పాటు పలు గ్రామాల్లో పర్యటించిన అక్కడ చర్చ సంపద కేంద్రాల నిర్వహణ చూసి సంతృప్తి వ్యక్తం చేశారు. నక్కపల్లి లో చెత్త సంపద కేంద్రాన్ని పరిశీలించిన ఆయన నిరంతర పరిశీలన చూసి ఈవో పివిపి రాజశేఖర్ లను అభినందించారు. తడి పొడి చెత్త వేరు చేసే విషయంలో పూర్తిస్థాయిలో అవగాహన కల్పించి వేరు చేసిన చెత్తను సంపద కేంద్రాలకు తరలించే విధంగా చర్యలు తీసుకోవాలని నిరంతరం ఎంపీడీవో పర్యవేక్షణ ఉండాలని ఆదేశించారు. ఆయనతోపాటు ఎంపీడీవో కే. చలపతిరావు, ఏవో దెందుకూరు సీతారామరాజు తదితరులు ఉన్నారు.

## ప్రతి గ్రామానికి పక్కా రహదారే కూటమి ప్రభుత్వ లక్ష్యం

**టిడిపి మండల పార్టీ అధ్యక్షురాలు కిల్లో సన్యాసమ్మ (సంధ్య), జనసేన మండల అధ్యక్షులు ఆర్.శ్రావణ్ కుమార్ -రూ.3 కోట్లతో దారాపల్లి నుండి మర్రి పుట్టు వరకు బీటీ రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన**



ముంచంగిపుట్టు,మే 5, ప్రభాతవార్త

ప్రతి గిరిజన గ్రామానికి పూర్తిస్థాయి సౌకర్యవంతమైన రహదారి సదుపాయం కల్పించడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని మండల టిడిపి అధ్యక్షురాలు కిల్లో సన్యాసమ్మ, జనసేన మండలాధ్యక్షులు ఆర్ శ్రావణ్ కుమారులు అన్నారు. అల్లూరి సీతారామరాజు జిల్లా, ముంచింగిపుట్టు మండలం,లికించాయిపుట్టు పంచాయతీ దారపల్లి నుండి మర్రిపుట్టు వరకు సుమారుగా 3.850కి.మీ వరకు సుమారుగా 3 కోట్లు రూపాయల వ్యయంతో బీటీ రోడ్డురోడ్ నిర్మాణానికి కోర్టుని ప్రభుత్వం నిధులు మంజూరు చేసిందని. ఈ సందర్భంగా రోడ్డు నిర్మాణ పనులకు మంగళవారం శంకుస్థాపన కార్యక్రమం నిర్వహించడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో పలువురు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం వచ్చినప్పటి నుండి అభివృద్ధి, సంక్షేమమే ధ్యేయంగా అడవి తల్లి బాట కింద గిరిజన ప్రాంతాల్లో 1005 కోట్ల తో సుమారుగా 1049 కి.మీ మేరా శరవేగంగా సిసి, బిటి,రోడ్లు మంజూరు చేసినా ఘనత కూటమి ప్రభుత్వానిదేనని అన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ అధ్యకురాలు కె సన్యాసమ్మ, జనసేన మండల అధ్యక్షులు ఆర్ శ్రావణ్ కుమార్, మాజీ మండల అధ్యక్షుడు కే బలరాం,మాజీ సర్పంచ్ వి.లక్షణ్, మాజీ ఎంపీటీసీ ఆర్ కొండలరావు, జనసేన మండల ప్రధాన కార్యదర్శి జి సతీష్ కుమార్, పిఎసిఎస్ డైరెక్టర్ గణపతి, తెలుగు యువత అధ్యక్షుడు ఎం చిన్ని బాబు,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## స్వయం సహాయక సంఘాలకు (వివోఏ)లకు మొబైల్ ఫోన్ పంపిణీ చేసిన కూటమి నాయకులు

ముంచంగిపుట్టు, మే 5,ప్రభాతవార్త



స్వయం సహాయక సంఘాల వివో ఏలకు కూటమి నాయకుల చేతుల మీదుగా మొబైల్ ఫోన్లను పంపిణీ చేశారు. అల్లూరి సీతారామ రాజు జిల్లా,ముంచంగిపుట్టు మండల కేంద్రంలో లిస్వయం సహాయక సంఘాలకు (వెలుగు) 23 పంచాయతీల డ్వాక్రా సంఘాల సభ్యులు సమాచారం, బ్యాంక్‌ల లావాదేవీలు, గ్రూప్ లోన్‌లు, స్త్రీ నిధి, టిఎస్ప్ను, సబ్సిడీ లోన్‌లు, ఇతర లోన్ వివరాలను నమోదు చేసేందుకు గాను వివో ఏ లకు ప్రభుత్వం మొబైల్ పోన్‌లను మంజూరు చేయటంతో వాటిని ఓటమి నాయకులు మంగళవారం వెలుగు కార్యాలయంలో సభ్యులకు అందించారు. ఈ సందర్భంగా కూటమి నాయకులు మాట్లాడు ప్రతి ఒక్క స్త్రీ కి వ్యాపార రంగం లో ఆర్థికంగా బలపడే విధంగా మహిళలకు ప్రాధాన్యత ఇస్తూ వ్యాపార వేత్తలుగా పోటీ పడాలని కూటమి ప్రభుత్వం ముందడుగు వేస్తుందని. అదేవిధంగా ఏపీఎం,సీసీ, వివో ఏ ఎస్, వివో ఓ బి ఎస్ లు, మండలం లో స్వయం సహాయక సంఘాల (డ్వాక్రా) సత్సంబంధాలు పెంపొందించుకుంటూ వారితో మమేకమై వారిని వ్యాపారవేత్తలుగా ఆర్థికంగా మెరుగుపరచాలని కూటమి నాయకులు సూచించారు.ఈ కార్యక్రమంలో తెదేపా మండల అధ్యక్షురాలు కే సన్యాసమ్మ, జనసేన మండల అధ్యక్షులు ఆర్ శ్రావణ్ కుమార్, తెదేపా మండల ప్రధాన కార్యదర్శి కే జగత్రాయి, జనసేన మండల ప్రధాన కార్యదర్శి జి సతీష్ కుమార్,తెదేపా క్లస్టర్ ఇంచార్జి ఏం చిన్ని బాబు,బి రామారావు, పంచాయతీ అధ్యక్షులు ఏం ముకుంద్ పడాల్,ఎం భీమన్న,యూనిట్ ఇంచార్జ్ కె బలరాం,వెలుగు సభ్యులు పాల్గొన్నారు.

## అమ్మవారి భక్తులకు అన్న సమారాధన



పాడేరు,మే 5,ప్రభాతవార్త:

పాడేరు గిరిజన ఆరాధ్య దైవం శ్రీ శ్రీ శ్రీ మోదకొండమ్మ వారి సన్నిధిలో ఆలయ కమిటీ చైర్మన్ పాడేరు శాసనసభ్యులు, మత్స్యరాస విశ్వేశ్వర రాజు ఆదేశాల మేరకు మంగళవారం అమ్మవారి సన్నిధిలో ఆలయ కమిటీ ఆధ్వర్యంలో అన్నసమారధన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి సుదూర ప్రాంతాల నుంచి అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని అమ్మవారి అన్న ప్రసాదాన్ని స్వీకరించారు.ఈ కార్యక్రమానికి బిజెపి జిల్లా అధ్యక్షులు శాంత కుమారి ,మాజీ జిల్లా ప్రజా పరిషత్ చైర్పర్సన్ వంజంగి కాంతమ్మ అన్న ప్రసాదాన్ని ప్రారంభిం చారు.ఈ ఆలయ కమిటీ ప్రధాన కార్యదర్శి కిల్లు కోటిబాబు నాయుడు, సభ్యులు రామకృష్ణ, సతీష్, లకే రత్నబయి రాము, సత్తిబాబు రిటైర్డ్ ప్రిన్సిపల్ సోమరాజు తదితరులు పాల్గొన్నారు. ఉత్సవాలు, అమ్మవారిపుట్టిన రోజు సందర్భంగా పెయింటింగ్ నిమిత్తం అమ్మవారి గర్భగుడి మూసి వేయడం జరుగుతుందన్నారు.

## దిగుమోదపుట్టు గిరిజన పాఠశాలకు రూ. 5 లక్షల విలువైన ఫర్నిచర్ వితరణ

పాడేరు,మే5,ప్రభాతవార్త



కార్పొరేట్ సామాజిక బాధ్యత (సి ఎస్ ఆర్ )లో భాగంగా స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా అనకాపల్లి రీజినల్ మేనేజ్మెంట్ కార్యాలయం ఆధ్వర్యంలో దిగుమోదపుట్టు గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలకు భారీ విరాళం అందజేసారు. సుమారు 5 లక్షల రూపాయల విలువైన పాఠశాల సామగ్రిని రీజినల్ మేనేజర్ బి.కె. మోహపాత్ర సోమవారం విద్యార్థులకు, ఉపాధ్యాయులకు పంపిణీ చేశారు.విద్యార్థుల విద్యాభ్యాసానికి మెరుగైన వసతులు కల్పించాలనే ఉద్దేశంతో ఈ విరాళాన్ని అందజేశారు. పంపిణీ చేసిన సామగ్రిలో విద్యార్థుల కోసం తరగతి గది డెస్కులు, సింగిల్ కుర్చీలు, ఉపాధ్యాయుల కోసం ప్రత్యేక టేబుళ్లు మరియు విలువైన పత్రాల భద్రత కోసం ఐరన్ అల్మారాలు ఉన్నాయి. ఈ కార్యక్రమంలో అనకాపల్లి రీజినల్ మేనేజర్ బి.కె. మోహపాత్రతో పాటు బ్రాంచ్ మేనేజర్ సంగ్రామ్‌జిత్ సాహూ పాల్గొన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక సదుపాయాల కల్పనకు తమ వంతు సహకారం అందించడం సంతోషంగా ఉందని వారు పేర్కొన్నారు.ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు ధర్మన్న రామన్నదొర దాతలకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది, విద్యార్థులు మరియు స్థానిక ప్రతినిధులు పాల్గొన్నారు.

## 10వ తరగతి విద్యార్థులను అభినందించిన ఎమ్మెల్యే కొణతాల



అనకాపల్లి మే 5, ప్రభాతవార్త

పదవ తరగతి పరీక్షల్లో మంచి ఫలితాలు సాధించిన విద్యార్థిని విద్యార్థులను మాజీ మంత్రి స్థానిక శాసనసభ్యులు రామకృష్ణ అభినందించారు. స్థానిక రింగ్ రోడ్డు ఆయన కార్యాలయంలో సోమవారం జరిగిన ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ విద్యార్థుల ప్రతిభకు పునాదిగా ప్రభుత్వ పాఠశాలలు నిలుస్తున్నాయని ఆనందం వ్యక్తం చేశారు. ప్రభుత్వ పాఠశాలలో పిల్లలు గర్వకారణంగా నిలిచే రోజులు వచ్చాయని దేశభక్తితో మీ బంగారు భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలని ఆయన విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు తల్లిదండ్రులు, కూటమి నాయకులు పాల్గొన్నారు.

## కసింకోట రోజువారి వేలంపాట రెండు లక్షల 18 వేలు

కసింకోట, మే 5, ప్రభాతవార్త



కసింకోట మేజర్ పంచాయతీ వేలంపాట మంగళవారం డిప్యూటీ ఎంపీడీవో టీవీ తోటరావ్ పర్యవేక్షణలో పంచాయతీ కార్యదర్శి జగన్మోహ న్రావు నిర్వహించారు. ఈ వేలం పాటలో 2026-2027 ఆర్థిక సంవత్సరానికి గురువారపు సంత 1,38,000 రూపాయలు, రోజువారి సంత 2,18,000 వేల రూపాయలకు వేలంపాట జరిగింది. కొంతం అనిల్ కుమార్ ఈ వేలంపాటను దక్కించుకున్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ గుమస్తా తమ్మి నాయుడు, వేగి వెంకటరావు, పెంటకోట శ్రీనివాసరావు, సిద్ది రెడ్డి శ్రీనివాసరావు, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## నరేంద్రమోడీ పాలన పైనే భారత ప్రజలు నమ్మకం



మాకవరపాలెం మే 5 ప్రభాతవార్త

సువిశాల భారతదేశంలో సురక్షిత పాలన సాగిస్తున్న ప్రధానమంత్రి నరేంద్రమోడీ వలనే వివిధ రాష్ట్రాల విజయమని మండల బిజెపి ఉపాధ్యక్షులు రుత్తల రమేష్ అన్నారు. ఈమేరకు మంగళవారం ప్రభాతవార్తతో ఆయన మాట్లాడుతూ పశ్చిమ బెంగాల్, అస్సాం, పుదుచ్చేరి రాష్ట్రాలలో భారతీయ జనతా పార్టీ రాష్ట్ర ఎన్నికల్లో విజయకేతన ఎగరేయడం ప్రధాని పాలనకు అద్ధం పడుతుందన్నారు. భారతదేశంలో సుస్థిర పాలన పాలిస్తున్న భారతీయ జనతా పార్టీ వైపే భారత ప్రజలు ఉన్నారని మరోసారి రుజువైందన్నారు.భారత ప్రధాని నరేంద్ర మోడీ,అమిత్ షా వంటి అనుభవజ్ఞులైన రాజకీయ దురందురుల పాలనపై దేశమంతటా ప్రజలు సంతృప్తికరంగా ఉన్నారన్న విషయం మరోసారి రుజువు చేశారన్నారు.రాబోయే కాలంలో భారతదేశమంతా బిజెపి వైపే మొక్కు చూస్తుందని, దీనిపై ఎటువంటి సందేహం లేదన్నారు. ప్రజా సంక్షేమం అభివృద్ధి, సాంకేతికత తదితర అంశాలను ప్రాధాన్యతగా తీసుకొని పాలన సాగిస్తున్న భారతీయ జనతా పార్టీ తిరిగి లేనశక్తిగా చిరకాలం నిలుస్తుందని రమేష్ ఆశాభావం

## మాజీ ఎమ్మెల్యే ఉమా శంకర్ గణేష్‌ని కలిసిన గొర్ల నరసింహమూర్తి



నక్కపల్లి రూరల్, ప్రభాతవార్త



నర్సీపట్నం మాజీ శాసనసభ్యులు గణేష్‌లను వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జిల్లా బీసీ సెల్ అధ్యక్షులుగా ఎన్నికైన గొర్ల నరసింహమూర్తి పార్టీ ప్రధాన కార్యదర్శి సీరం నరసింహమూర్తి ఆధ్వర్యంలో వీరితోపాటు జిల్లా పార్టీ అధ్యక్షులు బొడ్డేడ ప్రసాద్, ఎలమంచిలి నియోజకవర్గ ఇంచార్జ్, మాజీ ఎమ్మెల్యే కరణం ధర్మశ్రీ, మాజీ ఎమ్మెల్యే, పాయకరావుపేట నియోజకవర్గం ఇంచార్జ్ కంబాల జోగులను మర్యాదపూర్వకంగా కలిశారు. నూతనంగా ఎన్నికైన గొర్ల నరసింహమూర్తిని ఎమ్మెల్యే గణేష్ కుమార్ సత్కరించారు . కరణం ధర్మశ్రీ, కంబాల జోగులను నరసింహమూర్తి సత్కరించారు.ఈ సందర్భంగా ఆయనను కలసిన వారిలో రాష్ట్ర వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అనుబంధ విభాగాల నాయకులు లోడగల చంద్ర రావు ,గొర్ల బాబురావు, మాజీ పిఏసిఎస్ అధ్యక్షులు ఎలమంచిలి తాతబాబు, ఎంపిటిసి బచ్చల రాజు ,మాజీ సర్పంచ్ అల్లు రమణ, మండల మత్స్యకార నాయకులు ఎరుపల్లి నగేష్ లు ఉన్నారు.

## కౌమారదశ బాల, బాలికలకు, కిశోర్ వికాస శిక్షణ



మాకవరపాలెం మే 5 ప్రభాతవార్త

కౌమారదశ బాల, బాలికలకు జీవన నైపు ణ్యాలు, కిషోర్ వికాస వేసవి శిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు నర్సీపట్నం ఐసిడిఎస్ సిడిపిఓ రమణ తెలిపారు. ఈమేరకు మంగళ వారం మాకవరపాలెం మండలంలోని తాడపాల అంగన్వాడి సెంటర్లో అవగాహన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో బాల, బాలికలు వారి తల్లిలతో రమణ మాట్లాడారు. 11 నుంచి 18 సంవత్సరాలు లోపు వయస్సున్న బాల బాలికలు జీవన నైపుణ్యాలు,కిషోర్ బాలికల వికాసంపై అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు.18సంవత్సరాలలోపు గల బాల,బాలికలు కౌమార దశగా భావించి గ్రామ స్థాయిల సంఘాలు ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. గ్రామంలోని ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని పిలుపునిచ్చారు. దీనిలో భాగంగా ప్రతి మంగళవారం, శుక్రవారం కౌమారదశలో ఉన్నటువంటి బాలి బాలికల సమస్యలు తెలుసుకుని,సక్రమమైన మార్గాన్ని నడిచేలా అవగాహన చేయడం జరుగుతుందన్నారు. జీవన నైపుణ్యాలైన లైఫ్ స్కిల్, ఆత్మవిశ్వాసం పెంచే విధంగా అవగాహన కల్పించడం ప్రధాన ఉద్దేశం అన్నారు. బాలరక్షణ ఆరోగ్యం, విద్యా,సాధికారిక లింగ వివక్షత, పోషకాహారం, వ్యక్తిగత శుభ్రత తదితర అంశాలపై అవగాహన కల్పించడమే ప్రధాన ఉద్దేశం అన్నారు. సూపర్వైజర్ సత్యవతి, మహిళా పోలీసు, సామాజిక కార్యకర్త ఎ.రూప, సీడ్ ఎన్జీవో మహాలక్ష్మి, అంగనవాడి కార్యకర్తలు బాల, బాలికలు వారి తల్లిలు పాల్గొన్నారు.

## నేడు మర్రిబందలో కళ్యాణ పోతురాజు విగ్రహ ప్రతిష్ట

ఎలమంచిలి, మే 05, ప్రభాతవార



మున్సిపాలిటీ పరిధిలోని మర్రిబంద గ్రామంలో శ్రీ కళ్యాణ పోతురాజు విగ్రహ ప్రతిష్ట నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. బుధవారం ఉదయం విగ్రహ ప్రతిష్ట అనంతరం స్వామి వారి దర్శనము తీర్థప్రసాదాలు కార్యక్రమాన్ని నిర్వహి స్తున్నట్లు తెలిపారు. మున్సిపాలిటీ పరిధిలోను మండల పరిధిలో గల భక్తులు ఈ కార్యక్రమంలో పాల్గొని స్వామి వారి తీర్థప్రసాదాలు స్వీకరిస్తారని కోరారు.

## రాష్ట్ర హోం మంత్రి వంగలపూడి అనితకు స్వాగతం పలికిన పోలీస్ అధికారులు




నక్కపల్లి, ప్రభాతవార్త

హెల్మెట్ ధరించండి.. ప్రాణాలు కాపాడు కుందాం.. అనే నినాదంతో రాష్ట్ర హోం మంత్రి వంగలపూడి అనిత పాల్గొనేందుకు ఎస్.రాయ వరం మండలం అడ్డు రోడ్డు వద్దకు చేరుకొనగా సిఐలు జూరెడ్డి మురళి, లడ్డు రామకృష్ణ, సాకేటి శంకర్రావుల ఆధ్వర్యంలో నియోజకవర్గ స్థాయి పోలీస్ అధికారులు స్వాగతం పలికారు. ఆమెను కలిసిన వారిలో ఎస్సైలు ఏ.విజయ్ కుమార్, రమేష్, సన్ని బాబు సాహిబా అంజుమ ఉన్నారు.

## దిమిలిలో ఎరువుల దుకాణాల తనిఖీలు

**ఎంఆర్‌పికి మించి అమ్మితే కఠిన చర్యలు**

యలమంచిలి, మే 5, ప్రభాతవార్త



మండలంలో దిమిలి గ్రామంలో మండల స్థాయి టాస్క్ ఫోర్స్ బృందం తనిఖీలు నిర్వ హించారు, జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు గ్రామంలో ఉన్న శ్రీ గణేష్ ఫర్టిలైజర్స్ అండ్ జనరల్ స్టోర్స్, మురకాడ గ్రామంలో ఉన్న శ్రీ వెంకట బాలాజీ రైతు డిపో దుకాణాలను సందర్శించి గోడౌన్‌ల లో ఉన్న ఎరువుల నిల్వలు, సంబంధిత రికార్డులను పరిశీలించారు. స్థానిక తహసిల్దార్ పి.సత్యనారాయణ మాట్లాడుతూ రాబోయే ఖరీఫ్ సీజన్‌ను దృష్టిలో ఉంచుకొని రైతులకు అవసరమైన ఎరువులను సమృద్ధిగా నిల్వలో ఉంచాలని సూచించారు, ముఖ్యంగా యురియాను వ్యవసాయేతర అవసరాలకు మళ్ళించరాదని స్పష్టం చేశారు, అలాగే ప్రభుత్వం నిర్ధారించిన గరిష్ట ధర కంటే ఎక్కువ ధరకు ఎరువులు విక్రయిస్తే ఎరువుల నియంత్రణ చట్టం ఎఫ్‌సిఓ- 1985 ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. మండల వ్యవసాయ అధికారి సి. సుమంత, వెలుగు ఏపీఎం పద్మ, మహిళా పోలీస్ ఇందిరా పాల్గొన్నారు.




## బ్రాండిక్స్ వద్ద డివైడర్‌ను ఢీకొని గాయపడి చికిత్స పొందుతున్న వ్యక్తి మృతి

(రాంబిల్లి మే 5 ప్రభాతవార్త)



ప్రత్యేక ఆర్థిక మండలి (సెజ్)లో ఉన్న బ్రాండిక్స్ 220 కెవి సబ్ స్టేషన్ లో కాంట్రాక్ట్ సబ్ ఇంజనీర్ గా పనిచేస్తున్న పిట్ట చిన్న అప్పారావు (30) మృతి చెందాడు, మృతుడు 10 రోజుల క్రితం విధులకు వెళుతూ డివైడర్ను ఢీకొన్నాడు. ఈ ప్రమాదంలో తీవ్ర గాయాలయ్యాయి. ప్రమాదాన్ని గమనించిన స్థానికులు వెంటనే సహ ఉద్యోగులకు సమాచారం అందించారు, అనంతరం బ్రాండింగ్ సిబ్బంది అక్కడికి చేరుకొని గాయపడిన అప్పారావును అనకాపల్లి ఎన్టీఆర్ ఆసుపత్రికి తరలించారు, ప్రథమ చికిత్స అనంతరం మెరుగైన వైద్యం కోసం విశాఖపట్నంలో కిమ్స్ ఐకాన్ ఆసుపత్రికి తరలించారు, పది రోజులుగా చికిత్స పొందుతూ సోమవారం రాత్రి పదిన్నర గంటల సమయంలో మృతి చెందాడు మృతుడి భార్య పిట్టా లిల్లీ ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు, ఈ ఘటనతో ఎస్.రాయవరం గ్రామంలో విషాద వాతావరణం నెలకొంది, కుటుంబ సభ్యులు, సహ ఉద్యోగులు కన్నీటి పర్యంతమయ్యారు.

## ఏపీయుడబ్ల్యూజే అల్లూరి జిల్లా నూతన అధ్యక్షులుగా కె.ప్రభుదాస్

**ప్రధాన కార్యదర్శిగా వీజే.దయానంద్ ఏకగ్రీవంగా ఎన్నిక**

పాడేరు,మే5, ప్రభాతవార్త




ఏపియుడబ్ల్యుజే నూతన కమిటీలు ఎన్నికలు కొయ్యూరు మండల కేంద్రంలో జరిగాయి. (ప్రింట్ మరియు ఎలక్ట్రానిక్ మీడియా) ప్రింట్ మీడియా కమిటీ అధ్యక్షుడు: కె.ప్రభుదాస్ (ప్రజాశక్తి, పాడేరు) జనరల్ సెక్రటరీ: వీజే.దయానంద్ (ఆంధ్రజ్యోతి, చింతపల్లి) డిప్యూటీ జనరల్ సెక్రటరీ: ఎస్వీఎస్.మూర్తి (ఆంధ్రజ్యోతి, కొయ్యూరు) కోశాధికారి: జే.సత్యనారాయణ (వార్త, కొయ్యూరు) ఉపాధ్యక్షుడు: ఎల్బీ.వెంకటేశ్వరరావు (సూర్య, అరకులోయ) ఉపాధ్యక్షుడు: సీహెచ్.రాజు (సాక్షి, చింతపల్లి) ఉపాధ్యక్షుడు: సీహెచ్.వెంకటరమణ (సాక్షి, జి.మాడుగుల) సంయుక్త కార్యదర్శి: కె.వెంకటేశ్ (లీడర్, అనంతగిరి) సంయుక్త కార్యదర్శి: పి.సురేశ్ (యువగళం, చింతపల్లి) సంయుక్త కార్యదర్శి: కె.దుర్గారావు (సాక్షి, పాడేరు) ఆర్గనైజింగ్ కార్యదర్శి: ఎస్వీ.రమణి (ప్రజాప్రతిభ, జీకేవీధి) జిల్లా కార్యవర్గ సభ్యులు...... ఎస్.రమణ (ప్రజాప్రతిభ, జీకేవీధి) ఎం.మోహన్‌రావు (లీడర్, పాడేరు) వి.ఉదయ్‌కుమార్ (ఈనాడు, మూంచంగిపుట్టు) బి.అరుణ్‌కుమార్ (అఖండభూమి, జి.మాడుగుల) ఎం.దొరబాబు (సాక్షి, కొయ్యూరు) వి.గణేశ్వరరావు (వార్త, హుకుంపేట) కె.కొశీడబాబు (సాక్షి, హుకుంపేట) కె.గంగాధర్ (ఈనాడు,హుకుంపే) కె.కొశీడబాబు (ఆంధ్రప్రభ, పెదబయలు) ఎం.అశోక్ (ఆంధ్రజ్యోతి, పెదబయలు) ఎం.చందు (సూర్య, అనంతగిరి) కె.వెంకటేశ్ (లీడర్, అనంతగిరి) ఆర్.శ్రీను (ప్రజాగర్జన, చింతపల్లి) ఎం.నాగేశ్వరరావు (శుభోదయ, ధారకొండ) ఎం.రమణ (ఆంధ్రజ్యోతి, సీలేరు) ఎన్.చటిబాబు (పెన్‌పవర్, జీకేవీధి) ఎలక్ట్రానిక్ మీడియా కమిటీ.... అధ్యక్షుడు: ప్రణిత్‌కుమార్ (ఏబీఎన్, అరకులోయ) జనరల్ సెక్రటరీ: వి.జోషి (పీటీఐ, పాడేరు) డిప్యూటీ జనరల్ సెక్రటరీ: ఎస్.వనరాజు (టీవీ9, చింతపల్లి) కోశాధికారి: రమేశ్‌బాబు (ఎన్టీవీ, అరకులోయ) ఉపాధ్యక్షుడు: ఎన్.సత్తిబాబు (టీవీ5, చింతపల్లి) ఉపాధ్యక్షుడు: డేవిడ్ (ఆర్టీవీ, అరకులోయ) సంయుక్త కార్యదర్శి: కె.అప్పలరాజు (సీవీఆర్ న్యూస్, చింతపల్లి) సంయుక్త కార్యదర్శి: డి.ప్రశాంత్ (10టీవీ, అరకులోయ) జిల్లా కార్యవర్గ సభ్యులుగా జి.రమేశ్ చౌదరి (బీఆర్‌కే న్యూస్, చింతపల్లి)ొజ బి.శ్రీనివాసరావు (ఉత్తరప్రభ న్యూస్, పాడేరు) ఎల్.పైడిరాజు (సాక్షి, అరకులోయ) జగదీశ్ (టీవీ9, అరకులోయ) పి.హరిబాబు (టీవీ5, అరకులోయ) ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.ఈ ఎన్నికలు ఐజేయు జనరల్ సెక్రటరీ సోమసుందరం,ఏపీ యు డబ్ల్యు జే రాష్ట్ర అధ్యక్షులు ఐవీ సుబ్బారావు,రాష్ట్ర కార్యదర్శి స్వామి,రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బి.నాగరాజు పర్యవేక్షణలో జరిగాయి.

## సన్వేరా పరిశ్రమ వల్ల గాలి కాలుష్యం తీవ్రం

**- చర్యలు ఎక్కడ ? ప్రజల్లో ఆగ్రహం**



యలమంచిలి, మే 5 ప్రభాతవార్త

అనకాపల్లి జిల్లా రాంబిల్లి మండలంలో పారిశ్రామిక కాలుష్యం రోజురోజుకు తీవ్రమవుతుందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు, సన్వేరా ఇండస్ట్రీస్ ప్రైవేట్ లిమిటెడ్ పరిశ్రమ ప్రాంతాల్లో గాలి నాణ్యత గణనీయంగా పడిపోతుండడంతో గ్రామస్తులు ఇబ్బందులకు గురి అవుతున్నారన్నారు, చాటిమెట్ట, పూడిమడక సమీప గ్రామాల్లో ఉదయం రాత్రి వేళల్లో దుర్వాసనతో కూడిన పొగ వ్యాపిస్తుందని ప్రజలు చెబుతున్నారు, పరిశ్రమ నుంచి వెలువడుతున్న దుమ్ము కణాలు, రసాయన వాయువులు పంటలపై పడటంతో పచ్చని పంటలు బూడిద రంగులోకి మారుతున్నాయని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు, దీని కారణంగా దిగుబడులు తగ్గి ఆర్థికంగా నష్టపోతున్నామని వారు అంటున్నారు, ఆరోగ్య సమస్యలు కూడా పెరుగుతున్నాయని స్థానికులు ఆరోపిస్తున్నారు, శ్వాసకోశ సమస్యలు కల్లమంట వంటి ఇబ్బందులు అధికమవుతున్నాయని చెబుతున్నారు, ఇంత జరుగుతున్నప్పటికీ సంబంధిత అధికారులు స్పందించక పోవడంపై ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు, కాలుష్య నియంత్రణ నిబంధనలను అమలు చేయాల్సిన ఆంధ్రప్రదేశ్ పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ చర్యలు తీసుకోవడం లేదని విమర్శలు వినిపిస్తున్నాయి, పరిశ్రమలలో కాలుష్య నియంత్రణ పరికరాలు సక్రమంగా పనిచేస్తున్నాయా, నిరంతర పర్యవేక్షణ ఉందా అనే సందేహాలు వ్యక్తం అవుతున్నాయి, స్థానిక ప్రజా ప్రతినిధులు కూడా ఈ సమస్యపై స్పందించి చర్యలు తీసుకోవాలని పరిసర ప్రాంత ప్రజలు డిమాండ్ చేస్తున్నారు, ఉపాధి పేరుతో ప్రజల ఆరోగ్యాన్ని పణంగా పెట్టడం సరికాదని వారు స్పష్టం చేశారు, తక్షణమే సమగ్ర తనిఖీలు నిర్వహించి కాలుష్య నియంత్రణ చర్యలు కట్టుదిట్టంగా అమలు చేయకపోతే పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామని స్థానికులు హెచ్చరిస్తున్నారు.


## రిపోర్టర్లు కావలెను

విస్తృతమైన వార్తా సేకరణ యంత్రాంగం ఉన్న వార్త న్యూస్ నెట్‌వర్క్‌ను మరింత పటిష్టవంతంగా చేయాలనుకుంటోంది. విశాఖలో వివిధ ప్రాంతాల్లో రిపోర్టర్లగా పనిచేయుటకు అర్హులైన అభ్యర్థులు కావలెను.

రిపోర్టర్లు కావలసిన ప్రాంతాలు

చింతపల్లి, జి.మాడుగుల, పెదబయలు

అర్హులైన అభ్యర్థులు నాలుగు పాస్‌పోర్ట్ సైజు ఫొటోలతో 11-05-2026 సోమవారం ఉదయం 10గం.కు వార్త యూనిట్ కార్యాలయంలో ఇంటర్వ్యూలకు, ఎస్ఎస్‌సి, ఇంటర్, డిగ్రీ సర్టిఫికెట్లతో హాజరుకాగలరు.

వార్త కార్యాలయం

సంప్రదించవలసిన ఫోన్ నెం. 9440084974, 7815862120

# ప్రజల మనసులు గెలవండి.. మళ్లీ మళ్లీ మనల్ని గెలిపిస్తారు



• టిడిపి కార్యనిర్వాహక అధ్యక్షుడు, మంత్రి లోకేష్

**విజయవాడ, మే 5 ప్రభాతవార్త ప్రతినిధి:** ప్రజల మనసులు గెలవండి.. మళ్లీ, మళ్లీ మనల్ని గెలిపిస్తారని తెలుగు దేశం పార్టీ క్యాడర్కు, ఇన్‌చార్జులకు ఆ పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షుడు, మంత్రి నారా లోకేశ్ స్పష్టం చేశారు. మంగళవారం అమరావతిలో వారితో కాఫీ కబుర్లు పేరుతో సమావేశం నిర్వహించారు. కూటమి ప్రభుత్వం చేసిన అభివృద్ధి, సంక్షేమం జనంలోకి తీసుకెళ్లాల్సిన బాధ్యత కేడర్‌దేనని వెల్లడించారు. పనిచేయని వారి పదవులు ఊడతాయని పార్టీ అధినేత హెచ్చరించారని చెప్పారు. ప్రస్తుత పరిస్థితుల్లో ప్రభుత్వ కొనసాగింపు చాలా అవసరమని స్పష్టం చేశారు.మనం చేసిన అభివృద్ధి సంక్షేమం ప్రజలకు వివరించాలని దిశా నిర్దేశం చేశారు. అహంకారం వీడి సత్ప్రవర్తన, మంచి మాటలతో ప్రజల మనస్సులు గెలవాలంటూ వారికి సూచించారు. తెలుగుదేశం పార్టీ లీడర్లు, కేడర్ సమన్వయం చేసుకుంటూ అనునిత్యం ప్రజలతో మమేకం కావడం ముఖ్యమని వారికి మంత్రి నారా లోకేశ్ స్పష్టం చేశారు. గత ఎన్నికల్లో గెల్చిన పార్టీ 151 నుంచి 11సీట్లకు దిగజారడానికి వారి అహంకారమే కారణమని వైసీపీని ఉద్దేశించి నారా లోకేశ్ వ్యాఖ్యానించారు.



గణపతి హోమం నిర్వహిస్తున్న దృశ్యం

## ఆగమోక్తంగా విఘ్నేశ్వరుడికి పూజలు

**ఇంద్రకీలాద్రి, మే 5 ప్రభాతవార్త:** విజయవాడ ఇంద్రకీలాద్రిపై కొలువై ఉన్న శ్రీ అమ్మవారి ఆలయంలో మంగళవారం సంకటహర చతుర్థిని పురస్కరించుకుని పాత యాగశాల వద్ద ఆలయ ఉప ప్రధానార్చక శంకర శాండిల్య అర్చక కార్తీక్, అర్చక నేతి ప్రసాద్, ఇతర అర్చక బృందం, వైదిక కమిటీ పర్యవేక్షణలో ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు, గణపతి హోమం నిర్వహించారు. ఆలయ కార్యనిర్వహణాధికారి ఇఒ వి.కె. శీనానాయక్ పాల్గొన్నారు.

**నిత్యాన్నదాన పథకానికి విరాళం:** శ్రీ కనకదుర్గమ్మ దేవస్థానం అన్నదానం పథకానికి విజయవాడకి చెందిన అన్ని త్రివిక్రమ్ బాబు, వారి కుటుంబం రూ.1,00,116/ విరాళాన్ని అందించారు. దాతలకు దుర్గమ్మవారి దర్శనం ఏర్పాటుచేసిన అనంతరం శ్రీ అమ్మవారి ప్రసాదం, శేషవస్త్రం, మెమొంటోలు అందించారు. వేదపండితులు వేదాశీర్వచనాలు పలికారు.

**సిబ్బందికి ప్రత్యేక దంత పరీక్షలు:** ఇంద్రకీలాద్రిపై లలితా డెంటల్ హాస్పిటల్ ఆధ్వర్యంలో ఉచిత దంత వైద్య శిబిరం నిర్వహించి సిబ్బందికి ఉచితంగా దంత పరీక్షలు జరిపించారు. విజయవాడ భవానిపురానికి చెందిన లలితా మల్టీస్పెషాలిటీ డెంటల్ హాస్పిటల్ వారి సహకారంతో ఈ వైద్య సేవలు అందజేశారు. 100 మందికి పైగా దేవస్థాన సిబ్బంది, భక్తులు దంత పరీక్షలు చేయించుకున్నారు. వైద్యులు వారికి అవసరమైన సూచనలు, ఉచితంగా మందులను కూడా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో లలితా హాస్పిటల్ ప్రతినిధి జి.సి.వి.ఆర్ స్వామి, దేవస్థాన సిబ్బంది, హాస్పిటల్ వైద్య బృందం పాల్గొని సేవలు అందించారు.

## దిగ్గజ నిర్మాత ఆర్‌బి చౌదరి మరణంపై ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ దిగ్భ్రాంతి

**విజయవాడ, మే 5 ప్రభాతవార్త ప్రతినిధి:** దిగ్గజ నిర్మాత ఆర్‌బీ చౌదరి మరణంపై ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. రోడ్డు ప్రమాదంలో ఆయన చనిపోయారన్న వార్తను నమ్మలేకపోతున్నానని అన్నారు. ఈ మేరకు ఉప ముఖ్యమంత్రి పవన్ తరఫున డిప్యూటీ సీఎంఓ ఆఫీస్ మంగళవారం ఎక్స్ ఖాతాలో ఒక పోస్టు చేసింది. ఆ పోస్టులో.. "ప్రముఖ నిర్మాత, సూపర్ గుడ్ ఫిల్మ్స్ అధినేత ఆర్‌బీ చౌదరి అకాల మరణం నన్ను దిగ్భ్రాంతికి గురిచేసింది. రాజస్థాన్‌లోని ఉదయపూర్ సమీపంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో ఆయన కన్నుమూశారన్న వార్తను నేను నమ్మలేకపోతున్నాను. అద్భుతమైన పాటలతో సినిమాలను నిర్మించడం ఆయన ప్రత్యేకత. ముఖ్యంగా 'సుస్వాగతం' సినిమాలో ఆయన చూపించిన చెల్లెలి సెంటిమెంట్ కుటుంబ ప్రేక్షకులను ఎంతగానో ఆకట్టుకుంది. తెలుగు, తమిళ చిత్ర పరిశ్రమలలో నిర్మాతగా ఆయనకంటూ ఒక ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకున్నారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుని ప్రార్థిస్తున్నా. నేను నటించిన 'సుస్వాగతం' చిత్రానికి ఆయనే నిర్మాత. ఆ సినిమా ఘనవిజయం సాధించింది. కుటుంబ సమేతంగా చూదగ్గ కథలను ఎంచుకుని, అద్భుత ఆర్‌బీ చౌదరి కుటుంబసభ్యులకు నా ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నా" అని పేర్కొన్నారు.

**ఆర్‌బి చౌదరి మరణం బాధాకరం: మంత్రి లోకేష్**

ఆర్‌బీ చౌదరి అకాల మరణంపై మంత్రి నారా లోకేశ్ స్పందించారు. ఆయన మృతి సినీ పరిశ్రమకు తీరని లోటన్నారు. ఈ మేరకు తన ఎక్స్ ఖాతాలో మంగళవారం ఓ పోస్టు పెట్టారు. ఆ పోస్టులో "ప్రముఖ నిర్మాత ఆర్‌బీ చౌదరి రోడ్డు ప్రమాదంలో మృతి చెందడం చాలా బాధాకరం. వారి దివ్యస్మృతికి నివాళి అర్పిస్తున్నాను. సూపర్ గుడ్ ఫిల్మ్స్ బ్యానర్‌పై తెలుగు, తమిళ భాషల్లో విజయవంతమైన చిత్రాలు తీసి ప్రేక్షకులను అలరించిన ఆర్‌బీ చౌదరి మృతి చిత్రపరిశ్రమకు తీరని లోటు. వారి ఆత్మకు శాంతి కలగాలని ప్రార్థిస్తూ, కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నాను" అని రాసుకొచ్చారు.

# రైల్వే జోన్ ఎపి అభివృద్ధికి మైలురాయి

• బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు పివిఎన్ మాధవ్

**విజయవాడ, మే 5 ప్రభాతవార్త ప్రతినిధి:** భారత ప్రభుత్వం రైల్వే రంగంలో కీలక పరిపాలనా సంస్కరణలకు శ్రీకారం చుడుతూ "దక్షిణ తీర రైల్వే" (సౌత్ కోస్ట్ రైల్వే) అనే కొత్త రైల్వే జోన్‌ను ఏర్పాటు చేయడం చారిత్రాత్మక నిర్ణయమని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు పివిఎన్ మాధవ్ పేర్కొన్నారు. రైల్వే చట్టం, 1989 కింద అధికారిక గెజిట్ ద్వారా ప్రకటించిన ఈ నిర్ణయం 2026 జూన్ 1 నుంచి అమల్లోకి రానుండడం సంతోషకరమన్నారు. ఈ జోన్ ప్రధాన కార్యాలయాన్ని విశాఖపట్నంలో ఏర్పాటు చేయడం ద్వారా ఆంధ్రప్రదేశ్‌కు ప్రత్యేక ప్రాధాన్యం కల్పించారని ఆయన అన్నారు. ప్రస్తుతం ఉన్న ఈస్ట్ కోస్ట్ రైల్వే, సౌత్ సెంట్రల్ రైల్వే జోన్‌లలోని కొన్ని డివిజన్‌లను పునర్వ్యవస్థీకరించి ఈ కొత్త జోన్‌ను



రూపొందించడం సమర్థవంతమైన పరిపాలనకు దోహదం చేస్తుందని మాధవ్ తెలిపారు. సౌత్ సెంట్రల్ రైల్వే పరిధిలోని గుంతకల్, గుంటూరు, విజయవాడ డివిజన్‌లను కొత్త జోన్‌లో చేర్చడం, అలాగే ఈస్ట్ కోస్ట్ రైల్వేలోని వాల్తేరు డివిజన్‌ను విభజించి విశాఖపట్నం డివిజన్‌గా మార్పు చేసి విలీనం చేయడం కీలక నిర్ణయాలుగా అభివర్ణించారు.

వాల్తేరు డివిజన్‌ను విభజించి ఒక భాగాన్ని "రాయగడ డివిజన్"గా ఈస్ట్ కోస్ట్ రైల్వేలో కొనసాగిస్తూ, మిగిలిన భాగాన్ని .. విశాఖపట్నం డివిజన్.."గా మార్చి దక్షిణ తీర రైల్వేలో చేర్చడం ద్వారా నిర్వహణలో స్పష్టత, సమన్వయం పెరుగుతుందని ఆయన అన్నారు. రాయగడ డివిజన్ పరిధిలో కొరాపుట్-సింగపూర్ రోడ్, కొత్తవలస-కిరండుల్, కునేరు-థేరు వాలి, గుణుపూర్-పారలాఖేముండి వంటి మార్గాలు చేర్చడం, విశాఖపట్నం డివిజన్ పరిధిలో ఇచ్ఛాపురం నుంచి దువ్వాడ వరకు విస్తరించే ప్రధాన మార్గంతో పాటు అనుబంధ రైల్వే మార్గాలు ఉండడం ద్వారా రవాణా సదుపాయాలు మరింత విస్తరించనున్నాయని పివిఎన్ మాధవ్ చెప్పారు.

# ఎర్రచందనం స్మగ్లింగ్‌లో అంతర్ రాష్ట్ర నిందితుడు అరెస్ట్

• రూ.1.95 కోట్ల విలువైన ఎర్ర చందనం దుంగలు, వాహనాలు స్వాధీనం




**తిరుపతి, మే 5 ప్రభాతవార్త ప్రతినిధి:** శేషాచలం అడవుల్లో ఎర్రచందనం చెట్లను నరికి తమిళనాడు, కర్ణాటక రాష్ట్రాలకు తరలిస్తున్న ప్రధాన అంతర్‌రాష్ట్ర స్మగ్లర్‌ను తిరుపతి టాస్క్‌ఫోర్స్ పోలీసులు పట్టుకున్నారు. అతని వద్ద నుండి 1.95 కోట్ల రూపాయలు విలువైన 76 ఎర్రచందం దుంగలు, మూడు వాహనాలను స్వాధీనం చేసుకు న్నారు. మరో ముగ్గురు స్మగ్లర్‌లు పరారయ్యారు. మంగళవారం సాయంత్రం తిరుపతి టాస్క్‌ఫోర్స్ కార్యాలయంలో చీఫ్, తిరుపతి జిల్లా ఎస్పీ లంకెల సుబ్బరాయుడు, టాస్క్‌ఫోర్స్ ఎస్పీ కులశేఖర్ మీడియాకు వివరాలు వెల్లడించారు. శేషాచలం రిజర్వు అటవీ ప్రాంతంలో ఎర్ర చందనం అక్రమ రవాణాను అరికట్టే లక్ష్యంతో, ఎర్ర చందన అక్రమ రవాణా నిరోధక దళం ప్రత్యేక ఆపరేషన్ చేపట్టింది. ప్రధాన స్మగ్లర్ కేరళ పాలక్కాడ్‌కు చెందిన నాసర్ కెఎన్ అనే నాసర్ భాయి, (55)ని అరెస్ట్ చేశారు. నాసర్ గతంలో ఎర్ర చందనం కేసులో ముద్దాయిగా ఉంటూ తప్పించుకొని తిరుగుతున్నట్లు తెలిపారు. గత 10 సంవత్సరాల నుండి తమిళనాడులోని కూలీల సహాయంతో ఎర్ర చందనం దుంగలు శేషాచలం అడవుల నుండి కర్ణాటక, కేరళకి అక్రమరవాణా చేస్తున్నట్లు గుర్తించామన్నారు. ఇతర ప్రధాన సూత్రధారుల కోసం ప్రత్యేక బృందాలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ కేసులో ప్రతిభ చూపిన టాస్క్‌ఫోర్స్ బృందాన్ని అభినందించి, రివార్డులు ఇవ్వనున్నట్లు సుబ్బరాయుడు తెలిపారు.




## పాస్టర్ల ఎస్సీ కుల ధ్రువపత్రాలను రద్దు చేయాలని హైకోర్టులో పిటిషన్

**విజయవాడ, మే 5 ప్రభాతవార్త ప్రతినిధి:** పాస్టర్ల ఎస్సీ కుల ధ్రువపత్రాలను రద్దు చేసేలా ఆదేశించాలని హైకోర్టులో ఎస్సీ హక్కుల పరిరక్షణ సమితి అధ్యక్షుడు ప్రసన్న పిటిషన్ వేశారు. సరైన విచారణ జరపకుండా పాస్టర్లకు ధ్రువపత్రాలు ఇచ్చారని ప్రసన్న పిటిషన్‌లో పేర్కొన్నారు. ధ్రువపత్రాలు జారీ చేసిన అధికారులపై ఈ సందర్భంగా చర్యలు తీసుకోవాలని న్యాయస్థానాన్ని కోరారు. ప్రసన్నకుమార్ వేసిన పిటిషన్‌ను హైకోర్టు విచారణకు స్వీకరించింది. దీనికి సంబంధించి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు, ఏలూరు, పశ్చిమ గోదావరి జిల్లా కలెక్టర్లకు హైకోర్టు నోటీసులు జారీ చేసింది. అనంతరం తదుపరి విచారణను జులై 6వ తేదీకి వాయిదా వేస్తూ తీర్పును వెలువరించింది.

## రైతుల గోస పట్టించుకునే వారేరి?

• వైసిపి అధికార ప్రతినిధి కైలే అనిల్ కుమార్

**విజయవాడ, మే 5 ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక వ్యవసాయ రంగం తీవ్ర సంక్షోభంలో కూరుకుపోయిందని వైయస్సార్సీపీ అధికార ప్రతినిధి, మాజీ ఎమ్మెల్యే కైలే అనిల్ కుమార్ ఆరోపించారు. రైతులకు కనీస మద్దతు ధర కూడా దక్కడం లేదని మంగళవారం తాడేపల్లిలోని పార్టీ కేంద్ర కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. సిఎం చంద్రబాబు, డిప్యూటీ సిఎం పవన్ కల్యాణ్, మంత్రి లోకేష్‌లు రైతులకు ఇచ్చిన హామీలను గాలికి వదిలేశారని విమర్శించారు. ఎన్నికల ముందు ఇచ్చిన 'ధరల స్థిరీకరణ నిధి' హామీని కూటమి నేతలు తుంగలో తొక్కి రైతులను నట్టేట ముంచుతున్నారని ఆయన మండిపడ్డారు. క్వింటా మొక్కజొన్న సాగుకు రూ.2,200 వ్యయం అవుతుండగా, మార్కెట్లో కనీసం రూ.1,400 ధర కూడా లభించక రైతులు అల్లాడుతున్నారని, ప్రభుత్వ నిరక్ష్యం వల్ల రాష్ట్రవ్యాప్తంగా రైతులు వేల కోట్ల నష్టాలను చవిచూస్తున్నారని ఆయన ధ్వజమెత్తారు. ఈ సందర్భంగా ఇంకా ఏమన్నారంటే... ప్రస్తుతం రాష్ట్రంలో మొక్కజొన్న రైతులు పడుతున్న ఇబ్బందులు వర్ణనాతీతం. క్వింటా మొక్కజొన్న కనీస మద్దతు ధర రూ. 2,400 ఉండగా, రైతులు రూ. 1,400 నుండి రూ. 1,600కే అమ్ముకోవాల్సిన దుస్థితి నెలకొంది. అదే మొక్కజొన్న పంట సాగు వ్యయం క్వింటాకు రూ. 2,000 నుండి రూ. 2,200 వరకు ఉండగా, మార్కెట్లో లభిస్తున్న ధర దానికి చాలా తక్కువగా ఉంది. ఒక్క మొక్కజొన్న విషయంలోనే రాష్ట్ర రైతులు రూ. 3,500 కోట్ల వరకు నష్టపోయారు. పొరుగు రాష్ట్రాల్లో మద్దతు ధర లభిస్తున్నా, మన ప్రభుత్వం మాత్రం నిరక్ష్యంగా వ్యవహరిస్తోంది అని మండిపడ్డారు.

# అక్రమ క్రషింగ్ యూనిట్లపై హైడ్రా చర్యలు

అనుమతి లేని ఆర్‌ఎంసి ప్లాంట్లనూ తొలగింపు, పీసీబీ, మైనింగ్ శాఖల ఫిర్యాదుతో 4చోట్ల ఆపరేషన్

**హైదరాబాద్, మే 5,ప్రభాతవార్త:** అనుమతిలేని క్రషింగ్ యూనిట్లపై హైడ్రా చర్యలు తీసుకుంది. వేర్వేరు ప్రాంతాల్లో మంగళవారం 8 క్రషింగ్ యూనిట్లతో పాటు 13 ఆర్‌ఎంసీ ప్లాంట్లలో మూడింటిని నేలమట్టం చేసింది. మిగిలిన 10 ఆర్‌ఎంసీ ప్లాట్లను తొలగించాల్సి ఉంది. పొల్యూషన్ కంట్రోల్ బోర్డు (పీసీబీ), మైనింగ్ తో పాటు రెవెన్యూ శాఖల ఫిర్యాదు మేరకు మంగళవారం హైడ్రా ఈ చర్యలు తీసుకుంది. మెన్ అండ్ మెషనరీ కావాలని పీసీబీ, మైనింగ్, రెవెన్యూ అధికారులు కోరడంతో హైడ్రా రంగంలోకి దిగి ఈ ఆపరేషన్‌ను చేపట్టింది. పీసీబీ, మైనింగ్, రెవెన్యూ అధికారుల సమక్షంలో రంగారెడ్డి జిల్లా గౌలిదొడ్డి, వట్టినాగులపల్లి, గోపన్నపల్లి, శంషాబాద్‌లోని కొత్వాల్‌గూడలో ఏళ్లుగా నడుస్తున్న క్రషింగ్ యూనిట్లను తొలగించింది. బినామీ పేర్లతో బడా సంస్థల అండదండలు, బడాబాబులు వెనకుండి నడిపిన యూనిట్లు నేలమట్టమయ్యాయి. ఇందులో ఏఒక్క క్రషింగ్ యూనిట్‌కూ మైనింగ్‌తో పాటు, పీసీబీ అనుమతులు లేకపోవడం గమనిం చాల్సి



నఅంశం. పీసీబీ నోటీసులు, రెవెన్యూ శాఖ ఆదేశాలు, మైనింగ్ శాఖ అభ్యంతరాలు ఏవీ పట్టించుకోకుండా నడుస్తున్న యూనిట్లు హైడ్రా చర్యలతో మంగళవారం నేల మట్టమయ్యాయి.

**కొండల్ని కాజేశారు:** సహజసిద్ధమైన కొండలు.. చిట్టడవిని తలపించే విధంగా ఉన్న గుట్టలను ఎలాంటి అనుమతి లేకుండా ధ్వంసం చేస్తున్నారని పీసీబీ, రెవెన్యూ, మైనింగ్ శాఖలు హైడ్రాకు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నాయి. ప్రకృతి విధ్వంశానికి పాల్పడ్డాయని తెలిపాయి. రాత్రీ పగలూ అనే తేడా లేకుండా.. క్రషింగ్ చేసి దుమ్ము రేపి వాయు కాలుష్యానికి కారణమ య్యా యని ఫిర్యాదులో పేర్కొన్నాయి. ఇదంతా ఓఆర్‌ఆర్ పరిధిలోనే జరుగుతుం డడం గమనార్హం. అక్రమంగా నడుస్తున్న క్రషింగ్ యూని ట్లతో పాటు వర్కింగ్ లైసెన్సు లేని ఆర్‌ఎంసీ (రెడీ మిక్స్ కాంక్రీట్) యూనిట్లను కూడా హైడ్రా తొలగించింది. భవిష్యత్తులో అక్కడ స్టోన్ క్రషింగ్ చేయడానికి వీలు లేకుండా.. పరికరాలను నేలమట్టం చేసింది. భగత్‌సింగ్ స్టోన్ క్రషర్, ఎస్‌వీకే, పరమేశ్వర్ స్టోన్, ప్రథ్వి, గ్రేట్ ఇండియా మైనింగ్, ఆర్ మిల్లర్, తిరుమల మెటల్ ఇండస్ట్రీకి చెందిన క్రషింగ్ యూనిట్లతో పాటు.. బీఎస్ ఆర్, అల్ట్రాటెక్, ఏసీసీ రెడీమిక్స్ ప్లాంట్లు ఇందులో ఉన్నాయి.

## ఐపిఎస్ అధికారి విశాల్ గున్నీకి హైకోర్టులో నిరాశ

**విజయవాడ, మే 5 ప్రభాతవార్త ప్రతినిధి:** ఐపీఎస్ అధికారి విశాల్ గున్నీకి హైకోర్టులో నిరాశ ఎదురైంది. సినీ నటి కాదంబరి జత్వాని అక్రమ అరెస్ట్, అధికార దుర్వినియోగం కేసులో విశాల్ గున్నిని ప్రభుత్వం సస్పెండ్ చేసిన సంగతి తెలిసిందే. అయితే, ఈ అంశంపై విశాల్ గున్ని క్యాట్‌ను ఆశ్రయించారు. ఈ నేపథ్యంలోనే విశాల్ గున్ని సస్పెన్షన్ ఉత్తర్వులు రద్దు చేసి ఆయనను వెంటనే విధుల్లోకి తీసుకుని పోస్టింగ్ ఇవ్వాలని గత ఏడాది ఆగస్టు 28వ తేదీన క్యాట్ ఉత్తర్వులు జారీ చేసింది. క్యాట్ ఉత్తర్వులను రాష్ట్ర చీఫ్ సెక్రటరీ, డిజిపి హైకోర్టులో సవాల్ చేశారు. ఈ పిటిషన్‌పై మంగళవారం హైకోర్టులో విచారణ జరిగింది. ఈ క్రమంలో ఆయనపై ప్రభుత్వ విచారణ ఆదేశించడం, కేసులు నమోదు చేయడం జరిగింది. ఈ క్రమంలో ఆయన క్యాట్‌ను ఆశ్రయించారు. గతేడాది విశాల్ గున్నీ సస్పెన్షన్‌ను రద్దు చేస్తూ క్యాట్ ఉత్తర్వులు జారీ చేసింది. క్యాట్ ఉత్తర్వుల రద్దును కోరుతూ ప్రభుత్వం హైకోర్టును ఆశ్రయించింది. కారణంగా విచారణ ముందుకు వెళ్లలేదని అడ్వకేట్ జనరల్ కోర్టుకు తెలిపారు. ఇక, విశాల్ గున్ని తరుఫున సీనియర్ న్యాయవాది అవినాష్ దేశాయ్ వాదనలు వినిపించారు. ఇరు వర్గల వాదనలు విన్న అనంతరం క్యాట్ ఉత్తర్వులపై స్టే విధిస్తూ హైకోర్టు నిర్ణయం తీసుకుంది. కేసుపై లోతైన విచారణ అవసరమని అభిప్రాయపడింది. తదుపరి విచారణను ఆగస్టు 29వ తేదీకి వాయిదా వేసింది. డిజిపి, సిఎస్ తరఫున అడ్వకేట్ జనరల్ దమ్మాలపాటి శ్రీనివాస్ వాదనలు వినిపించారు. సస్పెన్షన్ కాల పరిమితి ముగియక ముందే ఉత్తర్వులను క్యాట్ రద్దు చేసిందని, దాని ఈ కేసు విచారణ ప్రభుత్వ న్యాయవాదుల వాదనతో హైకోర్టు ఏకీభవించింది. క్యాట్ ఇచ్చిన ఉత్తర్వులు రద్దు చేసింది.

## మేలో సాధారణం కంటే అధిక వర్షపాతం

భారత్ వాతావరణ శాఖ అంచనా



**న్యూఢిల్లీ, మే 5:** వైశాఖ మాసం అంటేనే ఎండలు మండిపోతాయి. ప్రస్తుతం దేశంలో అలాంటి పరిస్థితులే నెలకొన్నాయి. దేశంలోని అనేక ప్రాంతాలలో గరిష్ట ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. ఇదిలా ఉండగా, భారత వాతావరణ శాఖ (ఐఎండి) తాజాగా బులెటిన్ విడుదల చేసింది. మే నెలలో సాధారణం కంటే అధిక వర్షపాతం కురుస్తుందని ఐఎండి అంచనా వేసింది. ఓ మోస్తరు నుంచి భారీ వర్షాలతోపాటు, దేశంలో అక్కడక్కడ వడగండ్లు పడే అవకాశముందని తెలిపింది. దీంతో మే మాసంలో సాధారణం కంటే అధిక వర్షపాతం కురుస్తుం దని పేర్కొంది. అదే సమయంలో, వివిధ ప్రాంతాలలో ఉష్ణోగ్రతలు మిశ్రమంగా ఉంటాయని, కొన్నిచోట్ల సాధారణం కంటే అధిక వడగాలుల పరిస్థితులు ఎదు రయ్యే అవకాశం ఉందని కూడా పేర్కొంది. అదేవిధంగా దేశంలోని అనేక ప్రాం తాలలో గరిష్ట ఉష్ణోగ్రతలు సాధారణం కంటే తక్కువగా ఉండే అవకాశం ఉంది అని భూవిజ్ఞాన మంత్రిత్వశాఖ జారీ చేసిన ఒక ప్రకటనలో ఐఎండి తెలిపింది. దక్షిణ భారతదేశంలోని అనేక ప్రాంతాలలో, ఈశాన్య, వాయువ్య భారతంలోని కొన్ని ప్రాంతాలలో సాధారణం కంటే అధిక ఉష్ణోగ్రతలు నమోదయ్యే అవకాశం ఉంది అని కూడా పేర్కొంది. దేశంలోని చాలా ప్రాంతాలలో కనిష్ట ఉష్ణోగ్రతలు సాధారణం కంటే ఎక్కువగా ఉండే అవకాశం ఉన్నప్పటికీ, వాయువ్య, మధ్య, ఆనుకొని ఉన్న దక్షిణ భారతదేశంలోని కొన్ని ప్రాంతాలలో రాత్రి ఉష్ణోగ్రతలు సాధారణం కంటే తక్కువగా ఉండవచ్చని వాతావరణ సంస్థ తెలిపింది.

## ఫీజు వసూళ్ల జీవోపై స్టే

మధ్యంతర ఉత్తర్వులను పొడిగించిన హైకోర్టు

**హైదరాబాద్, మే 5, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ, దివ్యాంగు ఫీజులకు సంబంధించి ప్రభుత్వం జారీ చేసిన ఉత్తర్వులు నిలిచిపో యాయి. ఆయా వర్గాల వారి ఖాతాలో నేరుగా జమ చేశాక వసూలు చేసుకోవాలని, అంతవరకు అడ్మిషన్ల సమయంలో ఫీజు చెల్లింపునకు ఒత్తిడి తీసుకురా వద్దన్న ప్రభుత్వ నిబంధన అమలును నిలిపివేస్తూ జారీచేసిన మధ్యంతర ఉత్తర్వులను హైకోర్టు పొడిగించింది. గత వారం జారీచేసిన మధ్యంతర ఆదే శాలను పొడిగిస్తున్నట్టు జస్టిస్ జువ్వాడి శ్రీదేవి ప్రకటించారు. ఫీజు రీయింబర్స్‌మెంట్ చెల్లింపుల జీవోలోని నిబంధనలను సవాలు చేసిన వ్యాజ్యంలో కౌంటర్ దాఖలు చేసేందుకు గడువు కావాలని ప్రభుత్వ న్యాయవాది కోరడంతో అందుకు అనుమతించారు. పూర్తి వివరాలతో కౌంటరు దాఖలు చేయాలని ప్రభుత్వాన్ని ఆదేశించారు. బకాయిలను ఎప్పటిలోగా చెల్లిస్తారో చెప్పాలన్నారు. కాగా రాష్ట్ర ప్రభుత్వం జారీచేసిన జీవో7లోని నిబంధనను సవాలు చేస్తూ ప్రైవేట్ యాజమాన్యాలు దాఖలు చేసిన పిటీషన్లను న్యాయ మూర్తి విచారణ చేపట్టారు. ప్రభుత్వ ప్రత్యేక న్యాయవాది ఎస్ రాహుల్‌రెడ్డి కౌంటరు దాఖలుకు సమయం కావాలని కోరారు. ఇప్పటికే పలు కాలేజీలకు టోకెన్‌లు జారీ అయ్యాయని, వాటితో పాటు సంబంధిత సంక్షేమశాఖల ద్వారా రీయింబర్స్‌మెంట్ విధానం కింద చెల్లింపులు కొనసాగుతాయని చెప్పారు. కొత్త నిబంధన కారణంగా పాత బకాయిలపై బాధ్యత విస్మరించబోమని స్పష్టం చేశారు.

## వర్సిటీల్లో 1,500 పోస్టుల భర్తీ

15 నోటిఫికేషన్ విడుదలకు ప్రభుత్వ యోచన




**విజయవాడ, మే 5 ప్రభాతవార్త ప్రతినిధి:** విశ్వవిద్యాలయాల్లో అధ్యాపక పోస్టుల నియామక ప్రకటన విడుదలకు ఉన్నత విద్యాశాఖ సిద్ధమవుతుంది. ఈ నెల 15,న 1500 పోస్టులకు నోటిఫికేషన్ విడుదల కానున్నది.ప్రభుత్వం విడుదల చేసిన జాబ్ కేలండరులో పేర్కొన్నట్లుగా ఈ ప్రకటన విడుదల కానున్నది. విశ్వవిద్యాలయాలకు మంజూరు చేసిన పోస్టుల్లో బ్యాక్‌లాగ్‌లు మినహాయించి మిగతా వాటిల్లో 43% ఖాళీలు భర్తీ చేసేలా ప్రణాళిక రూపొందించారు. వీటికి రిజర్వేషన్ రోస్టర్‌ను ఖరారు చేసే ప్రక్రియను విశ్వవిద్యాలయాలు చేపట్టాయి. వర్సిటీల్లో 3,220 పోస్టులు ఖాళీగా ఉన్నాయి. మొదటి విడతగా 1500 భర్తీ చేయనున్నారు. అన్ని విశ్వవిద్యాలయాల్లో కలిపి బ్యాక్‌లాగ్ పోస్టులు 279 ఉన్నాయి. వీటితో కలిపి ప్రకటన విడుదల చేయనున్నారు. అత్యధికంగా ఆంధ్ర విశ్వవిద్యాలయంలో బ్యాక్‌లాగ్ పోస్టులు సహా 246 ఖాళీలను భర్తీ చేయనున్నారు. ఆ తర్వాత రాజీవ్ గాంధీ విజ్ఞాన విశ్వవిద్యాలయంలో 207 పోస్టుల భర్తీ అయ్యే అవకాశం ఉంది. శ్రీవేంకటేశ్వరలో 12, ఆర్జియూకేటీ 104, శ్రీకృష్ణదేవరాయలో 103 పోస్టుల భర్తీకి చర్యలు చేపట్టారు. ఆంధ్రకేసరి వర్సిటీలో 13, ద్రవిడలో 18, డాక్టర్ అబ్దుల్ హక్ ఉర్దూ విశ్వవిద్యాలయంలో 32 పోస్టుల భర్తీ చేసే అవకాశం ఉంది. బ్యాక్‌లాగ్ పోస్టులు ఆర్జీయూకేటీలో అత్యధికంగా 103, యోగివేమనలో 43 ఉన్నాయి. అత్యల్పంగా ఆచార్య నాగార్జునలో ఒకటి, డాక్టర్ బీఆర్ అంబేద్కర్‌లో 4, ద్రవిడలో 5 పోస్టులు ఉన్నాయి-పోస్టుల సర్దుబాటు ముగిసింది. రిజర్వేషన్ రోస్టర్ పూర్తి చేశాక తుది జాబితా తయారవుతుంది. 2017-18 లో టీడీపీ ప్రభుత్వం 1109 పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ ఇచ్చింది. దీనికి సంబంధించిన కేసు సుప్రీంకోర్టులో పెండింగ్‌లో ఉంది. అందువలన ఆ 1109 పోస్టులను పక్కన పెట్టి నోటిఫికేషన్ జారీ కానున్నది.

# ప్రజా తీర్పును గౌరవించాలి

### బెంగాల్‌లో 100 సీట్లలో ఓట్ చోరీ జరిగిందని మమత అనడం హాస్యాస్పదం

### బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు ఎన్.రాంచందర్‌రావు

### వాల్‌రైటింగ్ క్యాంపెయిన్‌లో పాల్గొన్న రాంచందర్‌రావు

**హైదరాబాద్, మే 5 ప్రభాతవార్త:** ప్రజాస్వామ్యంలో ప్రజా తీర్పు సర్వశక్తివంతమైనది, సర్వోత్తమైనది బిజెపి రాష్ట్ర అధ్యక్షులు ఎన్ రాంచందర్‌రావు అన్నారు. మంగళవారం మీడియాతో మాట్లాడారు. మే 10వ తేదిన సికింద్రాబాద్‌లోని పరేడ్ గ్రౌండ్స్‌లో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పాల్గొననున్న భారీ బహిరంగ సభ సన్నాహాల్లో భాగంగా తార్నాకలో వాల్ రైటింగ్ క్యాంపె యిన్‌లో పాల్గొన్నారు. ఇందులో భాగంగా గోడపై కమలం పువ్వును చిత్రించారు. ఈ కార్యక్రమంలో మాజీ మేయర్ బండ కార్తికా రెడ్డి, ఇతర నాయకులు పాల్గొన్నారు.ఈ సంద ర్భంగా రాంచందర్ రావు మాట్లాడుతూ మూడోసారి ప్రధానమంత్రి బాధ్యతలు చేపట్టిన తర్వాత నరేంద్ర మోడీ తొలిసారి తెలంగాణకు ఈ నెల 10న వస్తున్న సందర్భంగా నిర్వహి స్తోన్న బహిరంగ సభను విజయవంతం చేయా లని ప్రజలను కోరుతున్నాను. ఈ సందర్భంగా కార్యకర్తలు పోస్టర్లు, ఫ్లెక్సీలు, వాల్ రైటింగ్ క్యాంపెయిన్ చేపట్టారు. ఇందులో భాగంగా తార్నాకాలో వాల్ రైటింగ్ క్యాంపెయిన్‌లో పాల్గొన్నారు. యావత్ ప్రపంచం ఆర్థిక మాంద్యంలో కొట్టుమిట్టాడుతుంటే నరేంద్ర మోడీ భారతదేశాన్ని ప్రగతి పథంపై పరుగులు పెట్టిస్తోన్న నేపథ్యంలో తెలంగాణ ప్రజలు మోడీకి ఘనస్వాగతం పలకాలని కోరుతున్నాను. బెంగాల్‌లో 100 సీట్లలో ఓట్ చోరీ జరిగిందని మమత అంటున్నారు. దీనికి రాహుల్ గాంధీ సైతం మద్దతు తెలిపారని, ఓటు చోరి చేసేటోళ్లే చోరీ గురించి మాట్లాడుతున్నారు. వీళ్ళందరికీ చోరీ అలవాటే అన్నారు. అప్పుడు గెలిచారు, ఇప్పుడు వారి చోరీ



నడవట్లేదని, ఎన్నికల్లో ఓడిపోతే ప్రజల తీర్పుని అంగీకరించాలన్నారు. ప్రజలను అవమానపరిచే మాటలు మాట్లాడడం మంచిది కాదన్నారు. ఇలా అవమాన పరుస్తుంటే కాంగ్రెస్ మద్దతు తెలపడమా?మూడు సార్లు మమతా గెలిచినప్పుడు మేం ఏమైనా అన్నా మా? ప్రజా తీర్పును గౌరవించాం. కానీ వాళ్లు ఓడిపోతే ఈవిఎంలు, ఈసిఐ, దేశాన్ని నింది స్తారు. ప్రజాస్వామ్యంలో ప్రజా తీర్పుని గౌరవించాల్సిన అవసర ఉందన్నారు.

6skl13:6skl13.qxd 05-05-2026 22:11 Page 1



## వాహనదారులకు హెల్మెట్ తప్పనిసరి : డీఎస్పీ



పలాస, మే 5 ప్రభాతవార్త: హెల్మెట్ ధరించకుండా వాహనాలు నడుపుతూ దేశంలో ప్రతి మూడు నిమిషాలకు ఒకరు చనిపోతున్నారని, హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలంటూ ఎస్పీ ఆదేశాల మేరకు కాశీబుగ్గ డిఎస్పీ టి.భవాని ఆధ్వర్యంలో అవగాహన బైక్ ర్యాలీ నిర్వహించారు.ఈ సందర్భంగా డిఎస్పీ టి.భవాని మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాల సమయంలో హెల్మెట్ ప్రాణ నష్టాన్ని తగ్గించేందుకు ముఖ్య భూమిక పోషిస్తుందన్నారు. జిల్లాలో హెల్మెట్ ధరించనివారిపై ఫైన్లు విధిస్తున్నప్పటికీ 5 శాతం వాహనదారులు కూడా హెల్మెట్ ఉపయోగించడం లేదని, అందుకే జిల్లా ఎస్పీ కే.మహేశ్వర రెడ్డి ఆదేశాల మేరకు ఈ అవగాహన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఆమె తెలిపారు. కాశీబుగ్గ పోలీస్ ఆధ్వర్యంలో అభయం ప్రోగ్రాంను ప్రారంభించి హెల్మెట్ బ్యాంక్‌ను నెలకొల్పామని తెలిపారు. ఎవరైతే హెల్మెట్ లేకుండా పట్టుబడతారో వారికి హెల్మెట్ ఇవ్వబడుతుందని 48 గంటల్లోగా సొంత హెల్మెట్ ధరించి పోలీసులు ఇచ్చిన హెల్మెట్‌ను తిరిగి పోలీస్ స్టేషన్‌కు అప్పగించాలని, ఇది ఫ్రెండ్లీ పోలీసింగ్‌లో భాగమేనన్నారు. కాశీబుగ్గ మూడు రోడ్ల కూడలి నుండి పలాస సమీప జాతీయ రహదారి వరకు కొనసాగిన బైక్ ర్యాలీలో డీఎస్పీ టి.భవాని, సి.ఐ రామకృష్ణతో పాటు పోలీస్ సిబ్బంది, సచివాలయ సిబ్బంది, ప్రజలు పెద్దఎత్తున పాల్గొన్నారు.

## సామాజిక అంశాలపై అవగాహన సదస్సు



వీరఘట్టం, మే 5 ప్రభాతవార్త : సామాజిక అంశాలపై ప్రజల్లో చైతన్యం కల్పించడమే ధ్యేయంగా పోలీస్ శాఖ కార్యాచరణ ప్రణాళికను రూపొందించింది. ఇందులో భాగంగా 'గ్రామ సందర్శన అవగాహన' కార్యక్రమాన్ని బుధవారం కొంచలో ఎస్ఐ షణ్ముఖరావు ఆధ్వర్యంలో నిర్వహించారు. గ్రామ ప్రజలతో ముఖాముఖిగా మాట్లాడారు. అందరూ తప్పనిసరిగా రహదారి నిబంధనలను పాటించి తీరాలన్నారు. మితిమీరిన వేగం, అజాగ్రత్త వల్ల జరిగే ప్రమాదాల గురించి ప్రజలను అప్రమత్తం చేశారు. అలాగే ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, అది ప్రాణ రక్షణ కవచమని ఎస్సై ప్రజలకు వివరించారు. ప్రమాద సమయంలో తలకు తగిలే గాయాల నుండి హెల్మెట్ ఎలా కాపాడుతుందో తెలిపారు. బాల్యవివాహాలు చట్టరీత్యా నేరమని, దీనివల్ల ముఖ్యంగా ఆడపిల్లల ఆరోగ్యం మరియు భవిష్యత్తు ఎలా దెబ్బతింటుందో గ్రామస్తులకు వివరించారు. పిల్లలకు చదువు చెప్పించాల్సిన బాధ్యతను ఈ సందర్భంగా గుర్తు చేశారు. ప్రస్తుత కాలంలో పెరుగుతున్న ఆన్‌లైన్ మోసాల గురించి అవగాహన తోపాటు, అపరిచిత వ్యక్తులకు ఓటిపిలు చెప్పకూడదని, నకిలీ లింకులను క్లిక్ చేయవద్దని సూచించారు. మత్తు పదార్థాల వల్ల కలిగే అనర్థాలను వారికి తెలియజేసారు. యువత వ్యసనాల బారిన పడకుండా జాగ్రత్త వహించాలని, గ్రామంలో ఎవరైనా డ్రగ్స్ విక్రయించినా లేదా వాడినా వెంటనే సమాచారం అందించాలని కోరారు.

## ఆశవర్కర్లకు కనీస వేతనం చెల్లించండి




వీరఘట్టం, మే 5 ప్రభాతవార్త : ఆశ వర్కర్లకి, కమ్యూనిటీ హెల్త్ వర్కర్లకి కనీస వేతనం 26 వేల రూపాయలతో పాటు, ఉద్యోగ భద్రత కల్పించాలని ఆశ, కమ్యూనిటీ వర్కర్ల యూనియన్ రాష్ట్ర పిలుపుమేరకు బుధవారం వీరఘట్టం మండలంలో ఉన్న కార్మికులతో నిరసన చేపట్టారు. యూనియన్ గౌరవ అధ్యక్షులు వి.ఇందిర మాట్లాడుతూ కనీస వేతనం 26,000 రూపాయలతో పాటు, ఉద్యోగ భద్రత కల్పించాలని వారు డిమాండ్ చేశారు. ముఖ్యంగా అధికారుల వేధింపులు, రాజకీయ ఒత్తిళ్ల తదితర సమస్యలను పరిష్కరించాలని వారు తమ నిరసన ద్వారా తెలిపారు. తమ సమస్యలు పరిష్కరించడం లేదని, పోరాటమే ఏకైక మార్గమని, అందుకు అందరూ సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఎన్ని ప్రభుత్వాలు మారినా తమ సమస్యలు మాత్రం పరిష్కారం కావట్లేదని వారు నిరాశ వ్యక్తం చేశారు. భవిష్యత్తులో రాష్ట్ర యూనియన్ పిలుపుమేరకు పోరాటాలకు సిద్ధం కావాలని ఆమె ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. కార్యక్రమంలో యశోద, జ్యోతి, అరుణ, నీలిమ, ఐమా రాజేశ్వరి యూనియన్ నాయకులు ఎన్ ప్రసాద్, ఎన్ సింహాచలం, ఏళ్ల ప్రసాదు, ఎస్ నాగేష్, తదితరులు పాల్గొన్నారు.

## తులశేశ్వర ఆలయానికి ఆభరణాల బహూకరణ



ఇచ్ఛాపురం, మే 5 ప్రభాతవార్త: తులసిగాంలో కొలువైన తులశేశ్వర ఆలయానికి అదే గ్రామానికి చెందిన బొనికల గంగమ్మ కుమారుడు బొనికల మాధవ రెడ్డి 80వేల రూపాయల విలువ గల వెండి వస్తువులు (శఠగోపం, వెండి పళ్లెం, స్పూన్, కుంకుమ భరణి) శివాలయంకి అందించారు. భక్తులు పెద్ద సంఖ్యలో పూజలు నిర్వహించారు. దాతను గ్రామస్తులు ఆలయ కమిటీ సభ్యులు అభినందించారు.

## కూన రవికుమార్‌ను కలిసిన ఏపీ రెవెన్యూ సర్వీసుల సంఘం



శ్రీకాకుళం, మే 5, ప్రభాతవార్త : ఆంధ్రప్రదేశ్ రెవెన్యూ సర్వీసుల సంఘం శ్రీకాకుళం జిల్లా నూతన కార్యవర్గం ఏర్పాటైన సందర్భంగా సభ్యులు మంగళవారం గౌరవ చైర్మన్, పబ్లిక్ అండర్టేకింగ్స్ కమిటీ, ఆమదాలవలస శాసనసభ్యులు కూన రవికుమార్‌ను మర్యాదపూర్వకంగా కలిసి వారిని శాలువ, పుష్పగుచ్ఛం మరియు మెమెంటోతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా రెవెన్యూ ఉద్యోగుల సమస్యలపై వారికి వివరిస్తూ ప్రజల అవసరమగు కొన్ని సదుపాయాలు ఉన్నతాధికారుల నుండి తహసీల్దార్లుకు బదలాయిస్తూ ప్రభుత్వం నుండి ఉత్తర్వులు వచ్చినప్పటికీ ఇంకా తహసీల్దార్ లాగిన్‌లో అందుబాటులోనికి రాని అంశములు పరిష్కారం కోసం ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి వాటిని త్వరితగతిన అందుబాటులోకి తెచ్చేందుకు కృషి చేయాలని మరియు ఉద్యోగులకు రావలసిన ఆర్థిక, ఆర్థికేతర ప్రయోజనాలను, కొత్త పీఆర్సీని, ప్రభుత్వం నుండి వచ్చే విధంగా కృషి చేయాలని ఉద్యోగుల తరుపున సంఘ ప్రతినిధులు విజ్ఞప్తి చేయడం జరిగింది. కార్యక్రమంలో రిటైర్డ్ ఆర్.డి.ఓ పి.ఎం.జె.బాబు, జిల్లా అధ్యక్షులు బి.వి.వి.ఎన్.రాజు, కోశాధికారి మురళీధర్ నాయక్, వైస్ ప్రెసిడెంట్ బి.గోపాల్, తదితరులు పాల్గొన్నారు.

## నేడు టీ20 జిల్లా స్థాయి క్రికెట్ టోర్నీ ప్రారంభం



ఆముదాలవలస, మే 5 ప్రభాతవార్త : టి20 జిల్లా స్థాయి క్రికెట్ టోర్నమెంట్ ఎమ్మెల్యే, పియుసి కమిటీ చైర్మన్ కూన రవికుమార్ ప్రారంభిస్తారని రాష్ట్ర లీగల్ సెల్ కార్యదర్శి తమ్మినేని విద్యాసాగర్ తెలిపారు. బుధవారం ఉదయం 9 గంటలకు ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో ఎమ్మెల్యే కప్ 2026ను ప్రారంభిస్తారని కార్యక్ర మానికి క్రికెట్ క్రీడాకారులు హాజరై ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని విద్యాసాగర్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. అనంతరం మున్సిపాలిటీ కార్యాలయంలో నియోజవర్గ స్థాయిలో కొత్తగా మంజూరైన స్పౌజ్ పెన్షన్ల పంపిణీలో ఎమ్మెల్యే పాల్గొంటారని తెలిపారు.

## ముక్తభారత్ అభయాన్ వందరోజుల ప్రణాళిక



సీతంపేట, మే 5 ప్రభాతవార్త : ముక్తభారత్ అభయాన్ కార్యక్రమంలో భాగంగా సీతంపేట సచివాలయం 2లో మంగళవారం టీబీ వ్యాధిపై 100 రోజులు కార్యక్రమంలో భాగంగా అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా పంచాయతీ కార్యదర్శి రామకృష్ణ మాట్లాడుతూ ప్రతి ఒక్కరు ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించడానికి ఇలాంటి కార్యక్రమాలు ఎంతగానో దోహదపడతాయన్నారు. టీబి లక్షణాలు నిర్ధారించుకోవడానికి అవసరమైన వైద్య పరీక్షలు ముందుగానే చేయించుకోవలసిన అవసరం ఉందన్నారు. 107 మందికి టీబి లక్షణాలు పరీక్షలు నిర్వహించడం జరిగిందన్నారు. కార్యక్రమంలో అలివేలు మంగమ్మ, ఉదయ కుమారి. ధనలక్ష్మి. కవిత పాల్గొన్నారు.

## అన్నపూర్ణేశ్వరి సంబరంలో అలరించిన నాట్య ప్రదర్శన



ఇచ్ఛాపురం, మే 5 ప్రభాతవార్త : కవిటి మండలం చిన్న మెళియాపుట్టుగ గ్రామదేవత అన్నపూర్ణేశ్వరి సంబర మహోత్సవంలో భాగంగా ఏర్పాటు చేసిన వెంకటేశ్వర మ్యూజిక్ అండ్ డాన్స్ అకాడమీ చిన్నారుల కూచిపూడి భరతనాట్యం జానపదాలు ఒడియా సంబల్ పురి సినీ రీమిక్స్ పాటలతో ఆహుతులను అలరించారు. అకాడమీ అధ్యక్షులు చిన్నా గురుస్వామి దంపతులు నాట్య గురువు బలివాడ శృతి పట్నాయక్ డాన్స్ టీచర్స్ కావ్య జయ శ్వేత వీరి ఆధ్వర్యంలో సుమారు 30 మంది చిన్నారులచే చక్కని ప్రదర్శన అందించారు. కార్యక్రమంలో గ్రామ పెద్దలు కమిటీ కళాకారులకు సత్కరించారు. ప్రేక్షకులు గ్రామస్తులు పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## పాలిటెక్నిక్‌లో 1293వ ర్యాంక్.. పలువురి అభినందనలు



కంచిలి, మే 5 ప్రభాతవార్త : బూరగాం గ్రామం 10వ తరగతి విద్యార్థి హాసిని పాలిటెక్నిక్‌లో ర్యాంక్ సాధించింది. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 589 మార్కులు సాధించిన హాసినీ పాలిటెక్నిక్‌లో 1293 ర్యాంక్ సాధించడం పట్ల ప్రధానోపాధ్యాయులు సోమేశ్వరరావు, ఉపాధ్యాయ సిబ్బంది కాంతారావు, నిరంజన్, చంద్రశేఖర్, రోజారాణి, చలపతి, సర్పంచ్‌ప్రతినిధి బొడ్డుఅప్పారావు, గ్రామపెద్దలు అభినందించారు.

## సీసీ రోడ్డు ప్రారంభం



కంచిలి, మే 5, ప్రభాతవార్త : అంపురం గ్రామపంచాయతీ నరసన్న ముకుందపురంలో 110 మీటర్లు సిసి రోడ్ మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మాదిన రామారావు చేతులమీదుగా ప్రారంభించారు. గ్రామ పెద్దలు పురుషోత్తం, కిషోర్, రామారావు, పోలయ్య, కృష్ణ, కూర్మారావు, త్రినాథ, సూర్యనారాయణ, గజేంద్ర, రమేష్, గ్రామ పెద్దలు యువత పాల్గొన్నారు.

## నేడు ఉమారుద్ర కాశీవిశ్వేశ్వర ఆలయ వార్షికోత్సవం



ఆమదాలవలస, మే 5 ప్రభాతవార్త : శ్రీశ్రీశ్రీ సుబ్రహ్మణ్య నవగ్రహ సహిత ఉమారుద్ర కోటేశ్వర ఆలయ ప్రథమ వార్షికోత్సవం ఘనంగా నిర్వహిస్తున్నట్లు ఆలయ నిర్వహకులు కత్యాచారులపేట మాజీ సర్పంచ్ ఎన్ని రామచంద్రరావు తెలిపారు. 6 నుండి 8వ తేదీ వరకు వివిధ రకాల కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. బుధవారం ఉదయం నుండి శుక్రవారం వరకు ప్రతిరోజు ఉదయం 6 గంటల నుండి ప్రత్యేక పూజలు మరియు సాయంత్రం 6 గంటల నుండి పలు సంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ప్రతిరోజు రాత్రి 10 గంటలకు శివ భాగవతం, బాలనాగమ్మ, శివపార్వతుల కళ్యాణ మహోత్సవాలు వివిధ రకాల నాటక ప్రదర్శనలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. శుక్రవారం మధ్యాహ్నం 12 గంటల నుండి మహా అన్న సమారాధన కార్యక్రమం, అనంతరం స్వామివారి ఉత్సవ విగ్రహ ఊరేగింపు కార్యక్రమాలు నిర్వహించబడునని, అనంతరం కత్యాచారులపేట గ్రామ సర్పంచ్‌తో పాటు, వార్డు మెంబర్లుకు ఐదు సంవత్సరములు పదవి కాలం పూర్తి కాబడిన సందర్భంగా వారికి సన్మాన కార్యక్రమాలు నిర్వహించబడునని మాజీ సర్పంచ్ ఎన్ని రామచంద్రరావు మంగళవారం తెలిపారు. ఈ కార్యక్రమానికి పరిసర ప్రాంత గ్రామ ప్రజలు వచ్చి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

## ఉద్యోగ అవకాశాలు కల్పించడమే కూటమి ప్రభుత్వ ధ్యేయం : కూన



ఆమదాలవలస, మే 5 ప్రభాతవార్త : నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించడమే కూటమి ప్రభుత్వ ధ్యేయమని ఎమ్మెల్యే, పియుసి కమిటీ చైర్మన్ కూన రవికుమార్ అన్నారు. మంగళవారం గ్రామీణ స్వయం ఉపాధి శిక్షణ సంస్థ యూనియన్ బ్యాంకు వారి ఆర్థిక సహకారంతో ఎచ్చెర్లలో నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ యువత ఉద్యోగాల కోసం మాత్రమే ఎదురు చూడకుండా స్వయం ఉపాధి దిశగా ముందుకు సాగాలని విద్యార్థులకు సూచించారు. ప్రభుత్వం అందిస్తున్న నైపుణ్యాభివృద్ధి శిక్షణను విద్యార్థులు సద్వినియోగం చేసుకుంటే భవిష్యత్తులో మరింత ఉజ్వలంగా మారుతుందని ఆకాంక్షించారు. విద్యార్థులకు ఈ నైపుణ్య శిక్షణ ద్వారా యువతలో ఆత్మవిశ్వాసం పెరిగి చిన్న స్థాయి వ్యాపారాలు ప్రారంభించి కుటుంబాన్ని మెరుగుపరుచుకోవచ్చని తెలిపారు. శిక్షణ పూర్తి చేసిన 60 మంది నిరుద్యోగ యువతకు ఎమ్మెల్యే సర్టిఫికెట్ అందజేసి వారిని అభినందించారు. కార్యక్రమంలో ఆర్‌సెట్ అధికారులు, యూనియన్ బ్యాంక్ అధికారులు, శిక్షణ పొందిన అభ్యర్థులు పాల్గొన్నారు.

## ఘనంగా అసిరిపోలమ్మ సంబరం



కవిటి, మే 5 ప్రభాతవార్త : బెజ్జిపుట్టుగలో వెలసియున్న ఆసిరిపోలమ్మ గ్రామదేవత ఉత్సవం మంగళవారం ఘనంగా జరిగింది. డిజిపిటి గ్రామానికి చెందిన ప్రజలు సంయుక్తంగా ఐక్యమత్యంతో ఈ ఉత్సవాన్ని నిర్వహించారు. అసిరి పోలమ్మ గ్రామ దేవత ప్రతిరూపాన్ని పురవీధుల్లో భారీ ఊరేగింపుగా చేపట్టి అనంతరం దేవాలయంలో పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వందలాది మంది భక్తులు అమ్మవారిని దర్శించి తీర్థప్రసాదాలు స్వీకరించారు.కార్యక్రమంలో తదితరులు పాల్గొన్నారు.

## రామాలయ ప్రతిష్ఠ మహోత్సవంలో భూదేవి



వీరఘట్టం, మే 5 ప్రభాతవార్త : మండలంలోని దసుమంతపురం గ్రామంలో బుధవారం జరిగిన శ్రీరామాలయం ప్రతిష్టా ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాలకొండ నియోజకవర్గం టీడీపీ ఇన్‌చార్జ్ పడాల భూదేవి పాల్గొని భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించారు. ఈ రామాలయం ప్రతిష్టతో ఆ శ్రీరామచంద్రుడు గ్రామ ప్రజలకు అంతా మంచే చేయాలని ఆమె ఈ సందర్భంగా కోరుకున్నారు. అనంతరం గ్రామస్తులతో కలసి గ్రామంలోని అన్ని వీధులలో కలియ తిరుగుతూ అక్కడ ప్రజలతో మమేకమై, చిరునవ్వుతో అందరిని ఆప్యాయంగా పలకరిస్తూ గ్రామాన్ని చుట్టుముట్టారు. అనంతరం అందరితో కలసి సంయుక్త భోజనాలు చేసారు. ఈ కార్యక్రమంలో శివ్వాల వాసుదేవరావు, గౌరీ శంకర్, వెంకటినాయుడు, పోరెడ్డి వెంకటి నాయుడు చిట్టిబాబు, అన్నం నాయుడు, జమానా అప్పలనాయుడుతోపాటు వీరఘట్టం సీనియర్ టిడిపి నేత సాసుబిల్లి బుజ్జి సీనియర్ నాయకులు టౌన్ అధ్యక్షులు పప్పల మహేష్, పిన్నింటి వెంకటరమణ, గర్భన శ్రీనివాసరావు, దేవకీవాడ లక్ష్మణరావు, ప్రవీణ్, సాదు నారాయణరావు, యామక అప్పలనాయుడు, ఎం.అప్పలనాయుడు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కవిటిలో ఉచిత బ్యాడ్మింటన్ సమ్మర్ కోచింగ్ క్యాంపు ప్రారంభం




కవిటి, మే 5 ప్రభాతవార్త : శ్రీకాకుళం జిల్లా బ్యాడ్మింటన్ అసోసియేషన్ వారి ఆదేశాల మేరకు ఉషోదయ యువజన సంఘం మరియు ఉషోదయ బ్యాడ్మింటన్ అసోసియేషన్ కవిటి వారి సౌజన్యంతో జిల్లా బ్యాడ్మింటన్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు, మండల బ్యాడ్మింటన్ అసోసియేషన్ అధ్యక్షులు తమరాల జయరామ్ ఆధ్వర్యంలో 3 వారాలపాటు ఉచిత బ్యాడ్మింటన్ సమ్మర్ కోచింగ్ క్యాంపు నిర్వహణలో భాగంగా మంగళవారం కవిటి సబ్ ఇన్‌స్పెక్టర్ రవి వర్మ చేతుల మీదుగా రిబ్బన్ కట్ చేసి కోచింగ్ క్యాంపు ప్రారంభించారు. ఈ ప్రారంభ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి సభ్యులు బెందాళం రమేష్, తాజా మాజీ సర్పంచ్ పూడి లక్ష్మణరావు, మాజీ సర్పంచులు ఆరింగి మధు, పాండవ చంద్రశేఖర్, ఉషోదయ అధ్యక్షులు ఆరంగి కృష్ణారావు, సీనియర్ క్రీడాకారులు పులకల వెంకట్రావు, మాడుగుల ప్రసాద్, పాండవ జయరాం, పోలీస్ డిపార్ట్మెంట్ శ్రీనివాస్, బెందాళం వెంకటేష్ బెనర్జీ, మరియు ఉషోదయ సంఘ సభ్యులు, క్రీడాకారులు పాల్గొనడం జరిగినది. ఈ సమ్మర్ క్యాంపులో క్రీడాకారులకు కావలసిన షటిల్సు మొదలైనవి జిల్లా బ్యాడ్మింటన్ అసోసియేషన్ వారు ఉచితంగా అందజేయడం జరుగుతుంది.

## ప్రభావతి జాగృతి చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో సేవలకు గుర్తింపు



రాజాం, మే 5 ప్రభాతవార్త : ప్రజలకు అందుబాటులో ఉంటూ సకాలంలో ఆరోగ్య సేవలు అందించడం ద్వారా మంచి గుర్తింపు పొందవచ్చని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, పెరుమాలి వైద్యాధికారి డాక్టర్ మనోజ్ఞ రమణి మరియు ఆయుష్ వైద్యులు డాక్టర్ శ్రీనివాస్ అన్నారు. ఆశా డే సందర్భంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, పెరుమాలి ఆవరణలో ప్రభావతి జాగృతి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో వ్యవస్థాపక అధ్యక్షుడు రోటేరియన్ సప్పటి వసంతరావు అప్తాల్మిక్ ఆఫీసర్ అంతర్జాతీయ మిడ్వైఫ్ దినోత్సవం పురస్కరించుకొని అవార్డ్స్ ప్రధానం చేశారు. జాతీయ అందత్వ, దృష్టి నివారణ కార్యక్రమంలో భాగంగా ఉత్తమ సేవలను అందించిన ఆశా వర్కర్లు సత్యవతి, జయలక్ష్మిలకు, మహిళా ఆరోగ్య కార్యకర్తలు భవాని, దమయంతి మరియు ల్యాబ్ టెక్నీషియన్ శివకుమార్, మిడ్ లెవెల్ హెల్త్ పర్సన్ రేణుకా, రమణమ్మ లకు దుశ్శాలువ, మెమెంటో, గొడుగు, వాటర్ బాటిల్ వైద్యాధికారుల చేతుల మీదుగా ప్రధానం చేసి సత్కరించారు. సామాజిక ఆరోగ్య అధికారి డి.పద్మావతి, క్షేత్ర పర్యవేక్షకురాలు జి. వరలక్ష్మి, మిడ్ లెవెల్ హెల్త్ పర్సన్ , ఆరోగ్య కార్యకర్తలు, సిబ్బంది పాల్గొన్నారు.

## జనాభా గణనకి ప్రజలంతా సహకరించాలి : తహసీల్దార్



రణస్థలం, మే 5 ప్రభాతవార్త : జనాభా గణన 2027 మొదటి విడతలో భాగంగా రణస్థలం మండలంలోని బావరాజుపాలేంలో మంగళవారం ఇళ్ల గణన ప్రక్రియ తీరును రణస్థలం తహసీల్దార్ ఎస్ కిరణ్ కుమార్ పరిశీలించారు. ఇళ్ల గణనలో 34 ప్రశ్నలకు సంబంధించి ప్రజలు సమాచారం అందించాల్సి ఉంటుందని ఆయన తెలిపారు. మండలంలో సుమారు 29 వేల గృహాలను 167 బ్లాకులుగా విభజించి, 152 మంది ఎన్యూమ రేటర్లను, 24 మంది సూపరవైజర్లను నియమించడం జరిగింది. వీరు ఈ నెల 31వరకు మండలంలోని ఇళ్లన్నింటినీ సందర్శించి ప్రభుత్వానికి కావాల్సిన సమాచారం సేకరిస్తారని, ప్రభుత్వ పథకాల అమలుకు ఈ సమాచారం అత్యంత కీలకమని ఆయన తెలిపారు. అందువలన ప్రజలు అందరూ జనాభా గణన సిబ్బందికి పూర్తి సమాచారం అందించాల్సిందిగా ఆయన కోరారు.

## రోడ్డుకు ఇరువైపులా ముళ్లపొదలు.. పట్టించుకోని అధికారులు



సంతబొమ్మాళి, మే 5 ప్రభాతవార్త : మండల పరిధిలోని డిపిఎన్ రోడ్‌లో హనుమంతు నాయుడుపేట నుండి డి జి పురం రైల్వే గేట్ వరకు రోడ్డుకి ఇరువైపులా ప్రమాదకరంగా ముళ్లపొదలు అల్లుకుపోయాయి. అయినప్పటికీ ఆర్ అండ్ బి అధికారులు కనిపించడం లేదా అంటూ పలువురు ప్రశ్నిస్తూ పట్టించుకోకుండా వదిలేశారని విమర్శిస్తున్నారు. ఈ రహదారిలో ప్రయాణించే వారు తరచూ ముళ్లపొదలు గుచ్చుకొని ప్రమాదాల బారిన పడుతున్నారు. ఒకపక్క జంగిల్ క్లియరెన్స్ పేరుతో అధికారులు రికార్డుల్లో నిధులు ఖర్చు చూపిస్తున్నప్పటికీ వాస్తవానికి చాలా రహదారుల్లో జంగిల్ క్లియరెన్స్ జరగడంలేదని ఆరోపణలు వినిపిస్తున్నాయి. చిన్నపాటి వర్షాలు కురిసినా ఈ ముళ్లపొదలు రోడ్డుపైన వాలిపోతూ ప్రమాదాలకు కారణం అవుతున్నాయి. ఒక గంట జెసిబి తో క్లియరెన్స్ చేస్తే జరిగిపోయే పనికి ఆర్ అండ్ బి అధికారులు స్పందించకపోవడం గమనార్హం. ప్రమాదాలు జరగకముందు అధికారులు స్పందించి జంగిల్ క్లియరెన్స్ చేసి ఈ దుస్థితి తప్పించాలని కోరుతున్నారు.

# శ్రీకాకుళం వార్త

## 'సిరిపురం' ఆధ్వర్యంలో చలివేంద్రం ప్రారంభం




పాతపట్నం, మే 5 ప్రభాతవార్త : పాతపట్నంలో ప్రముఖ పుణ్యక్షేత్రం శ్రీ నీలమణి దుర్గా అమ్మవారి ఆలయ సమీపంలో జిల్లా బీజేపీ అధ్యక్షులు సిరిపురం తేజేశ్వరరావు, పాతపట్నం నియోజకవర్గ బిఎల్ఏ1 ఇన్‌చార్జ్ సిరిపురం త్రివేణి మంగళవారం చలివేంద్రాన్ని ప్రారంభించారు. వేసవి తీవ్రతను దృష్టిలో ఉంచుకుని ప్రయాణికులు, స్థానిక ప్రజలు దాహార్తిని తీర్చుకునే విధంగా ఈ చలివేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు సిరిపురం తెలిపారు. ప్రజల అవసరాలను గుర్తించి సేవా కార్యక్రమాలు చేయడమే లక్ష్యమని, భవిష్యత్‌లో కూడా ఇలాంటి కార్యక్రమాలు కొనసాగిస్తామని ఆయన సూచించారు. కార్యక్రమంలో పాతపట్నం మండల బిజేపీ అధ్యక్షుడు పడాల షణ్ముఖరావు, జిల్లా అధికార ప్రతినిధి బైపల్లి పరమేష్, మండల ప్రధాన కార్యదర్శి బడియాల బాబురావు, దుర్గాప్రసాద్, చంద్రయ్య, వెంకటకృష్ణ, బిజేపీ నాయకులు, కార్యకర్తలు, స్థానికులు పాల్గొన్నారు.

## నిర్దేశించిన లక్ష్యాలను చేరుకోవాలి



పాతపట్నం, మే 5 ప్రభాతవార్త : పశుసంవర్ధక శాఖలో కీ పెర్ఫార్మెన్స్ ఇండికేటర్స్ ప్రకారం ప్రతీ సిబ్బంది తమకు నిర్దేశించిన లక్ష్యాలను సమయానికి చేరుకోవాలని టెక్కలి డివిజన్ ఉపసంచాలకులు డాక్టర్ సిహెచ్ నరసింహులు ఆదేశించారు. స్థానిక ప్రాంతీయ పశు వైద్యశాలలో మంగళవారం పాతపట్నం, మెళియాపుట్టి మండలాల పశు వైద్య అధికారులు, సిబ్బందితో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి గ్రామంలోనూ టీకాలు క్రమం తప్పకుండా వేయాలని, సెక్స్ సోర్టెడ్ సెమెన్ పట్ల పాడిరైతులకు అవగాహన కల్పించడం అత్యవసరమని సూచించారు. గత సంవత్సరం నిర్దేశించిన లక్ష్యాలను 100శాతం పూర్తి చేసినందుకు సిబ్బందిని అభినందించారు. సమావేశంలో పాతపట్నం ప్రాంతీయ పశు వైద్యశాల ఇంచార్జ్ సహాయ సంచాలకులు డాక్టర్ వెంకటరమణ, పశు వైద్యాధికారులు డాక్టర్ పారసల్లి అనిల్, డాక్టర్ మౌనిక, పశు వైద్య సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## జలధార, జలహారతిపై సన్నాహక సమావేశం



పాతపట్నం, మే 5 ప్రభాతవార్త : జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు స్థానిక మండల ప్రజా పరిషత్ సమావేశ మందిరంలో 'జలధార జల హారతి' కార్యక్రమంపై వివిధ శాఖల అధికారులతో మంగళవారం సమావేశం నిర్వహించారు. నీటి వనరుల సంరక్షణ, అభివృద్ధి పనుల రూపక ల్పన లక్ష్యంగా ఈ సమావేశం సాగింది. ఈ సంద ర్భంగా తహశీల్దార్ నందిగాం ప్రసాదరావు మాట్లాడుతూ ప్రతిపాదించిన పనులకు సంబంధించి రెవెన్యూ పరంగా (భూమి వివాదాలు లేదా ఇతర అడ్డంకులు) ఏవైనా సమస్యలు ఉంటే వెంటనే తమ దృష్టికి తీసుకురావాలని, వాటిని తక్షణమే పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఇరిగేషన్ ఏఈ మాట్లాడుతూ మండలంలో సాగునీటి సౌకర్యాలను మెరుగుపరిచేందుకు వీలుగా ఎక్కువ సంఖ్యలో ఫీడర్ ఛానల్ పనులను గుర్తించాలని సూచించారు. ఆయా పనులను త్వరితగతిన ప్రతిపాదించాలని ఇంజనీరింగ్ అధికారులను కోరారు. సమీక్షా సమావేశంలో ఇన్‌చార్జి ఎంపీడీఓ తిరుపతిరావు, మండల వ్యవసాయ అధికారి కె సింహాచలం, ఆర్.డబ్ల్యూ.ఎస్ ఏఈ, హౌసింగ్ ఏఈ, మండల హార్టికల్చర్ అధికారి, ఎన్ఆర్ఈజీఎస్ టెక్నికల్ అసిస్టెంట్లు మరియు ఇంజనీరింగ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

## కిశోర వికాసంపై శిక్షణ



కోటబొమ్మాళి, మే 5 ప్రభాతవార్త : మహిళాభివృద్ధి, శిశుసంక్షేమశాఖ ఆదేశాల మేరకు స్థానిక సచివాలయంలో మంగళవారం కిశోర వికాసం శిక్షణ కార్యక్రమం జిల్లా బాలల రక్షణ విభాగం కౌన్సిలర్ డి.సీతారాములు నిర్వహించారు. బాలబాలికలకు జీవన నైపుణ్యాలు, స్వీయ అవగాహనపై పిల్లలకు అవగాహన కల్పించారు. గ్రామాలలో కౌమార దశలో ఉన్న బాలబాలికలకు జీవన నైపుణ్యాలు, రక్త హీనత, కిశోర బాలికల ఆరోగ్య సమస్యలు, లైంగిక పునరుత్పత్తి ఆరోగ్యం, బాలల చట్టాలపై అవగాహన డీవీ, ఆర్‌టిఈ యాక్టు, సైబర్ భద్రత, ఆన్‌లైన్ భద్రత అవగాహన, బాలికల భద్రత, విద్య ప్రోత్సహం, గ్రామ స్థాయి నిర్ణయాలు బాలబాలికలు కిశోర వికాసం శిక్షణ ద్వారా అవగాహన కల్పించటం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో ఐటీసీఎస్ పీవో సీహెచ్.హైమావతి, సూపర్‌వైజర్లు బి.సత్యప్రియ, కె.పద్మలత, వై.ఉషశ్రీ, తదితరులు పాల్గొన్నారు.

## రాజముద్రతో కూడిన పాస్‌పుస్తకాల పంపిణీ



సంతకవిటి, మే 5 ప్రభాతవార్త : మాజీ మంత్రి రాజాం నియోజకవర్గ ఎమ్మెల్యే కోండ్రు మురళీ మోహన్, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి, తూర్పు కాపు కార్పొరేషన్ మాజీ చైర్మన్ కొల్ల అప్పలనాయుడు ఆదేశాల మేరకు మంగళవారం కృష్ణవలస గ్రామంలో కృష్ణవలస పంచాయతీ టీడీపీ నాయకులు, మండల ఆర్ఎస్‌డిటి జి.జయబాబు, విఆర్ఓ శ్రీనివాసరావుతో కలిసి రైతులకు పట్టాదారు పాస్ పుస్తకాలు పంపిణీ చేసారు. కిక్కర సూర్యా రావు పాలిన అప్పన్న వంకల రంగన్న ఆలబాను అప్పలనాయుడు మట్ట పాపరావు పాలిన సింహాచలం అర్జున్‌రావు, మద్దడ రాంబాబు ఎల్లంకి వన్నరి, పంచాయతీ టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

## విశాఖ రైల్వే జోన్ గెజిట్ విడుదలపై అచ్చెన్న హర్షం



కోటబొమ్మాళి, మే 5 ప్రభాతవార్త : విశాఖ రైల్వేజోన్ ఏర్పాటుపై కేంద్ర ప్రభుత్వం గెజిట్ నోటిఫికేషన్ ఇవ్వడంతో ఉత్తరాంధ్రుల కలలను కూటమి ప్రభుత్వం నెరవేర్చిందని వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు తెలిపారు. ఈ మేరకు ఓ ప్రకటన విడుదల చేశారు. దక్షిణ మధ్య రైల్వే, తూర్పు కోస్తా రైల్వే నుంచి కొన్ని ప్రాంతాలను కలిపి దక్షిణ కోస్తా రైల్వే గెజిట్ విడుదల చేయడంతో ఈ ప్రాంత వాసులకు ఎంతో ఉపయోగం కానుందని అన్నారు. ఆ రోజు ఎన్నికల హామీలను నిలుపుకునే ప్రయత్నంలో, గత ప్రభుత్వం చేయని విధంగా, చేయలేని విధంగా కూటమి ప్రభుత్వం పనిచేసి, కేంద్ర ప్రభుత్వం పై ఒత్తిడి పెంచి అనుకున్నది సాధించిందని హర్షం తెలిపారు. విధాన సంబంధ నిర్ణయాలలో భాగంగా పలాస ఇచ్ఛాపురం సెక్షన్‌ను విశాఖ డివిజన్‌కు బదిలీ చేయడం, ఇచ్ఛాపురం దువ్వాడ విజయనగరం సెక్షన్‌ను విశాఖ డివిజన్‌కు బదిలీ చేయడం, నౌపడ, పర్లాకిమిడి, బొబ్బిలి, సాలూరు సెక్షన్లను విశాఖ డివిజన్‌కు బదిలీ చేయడం, సింహాచలం వడ్లపూడి, విశాఖ జగ్గయ్యాపాలెం విశాఖ డివిజన్‌కు కలుపుతూ విలీనం చేయడం బాగుందని అభిప్రాయపడ్డారు. కోరాపుట్ కిరండోల్ లైన్‌ను విశాఖ, రాయగడ డివిజన్లకు సంయుక్తంగా కేటాయించడం, రాయగడ నుంచి విడదీసి విశాఖ డివిజన్ (463 కిలోమీటర్ల మేరకు) కు కలుపుతూ దక్షిణ కోస్తాలో విలీనం చేయడం కూడా బాగుందని తెలిపారు. ఆరిలోవలో దక్షిణ కోస్తా రైల్వే శాశ్వత కార్యాలయ నిర్మాణానికి గ్రీన్ సిగ్నల్ ఇవ్వడం ఎంతో మంచి పరిణామం అని పేర్కొన్నారు. వీఎంఆర్డీఏ డెక్‌లోని రెండు అంతస్తుల్లో దక్షిణ కోస్తా రైల్వే జీఎం తాత్కాలిక కార్యాలయం జూన్ 1 నుంచి కార్యకలాపాలు ప్రారంభించడానికి రంగం సిద్ధం అవుతున్న నేపథ్యంలో సంబంధిత కార్యవర్గానికి తాను శుభాకాంక్షలు చెబుతున్నానని అన్నారు. వెనుకబడిన ప్రాంతంపై మరింత శ్రద్ధ వహించిన కేంద్రానికి కృతజ్ఞతలు తెలిపారు. ఇందుకు ఎంతో కృషి చేసిన కేంద్ర మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడును అభినందించారు.

6 -5Pg9th cheli.qxd:6 -5Pg9th cheli.qxd 1/1/02 6:41 AM Page 1



# పని పాటల్నుంచి పాలనా సభకు..!



**నాలుగిళ్లల్లో పని చేసుకుని పొట్టపోసుకునే ఒకామె ఇప్పుడు ఎన్నికల్లో గెలిచి పాలనాసభకు వెళ్తోంది. ఏ రాజకీయానికీ అర్థం, పురుషార్థం ఏమీ తెలియని ఒక సామాన్య పనిమనిషి శాసనసభకు నేనెందుకు వెళ్లకూడదు.. అని పట్టుదలతో తపనతో ముందడుగు వేసింది.** రాజకీయాల్లో తొలి అడుగు బూత్‌స్థాయి కార్యకర్తగా పనిచేసింది. ప్రజా ప్రయోజనకర నాలుగు అంశాల మీద అవగాహన ఉన్న ఆమెను భారతీయ జనతాపార్టీ 2021లోనే ఆమెకు సీటిచ్చి పోటీ చేయించింది. అయినా పట్టువిడవకుండా ఈ సారీ పశ్చిమ బెంగాల్ గుస్కార మునిసిపాలిటి నివాసి కలితామాఝీ ఔస్‌గ్రామ్ నియోజకవర్గం అభ్యర్థిగా పోటీ చేసారు.

### కలలు నిజమైన వేళ !

కలితామాఝీ 37 ఏళ్ల వయసు. భర్త సుబ్రతా రోజువారీ కూలీ. ఇంటి పనుల జీతంతో ఆమె, రోజు వారీ కూలి డబ్బులతో ఆమె భర్త తెచ్చే డబ్బును పొదుపుగా వాడుకుంటూ కలితా ఇల్లు నడిపేది. ఏ రోజూ పనికి బద్ధకించేదికాదు. నాలుగిళ్లలో పనిచేసినా నెలకు ఆమె సంపాదన రూ.4500 మాత్రమే. అయినా ఎంతో సంతోషపడేది కొంత కూడబెట్టింది కూడా పశ్చిమ బెంగాల్‌లోని ఆస్‌గ్రామ్ నియోజకవర్గ శాసనసభ్యురాలిగా 12 వేలపై చిలుకు ఓట్లతో గెలుపొందింది. మహిళగా రాజకీయాల్లోకి రావడం అంత సులభం కాదు. ముఖ్యంగా దిగువ వర్గానికి చెందిన మహిళ అయితే మరింత కష్టం. విమర్శలు, అనుమానాలు, అపహాస్యం... అన్నీ ఎదురయినప్పటికీ, ఆమె వెనక్కి తగ్గలేదు. ధైర్యంతో అడుగులు వేసింది. స్థితిగతులు ఎలా ఉన్నా, సంకల్పం ఉంటే ఒక సాధారణ మహిళ కూడా సమాజాన్ని ప్రభావితం చేయగలదు. ఆమె ప్రయాణం ప్రతి మహిళకు ప్రేరణ. ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగితే, గమ్యం దూరం కాదు. ఇది మహిళా సాధికారత, ఆత్మవిశ్వాసం, కష్టపడే తత్వం కలిసిన ప్రేరణాత్మక గాథ. పగలు ఇంటింటికీ వెళ్లి పనులు చేసే కుటుంబాన్ని పోషించడానికి ఎన్నో కష్టాలు పడింది. ఆర్థిక ఇబ్బందులు, సమాజంలో తక్కువగా చూసే దృష్టి ఇవన్నీ ఆమె రోజువారీ జీవితంలో భాగమే. మొదటగా ఆమె తన ప్రాంతంలోని మహిళల సమస్యలను వినడం ప్రారంభించింది. తాగునీరు, ఆరోగ్యం, పిల్లల విద్య. ఈ మూడు అంశాలు ఆమెకు ముఖ్యంగా కనిపించాయి. తన పరిస్థితి ఎలా ఉన్నా, ఇతరులకు తోడుగా నిలవాలని ఆమె నిర్ణయించుకుంది. ఆ ఆలోచనే ఆమెను ప్రజా సేవ వైపు నడిపించింది. చివరకు, ఆమె విజయం సాధించింది. శాసనసభలో ఆమె స్వరం అనుభవాల ప్రతిధ్వనిలా సాగాలని కోరుకుందాం.!

**చిట్కా:**
- సాంబారు తెర్లెటప్పుడు కొద్దిగా నిమ్మరసంచేసిన సాంబారు రుచిగా ఉంటుంది.
- లెదర్ వస్తువులు మురికి పట్టివుంటే నిమ్మబద్దతో రుద్దండి.
- మునగాకు నూరి కురుపులకు కడితే తగ్గుతాయి
- స్త్రీలు దుస్తులను కొనేటప్పుడు కుటుంబసభ్యులను దృష్టిలో వుంచుకొని కొనాలి

# డిజిటల్ మైండ్‌ఫుల్‌నెస్



డిజిటల్ మైండ్‌ఫుల్‌నెస్. అంటే తెలుసా ?పనిపై శ్రద్ధ ఉంచడం.. తరచూ మనల్ని డిస్టర్బ్ చేసే ఫోన్ మాయంలో పడకుండా ఉండడం.. మొబైల్‌లో వచ్చే ప్రతి దానికీ ప్రతిస్పందిస్తూ ఉండే ఉద్యోగులు.. ఒత్తిడి ఆందోళన, వ్యసనాలు.. లాంటి వాటి బారిన పడ్డారట. యూనివర్సిటీ ఆఫ్ నాటింగ్‌హామ్ చాలా మంది ఉద్యోగులపై చేసిన పరిశోధనలో ఈ విష యాలు వెల్లడ య్యాయి. అందుకే ఈ పరిస్థితిని అధిగమించా లంటే డిజిటల్ మైండ్‌ఫుల్‌నెస్ పాటించాలి. స్క్రీన్ టైమ్‌ను ట్రాక్ చేస్తుం డడం, నోటిఫికేషన్స్ ను తీసేయ డం, ఫోన్‌ను నాట్ డిస్టర్బ్‌మోడ్‌లో ఉంచుకుని పనిచేయడం వంటివి చేయాలి. వారానికి ఒక రోజైనా ఫోను వాడకుండా ఉండడానికి ప్రయత్నించాలి. ఏడాదికి ఒకసారైనా వారం పాటు మొబైల్‌ను ఉపయోగించకుండా ఉండాలి. అప్పుడే శారీరకంగానూ, మానసికంగానూ ఆరోగ్యంగా ఉండగలం.

# వేసవి సమస్యలకు చెక్ ..



చెమట, డీ హైడ్రేషన్.. వేసవిలో ఈ సమస్యలు తప్పవు. ఇక వీటికి తోడు ట్యాన్, సన్‌బర్న్, చెమట కాయలు.. ఇలాంటి సమస్యల జాబితాకు అంతుండదు. మరి వీటికి పరిష్కారం.

**పుచ్చకాయతో** గుజ్జు లేదా రసాన్ని సమస్య ఉన్న ప్రాంతంలో అప్లై చేసి కాసేపు ఆరనిచ్చి తర్వాత నీటితో శుభ్రం చేసుకోవాలి.

**కలబందతో..** సమస్య ఉన్న ప్రాంతంలో కలబంద గుజ్జుని నేరుగా అప్లై చేసి 15 నుంచి 20 నిమిషాల పాటు ఆరనివ్వాలి. తర్వాత రోజ్‌వాటర్‌తో కాసేపు మృదువుగా రుద్దుకోవాలి. అనంతరం చల్లని నీళ్లతో శుభ్రం చేసుకోవాలి. ఇలా రోజుకి రెండుసార్లు చొప్పున వారం రోజులపాటు క్రమం తప్పకుండా చేయడం ద్వారా చెమటకాయలు, సన్‌బర్న్.. వంటివి సునాయాసంగా తగ్గుముఖం పడతాయి. అలాగే ట్యానింగ్ సమస్య నుంచి కూడా విముక్తి లభిస్తుంది.

**ఈ ప్యాక్‌లు కూడా..** సమస్య ఉన్న ప్రాంతంలో తేనె రాసి కాసేపు ఆరనిచ్చి శుభ్రం చేసుకోవాలి. గుప్పెడు వేపాకులు తీసుకొని తగినన్ని నీళ్లు జత చేసి మెత్తని పేస్ట్‌లా చేసుకోవాలి. ఈ మిశ్రమన్నా సమస్య ఉన్న ప్రాంతంలో అప్లై చేసి కాసేపు ఆరనిచ్చి చల్లని నీటితో శుభ్రం చేయాలి. రోజ్‌వాటర్‌లో ముంచిన దూదితో సమస్య ఉన్న ప్రాంతంలో రోజుకి 2 లేదా 3 సార్లు మృదువుగా రుద్దుకోవాలి.కర్పూరాన్ని పౌడర్‌గా చేసి అందులో కాస్త వేప ఆకు వేసి బాగా మిక్స్ చేయాలి. ఈ మిశ్రాన్ని సమస్య ఉన్న ప్రాంతంలో అప్లై చేసి 3 నుంచి 5 నిమిషాల పాటు ఆరనిచ్చి తర్వాత కడిగేసుకోవాలి. ఈ చిట్కాలన్నీ వేసవిలో ఎదురయ్యే చర్మ సంబంధిత సమస్యలకు సులభంగా చెక్ పెట్టడమే కాదు.. చర్మాన్ని తాజాగా, ఆరోగ్యంగా ఉండేలా చేస్తాయి. ఎండాకాలంలో ఈ చిట్కాలు పాటించడంతో పాటు వీలైనంత ఎక్కువ మొత్తంలోనీళ్లు తాగడం ద్వారా డీహైడ్రేషన్ సమస్య నుంచి కూడా విముక్తి పొందచ్చు. చర్మం తాజాగా, ఆరోగ్యంగా మెరిసేలా చేయచ్చు.

**టీ ట్రీ ఆయిల్‌తో...** వేసవిలో తలెత్తే చర్మ సంబంధిత సమస్యలు తగ్గుముఖం పట్టేందుకు సమర్థంగా ఉపకరించే వాటిలో టీ ట్రీ ఆయిల్ కూడా ఒకటి. చెమటకాయలు ఎక్కువగా వచ్చి



ఎర్రగా మారినప్పుడు, మంట, దురద వంటివి అధికంగా ఉన్నప్పుడు టీ ట్రీ ఆయిల్‌లో ముంచిన దూదితో వాటిపై మృదువుగా అద్దుకోవడం వల్ల కాస్త ఉపశమనం లభించే అవకాశా లుంటాయి. అలాగే దీనిని ఉపయోగిం చడం ద్వారా సన్బర్న్, ట్యానింగ్.. వంటి సమస్యల నుంచి కూడా ఉపశమనం పొందచ్చు.

# మెంతాకు చక్రాల రొట్టె



**కావలసినవి:**
మెంతికూర: కప్పుగోధుమ పిండి: కప్పు, జీలకర్ర, ధనియాల పొడి: స్పూనుకారం: అరస్పూను నూనె: రెండు స్పూన్లు ఉప్పు: తగినంత

**తయారీ :** మెంతి ఆకును బాగా కడిగి సన్నగా తరిగి పక్కకు పెట్టుకోవాలి. గోధుమ పిండిలో కాస్త ఉప్పు వేసి కొద్దిగా నూనె కూడా జోడించి పిండి కలుపుకొని పెద్ద రొట్టెలాగా పల్చగా ఒత్తుకోవాలి. దాని మీద మళ్లీ నూనె లేదా ఇష్టముంటే నెయ్యి రాసుకోవాలి. ఇప్పుడు రొట్టె మీద జీలకర్రధనియాల పొడి, ఉప్పు, కారం, ఇందాక తరిగి పెట్టుకున్న మెంతి ఆకులను రొట్టె అంతా విస్తరించేలా సమంగా చల్లాలి. చేత్తో కాస్త అదిమి, రొట్టెను గుండ్రంగా గొట్టంలాగా మలచాలి. ఇప్పుడు దాన్ని రెండంగుళాల ముక్కలుగా కత్తిరించుకోవాలి. వాటన్నింటినీ మళ్లీ గుండ్రంగా చిన్న చిన్న రొట్టెల్లా ఒత్తుకొని, పెనం మీద కాల్చుకుంటే పొరలు పొరలుగా ఉండే మెంతి ఆకు చక్రాల రొట్టె సిద్ధమైనట్టే! దీన్ని పైన్ ఆపిల్ పచ్చడితో తింటే రుచి అదిరిపోతుంది. ఇందుకోసం పైనాపిల్‌ను సన్నని ముక్కలుగా తరుగుకొని, ఇంగువ పోపు పెట్టుకోవాలి. మగ్గాక కాస్త చింతపండు రసం, బెల్లంముక్క, రవ్వంత సాంబార్ పొడి కలిపి మగ్గనిస్తే రొట్టెలతో తినేందుకు బాగుంటుంది.

# శంఖం

సాగరాన్ని అమృతం కోసం మథించిన సవ ంయంలో శ్రీలక్ష్మీదేవితో చంద్రుడు, కామధేనువు, కల్పవృక్షం, శంఖం ఆవిర్భవించాయి. వైకుంఠనాథుడైన శ్రీ మహా విష్ణువు పాంచజన్యం అనే శంఖవును ధరించాడు. అందుకనే శంఖానికి పవిత్రత చేకూరింది. లక్ష్మీదేవితో పాటు జన్మించినందున ఆమె రూపమని కొలు స్తారు. శంఖం నుంచి వెలువడే శబ్దం అనేక రుగ్మతలను నివారిస్తుంది. కురుక్షేత్ర యుద్ధంలో అర్జున రథసారథిగా జగన్నాటక సూత్రధారియైన శ్రీకృష్ణుడు పాంచజన్యాన్ని పూరించగా ధనంజయుడు దేవదత్తం అనే శంఖాన్ని పూరిస్తాడు. అలాగే పాండవ అగ్రజుడైన ధర్మరాజు అనంత విజయం అనే శంఖాన్ని భీముడు, నకులుడు సఘోషం, సహదేవుడు మణిపుష్పకం అనే శంఖాలు పూరించారు. శంఖం ఆవిర్భావానికి సంబంధించి బ్రహ్మవైర్త పురాణంలో మరో కథ ఉంది. శంఖచూడుడనే రాక్షసుడు బ్రహ్మ అనుగ్రహంతో కృష్ణకవచాన్ని పొందాడు. తర్వాత స్వర్గంపై దండెత్తగా ఇంద్రుడు ఆ శంకరుడిని శరణుకోరాడు. శంఖచూడుడిని నిర్మూలించేందుకు విష్ణుమూర్తి సాయాన్ని పరమేశ్వరుడు కోరాడు. దీంతో విష్ణువు బ్రాహ్మణ రూపంలో శంఖచూడుని అభిమానాన్ని పొంది కృష్ణకవచ ఉపదేశం పొందాడు. తరువాత శివుడు ఆ రాక్షసున్ని సంహరించాడు. అతని దేహం సముద్రంలో పడిపోగా ఆయన సతీమని తులసి తన పాతివ్రత్య మహిమతో శంఖంగా మార్చిందని తెలుస్తోంది. శంఖంలో పోసిన నీరు కొద్ది గంటల తరువాత శక్తివతమైన నీరుగా మారుతుందని శాస్త్రాలు చెబుతున్నాయి. దీని వల్లనే శంఖంలో పోస్తేనే తీర్థం అన్న నానుడి వచ్చింది. శంఖాల్లో పలు రూపాలున్నాయి. దక్షిణభాగం తెరచివుంటే దోణావర్త శంఖం అంటారు. ఇది శ్రేష్టమైనదిగా భావిస్తారు. పూజామందిరంలో శంఖాన్ని కింద పెట్టకుండా పళ్లెంలో పెట్టాలి. శంఖం ఊదడం కూడా సాధన ద్వారానే అలవడుతుంది.

తెర

# 'టార్టాయిస్' చిత్రం షూటింగ్ పూర్తి



ఎస్ కె గోల్డెన్ ఆర్ట్స్, ప్రశ్విత ఎంటర్టైన్మెంట్, ఎన్‌విఎల్ క్రియేషన్స్ మరియు మధుపాల మహా మూవీస్ పతాకం పై రాజ్ తరుణ్, అమృత చౌదరి హీరో హీరోయిన్ గా శ్రీనివాస్అవసరాల ధన్య బాలకృష్ణ ముఖ్యపాత్రలో రిత్విక్‌కుమార్ దర్శకత్వంలో విజయ్‌చౌదరి, శశిధర్‌నల్ల, రామిశెట్టి రాంబాబు మధుపాల సురేష్ సంయుక్తంగా నిర్మిస్తున్న చిత్రం "టార్టాయిస్". ఈ చిత్రం షూటింగ్ పూర్తి చేసుకుని పోస్ట్ ప్రొడక్షన్ పనుల్లో బిజీగా ఉంది. ఈ చిత్రానికి అనూప్ రూబెన్స్ సంగీతం అందించారు. ఈ సందర్భంగా యూనిట్ సభ్యులు మాట్లాడుతూ "మా "టార్టాయిస్" చిత్రం చాలా కొత్తగా ఉంటుంది. చాలా డిఫరెంట్ కథ. రాజ్ తరుణ్ 25వ చిత్రంగా కెరీర్‌లో బెస్ట్ సినిమా అవుతుంది. శ్రీనివాస్ అవసరాల, ధన్య బాలకృష్ణ, హీరోయిన్ అమృత చౌదరి క్యారెక్టర్స్ చాలా బలంగా ఉంటాయి. కొత్త స్క్రీన్ ప్లేతో డిఫరెంట్ కథతో మంచి థ్రిల్లర్ చిత్రం ఇది. హీరోకి నిద్రలో నడిచే అలవాటు ఉంది, ఈ క్రమంలో తను ఒక అమ్మాయిని చంపేస్తాడు. తర్వాత ఏమి జరుగుతుంది అనే కాన్సెప్ట్‌తో ఈ చిత్రానికి చిత్రీకరించాం. షూటింగ్ అంత పూర్తి అయింది. పోస్ట్ ప్రొడక్షన్ పనులు పూర్తి చేసుకుని త్వరలోనే విడుదల చేస్తాం అని తెలిపారు

# 'ఇస్మార్ట్ బ్యూటీ' నభా నటేష్



నెమలిలా మెరిసిపోతున్న 'ఇస్మార్ట్ బ్యూటీ'.. నభా నటేష్ ఫోటోలు వైరల్! సోషల్ మీడియాలో ఎప్పుడూ యాక్టివ్‌గా ఉండే నభా నటేష్, తాజాగా తన లేటెస్ట్ ఫోటోషూట్‌తో నెటిజన్ల మనసు దోచుకుంటోంది. సోషల్ మీడియాలో ఎప్పుడూ యాక్టివ్‌గా ఉండే నభా నటేష్, తాజాగా తన లేటెస్ట్ ఫోటోషూట్‌తో నెటిజన్ల మనసు దోచుకుంటోంది. "కలలోంచి ఒక నెమలిలా నిద్రలేచాను" అంటూ ఆమె పెట్టిన క్యాప్షన్ ఇప్పుడు ఇంటర్నెట్‌లో తెగ వైరల్ అవుతోంది. గ్రీన్ కలర్ శారీలో నభా ఇస్మార్ట్ లుక్ చూసి అభిమానులు ఫిదా అయిపోతున్నారు. కేవలం గ్లామర్ మాత్రమే కాదు, చేతిలో ఉన్న భారీ ప్రాజెక్టులతో ఈ ఏడాది బాక్సాఫీస్ వద్ద గట్టిగా కొట్టేలా కనిపిస్తోంది ఈ కన్నడ కస్తూరి. ఆ విశేషాలు చూద్దాం.. ఆలివ్ గ్రీన్ శారీలో మెరిసిన అందం: నభా నటేష్ ఈ ఫోటోషూట్ కోసం ప్రముఖ బ్రాండ్ 'సుత'కి చెందిన ఆలివ్ గ్రీన్ మల్మల్ కాటన్ శారీని ఎంచుకుంది. ఈ చీరపై ఉన్న మెరిసే సీక్విన్స్, పల్లుకు ఉన్న ట్రెడిషనల్ టాసెల్స్ ఆమెకు ఒక క్లాసిక్ లుక్‌ని ఇచ్చాయి. ప్రముఖ స్టైలిస్ట్ మనోజు గొల్లపూడి డిజైన్ చేసిన ఈ అవుట్‌ఫిట్‌లో నభా నిజంగానే ఒకగ్రీన్ నెమలిలా మెరిసిపోతోంది. సింపుల్ మేకప్, ఆకర్షణీయ మైన కళ్లతో నభా ఇస్తున్న పోజులు కుర్రకారుకు నిద్ర లేకుండా చేస్తున్నాయి. బ్యూటీ మాత్రం వెనక్కి తగ్గడం లేదు. ప్రస్తుతం తన కెరీర్‌పై పూర్తి ఫోకస్ పెట్టిన నభా, బ్యాక్ టు బ్యాక్ రెండు పెద్ద సినిమాలతో ప్రేక్షకుల ముందుకు రావడానికి సిద్ధమవుతోంది. రాబోయే చిత్రాలు: నభా నటేష్ రాబోయే చిత్రాలు చూస్తుంటే ఆమె రూట్ మార్చినట్లు అనిపిస్తోంది. 'స్వయంభు' సినిమాలో ఆమె ఖిసుందరవల్లిఖి అనే హుందాతనమైన యువరాణి పాత్రలో కనిపించబోతోంది. దీనికోసం ఆమె ప్రత్యేకంగా శిక్షణ కూడా తీసుకుందట. అలాగే ఖినాగబంధంఖి అనే సినిమాలో 'పార్వతి' అనే చాలా పవర్‌ఫుల్ క్యారెక్టర్‌ను పోషిస్తోంది.

# ' డైరెక్టర్స్ డే' కు మోహన్ బాబు పదిహేను లక్షల విరాళం





పదిహేను లక్షలు ఆర్థిక విరాళాన్ని అందిస్తున్నాను. టిఎఫ్‌డిఎ నిర్వహించిన డైరెక్టర్స్ డే కార్య క్రమంలో మోహన్‌బాబు..దర్శకరత్న దాసరి నారాయణరావు పుట్టిన రోజు (మే 4)ని డైరెక్టర్స్ డేగా తెలుగు ఫిల్మ్ డైరెక్టర్స్ అసోసి యేషన్ (టిఎఫ్‌డిఎ) నిర్వహిస్తున్న సంగతి తెలిసిందే. కలయిక ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్య క్రమానికి భారత చలన చిత్ర పరిశ్రమలకు చెందిన ప్రముఖులెంతో మంది హాజరయ్యారు. ఈ ఈవెంట్‌లో పలు భాషలకు చెందిన ప్రముఖ దర్శకులెందరినో సత్కరించారు. ఈ కార క్రమంలో.. మోహన్‌బాబు మాట్లాడుతూ.. .. తండ్రిలాంటి దాసరిలేరనే లోటు నాకు ఈ జీవితాంతం ఉంటుంది. ఓ సాధారణ వ్యక్తిని తీసుకు వచ్చి మోహన్‌బాబుగా మార్చారు. హిందీ చిత్ర దర్శకుడు బాల్కికి ఈ అవార్డుని ఇవ్వడం ఆనందంగా ఉంది. దర్శకుడు అనే పదానికి అర్థం చెప్పిన ఏకైక వ్యక్తి దాసరి. తెలుగు చలన చిత్ర పరిశ్రమలోని దర్శకులంతా కలిసి ఇలాంటి ఈవెంట్ నిర్వహిస్తుం డటం ఆనందంగా ఉంది. ఈ స్టేజ్ మీదున్న వారంతా గొప్ప దర్శకులే. ఇంత ఘనంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించిన ఆదిత్య బృందంకు హ్యాట్సాఫ్. ఈ కార్యక్రమాలు అవార్డుల్ని ఎంచుకున్న, ఇచ్చిన తీరు అద్భుతంగా ఉంది. మా యూనివర్సిటీలో అక్కయ్య పేరు మీద గోల్డ్ మెడల్స్ ఇస్తుంటాను. జయప్రద మాట్లాడుతూ.. .. గురువు దాసరి పుట్టిన రోజుని ఇలా సెలెబ్రేట్ చేయడం, ఇలాంటి కార్యక్రమానికి మమ్మల్ని పిలవడం ఆనందంగా ఉంది. దాసరి మాకు నటనలో అక్షరాభ్యాసం చేయించారు. బాల్కి మాట్లాడుతూ.. దాసరి గారి పుట్టిన రోజుని ఇలా సెలెబ్రేట్ చేస్తుండటం ఆనందంగా ఉంది. ఆదిత్య పిలిచిన వెంటనే ఈ కార్యక్రమానికి రావాలని అనుకున్నాను. ఎస్వీ కృష్ణా రెడ్డి మాట్లాడుతూ.. ఇక్కడ ఈ స్టేజ్ మీదున్న గొప్ప దర్శకుల్ని చూసి నేను ఎంతో మురిసిపోతోన్నాను...బాల్కి మాట్లాడుతూ.. .. దాసరి గారి పుట్టిన రోజుని ఇలా సెలెబ్రేట్ చేస్తుండటం ఆనందంగా ఉంది. ఆదిత్య గారు పిలిచిన వెంటనే ఈ కార్యక్రమానికి రావాలని అనుకున్నాను. ఇప్పుడు ఇండియాకి సెంటర్‌గా టాలీవుడ్ ఉంది.

# తివేండ్రంలో అల్లు అర్జున్ ఫ్యాన్స్ అసోసియేషన్



కేరళలో అల్లు అర్జున్ కు మంచి ఫ్యాన్ ఫాలోయింగ్ ఉంది. ఐకాన్ స్టార్ సినిమాలను మలయాళ ప్రేక్షకులు బాగా ఆదరిస్తుంటారు. ఈ నేపథ్యంలో కేరళ త్రివేండ్రంలో అల్లుఅర్జున్ ఫ్యాన్స్ అసోసియేషన్ సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో కేరళ స్టేట్, జిల్లా కమిటీ సభ్యులు పాల్గొన్నారు. కేరళ రాష్ట్ర అల్లు అర్జున్ ఫ్యాన్స్ అసోసియేషన్ అధ్యక్షుడి ఆధ్వర్యంలో ఈ మీటింగ్ జరిగింది. అసోసియేషన్ చేపట్టబోయే కార్యక్రమాలు భవిష్యత్ ప్రణాళికలపై ఈ కార్యక్రమంలో చర్చించారు. కేరళ అల్లు అర్జున్ ఫ్యాన్స్ స్టేట్ జనరల్ సెక్రటరీ ప్రభు సారథ్యంలో జరిగిన ఈ ఫ్యాన్స్ మీటింగ్‌లో అసోసియేషన్ ను మరింత బలపర్చడం, విస్తరించడం, రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న అభిమాను లకు చేరువకావడంపై డిస్కషన్స్ చేశారు. అల్లు అర్జున్ ఫ్యాన్స్ అసోసియేషన్ (ఏఏఎఫ్ఏ) దేశంలో అతిపెద్ద ఫ్యాన్స్ అసోసి యేషన్‌గా ఏర్పడింది. అన్ని ప్రాంతాల్లో ఏఏఎఫ్ఏ తమ కార్య క్రమాలను చేపడు తోంది. సౌత్ ఇండియాలో సమావేశా లను విజయ వంతంగా పూర్తి చేసిన అల్లుఅర్జున్ ఫ్యాన్స్ అసోసియేషన్ ఇకపై నార్త్ ఇండియా లోనూ తమ యాక్టివిటీస్ చేసేందుకు సిద్ధమవుతోంది. అల్లుఅర్జున్ ఫ్యాన్స్ అసోసియేషన్ జూన్ 4న సౌత్ ఇండియా లెవెల్ గ్రాండ్ మీటింగ్ ఏర్పాటు చేయబోతోంది.

# నాలుగు రోజుల్లో రూ. 4.8 కోట్ల 'ధనుష్ కర'



నాలుగు రోజుల్లో రూ. 4.8 కోట్ల గ్రాస్ కలెక్షన్స్ సాధించి సత్తాచాటిన 'ధనుష్ కర'. ధనుష్, మమితా బైజు జంటగా కుష్మిత గణేష్ సమర్పణలో డా.ఐషరి కె. గణేష్ నిర్మించిన చిత్రం`కర్త. కుష్మిత గణేష్ సమర్పణలో డా.ఇషారి కె. గణేష్ నిర్మించిన ఈ చిత్రానికి విఘ్నేశ్ రాజా దర్శకత్వం వహించారు. ఈ సినిమాను ఏప్రిల్ 30న తెలుగు రాష్ట్రాల్లో విఘ్నేశ్వర ఎంటర్‌టైన్‌మెంట్స్, ఆర్ స్టార్ లాజిస్టిక్స్ బ్యానర్ మీద సిహెచ్ సతీష్ కుమార్, రాజేష్ కుమార్ బొబ్బర రిలీజ్ చేశారు. రిలీజ్ రోజు నుంచి హిట్ టాక్ సొంతం చేసుకున్న ఈ సినిమా బాక్సాఫీస్ దగ్గర వసూళ్లతో దూసుకెళ్తోంది. నాలుగు రోజుల్లోనే సినిమా రూ.4.8 కోట్ల గ్రాస్ వసూళ్లను సాధించటం విశేషం.ఎప్పటికప్పుడు వైవిధ్యమైన చిత్రాల తో తనదైన స్పెషల్ ఇమేజ్ క్రియేట్ చేసుకున్న ధనుష్`కర్త సినిమాతో మరో విజయాన్ని సొంతం చేసుకున్నారు. మమితా బైజు బెస్ట్ పెర్ఫామెన్స్‌తో ఆడియెన్స్‌ను అలరించింది. దర్శకుడు కె.ఎస్. రవికుమార్ పాత్ర హృద్యంగా ఆకట్టుకుంటోంది. మన దేశంలో పంటలు పండించే రైతులు ఎన్నో సమస్యలను ఎదుర్కొంటున్నారు. అలాంటి వాటిలో ఓ సమస్యను ఇతివృత్తంగా చేసుకుని ఈ సినిమాను రూపొందించారు దర్శకుడు విఘ్నేశ్ రాజా. జివి.ప్రకాష్ కుమార్ సంగీతం, నేపథ్య సంగీతం, తేని ఈశ్వర్ సినిమాటోగ్రఫీ సినిమాకు మేజర్ హైలైట్స్‌గా నిలిచాయి. ధనుష్ కరసామి పాత్రలో ఒదిగిపోయిన తీరుకి ఆడియెన్స్ బ్రహ్మరథం పడుతున్నారు. గ్రిప్పింగ్, థ్రిల్లింగ్, హై ఇంటెన్సన్ స్క్రీన్ ప్లేతో ప్రేక్షకులు సినిమాను ఆసాంతం ఎంజాయ్ చేస్తున్నారు.

# 'గోదారి గట్టుపైన ' సూపర్ క్యూట్ ఫిల్మ్. : సుమంత్ ప్రభాస్



యంగ్ హీరో సుమంత్ ప్రభాస్ రూరల్ లవ్, ఫ్యామిలీ డ్రామా గోదారి గట్టుపైనతో అలరించబోతున్నారు. సుభాష్‌చంద్ర దర్శకత్వంలో రెడ్ పప్పెట్ ప్రొడక్షన్స్ నిర్మించింది. నిధి ప్రదీప్ ఈ చిత్రంలో కథా నాయికగా నటించగా, జగపతి బాబు కీలక పాత్రలో కనిపించ నున్నారు. టీజర్, ట్రైలర్ పాటలకు అద్భుతమైన స్పందన వచ్చింది. ఈ చిత్రం మే8న వరల్డ్‌వైడ్ రిలీజ్ కానుంది.

**ప్రమోషన్స్ చాలా 'కూల్' గా చేస్తున్నారు.. రిలీజ్ కోసం ఎంత కూల్‌గా ఉన్నారు?**
నేను అయితే కూల్‌గా లేను (నవ్వుతూ). మూడేళ్ల తర్వాత నా నుంచి సినిమా వస్తుంది. తొలి సినిమా మేము ఫేమస్‌కి కూడా ఇంతే అగ్రెసివ్‌గా ప్రమోషన్స్ చేశాం. మూడేళ్ల తర్వాత సినిమా వస్తుండటంతో ఇది కూడా నాకు తొలి సినిమాలానే ఉంది. ఆడియన్స్ దగ్గరకు రీచ్ కావాలంటే ప్రమోషన్స్ వినూత్నంగా ఉండాలి.

**యాస విషయంలో ఎలాంటి జాగ్రత్తలు తీసుకున్నారు?** నేను పుట్టి పెరిగింది తెలంగాణలో. గోదారి యాస కోసం దాదాపు నాలుగు నెలలు రిహార్సల్స్ చేశాను. అక్కడ పుట్టి పెరిగిన వారు విన్నప్పుడు ఖచ్చితంగా మనలాగే మాట్లాడుతున్నాడనే ఫీలింగ్ రావాలని ప్రయత్నించాను.

**ఈ కథ అంగీకరించడానికి కారణం?** మేము ఫేమస్ తర్వాత చాలా కథలు విన్నాను. కానీ మంచి కథ కోసం వెతుకుతుంటే కొంత ఒత్తిడి పెరిగేది. అప్పుడు కథని, ఎమోషన్స్ కొత్తగా చెప్పే ఫిల్మ్ మేకర్ కోసం వెతుకుతున్నప్పుడు సుభాష్ గారు కలిశారు. ఆయన ఇప్పటికే వంద షార్ట్ ఫిలిమ్స్ చేశారు. ఆయన షార్ట్ ఫిలిమ్స్ సినిమా స్టయిల్‌లోనే తీసేవారు. ఆయన చెప్పిన కథ నాకు చాలా నచ్చింది. గోదారి నేపథ్య కథ అంటే నాకు ఛాలెంజ్‌గా అనిపించింది. నటనకు మంచి స్కోప్ దొరికింది.

**ఇందులో మీ క్యారెక్టర్ గురించి?**ఆటో డ్రైవర్ అంటే సాధారణంగా మాస్ క్యారెక్టర్‌గా చూపిస్తారు. కానీ ఆటో డ్రైవర్లు చాలా ఇన్నోసెంట్, క్యూట్‌గా కూడా ఉంటారు. ఇందులో నా క్యారెక్టర్ ఫ్రెండ్స్, ఫ్యామిలీకి విలువ ఇచ్చే పాత్ర. చాలా మంచి క్యారెక్టర్. కోసం ప్రత్యేకంగా ప్రాక్టీస్ చేశాను. ఫన్, ఎమోషన్స్ అన్నీ ఉంటాయి. అన్ని క్యారెక్టర్స్ చాలా బాగా రాసుకున్నారు.

**మీరు కూడా డైరెక్టర్ కదా.. సలహాలు ఇచ్చేవారా?**లేదు. సుభాష్ గారు చాలా కష్టపడి ఈ కథను పర్ఫెక్ట్‌గా రాశారు. ఆయన స్టయిల్‌లోనే ప్రెజెంట్ చేయాలని అనుకున్నారు. కథ వినగానే ఆయనకు పూర్తిగా సరెండర్ అయ్యాను.

## ప్రభుత్వ పాఠశాల విద్యార్థుల ప్రతిభ .. ఎమ్మెల్యే సన్మానం



బొబ్బిలి, మే 5 ప్రభాతవార్త : నియోజకవర్గంలో ప్రభుత్వ పాఠశాలలో చదువుతూ 10వ తరగతి పరీక్షల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ఎమ్మెల్యే ఆర్ వి ఎస్ కే రంగారావు సత్కరించారు. 580 పైన మార్కుల సాధించిన 27 మంది విద్యార్థులను వారి తల్లిదండ్రులను డీఈవో డిప్యూటీ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే ఘనంగా సత్కరించారు. ప్రభుత్వ పాఠశాలలో చదివి అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు తల్లిదండ్రులకు తెలియజేస్తూ విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ఎంతో కృషి చేస్తున్నారని అభ్యున్నత ఆలోచన అనుగుణంగా విద్యా వ్యవస్థను సంస్కరణ తీసుకొచ్చామని దాని ఫలితమే విద్యార్థుల పరీక్షా ఫలితాలు అన్నారు 58.0 పైబడిన 27 మంది 54 224 మంది విద్యార్థులు కు సన్మానించారు. నియోజకవర్గాన్ని విద్యారంగంలో అగ్రగామిగా నిలిపినందుకు కృషి చేస్తున్నానని ప్రభుత్వం తరపున ఎలాంటి సహకార కావాలన్న చేయిస్తానని ఆయన అన్నారు అనంతరం అక్కడ ఏర్పాటు చేసిన భోజనంలో స్వయంగా విద్యార్థులకు భోజనం వడ్డించి ఆనందపరిచారు. డీఈవో మాణిక్యం నాయుడు డిప్యూటీఓ కేఎం రావు 4 మండలాల ఎంఈఓలు హెడ్మాస్టర్లు బొబ్బిలి పట్టణ టిడిపి అధ్యక్షులు శ్రీనివాసరావు పాల్గొన్నారు.

## జిల్లాలో ప్రాజెక్టులకు భూసేకరణ వేగవంతం చేయండి : కలెక్టర్



విజయనగరం, మే 5 : ప్రభాతవార్త. జిల్లాలో వివిధ ప్రాజెక్టుల నిర్మాణాలకు చేపట్టిన భూసేకరణ ప్రక్రియను త్వరగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ఎస్. రాంసుందర్ రెడ్డి రెవెన్యూ అధికారులను ఆదేశించారు. వివిధ ప్రాజెక్టులకు భూసేకరణకు సంబంధించి కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ మందిరంలో వివిధ శాఖల అధికారులతో మంగళవారం సమీక్షా సమావేశాన్ని నిర్వహించార తారకరామ తీర్థ సాగర్, తోటపల్లి ప్రాజెక్టులు, జాతీయ రహదారులు, మూడో రైల్వే లైన్, కొత్తవలస విజయనగరం నాలుగో రైల్వేలైన్, ఉత్తరాంధ్ర సుజల స్రవంతి తదితర ప్రాజెక్టుల భూసేకరణపై సమీక్షించారు. ప్రాజెక్టుల వారీగా పనుల ప్రస్తుత పరిస్థితిని సమీక్ష చేశారు. వివిధ దశలలో గల భూ సేకరణ ప్రక్రియలను నిర్ణీత గడువు లోగా పూర్తిచేసి, ప్రాజెక్టులు త్వరగా పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సెంట్రల్ ట్రైబల్ యూనివర్సిటీ సంబంధించిన ఇంకనూ సమకూర్చవలసిన భూ సేకరణ పై సమీక్షించారు. ప్రత్యేకంగా రైతులతో సమన్వయం పెంచి, వారికి సరైన పరిహారం అందేలా చూడాలని, సమస్యలు తలెత్తిన చోట తక్షణమే పరిష్కరించేందుకు సంబంధిత అధికారులు కృషి చేయాలని ఆదేశించారు. అలాగే, భూసేకరణకు సంబంధించిన అన్ని దశలను సమయపాలనతో పూర్తి చేసి ప్రాజెక్టులను వేగంగా అమలు చేయాలని చెప్పారు. భూ సేకరణ పూర్తయిన వాటికి బిల్లులను వెంటనే అప్లోడ్ చేయాలని తెలిపారు. అవార్డుకు సిద్ధంగా ఉన్నవాటికి అవార్డ్స్ పాస్ చేయాలన్నారు. భూసేకరణ పనులన్నింటికి ప్రాధాన్యత నిచ్చి పూర్తి చేయాలన్నార సమావేశంలో జాయింట్ కలెక్టర్ సేధు మాధవన్, ఇంచార్జ్ డిఆర్ఓ ఇ.మురళి, ఆర్డిఓ సుధా సాగర్ , ఎస్డిసిలు, ఆర్ అండ్ బి ఈ ఈ, ఇరిగేషన్, జాతీయ రహదారులు, రైల్వే అధికారులు, తహసీల్దార్లు, మున్సిపల్ కమిషనర్లు ఎల్పి యూనిట్ల డిటిలు పాల్గొన్నారు.

## ఘనంగా మెట్టవలస గ్రామదేవత పండుగ



బొబ్బిలి మే 5 ప్రభాతవార్త: మెట్టవలస గ్రామంలో శ్రీ దేశ తల్లి మెట్టమ్మ తల్లి బంగా రమ్మ తల్లి రథోత్సవం ఘనంగా నిర్వహించారు. మాజీ సర్పంచ్ పువ్వల మాధవరావు ఆధ్వర్యంలో అమ్మవారి పండుగ ఘనంగా మేళతాళాలతో ఊరేగింపు కొనసాగించారు. అమ్మవారు ఉత్సవాన్ని చూడడానికి జిల్లా మినిస్టర్ కొండపల్లి శ్రీనివాసరావు. మాజీ ఎంపీ బెల్లాన శ్రీనివాసరావు. మాజీ ఎంపీ బొత్స ఝాన్సీ రాణి. బొబ్బిలి మాజీ ఎమ్మెల్యే వెంకట చినప్పల నాయుడు. జిల్లా పార్టీ కార్యదర్శి ఎస్ వేణుగోపాల్ నాయుడు. మాజీ మండల ప్రెసిడెంట్ ఎస్ లక్ష్మి తదితరులు వచ్చి అమ్మవారిని దర్శించుకున్నారు. బొబ్బిలి ఎమ్మెల్యే ఆర్వి ఎస్ కే రంగారావు ప్రత్యేక పూజలు చేసి అమ్మవారి కృప అందుకున్నారు జిల్లా పరిషత్ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు అమ్మవారిని దర్శించుకున్నారు. కార్యక్రమంలో రేలారే రేలారే సత్య హరిచంద్ర డాన్స్ బేబీ డాన్స్ బాలు రైడర్స్ ఈవెంట్ నిర్వహించారు.

## పెదపెంకిలో ఆరోగ్య సర్వే



బలిజిపేట, మే 5, ప్రభాతవార్త: పెదపెంకి గ్రామంలో ఆరోగ్య సర్వేని మంగళవారం నాడు జిల్లా ఇమ్మ్యూనైజేషన్ అధికారి ప్రోగ్రాం అధికారి వై. విజయ్మోహన్ ప్రారంభించారు. ఈ సర్వే లో బీపీ షుగర్ హిమోగ్లోబిన్ పరీక్షలు చేసి ఎవరికీ భోధ వ్యాధి ఉందా? టీబీ కాన్సర్ ఉందా లేదా? అని కనుక్కొని పీహెచ్సి కి తెలియజేయాలి అని అయన తెలిపారు. అలాగే మోర్బిడిటీ మేనేజ్మెంట్ టబ్‌లు జగ్‌లు తువ్వాలు సబ్బులు పంపిణి త్వరలో జరగనున్నట్లు ఆయన చెప్పారు.అనంతరం బలిజిపేటలో జరిగే ఆశా సమావేశం నకు హాజరు అయ్యారు. ఈ సమావేశం లో 12 ప్రాణంతక వ్యాధులు గురించి ఆశా లకు అవగాహనా కల్పించారు. హెచ్ పి వి వాక్సిన్ ఆవశ్యకత గురించి తెలియజేసారు. సమావేశంలో వైద్య అధికారులు డాక్టర్ మాధురి డాక్టర్ లిఖిత వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## టిడ్కో ఇల్లు డిపాజిట్‌దారులకు శుభవార్త : కమిషనర్



సాలూరు, మే 5, ప్రభాతవార్త : సాలూరు మున్సిపాలిటీ పరిధి చంద్రంపేట సమీపంలో టిడ్కోఇల్లు కోసం డిపాజిట్ చేసిన వారు ఇల్లు సాంక్షన్ కాక అలాగే డబ్బులు తిరిగిరాక ఎన్నో ఏళ్లుగా ఎదురుచూస్తున్నారు.అలాంటి వారికి కమీషనర్ టిటిరత్నకుమార్ శుభవార్త చెప్పారు.మంగళవారం ఆయన వివరాలు ప్రకారం టిడ్కోగృహాలు కోసం1248 మంది ఫ్లాట్ విస్తీర్ణం బట్టి 500 ఇంకా 12,500 వేలు అలాగే 25వేలు డీడీల రూపంలో డిపాజిట్ చేశారన్నారు.అలాగే నాలుగు బ్లాకులు థర్డ్ ఫ్లోర్,గ్రౌండ్ ఫ్లోర్ ఇంకా బేస్మెంట్ లెవిల్ లో ఆగిపోవడంతో డిపాజిట్ కట్టిన వారిలో 192 మందికి ఇల్లు రాలేదన్నారు.అంతేకాకుండా 1056 టిడ్కోఇల్లు పూర్తికాగా అందులో 980 లబ్ధిదారులకు ఇల్లపట్టాలు ఇవ్వడం జరిగిందని క్లారిటీ ఇచ్చారు.అయితే డిపాజిట్ చేసిన ఇంకా ఇల్లు సాంక్షన్ కాని 212 మందికి 26లక్షల 67వేల 848 ఎమౌంట్ ప్రభుత్వం జారీ (రిటన్) చేసిందన్నారు.అలాగే తదుపరి ఆదేశాలతో డిపాజిట్ దారులకు వారి వ్యక్తిగత ఎకౌంట్లో డబ్బులు పడతాయని స్పష్టం చేశారు.

## ఉపాధి హామీ పథక శ్రామికుల ఇక్కట్లు.. కనీస సౌకర్యాలు కరువు



శృంగవరపుకోట,మే5, ప్రభాతవార్త : జీవనోపాధి కోసం కూలీలు రోజూ రెండు పూటలా పనులు చేస్తున్నారు.కానీ పనులు సాగిస్తున్న చెరువుల వద్ద కూలీలకు పనిముట్లు తగిన వసతులు గానీ లేనట్లు తెలుస్తోంది.మండలంలోని కిల్తంపాలెం పంచాయతీ గౌరీపురం దాలమ్మ చెరువులో జరుగుతున్న పనులు పరిశీలిస్తే పలువురు కూలీలు తమ ఆవేదన ఇలా వ్యక్తం చేశారు.ఎంతో కాలంగా పనులు చేస్తున్నామని పనిముట్లను స్వచ్ఛందంగా మేమే తెచ్చుకుంటున్నామని అలాగే పనుల సమయంలో కాసేపు విశ్రాంతి తీసుకుందామన్నా వసతులు లేవని టెంట్లు ఏర్పాటు చేయమంటే పందిరి వేసుకోమని అధికారులే చెబుతున్నారని ఇది ఎంతవరకు సమంజసమని కూలీలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ఈపరిస్థితి ఇక్కడే కాదు ఇలా పనులు జరుగుతున్న మండలంలోని అన్ని చెరువులు వద్ద ఇదే తంతు జరుగుతున్నట్లు సమాచారం.అంతేకాకుండా నేటికి ఆరు వారాలైనా కూలీలకు వేతనాల చెల్లింపులు జరగలేదని మండుటెండలో చెమటోర్చి పనులు చేస్తున్నా తగిన సమయంలో మాకు వేతనాలు చెల్లించకపోతే ఎలా జీవనం సాగించాలని కూలీలు ప్రశ్నిస్తున్నారు.ఇదేనా ఉపాధి పథకం తీరని కూలీలు మండిపడుతున్నారు. మరి కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల నిర్లక్ష్యమో లేక అధికారుల వైఫల్యమో గానీ జాతీయ ఉపాధి పథకం తీరు రానురాను నీరుగారి పోతున్నట్లు తెలుస్తుంది.

## ఘనంగా గ్రామదేవత పండుగ

దత్తిరాజేరు, మే 5 ప్రభాత వార్త : మండల పరిధిలో గల ఇంగిలాపల్లి గ్రామంలో పైడితల్లమ్మ బంగారమ్మ గ్రామ దేవతలు పండగను గ్రామ ప్రజలు ఘనంగా నిర్వహించారు 25 సంవత్సరాల తర్వాత ఈ గ్రామానికి గ్రామ దేవత పండగ చేయడం జరుగుతుందని గ్రామ పెద్దలు తెలిపారు పండగను చూసేందుకు పలు రాజకీయ ప్రముఖులు హాజరయ్యారు ఎమ్మెస్ ఎం ఇ శాఖ మంత్రి కొండపల్లి శ్రీనివాస్ వైసీపీ మాజీ ఎమ్మెల్యే బొత్స అప్పల నరసయ్య మాజీ ఎంపీ ఝాన్సీ అమ్మ వార్లను దర్శించుకోవడం జరిగిందన్నారు గ్రామం అంత భక్తి శ్రద్ధలతో కోలాహాలంగా జరుపుకుంటున్న ఈ ఉత్సవంలో భాగస్వామ్యం కావడం చాలా సంతోషంగా ఉందన్నారు కూటమి నాయకులు కార్యకర్తలతో కలిసి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. తల్లి ఆశీస్సులతో గ్రామ ప్రజలందరూ ఆయురారోగ్యాలతో పాడిపంటలతో సుఖసంతోషాలు అనుభవించాలని మనసారా కోరుకుంటున్నారు.

## కిషోర్ బాలబాలికలకు శిక్షణ : ఐసీడీఎస్ పీవో



కురుపాం, మే 5, ప్రభాతవార్త : కిషోర్ బాలబాలికులకు వేసవి సెలవు నాలో శిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు ఐసిడిఎస్ ప్రాజెక్ట్ అధికారి జి రజినీ దుర్గ అన్నారు. మంగళవారం కురుపాం ఎలిమెంటరీ పాఠశాలలో ఈ శిక్షణ కార్యక్రమ ప్రారంభిస్తూ ఈ నెల ఒకటి నుండి జూన్ 9 వరకు కిషోర్ బాలబాలికలకు ప్రాజెక్టు పరిధిలో శిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు ఆమె తెలిపారు. కిషోర బాలికలకు వివిధ అంశాలపై అవగాహన కల్పించడం జరిగిందిన్నారు. స్వీయ అవగాహన, జీవన నైపుణ్యాలు,పోషకాహారం, బాల్యవివాహాలు, పోక్సో చట్టం, వ్యక్తిగత పరిశుభ్రతా, స్మార్ట్ ఫోన్ వినియో గం, వన్ స్టాప్ సెంటర్ మొదలగున విషయాలపై అవగాహన కల్పించారు. కురుపాం ఎంపీడీవో ఉమామహేశ్వరీ , ఐసిడిఎస్ నుండీ లీగల్ ఆఫీసర్ శ్రీధర్, హరికృష్ణ, ఓ ఎస్ ఇ కవిత , సూపర్వైజర్ వి రామ లక్ష్మి అంగన్వాడీ కార్యకర్తలు సరోజ , సీడీపీఓ ప్రాజెక్ట్ అధికారి జి రజని దుర్గ పాల్గొన్నారు.

## సారిపల్లిలో కిశోర వికాసం కార్యక్రమం



నెల్లిమర్ల, మే 5, ప్రభాతవార్త : మండలంలోని సారిపల్లి సెక్టరు పరిధిలో సారిపల్లి సచివాలయంలో కిశోర వికాసం కార్యక్రమం సి డి పి ఓ రేఖవాణి ఆధర్యంలో మంగళవారం ఘనంగా జరిగింది. కిశోర బాలికలకు ఒకరికి ఒకరు పరిచయం,జీవన నేపుణ్యాలు, వ్యయ అవగాహన తదితర అంశాలపై కిశోర బాలికలకు తెలియ జేసారు, సఖీ, యువ సమూహాలు ఏర్పాటు చేయాలనీ చెప్పారు. సూపర్ వైజర్ బొద్దల శారద, కిషోరు బాలికలకు పోషకాహారం గురించి, మహిళా సంరక్షణ కార్యదర్శి లక్ష్మి బాల్య వివాహాల గురించి వివరించారు. సిడిపిఓ రేఖవాణి, సూపర్‌వైజర్ శారద,. మహిళా సంక్షేమ కార్యదర్శి లక్ష్మి అంగన్వాడి కార్యకర్తలు, ఆయాలు, తల్లులు, కిశోర బాలికలు పాల్గొన్నారు.

## సెన్సస్‌ను సమర్థవంతంగా చేయాలి : డీడీవో



చీపరుపల్లి, మే 5, ప్రభాత వార్త : గ్రామాల వారీగా ప్రస్తుతం జరుగుతున్న జనాభా లెక్కల కార్యక్రమాన్ని ప్రతి ఒక్క ఎన్యుమరేటర్ సమర్థవంతంగా పూర్తి చేయాలని చీపురుపల్లి డి డి ఓ కే హేమ సుందర్ సచివాలయ సిబ్బందికి సూచించారు. మంగళవారం నాడు చీపురుపల్లి మండలం గొల్లల ములగాం గ్రామంలో జరుగుతున్న సర్వే కార్యక్రమాన్ని ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా సర్వే సిబ్బందికి పలు సూచనలు చేశారు. జనాభా లెక్కల కొరకు ప్రతీ ఒక్క ఎన్యూమరేట్ కూడా ముందు ఇండ్ల వివరాలను గుర్తించి, సిద్ధం చేయాలని, ఆ తర్వాత ప్రతీ ఇంటిని సందర్శించి జనాభా వివరాలు సేకరించాలని ఆదేశించారు. అదేవిధంగా మండలంలోని నిమ్మలవలస గ్రామంలోని తడి చెత్త పొడి చెత్త సంపద తయారీ కేంద్రాలను డిడిఓకే హేమ సుందర్ పరిశీలించారు. ఎన్డబ్ల్యుపిసి షెడ్ వద్ద వర్మీ కంపోస్ట్‌ను తయారుచేసి సంపద తయారీ కేంద్రాలుగా మార్చుకోవాలని ఈ సందర్భంగా ఆయన సూచించారు. కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## ఫోర్జరీ సంతకాలతో డబ్బులు కాజేశారు.. బాధితుడి ఆవేదన



చీపురుపల్లి, మే 5 ప్రభాతవార్త : ఫ్రోడజరీ సంతకాలతో తాను ఎల్ఐసి లో దాచుకున్న డబ్బులను గుర్తు తెలియని వ్యక్తులు అక్రమంగా దోచుకున్నారని చీపురుపల్లి మండలం రావివలస పంచాయతీ పరిధిలోని కొత్తపేట గ్రామానికి చెందిన గరవనీలకంఠం అనే బాధితుడు మంగళవారం నాడు చీపురుపల్లిలో విలేకరుల వద్ద వాపోయాడు. తన పేరుతో పాటు తన రెండవ భార్య అయిన గవర అన్నపూర్ణమ్మ పేరుతో ఎల్ఐసి లో నాలుగు పాలసీలు చేశానని తనకి ఆరోగ్యం బాగు లేని సమయంలో శ్రీకాకుళం జిల్లా రాగులు ఆసుపత్రిలో చికిత్స పొందుతూ ఉండగా నా భార్య పేరుతో ఉన్న పాలసీలను ఫ్రార్జరీ సంతకాలతో కాజేశారని బాధితులు చీపురుపల్లి పోలీసులకు ఫిర్యాదు చేశాడు. సంబంధిత ఎల్ఐసి అధికారులను సమాచార హక్కు చట్టం ద్వారా వివరణ కోరగా తమ పాలసీలపై లోన్లు వాడినట్లు సదరు డబ్బులను బ్యాంకు ఎకౌంట్లో వేసినట్లు సమాచారం ఇచ్చారని, వాస్తవానికి తాను ఎటువంటి లోన్లు వాడలేదని బాధితులు వాపోయాడు. తాను సంతకాలు చేయకపోయినప్పటికీ తాను సంతకాలు చేస్తున్నట్లు అధికారులు చూపిస్తుండడం ఆశ్చర్యంగా ఉందంటూ బాధితులు వివరించాడు. సుమారు రెండు లక్షల అరవై వేల రూపాయలు గల్లంతైందని సదరు విషయమై చీపురుపల్లి పోలీసులకు ఫిర్యాదు చేశానని బాధితులు తెలిపారు. ఇప్పటికైనా పోలీస్ బ్యాంక్ అధికారులు నిచితంగా దర్యాప్తు జరిపి తనకు న్యాయం చేయాలని, లేనిపక్షంలో తనకు చావే శరణ్యమని బాధితుడు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సంఘటనకు సంబంధించి చీపురుపల్లి పోలీస్.. బ్యాంకు అధికారులను సంప్రదించగా... బాధితుడి ఫిర్యాదు మేరకు పరిశీలన జరుపుతున్నామని పోలీసులు వివరించారు. బ్యాంకు అధికారులు కూడా తన సంతకాలను ఎవరూ ఫ్రోర్జరీ చేయలేదని, తనకు సంబంధించిన సమాచారాన్ని అందించడానికి సిద్ధంగా ఉన్నామని బ్యాంకు అధికారులు వివరించారు.

## కిశోర బాలికల్లో అవగాహన పెంచుటకు ర్యాలీ



రామభద్రపురం, మే 5 ప్రభాతవార్త : కిషోరీ వికాసం కార్యక్రమం మే 1వ తేదీ నుండి జూన్ 12వ తేదీ వరకు జరుగుతుంది కిషోరి బాలబాలికలకు వేసవి సెలవుల్లో శిక్షణ కార్యక్రమాలు ప్రతి సచివాలయం పరిధిలో జరుగుతున్నాయి. కార్యక్రమంలో భాగంగా బూసాయవలస సెక్టర్లో కొట్టక్కి 4 అంగన్వాడీ సెంటర్ నందు కిషోరి బాలికలకు సెల్ఫ్ అవేర్నెస్, లైఫ్ స్కిల్స్ గురించి తెలియజేయడమైనది ర్యాలీ కండక్ట్ చేయడం జరిగినది. ఎమ్మెస్కె అంగన్వాడి కార్యకర్తలు, కిశోరీ బాలికలు పాల్గొన్నారు.

## సీతారామునిపేటలో ధర్తీమాత బచావో కార్యక్రమం



నెల్లిమర్ల, మే 5, ప్రభాతవార్త : సీతారామునిపేటలో ధర్తి మాతా బచాఓ సమావేశం వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించారు. కార్యక్ర మంలో మండల వ్యవసాయ అధికారి శ్రీలక్ష్మి మాట్లాడుతూ భూమి మనకు ఆహారం, నీరు, గాలి, నివాసం అందిస్తున్నదని, భవిష్యత్ తరాల కోసం భూమిని కాపాడాల్సిన అవసరం ఉందని అన్నారు. ప్రస్తుత పర్యావరణ సమస్యలు గాలి, నీరు, నేల కాలుష్యం అడవుల నాశనం, జీవ వైవిధ్యం తగ్గడం వాతావరణ మార్పులు (ఎండలు, వరదలు, కరువు) నేల ఆరోగ్యం, స్థిరమైన వ్యవసాయం నేల సారవంతత ప్రాముఖ్య తసేంద్రీయ వ్యవసాయం, జీవ ఎరువుల వినియోగం రసాయన ఎరువులు, పురుగుమందుల వినియోగం తగ్గించడం నీటి సంరక్ష ణవర్షపు నీటి నిల్వ, డ్రిప్, స్ప్రింక్లర్ వంటి సమర్థవంతమైన పద ప్రాముఖ్యత గురించి ఆమె వివరించారు. కార్యక్రమంలో గ్రామ పెద్దలతో పాటు రైతులు, సచివాల సిబ్బంది పాల్గొన్నారు.

## రైతులకు హెచ్‌టీ కాటన్‌పై అవగాహన : ఏవో



సాలూరు, మే5 ప్రభాతవార్త : దేవుబుచ్చం పేటలో మంగళవారం ఉదయం వ్యవసాయ అధికారి కె శిరీషా ఆధ్వర్యంలో హెచ్.టి (హెర్బీసైడ్ టోలెరెంట్ కాటన్) గురించి రైతులకు అవగాహణ కార్యక్రమం నిర్వహించారు.ఆమె మాట్లాడుతు అనధికారంగా లభించే హెచ్.టి.కాటన్ విత్తనాలను ఉపయోగించడం చట్ట విరుద్ధమన్నారు. అలాగే గ్లైఫోసైట్ కలుపుమందు ప్రభుత్వం నిషేధించిందని, పర్యావరణానికి ఇంకా మానవులకు హానికరమని తెలిపారు.అంతేకాకుండా రైతులు ఎవరు హెచ్.టి.కాటన్ వేయకూడదని క్లారిటీ ఇచ్చారు.ఇంకా రైతులు లైసెన్స్ ఉన్న డీలర్స్ దగ్గర బిల్లుతీసుకొని విత్తనాలు కొనుగోలు చేయాలని, తదుపరి ఆ బిల్లు పంటకాలం పూర్తి అయినవరకు వారివద్ద ఉంచుకోవాలని అలాగే పలు పంటలపై అవగాహన కల్పించారు. చేశారు.వ్యవసాయ శాఖ సిబ్బంది రైతులు పాల్గొన్నారు.

# విజయనగరం పార్వతీపురం మన్యం వార్త

## వేసవిలో ఆరోగ్య సమస్యలు తలెత్తకుండా ముందస్తు జాగ్రత్తలు తప్పనిసరి



కొమరాడ, మే 5 ప్రభాతవార్త : వేసవి కాలంలో ఆరోగ్య సమస్యలు తలెత్తకుండా ముందస్తు జాగ్రతలపై ప్రజల్లో అవగాహన పెంపొందిస్తూ అప్రమత్తం చేయాలని జిల్లా ఎన్.సి.డి అధికారి డాక్టర్ టి. జగన్ మోహన్ రావు సూచించారు. గుణానుపురం గ్రామాన్ని ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ చేసి, సంచార చికిత్సా శిబిరంలో ఆరోగ్య తనిఖీలు, వైద్య పరీక్షల వివరాల రికార్డులు పరిశీలించారు.దీర్ఘకాలిక రోగులు వారికి ఇచ్చిన మందులు సక్రమంగా వేసుకునేలా పర్యవేక్షణ చేయాలన్నారు. ఆరోగ్య కేంద్రంలో ఓఆర్ఎస్, మందుల లభ్యత తనిఖీ చేశారు. అనంతరం వేసవి నేపథ్యంలో ఖివాతావరణ మార్పులు మానవుని ఆరోగ్యం (విశిదిదిబీబీ)ఖి కార్యక్రమంలో బాగంగా గ్రామస్తులకు అవగాహన కల్పించారు. వేసవి నేపథ్యంలో వాతావరణంలో ఉష్ణగ్రతలు ఎక్కువగా ఉండటంతో శరీరం నీటిశ్నాత ఎక్కువగా కోల్పోతామని, దాహంతో నిమిత్తం లేకుండా నీరు, మజ్జిగ, నిమ్మరసం, ఓఆర్ఎస్ మొదలగు ద్రావణాలను తరచుగా తీసుకోవాలన్నారు. లేకపోతే డీహైడ్రేషన్, ఇంకా ఆలస్యం చేస్తే వడదెబ్బకు గురయ్యే ప్రమాదం ఉంటుందని పేర్కొన్నారు. ఎక్కడకు వెళ్లినా వెంట త్రాగునీరు ఉంచుకోవాలన్నారు. వేసవి సెలవులు కారణంగా పిల్లలు ఆరు బయట ఎండల్లో వెళ్లకుండా జాగ్రత్త పడాలన్నారు. వైద్య సిబ్బంది పిల్లలు, విద్యార్థుల ఆరోగ్యాన్ని ఎప్పటికపుడు పర్యవేక్షించాలన్నారు. అనంతరం అక్కడ వారికి వైద్య సిబ్బంది ఓ.ఆర్.ఎస్ ప్యాకెట్లు పంపిణీ చేసి, వినియోగించే పద్ధతిని వివరించారు. కార్యక్రమంలో సూపర్వైజర్ బి. విజయనిర్మల, వైద్య సిబ్బంది వర్షిణి, సునీత, ఆశా కార్యకర్తలు, తదితరులు ఉన్నారు.

## మెరుగైన వైద్యసేవలే ప్రభుత్వ లక్ష్యం : మంత్రి



మక్కువ, మే5 ప్రభాతవార్త: మండలంలో కాశీపట్నం పంచాయతీ ములక్కాయ వలస గ్రామంలో రాష్ట్ర స్త్రీ శిశు సంక్షేమ శాఖ, గిరిజన శాఖ మంత్రి గుమ్మిడి సంధ్యారాణి రూ.55 లక్షల వ్యయంతో నూతనంగా నిర్మించిన ఆరోగ్య కేంద్రాన్ని మంగళవారం ప్రారంభించారు. గ్రామ ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందుబాటులోకి తీసుకురావడమే ప్రభుత్వ లక్ష్యమని ఈ సందర్భంగా మంత్రి తెలిపారు. ఈ ఆరోగ్య కేంద్రం ద్వారా పరిసర గ్రామాల ప్రజలకు కూడా నాణ్యమైన వైద్య సదుపాయాలు అందనున్నాయని పేర్కొన్నారు. స్వచ్ఛత కార్యక్రమాల ద్వారా ఆరోగ్యకరమైన గ్రామాల నిర్మాణానికి స్వచ్ఛ రథం మంత్రి ప్రారంభించారు .ఈ కార్యక్రమంలో మక్కువ మండలం పార్టీ అధ్యక్షుడు గుల్ల వేణు గోపాలనాయుడు , ఇంజనీరింగ్ విభాగం ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ మని రాజు , తహసిల్దార్ భరత్, ఎంపీడీవో అర్జునరావు అధికారులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రభావతి జాగృతి ఛారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో సేవలకు గుర్తింపు

తెర్లాం, మే 5 (ప్రభాత వార్త ): ప్రజలకు అందుబాటులో ఉంటూ సకాలంలో ఆరోగ్య సేవలు అందించడం ద్వారా మంచి గుర్తింపు పొందవచ్చని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, పెరుమాలి వైద్యాధికారి డాక్టర్. మనోజ్ఞ రమణి మరియు ఆయుష్ వైద్యులు డాక్టర్. శ్రీనివాస్ అన్నారు.మంగళవారం ఆశా డే సందర్భంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, పెరుమాలి ఆవరణలో ప్రభావతి జాగృతి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో వ్యవస్థాపక అధ్యక్షుడు రోటేరియన్. సప్పటి వసంతరావు అప్తాల్మిక్ ఆఫీసర్ అంతర్జాతీయ మిడ్వైఫ్ దినోత్సవం పురస్కరించుకొని అవార్డ్స్ ప్రధానం చేశారు. జాతీయ అందత్వ, దృష్టి నివారణ కార్యక్రమంలో భాగంగా ఉత్తమ సేవలను అందించిన ఆశా వర్కర్లు సత్యవతి, జయలక్ష్మి లకు, మహిళా ఆరోగ్య కార్యకర్తలు భవాని, దమయంతి మరియు లాబ్ టెక్నీషియన్ శివకుమార్,మిడ్ లెవెల్ హెల్త్ పర్సన్ రేణుకా, రమణమ్మ లకు దుశ్శాలువ, మెమెంటో, గొడుగు, వాటర్ బాటిల్ వైద్యాధికారుల చేతుల మీదుగా ప్రధానం చేసి సత్కరించారు. ఈ సందర్భంగా అప్తాలమిక్ ఆఫీసర్ వసంతరావు మాట్లాడుతూ తమ ట్రస్ట్ ద్వారా ప్రజలకు మంచి సేవలు అందించినవారికి సన్మానించడం ద్వారా మిగతావారికి ప్రేరణగా ఉంటుందని, అవార్డ్స్ పొందినవారిలో మరింత సేవాభావం పెంపొందుతున్నాదన్నారు. కార్యక్రమంలో సామాజిక ఆరోగ్య అధికారి డి.పద్మావతి, క్షేత్ర పర్యవేక్షకురాలు జి. వరలక్ష్మి, మిడ్ లెవెల్ హెల్త్ పర్సన్, ఆరోగ్య కార్యకర్తలు, సిబ్బంది పాల్గొన్నారు.

## టేకు దొంగలను శిక్షించండి

పార్వతీపురం, మే5, ప్రభాతవార్త: మండలం ఆడారు పాఠశాలలోని టేకు చెట్లను మాయం చేసిన దొంగలను చట్ట ప్రకారం శిక్షించాలని భారత జాతీయ కాంగ్రెస్ పార్టీ డిసిసి జిల్లా అధ్యక్షులు వంగల దాలినాయుడు తదితరులు కోరారు. మంగళవారం జిల్లా కేంద్రంలో అటవీ శాఖ అధికారిణి జి ఏ పి ప్రసూన ను కలిసి అడారు పాఠశాలలో టేకు చెట్ల మాయం గూర్చి కథనాలుగా వస్తున్నప్పటికీ టేకు చెట్ల దొంగలను ఇంతవరకు ఎందుకు అరెస్ట్ చేయలేదని ప్రశ్నించారు. టేకు చెట్ల దొంగతనం వెనుక రాజకీయ నాయకులు ఉన్నట్లు కథనాలు వస్తున్నాయని, ఈ నేపథ్యంలో రాజకీయ ఒత్తిళ్లకు తలొగ్గరాదన్నారు. టేకు చెట్లు దొంగతనం జరిగే ప్రాంతం, సమయంలో విధుల్లో నిర్లక్ష్యం వహించిన సిబ్బందిని సస్పెండ్ చేయాలని కోరారు. అలాగే టేకు చెట్లు రవాణాకు ఉపయోగించిన వాహనాలను సీజ్ చేయాలన్నారు. ఆడారులో మాయమైన టేకు చెట్లు సీతానగరం మండలం నిడగల్లు గ్రామంలో గల షా మిల్లు వద్ద ప్రత్యక్షమైనట్లు వాటిపై ఖచ్చితమైన దర్యాప్తు నిర్వహించి ఆ షా మిల్లును సీజ్ చేయాలన్నారు. ఇంతవరకు చర్యలు తీసుకోకపోవడం పట్ల రాజకీయ ఒత్తిళ్లకు తలొగ్గారన్న ఆరోపణలు వినిపిస్తున్నాయన్నారు. ఈ సందర్భంగా డి ఎఫ్ ఓ కు వినతి పత్రాన్ని అందజేశారు.

## పిడుగుపడి ఉపాధి శ్రామికుడి మృతి.. మరొకరికి గాయాలు

తెర్లాం, మే 5(ప్రభాత వార్త ): తెర్లాం గ్రామపంచాయతీలో చిన్నయ్య పేట ఆవాసం లో చెన్నై చెరువుకు ఉపాధి పని నిమిత్తం వెళ్లి తిరుగు ప్రయామైయటప్పుడు జమ్మల సూర్యానారాయణ తండ్రి వెంకటేష్ అను వ్యక్తి పిడుగు పడి మరణించడం జరిగినది.అలాగే గణపతి అనే వ్యక్తి కి గాయపాలయ్యాడు.మృతుడికి భార్య, కుమారుడు ఉన్నారు. అందరి కలసి అప్పటి వరకు సరదాగా ఉన్న సూర్యానారాయణ ఒక్కసారి గా మృతి చెందడం తో గ్రామం లో విషాదఛాయలు అలుముకున్నాయి. శవానికి శవ పంచనామా జరిపి,పోస్టుమార్టం నిమిత్తం బాడంగి సామజిక ఆసుపత్రి కి తరలించారు.

## పెదపెంకి డ్రైనేజీ వ్యవస్థ పరిశీలన

బలిజిపేట, మే5, ప్రభాతవార్త : మండలం పెద్ద పింకీ గ్రామంలో ముందస్తు చర్యలుగా అధిక సంఖ్య గల గ్రామంలో ఉండడం వలన అచ్చట డ్రైనేజీ వ్యవస్థ పూర్తిగా కనుమరుగ య్యింది. దీని కారణంగా పార్వతీపురం మన్యం జిల్లా పంచాయతీరాజ్ శాఖ అడిషనల్ కమిషనర్ శివప్రసాద్ గ్రామాన్ని అక్కడ ఉన్న డ్రైనేజీ వ్యవస్థను క్షుణ్ణంగా పరిశీలించి అధికారులతో చర్చించారు ఎక్కడ డ్రైనేజీ బాగలేదు అక్కడ వెంటనే మరమ్మతులు లేదా అవసరమైతే అక్కడ కొత్త డ్రైన్ వేయవలసిందిగా అధికారుల ఆదేశించారు గ్రామంలో ప్రజలకు ఎటువంటి ఇబ్బంది మరియు అనారోగ్యం పాలు కాకుండా చూడాలని అధికారులు ఆదేశించారు మీరు వెంట మహాత్మా గాంధీ ఉపాధి హామీ పథకం మన్యం జిల్లా ప్రాజెక్ట్ డైరెక్టర్ రామచంద్ర రావు అడిషనల్ ప్రాజెక్ట్ డైరెక్టర్ శ్రీరామ్ మూర్తి బలిజిపేట మండలం ఉపాధి హామీ అధికారి కే కేశవరావు మండల పరిషత్ అధికారిని వాణిశ్రీ డిప్యూటీ ఎంపీడీవో పుష్ప రావ్ బలిసిపేట పీహెచ్సీ వైద్య అధికారిని మాధురి, క్షేత్రస్థాయి సిబ్బంది, అధికారులు పాల్గొన్నారు.

## ఆటోడ్రైవర్లపై కేసులు నమోదు



కొమరాడ, మే 5, ప్రభాతవార్త : పరిమితికి మించి ఎక్కువ మంది ప్రయాణికులను ఎక్కించి నడుపుతున్న ఇద్దరు ఆటో డ్రైవర్ల పై కేసు నమోదు చేయడమైనదని కొమరాడ ఎస్సై జగదీష్ నాయుడు తెలిపారు. మంగళ వారం ఉదయం 9 గంటల నుండి 11 గంటల వరకు స్పెషల్ డ్రైవ్ లో భాగంగా పార్వతిపురం రూరల్ సర్కిల్ సిఐ రంగనాథం, పార్వతిపురం రూరల్ ఎస్సై రాజేష్, కొమరాడ ఎస్సై జగదీష్ నాయుడు, సిబ్బందితో సూర్యాపీఠం వద్ద వెహికల్ చెకింగ్ నిర్వహించి అనంతరం హెల్మెట్ ధరించడం ,రోడ్ సేఫ్టీ గురించి, మాదకద్రవ్యాల పై అవగాహన నిర్వహించారు.

## చెత్త ఇచ్చి అవసరమయ్యే వస్తువులు తీసుకోండి : జడ్పీ సీఈవో

వేపాడ ,మే5, ప్రభాతవార్త: గ్రామాల్లోని ప్రజలు నిరుపయోగంగా ఉన్న చెత్తను ఇచ్చి ఇంటిలోకి అవసరమయ్యే వస్తువులను స్వచ్ఛ రథం నుండి తీసుకోవాలని జిల్లా పరిషత్ సీఈవో నాగలక్ష్మి కోరారు. మంగళవారం ఓబలయ్య పాలెం గ్రామంలో ఉన్న చెత్త నుండి సంపద తయారీ కేంద్రాన్ని, స్వచ్ఛ రథంను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామంలో ఉన్న తడి చెత్తను చెత్త నుండి సంపద తయారీ కేంద్రానికి తరలించి వర్మి కంపోస్టు తయారు చేసుకోవాలని సూచించారు. పొడి చెత్తను ప్లాస్టిక్ , ఇనుము, పుస్తకాలు, గాజు సీసాలు స్వచ్ఛ రథమునకు ఇచ్చి ఇంట్లోకి ఉపయోగపడే వస్తువులు తీసుకున్నప్పుడు ప్రతి ఇంటికి ఆదాయం సమకూరుతుందన్నారు. స్వచ్ఛ రథం అసిస్టెంట్ డైరెక్టర్ ఎం సాయి హర్ష, ఎంపీడీఓ సూర్యనారాయణ ,పంచాయతీ కార్యదర్శి , సిబ్బంది పాల్గొన్నారు.

06-05pg10.qxd:06-05pg10.qxd 1/1/02 6:35 AM Page 1






# హైదరాబాద్ హోంగ్రౌండ్ హంగామా

## ఉప్పల్‌లో మ్యాచ్ పంజాబ్ కింగ్స్‌తో ఢీ

**హైదరాబాద్, మే 5(వార్త క్రీడా ప్రతినిధి)** ఐపీఎల్‌లో మరో ఆసక్తికర పోరుకు ఉప్పల్ స్టేడియం సిద్ధమైంది. సన్‌రైజర్స్ హైదరాబాద్ సొంతగడ్డపై పంజాబ్ కింగ్స్‌తో తలపడనుంది. వరుసగా 5 మ్యాచ్‌ల జైత్రయాత్ర తర్వాత గత మ్యాచ్‌లో అనూహ్య ఓటమి ఎదుర్కొన్న ఆరెంజ్ ఆర్మీ.. ఈ మ్యాచ్‌తో తిరిగి విజయాలబాటలో నిలవాలని ఉవ్విళ్లూరుతోంది. ప్రస్తుతం 10మ్యాచ్‌ల్లో 12పాయింట్లతో నాలుగోస్థానంలో ఉంది. ఈ మ్యాచ్‌లో గెలిచి ప్లే ఆఫ్ అవకాశాలు మరింత మెరుగుపర్చుకోవడంపై దృష్టి పెట్టింది. ఇక టేబుల్ టాపర్‌గా ఉన్న పంజాబ్ కింగ్స్...గత రెండు మ్యాచ్‌ల్లో ఓడి తగ్గిన ఆత్మవిశ్వాసంతో ఉంది.

కోల్‌కతా నైట్‌రైడర్స్ మ్యాచ్‌లో బ్యాటింగ్ వైఫల్యమే దెబ్బతీసింది. ట్రావిస్ హెడ్, ఇషాన్ కిషన్ రాణించినా.. మిడిల్ ఆర్డర్ నిరాశపరిచింది. నితీష్ కుమార్ రాకతో మిడిల్ ఆర్డర్ పటిష్టం కానుంది. ఈ మ్యాచ్‌లో అభిషేక్‌తో పాటు టాప్ ఆర్డర్ రాణిస్తే ఆరెంజ్ టీమ్‌కు తిరుగుండదు. ఈ పోరులో అభిషేక్ శర్మ కీలక బ్యాటర్ కావచ్చు. అద్భుత ఫామ్‌లో ఉన్న అభిషేక్ పది ఇన్నింగ్స్‌ల్లో 440 పరుగులు సాధించాడు. ఓపెనర్‌గా అతని దూకుడు సన్‌రైజర్స్‌కు విజయానికి బాటవేస్తుంది. ఇషాన్ మలింగ నిలకడగా రాణిసూనత వీకెట్లు తీయగల సత్తఆ ఉన్న బౌలర్‌గా నిలిచాడు. బ్యాటింగ్‌కు అనుకూలంగా ఉన్న ఈ పిచ్‌పై బౌలర్లే రాణింపే కీలకమవుతుంది.

ఇక తొమ్మిది మ్యాచ్‌లలో ఆరు విజయాలతో పట్టికలో అగ్రస్థానంలో ఉన్న పంజాబ్ కింగ్స్ డొల్లతనం గత రెండు మ్యాచ్‌ల్లో ప్రస్ఫుటమైంది. రాజస్థాన్ రాయల్స్, గుజరాత్ టైటాన్స్ చేతిలో వరుసగా ఓడిపోవడం వారి లయను కొద్దిగా దెబ్బతీసింది. వారు తిరిగి విజయాల బాట పట్టి, ఈ సీజన్‌లో తమ ఏడవ విజయాన్ని నమోదు చేయాలని ఉవ్విళ్లూరుతున్నారు. ప్రభుసిమ్రాన్, ప్రియాంష్ ఆర్య అందించే ఫ్లయింగ్ స్టార్ట్‌తో పాటు కూపర్ కొన్నోలీ, శ్రేయాస్ అయ్యర్, మార్కస్ స్టోయినోస్ రాణింపుపైనే పంజాబ్ కింగ్స్ విజయావకాశాలు ఉన్నాయి.

**హెడ్ టు హెడ్ :** ఎస్ఆర్‌హెచ్‌పై పంజాబ్ కింగ్స్‌దే పైచేయిగా ఉంది. ఇరుజట్లు 25 సార్లు తలపడగా, సన్‌రైజర్స్ 8 మ్యాచ్‌ల్లో, పంజాబ్ కింగ్స్ 17 మ్యాచ్‌ల్లో గెలుపొందాయి. ఈ సీజన్‌లో తలపడినపుడు పంజాబ్ గెలుపొందింది.

**పిచ్ రిపోర్ట్ :** రాజీవ్ అంతర్జాతీయ స్టేడియంలోని పిచ్ సాధారణంగా బ్యాటర్లకు అనుకూలిస్తుంది. ఇక్కడ బంతి బ్యాట్ పైకి చక్కగా వచ్చి, స్వేచ్ఛగా బ్యాటింగ్ చేయడానికి, అధిక స్కోర్లు సాధించడానికి వీలు కల్పిస్తుంది. అయినప్పటికీ, బౌలర్లు కూడా క్రమశిక్షణతో కూడిన లైన్ అండ్ లెంగ్త్ పాటిస్తే వికెట్లు సాధించగలరు.

**సన్‌రైజర్స్ హైదరాబాద్:** అభిషేక్ శర్మ, ట్రావిస్ హెడ్, ఇషాన్ కిషన్, హెన్రిచ్ క్లాసెన్, నితీష్ కుమార్, సలీల్ అరోరా, అనికేత్ వర్మ, పాట్ కమిన్స్ (కెప్టెన్), శివంగ్ కుమార్, హర్షల్ పటేల్, సాకిబ్ హుస్సేన్; **ఇంపాక్ట్ ప్లేయర్:** ఎషాన్ మలింగ

**పంజాబ్ కింగ్స్:** ప్రభ్‌సిమ్రాన్ సింగ్, ప్రియాంష్ ఆర్య, కూపర్ కొన్నోలీ, శ్రేయాస్ అయ్యర్ (కెప్టెన్), మార్కస్ స్టోయినిస్, సూర్యాంశ్ షెడ్గే, నెహాల్ వధేరా, మార్కో జాన్సెన్, జేవియర్ బార్ట్‌లెట్, అర్ష్‌దీప్ సింగ్, యుజ్వేంద్ర చాహల్; ఇంపాక్ట్ ప్లేయర్: విజయ్ కుమార్ వైశాక్

# సంజూ అదరహో



## చెన్నై సూపర్ విన్

**ఢిల్లీ:** సంజూ శాంమ్సన్(52 బంతుల్లో 7 ఫోర్లు, 6 సిక్స్‌లతో 87 నాటౌట్) బ్యాటింగ్‌లో అదరగొట్టడంతో చెన్నై సూపర్ కింగ్స్ ఖాతాలో అయిదో విజయం చేరింది. ఢిల్లీ క్యాపిటల్స్‌ను దాని సొంతగడ్డపై 8 వికెట్ల తేడాతో ఓడించి ప్లే ఆఫ్ అవకాశాలను సజీవంగా ఉంచుకుంది. ఢిల్లీ నిర్దేశించిన 156 పరుగుల లక్ష్య చేధనలో చెన్నై తడబడింది. గాయంనుంచి కోలుకుని తిరిగి గ్రౌండ్‌లో అడుగుపెట్టిన లుంగ్డీ ఎంగ్డీ.. రుతురాజ్(6) వికెట్ పడగొట్టారు. ఉర్విల్(17)కూడా త్వరగా అవుటవడంతో 45రన్స్‌కే రెండు వికెట్లు కోల్పోయింది. ఈ దశలో కార్తీక్ శర్మ(31 బంతుల్లో 4 ఫోర్లు, 2 సిక్స్‌లతో 41 నాటౌట్)తో కలిసి సంజూ.. ఢిల్లీ బౌలర్లపై ఫోర్లు, సిక్స్‌లతో విరుచుకుపడ్డారు. మూడే వికెట్‌కు అజేయంగా శతక భాగస్వామ్యం అందించాడు. అదే విధంగా 17.3 ఓవర్లలోనూ చెన్నైకు గెలుపందించాడు. ఈ విజయం చెన్నై పాయింట్ల సంఖ్య10కు చేరింది.

అంతకుముందు టాస్ నెగ్గి బ్యాటింగ్‌కు దిగిన ఢిల్లీ క్యాపిటల్స్‌కు ఆదిలోనే షాక్ తగిలింది. ఫామ్‌లో ఉన్న ఓపెనర్లు నిశాంక(19), కేఎల్ రాహుల్(12) నిరాశపరిచారు. ముకుల్ ఓవర్లో నిశాంక, హుసేన్ బౌలింగ్‌లో రాహుల్ భారీ షాట్ ఆడేక్రమంలో క్యాచ్ ఇచ్చి వెనుదిరిగారు. దీంతో ఢిల్లీ పవర్ ప్లేలో 37 పరుగులకే పరిమితమైంది. చెన్నై బౌలర్లు కట్టుదిట్టంగా బౌలింగ్ చేయడంతో ఢిల్లీ 69కే ఐదు వికెట్లు పడ్డాయి. కరుణ్ నాయర్(13), నితీశ్ రానా(15)లను నూర్ అహ్మద్ అవుట్ చేయగా, అక్షర్ పటేల్(2)ను గుర్జప్నీత్ డగౌట్ చేర్చాడు. ఈ దశలో సమీర్ రిజ్వీ(40 నాటౌట్), స్టబ్స్ (38) ఆదుకున్నారు. ఆఖర్లో అశుతోష్ శర్మ(14) రెండు సిక్సర్లతో 150 మార్క్ దాటించాడు. దీంతో ఢిల్లీ క్యాపిటల్స్ నిర్ణీత 20 ఓవర్లలో 7 వికెట్లకు 155 రన్స్ చేసింది.




# అదరగొట్టిన అన్‌సంగ్ హీరోస్

## ఒకే ఒక్క ఇన్నింగ్స్‌తో ఓవర్ నైట్‌లో స్టార్‌డమ్



**(వార్త క్రీడా విభాగం)** ఐపీఎల్ అనామక ఆటగాళ్లను రాత్రికి రాత్రే స్టార్లుగా మార్చేసింది. మార్చేస్తోంది. 2026 సీజన్‌లో కూడా పలువురు యువ ఆటగాళ్లు తమ అద్భుత బ్యాటింగ్‌తో అందరి దృష్టిని ఆకర్షిస్తున్నారు. స్టార్ ప్లేయర్లు విఫలమైన చోట, ఒత్తిడిని చిత్తు చేస్తూ వీరు ఆడిన మ్యాచ్ ఫినిషింగ్ ఇన్నింగ్స్‌లు ఆయా జట్లకు ఆక్సిజన్ అందించాయి.

**సీఎస్‌కే ఆశాకిరణం కార్తిక్ శర్మ**

ఈ సీజన్‌లో కార్తిక్ శర్మ రూపంలో మరో వజ్రం దొరికింది. ముంబయి ఇండియన్స్‌తో జరిగిన హై వోల్టేజ్ మ్యాచ్‌లో జస్ప్రీత్ బుమ్రా, హార్దిక్ పాండ్యా వంటి హేమాహేమీలను ఎదుర్కొని కార్తిక్ ఆడిన తీరు అమోఘం. కెప్టెన్ రుతురాజ్ గైక్వాడ్‌కు అండగా నిలిచి, కీలక హాఫ్ సెంచరీతో జట్టును విజయతీరాలకు చేర్చాడు. భయం లేకుండా అతను బాదిన షాట్లు భవిష్యత్తు స్టార్‌ను సూచిస్తున్నాయి.

**పంజాబ్ సెన్సేషన్ సూయాంశ్ షెడ్గే**

పంజాబ్ కింగ్స్ జట్టు పాయింట్ల పట్టికలో అగ్రస్థానంలో ఉన్నప్పటికీ, గుజరాత్ టైటాన్స్‌తో జరిగిన మ్యాచ్‌లో టాప్ ఆర్డర్ కుప్పకూలింది. ఆ సమయంలో క్రీజులోకి వచ్చిన సూయాంశ్ షెడ్గే విధ్వంసకర ఇన్నింగ్స్‌తో ఆకట్టుకున్నాడు. కేవలం 29 బంతుల్లోనే 57 పరుగులు చేసి జట్టుకు గౌరవప్రదమైన స్కోరు అందించాడు. జట్టు ఓడిపోయినా, సూయాంశ్ తన అద్భుత పోరాటంతో క్రికెట్ ఫ్యాన్స్ ప్రశంసలు అందుకున్నాడు.

**ధోనీ శిష్యరికం నుంచి సమీర్**

గతంలో చెన్నై జట్టులో ఎంఎస్ ధోని పర్యవేక్షణలో రాటుదేలిన సమీర్ రిజ్వీ, ప్రస్తుతం ఢిల్లీ క్యాపిటల్స్ తరఫున మెరుపులు మెరిపిస్తున్నాడు. ముంబయిపై 90పరుగుల భారీ ఇన్నింగ్స్‌తో ఒంటిచేత్తో మ్యాచ్‌ను మలుపు తిప్పాడు. లఖ్‌నవూపై కూడా 70 పరుగులు చేసి తన సత్తా చాటాడు. క్రీజులో కుదురుకోవడానికి సమయం తీసుకున్నా, ఒక్కసారి గేర్ మారిస్తే అతన్ని ఆపడం ఎవరి తరమూ కాదని నిరూపించాడు.



**ముకుల్ హెలికాప్టర్ మేజిక్..**

లక్నో సూపర్ జెయింట్స్ ఈ సీజన్‌లో తడబడుతున్నా, ముకుల్ చౌదరి ఇన్నింగ్స్ మాత్రం హైలైట్‌గా నిలిచింది. కోల్‌కతా నైట్‌రైడర్స్‌తో జరిగిన మ్యాచ్‌లో 182 పరుగుల లక్ష్యాన్ని ఛేదించే క్రమంలో ముకుల్ చౌదరి (54) అజేయంగా నిలిచి జట్టును గెలిపించాడు. ముఖ్యంగా అతను ఆడిన ఆఫ్‌సైడ్ 'హెలికాప్టర్ షాట్లు సోషల్ మీడియాలో ట్రెండింగ్‌గా మారింది. ధోని స్టైల్‌లో అతను బాదిన షాట్లు అభిమానులకు కనువిందు చేశాయి. అలాగే అవకాశం వచ్చిన ప్రతి మ్యాచ్‌లోనూ తనదైన స్టయిల్ బ్యాటింగ్‌తో క్రికెటట్ ఫ్యాన్స్‌ను అలరిస్తున్నాడు.

**మెరిసిన కెప్టెన్ ఇన్నింగ్స్**

రాజస్థాన్ రాయల్స్ కెప్టెన్ రియాన్ పరాగ్ ఈ సీజన్‌లో పలు విమర్శలు ఎదుర్కొన్నాడు. కానీ, ఢిల్లీ క్యాపిటల్స్‌తో జరిగిన మ్యాచ్‌లో అతను ఆడిన ఇన్నింగ్స్ హైలైట్. ఓపెనర్లు విఫలమై జట్టు కష్టాల్లో ఉన్నప్పుడు 50 బంతుల్లో 90 పరుగులు చేసి జట్టును ఆదుకున్నాడు. మ్యాచ్ ఫలితం అనుకూలంగా రాకపోయినా, రియాన్ పరాగ్ పోరాటపటిమను ఎవరూ కాదనలేరు. బ్యాట్స్‌మెన్‌లే కాదు బౌలర్లు ఐపీఎల్‌తో స్టార్లు అయిన వాళ్లు ఉన్నారు. కంబోజ్‌తో పాటు హింజ్, సాకిబ్ హుస్సేన్... ఇలా పలువురు బౌలర్లు చక్కని ప్రదర్శనతో హైలైట్ అవుతున్నారు.




# ఈక్విటీ సూచీల్లో అనిశ్చితి

## నష్టాల్లో ముగిసిన సెన్సెక్స్, నిఫ్టీ

**ముంబయి, మే 5:** ఈక్విటీ మార్కెట్లలో అనిశ్చితి పెరగడంతో సూచీలు మళ్లీ తిరోగమించాయి. బిఎస్ఇ సెన్సెక్స్ 251.61 పాయింట్లు క్షీణించి 77,017.79 పాయింట్లవద్ద ట్రేడింగ్ ముగిస్తే నిఫ్టీ 50 సూచీ 86.50 పాయింట్లు నష్టపోయి 24,032.80వద్ద ముగిసింది. ఐసిఐసిఐబ్యాంకు 1.53, భారతి ఎయిర్‌టెల్ 1.08, హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు 0.69శాతం చొప్పున క్షీణించాయి. ఎఫ్ఎంసిజి, ఆటోమొబైల్, ఫార్మారంగ షేర్లు మాత్రమే ప్రకాశించాయి. బిఎస్ఇ మిడ్‌క్యాప్‌సూచీ 0.15శాతంపెరిగితే స్మాల్‌క్యాప్ సూచీ 0.20శాతం ర్యాలీతీసింది. మార్కెట్ పరంగా బిఎస్ఇలో 1998 షేర్లు పెరిగాయి. 2181 కంపెనీల షేర్లు క్షీణించాయి. మొత్తం 183 షేర్లు స్థిరంగాకొనసాగాయి. విదేశీ కరెన్సీ మార్కెట్‌లో రూపాయి భారీగా క్షీణించింది. డాలరుతో చెలామణి ఒకదశలో రికార్డు కనిష్టం అంటే 95.44కి కూడా పడిపోయింది. క్రమేపీ మెరుగుపడి ట్రేడింగ్ ముగిసేనాటికి 95.25వద్ద ట్రేడ్ అయింది. పదేళ్ల బెంచ్‌మార్కు 0.19శాతం పడిపోయి 7.010వద్ద ట్రేడ్ అయింది. ఎంసిఎక్స్‌లో పసిడి ఫ్యూచర్లు జూన్ ఐదో తేదీ సెటిల్‌మెంట్‌దరలు 0.12శాతం పెరిగి రూ.1,49,524వద్ద ముగిసాయి. అమెరికా పదేళ్ల బాండ్లు 0.54శాతం క్షీణించి 4.425వద్దనే నిలిచాయి. కమోడిటీ మార్కెట్లలో బ్రెంట్‌ముడిచమురు జులై సెటిల్‌మెంట్లు ధరలు 1.60 డాలర్లు తగ్గి బ్యారెల్‌కు 112.84 వద్ద కొనసాగాయి. మహీంద్ర లాభాలు పెరగడంతో షేర్లు 3.41శాతం పెరిగాయి. వోల్టాంప్ ట్రాన్స్‌ఫార్మర్లు 20శాతం పతనం అయ్యాయి. మార్చి త్రైమాసిక లాభాల్లో క్షీణతే ఇందుకు కారణం. హెచ్‌ఎఫ్‌సిఎల్ 2.02శాతం ర్యాలీ తీసాయి. పంజాబ్‌నేషనల్‌బ్యాంకు షేర్లు మాత్రం 0.83శాతం క్షీణించాయి. నికరలాభాలు పెరిగినా షేర్లు పతనం అయ్యాయి. వొకార్డ్ కంపెనీ 7.84శాతం పెరిగాయి. టాటా టెక్నాలజీస్ 5.37శాతంపెరిగింది. క్యూస్‌కార్ప్ 5.67శాతం, కంప్యూటర్ ఏజ్‌మేనేజ్‌మెంట్ సర్వీసెస్ 9.05శాతం, ఆర్గానిక్ రిసైక్లింగ్ సిస్టమ్స్ 1.24శాతం, ఎన్ఎన్ఎల్‌బేరింగ్స్ 2.64శాతం, డెస్కో ఇన్‌ఫ్రాటెక్ ఐదుశాతం పెరిగాయి. కార్పొరేట్ ఫలితాలే కంపెనీల షేర్ల పెరుగుదలకు ఎక్కువశాతం దోహదంచేసాయి. ఇక ఐపిఒలపరంగా వన్‌మీ టెక్నాలజీ సొల్యూషన్స్ 9.47 శాతం కొనుగోళ్లుపెరిగాయి. 3,97,62,250 షేర్లకుగాను 36,66,17,432 బిల్లు సాధించింది. ఐపిఒ గత నెల 30నబిడ్లు తెరిస్తే మంగళవారం ముగిసింది.

# డాలర్ వర్సెస్ రూపాయి 95.25



**ముంబయి, మే 5:** డాలర్లుతో రూపాయి మారకంలో డాలర్ విలువలు మరింత పటిష్టం అవుతున్నాయి. భారత్ రూపాయి ముందు రోజు కంటే రెండు పైసలు క్షీణించి 95.25వద్ద చెలామణి ట్రేడ్ అయింది. మంగళవారం ఇన్వెస్టర్లు సమస్యాత్మకంగా భావిస్తున్న ఆస్తులను విత్‌డ్రాచేసుకోవడంతో డాలర్ రూపంలో చెల్లింపులు పెరిగాయి. దీనితో రూపాయి భారీగా క్షీణిస్తోంది. వీటికితోడు గల్ఫ్ దేశాల్లో ఎమిరేట్స్ మౌలికవనరులపై ఇరాన్ దాడులు కూడా కొంత క్షీణతకు దోహదంచేసాయి. ఫోరెక్స్ ట్రేడర్లు మాట్లాడుతూ బ్రెంట్ చమురు బ్యారెల్‌కు 110 డాలర్లుగా చెలామణి అయింది. చమురు దిగుమతిచేసుకునే భారత్ లాంటి దేశాలపై ఎక్కువ చెల్లింపులు ప్రభావం పడింది. ఇంటర్‌బ్యాంక్ ఫారిన్‌బ్యాంక్ ఎక్స్ఛేంజి కౌంటర్‌లో రూపాయి 95.30వద్ద ప్రారంభం అయింది. ఆతర్వాత ఒకదశలో ఇంట్రాడే ట్రేడ్‌లో 95.44వద్దకు కూడా చేరింది. చివరకు 95.25వద్ద ముగిసింది. మొత్తంగాచూస్తే ముందురోజు 39 పైసల ముగింపుకంటే రెండుపైసలు అదనంగా క్షీణించింది. రూపాయి క్షీణత కట్టడికి ఆర్బీఐ జోక్యం చేసుకోవడంతో ట్రేడింగ్ 95.10 నుంచి 95.55మధ్యలో జరగవచ్చని మిరాయ్ అసెట్ షేర్‌ఖాన్ రీసెర్చి నిపుణుడు అనూజ్‌చౌదరి అన్నారు. విదేశీ సంస్థాగత ఇన్వెస్టర్లు ముందురోజు మార్కెట్లనుంచి 2835.62 కోట్లు విత్‌డ్రాచేసారు. ఈపరిణామాల నేపథ్యంలోనే రూపాయి క్షీణత మరింతగా కొనసాగుతూ వస్తోంది. గల్ఫ్ ఉద్రిక్తతలు చల్లారి ముడి చమురు ధరలు తగ్గి, ఇన్వెస్టర్ల విత్‌డ్రాలు సద్దుమణిగితే మళ్లీ రూపాయి పటిష్టం అవుతుంది.

# ఇంధన వ్యయభారం తగ్గించుకుంటున్న మధ్యతరగతి కుటుంబాలు



**ముంబయి, మే 5:** ఇంధన ధరల్లో పెరుగుదల కుటుంబ బడ్జెట్‌లను ప్రభావితంచేస్తోంది. ప్రతి పది కుటుంబాల్లో ఎనిమిది కుటుంబాలు అత్యంతసరం కాని ప్రయాణాలను రద్దుచేసుకుంటున్నారు. అలాగే ప్రతి ఇద్దరిలో ఒకరు ఎల్‌పిజి వినియోగం కూడా తగ్గించుకుంటున్నట్లు లోకల్ సర్కిల్స్ సర్వేలో తేలింది. అంతర్జాతీయంగా ముడిచమురు సరఫరా ధరల పెరగడం, హర్ముజ్‌ద్వారా చమురురవాణా కూడా వ్యయభరితం కావడం, ఐదు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల తర్వాత కూడా దేశీయ ఇంధన ధరల్లో సవరణలు వంటివి ఈ భారానికి కారణం అయ్యాయి.

పెట్రోలు, ఎల్పీజీ ధరలు పెరిగినపక్షంలో 78శాతం మంది అత్యవసరం కాని ప్రయాణాలు రద్దుచేసుకుంటామని చెప్పారు. 50శాతం మంది ఎల్పీజీ వినియోగం తగ్గించుకుంటామని, 35శాతం మంది తమ ప్రయాణాలను ప్రభుత్వ రవాణా సంస్థలు మెట్రో, బస్సులు, రైళ్లనే వినియోగిస్తామని చెప్పారు. ఎక్కువ ఖర్చు అయినప్పటికీ ప్రయాణాలు తప్పవని 27శాతం మంది తెలిపారు. 48శాతం మంది పిఎన్‌జి లేదా విద్యుత్ స్టౌలకు మారతామని వెల్లడిస్తే 44శాతం మంది తమకు తప్పదని చెప్పారు. 40శాతం మంది ప్రతిరోజు వంట చేసే తీరును కుదించుకుంటామన్నారు. 15శాతం మంది ఇతర కుటుంబ ఖర్చులు తగ్గిస్తామన్నారు. లోకల్‌సర్కిల్స్ ఈ సర్వేను గతనెల 1నుంచి మే 4వ తేదీవరకూ నిర్వహించింది. మొత్తం 333 జిల్లాల్లో 43 వేల కుటుంబాలు ఈసర్వేలోపా ల్గొన్నాయి. వాణిజ్య సిలిండర్లపై ఒకేసారి రూ.993 పెంచిన ఑గతి తెలిసిందే. వంటగ్యాస్‌ధరలు కూడా రానున్న కాలంలోరూ.40 నుంచి 50కి పెరుగుతాయన్న అంచనాలున్నాయి. ఇక పెట్రోలు డీజిల్‌లు కూడా లీటరుకు నాలుగు నుంచి 10 రూపాయలవరకూ పెరిగే ప్రమాదం లేకపోలేదని ముందుగానే అంచనాలున్నాయి. వీటన్నింటి దృష్ట్యా మధ్యతరగతి కుటుంబాలు తమ అత్యవసర ప్రయాణాలు వాయిదా వేసుకుంటున్నాయి

# ఎంఎస్‌ఎంఇ, ఎయిర్‌లైన్స్‌కు రుణ గ్యారంటీ స్కీం



## *పత్తి మిషన్‌కు రూ.5659 కోట్లు
## *చెరకు మద్దతుధర రూ.365
## *కేబినెట్ కీలక నిర్ణయాలు

**న్యూఢిల్లీ, మే 5:** కేంద్ర ఆర్థికవ్యవహారాల కేబినెట్‌కమిటీ మంగళవారం ఏవియేషన్, ఎంఎస్ఎంఇ రంగాలకు క్రెడిట్ గ్యారంటీ స్కీమ్‌ను ఆమోదించింది. చెరకు రైతులకు అధికధరలను కూడా ప్రతిపాదిస్తూ ఆమోదించింది. పత్తి ఉత్పాదకత మిషన్‌కింద రూ.5659 కోట్లు కేటాయించింది. ఎంఎస్ఎంఇ పరిశ్రమలు, ఏవియేషన్ రంగాలకు ఎమర్జెన్సీ క్రెడిట్‌లైన్‌గ్యారంటీ స్కీమ్ ఇసిఎల్‌జిఎస్ 5.0ను ఆమోదించింది. వ్యాపారాలకు నగదు కొరతలేకుండా నగదు లభ్యతను పెంచేందుకుగాను ఈనిర్ణయం తీసుకుంది. పశ్చిమాఇయా ఉద్రిక్తల కారణంగా పలు ప్రోత్సాహక ప్రత్యామ్నాయాలు చేపట్టామని కేంద్ర మంత్రి అశ్విని వైష్ణవ్ వెల్లడించారు. ఎంఎస్ఎంఇలకు నూరుశాతం రుణగ్యారంటీ కవరేజ్ ఇస్తుంది. 90శాతం ఎంఎస్ఎంఇలోకి రాని పరిశ్రమలకు కూడా లభిస్తుంది. ఎయిర్‌లైన్స్‌కు మాత్రం నేషనల్ క్రెడిట్ గ్యారంటీ ట్రస్ట్ కంపెనీ లిమిటెడ్ ఑స్థనుంచి బ్యాంకర్లు, ఇతర రుణాలిచ్చే సంస్థలకు గ్యారంటీగా నిలుస్తుంది. ఎంఎస్ఎంఇలు, నాన్ ఎంఎస్ఎంఇలు ప్రస్తుత వర్కింగ్ క్యాపిటల్‌కోసం ఈసౌలభ్యం వినియోగించుకోవచ్చు. అలాగే మార్చినెలాఖరువరకూ రుణ బకాయిలున్న ప్యాసింజర్ విమాన సంస్థలు కూడా ఇసిఎల్‌జిఎస్5.0ను వినియోగించుకోవచ్చు. వర్కింగ్ కేపిటల్‌లో 20శాతం అదనపు రుణం తీసుకునే సౌలభ్యం ఉంటుంది. అయితే రూ.100 కోట్లకు మించకూడదు.

ఎయిర్‌లైన్స్‌సంస్థలకు ఈ పరిమితి 100శాతం వరకూ ఉంది. అంటే ఒక రుణదాతనుంచి రూ.1500 కోట్లవరకూ తీసుకునే రుణానికి ఈసీఎల్‌జిఎస్ కింద గ్యారంటీ లభిస్తుంది. ఇక చెరకు మద్దతుధర క్వింటాలుకు రూ.365గా నిర్ణయించారు. ఈసీజన్‌లో బేసిక్ రికవరీరేటు 10.25శాతంగా ఉంది. ఉత్పత్తి వ్యయానికి 100.5శాతం అధికంగా సహేతుక గిట్టుబాటుధర క్వింటాలుకు రూ.338.3గా ఉందని కేంద్ర మంత్రి వివరించారు. అలాగే కేబినెట్ కాటన్ మిషన్‌కోసం రూ.5659 కోట్లు కేటాయించింది. పత్తిరంగంలో ఎదురవుతున్న సమస్యలు, సవాళ్లను అధిగమించేందుకు ఈ నిధులు తోడ్పాటు ఉంటుంది. 2031 నాటికి 498 లక్షలబేళ్ల పత్తి ఉత్పత్తి లక్ష్యం సాధించాలని, హెక్టారుకు 755 కిలోలు పత్తిదిగుబడి సాధించాలన్న లక్ష్యం విధించింది. దేశంలో 32 లక్షలమంది పత్తిసాగుచేసే రైతులున్న సంగతితెలిసిందే.

# టిసిఎస్ రూ.31 చొప్పన తుది డివిడెండ్




**ముంబయి, మే 5:** టిసిఎస్ తుదివిడత డివిడెండ్ పంపిణీకి ఈనెల 25వ తేదీ రికార్డు తేదీగా ప్రకటించింది. ప్రతి వాటాకు రూ.31చొప్పున డివిడెండ్‌ను ప్రకటించిన సంగతి తెలిసిందే. డివిడెండ్ పూర్తిస్థాయి చెల్లింపులు జూన్ 12నుంచి ప్రారంభం అవుతాయి. ఈ ఏడాది మొత్తం ప్రతి వాటాకు రూ.110 చొప్పున డివిడెండ్‌ప్రకటించింది. మార్కెట్ నిపుణులు తుది డివిడెండ్ రూ.40 ఉంటుందని అంచనా వేసారు. పూర్తి సంవత్సర కాలానికి రూ.120గా ఉంటుందని అంచనావేసినా మార్కెట్ అంచనాలకు భిన్నంగా టిసిఎస్ వ్యవహరించింది. అంతకుముందు టిసిఎస్ ప్రతి వాటాకు రూ.79చొప2న డివిడెండ్ పంపిణీచేసింది. మూడో త్రైమాసికంలో రూ.57 చొప్పున ప్రతివాటాకు డివిడెండ్ పంపిణీచేసింది.



# ఎల్ అండ్ టి రాబడులు రూ.82,762 కోట్లు

**ముంబయి, మే 5:** లార్సెన్ అండ్ టూబ్రో లిమిటెడ్‌సంస్థ నాలుగోత్రైమాసికంలో నికరలాభాలు 3శాతం క్షీణించాయి. గత ఏడాది ఇదే కాలంలో రూ.5497.26 కోట్లు ఆర్జించిన కంపెనీ ఈసారి రూ.5325.60 కోట్లు మాత్రమే రాబట్టింది. రియాల్టీసంస్థ రాబడులు 11.3శాతంపెరిగి రూ.82,762కోట్లకు చేరాయి. అదే గత ఏడాది రూ.74,392.28 కోట్లవరకూ మాత్రమే ఉన్నాయి. నిర్వహణ రాబడులు అంటే పన్నులు వడ్డీచెల్లింపులకు ముందున్న రాబడులు ఐదుశాతంపెరిగి రూ.8611 కోట్లకు చేరాయి. అంతకుముందు ఏడాది ఇదే కాలంలో రూ.8202.54కోట్లు ఆర్జించింది. కంపెనీ చీఫ్ ఫైనాన్షియల్ అధికారిగా పి.రామకృష్ణన్ నియమితులయినట్లు కంపెనీ ప్రకటించింది. ఆయన జులై ఒకటినుంచి బాధ్యతలు స్వీకరిస్తారు. కంపెనీ రూ.38 చొప్పున ప్రతి వాటాకు డివిడెండ్ ప్రకటించింది.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at Flat.No. 22, G Block ,Industrial park Auto Nagar , Gajuwaka, Visakhapatnam-530 012, Phones:2706784,2706785,2706786,2706787,2706622, Fax: 2706522, RNI No.64864/96, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.No. H/SD/337/12-14.